M.A.Eco(F)-C8

ప్రభుత్వ విత్తం

2

Dr. B.R. AMBEDKAR OPEN UNIVERSITY

EDUCATION AT YOUR DOORSTEP

రచయితల బృందం

సంపాదకుడు
ఆచార్య ఎన్. కిషన్‌రావు

సహ సంపాదకులు
ఆచార్య పి. రామయ్య
డా. బి. సుందర్‌రావు
శ్రీ. కె. సతీష్‌రెడ్డి.

రచయితలు
ఆచార్య ఎన్. సుధాకర్‌రావు
ఆచార్య ఎం. నర్సింహులు
ఆచార్య జి. చంద్రశేఖర్‌రావు
ఆచార్య ఎన్. విజయ
డా. ఎం.డి. ఎక్బాల్ ఆలి
డా. ఎన్. సుధాకర్
డా. ఎం. ఉపేందర్
డా. ఆర్. సుదర్శన్‌రావు
డా. కె. వెంకటనారాయణ
డా. ఎం. వెంకటేశ్వర్లు
డా. రహూల్ శాస్త్రి

ముఖచిత్రం
శ్రీ చంద్ర

గ్రాఫిక్స్
శ్రీ. ఎం. రమేష్

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్.

ప్రథమ ముద్రణ : 1996, 2000, 2001 ,2004

C 1996 డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.

అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగాన్నైనా ఉపయోగించదల్చుకుంటే, విశ్వవిద్యాలయ అనుమతిని పొందాలి. ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయ పాఠ్యప్రణాళికలో ఒక భాగం. పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకడమిక్), డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, రోడ్ నెం. 46, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500033 ఆం.ప్ర.

Lr. No. 949/Dr. BRAOU/DMP/PTG/F.No. 80/J.O. 126/2004-05/ Dt.07-09-04/Copies 400

Printed at : **SHIVA ART PRINTERS**, 1-7-571, Zamistanpur, Musheerabad, Hyderabad-20. ✆ : 9246530881

పుస్తక పరిచయం

రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు రాజ్యం యొక్క విధులు దేశాన్ని విదేశాల భారినుండి రక్షించుకోవడమనే ప్రధాన కర్తవ్యముండేది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో రాజ్యం యొక్క ఎంతో విస్తృతమైనవి. సమాజంలోని పౌరుల అవసరాలు రోజు రోజుకు పెరిగిపోతువచ్చాయి. ప్రజలందరికి న్యాయాన్ని చేకూర్చి, స్వయం అభివృద్ధి కార్యకలాపాలలో పాల్గొనే ఎంతటి విస్తృతంగా నేటి రాజ్యాల పరిధి పెరిగింది. అనేక విధాల కార్యకలాపాలను నిర్వహించేందుకు రాజ్యానికి డబ్బు అవసరం ఎంతైనా ఉన్నది. అందుకై నిధులను, వనరులను ఎలా సమకూర్చుకోవాలనే ప్రయత్నంలో రాజ్యం ప్రత్యామ్నాయ విధాన సాధనాలపై అన్వేషించాలి. వివిధ కార్యకలాపాలకు అవసరమైన డబ్బును ఎలా కేటాయించాలి, ప్రవేటు రంగాన్ని ఎలా క్రమబద్ధం చేయాలి, అనేవి సంక్షేమం. అభివృద్ధి. స్థిరత్వం మనే మూడు అంశాలను దృష్ట్యా అలోచించాల్సి ఉంటుంది. ప్రభుత్వరాబడి, వనరుల సమీకరణ, ప్రభుత్వ వ్యయ నిర్మాణం సంబంధించిన సాధనాల ఎంపిక అనే ప్రమాణాత్మ నిర్ణయాలను సూచిస్తుంది.

ఈ కోర్సు ప్రాథమికోద్దేశమేమంటే ప్రభుత్వ విత్తంలో ఆర్థికాంశాలను అంటే వివిధ ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వం పాత్ర, ప్రభుత్వ ఆదాయం, ప్రభుత్వ వ్యయం, ప్రభుత్వ ఋణం వనరుల సేకరణ, కేంద్రరాష్ట్రప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలు, కోశవిధానం, వంటి అంశాలను ఈ కోర్సునందు చర్చించడమైనది.

ఈ పుస్తకం డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి ఎం. ఏ (అర్థశాస్త్రం) రెండవ సంవత్సర పాఠ్య ప్రణాళిక పొందు పరచిన ప్రభుత్వ విత్తంలోని పాఠ్యాంశాలను వివరిస్తుంది. అధ్యయన సౌలభ్యం కోసం పాఠ్య ప్రణాళికను ఖండాలుగా, ఈ ఖండాలను వివిధ భాగాలుగా విభజించాం. ప్రతి భాగం దాని విషయ సూచికతో ఆరంభమై లక్ష్యాలు లో కొనసాగి, సారాంశంతో ముగుస్తుంది. సంప్రదింపు రచనలు, నమూనా పరీక్ష ప్రశ్నలను విద్యార్థుల సౌకర్యార్థం భాగం చివరిలో చేర్చాం.

ప్రభుత్వ విత్త రాష్ట్రానికి సంబంధించిన ఈ అధ్యాయంలో మొత్తం ఎనిమిది ఖండాలు ఉన్నవి. మొదటి ఖండం వివిధ ఆర్థిక వ్యవస్థల ప్రభుత్వం పాత్రను, ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతాన్ని చర్చించును. రెండవ ఖండంలో ప్రభుత్వ ఆదాయంలో భాగమైన ప్రభుత్వ ఆదాయం పన్ను విధించే ప్రయోజన, సామర్థ్య సిద్ధాంతాలను వివరించును. మూడవ ఖండంలో ప్రభుత్వ వ్యయం పెరుగుదలకు కారణాలు ప్రభుత్వ వ్యయ వర్గీకరణను తెలుపును. నాలుగవ ఖండంలో ప్రభుత్వ ఋణం - ఋణ ప్రభావాలు, విమోచన పద్ధతులను తెలుపును. ఐదవ ఖండంలో ప్రజోపయోగ ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడుల ప్రాతిపదికను వివరింపుము. ఆరవ ఖండంలో బడ్జెట్లు, వనరుల సేకరణ, ఏడవ ఖండంలోను ప్రభుత్వ పన్నుల వ్యయ విధానాలను వివరించును. ఎనిమిదవ ఖండంలో వనరుల సంక్రమణ, కేంద్రరాష్ట్ర ఆర్థిక సంబంధాలను చర్చించును.

ఈ పుస్తకం రెండు భాగాలుగా విభజించాం. మొదటి పుస్తకంలో మొత్తం ఎనిమిది ఖండాలలో ఐదు ఖండాలను పొందుపర్చాం. ఇందులో మొత్తం 14 భాగాలను విపులంగా చర్చించాం. మిగిలిన మూడు ఖండాలను రెండవ పుస్తకములో ప్రచురిస్తున్నాం. ఇందులో 11 భాగాలున్నవి.

ఈ ప్రభుత్వవిత్తం యొక్క విశిష్ట గుణాత్మకతను, దాని ప్రాముఖ్యాన్ని తెలిపేమౌళిక సమస్యలను విద్యార్థులకు సరైన విధంగా అవగాహన చేసుకోవడంలో ఈ పాఠ్యాంశాలు దోహదపడగలవని ఈ విశ్వవిద్యాలయం ఆశిస్తోంది.

BRAOU

విషయ సూచిక

		పుట నెం.
ఖండం - VI :	బడ్జెట్లు వనరుల సేకరణ	
భాగం - 15 :	బడ్జెట్ - లోటు ద్రవ్య విధానం	.. 3
భాగం - 16 :	కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పరంగాని వనరులు నిర్దేశిత ధరలు	... 17
భాగం - 17 :	ఆర్థికాభివృద్ధికి వనరులు	... 29
ఖండం - VII:	ప్రభుత్వ ఆదాయం - పన్నుల విధానం	
భాగం - 18 :	భారతదేశ పన్నుల, వ్యయ విధానాలు	... 49
భాగం - 19 :	భారత పరోక్ష పన్నుల వ్యవస్థ	... 81
భాగం - 20 :	భారత ప్రభుత్వ వ్యయం	... 98
భాగం - 21 :	ప్రభుత్వ రంగ సంస్థలు పెట్టుబడుల ధోరణులు	... 108
భాగం - 22 :	కోశ విధానం - ఆర్థికాభివృద్ధి	... 118
భాగం - 23 :	ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విత్తం	... 131
ఖండం - VIII	కేంద్ర రాష్ట్రాల విత్త సంబంధాలు	
భాగం - 24 :	భారతదేశ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల విత్త సంబంధాలు	... 149
భాగం - 25 :	వనరుల బదిలీ - విత్త సంఘాల పాత్ర	... 164

BRAOU

ఖండం - VI : బడ్జెట్లు వనరుల సేకరణ

నేటి ఆధునిక ప్రభుత్వాలు సాధారణ అభివృద్ధి కార్య క్రమాలతోబాటు దేశ ప్రజల శ్రేయస్సుకు సంబంధించిన వివిధ బాధ్యతలను నిర్వహిస్తున్నవి. వీటిని నిర్విరామంగా కొనసాగించాలన్నా నిధులు పెద్ద మొత్తంలో అవసరమవుతాయి. అందు నిమిత్తం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల, కానుకల గ్రాంట్లు రూపంలో ఈ వ్యయాలకు సరిపడు నిధులను సమకూర్చుకొంటాయి. ఈ వనరులు సరిపడనప్పుడు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ విధానంలో లోటు ద్రవ్యవిధానం. స్వదేశీయ విదేశీయ రుణాల ద్వారా వనరులను సేకరించి కార్యక్రమాలను నిర్వహిస్తాయి.

ఈ ఖండంలో మొత్తం మూడు భాగాలున్నవి.

భాగం - 15 : బడ్జెట్ - లోటు ద్రవ్య విధానం

భాగం - 16 : కేంద్ర ప్రభుత్వ బడ్జేతర వనరులు - నిర్దేశిత ధరలు

భాగం - 17 : ఆర్థికాభివృద్ధికి వనరులు

BRAOU

BRAOU

భాగం-15 : బడ్జెట్ - లోటు ద్రవ్యవిధానం

విషయక్రమం

15.0 లక్ష్యాలు

15.1 పరిచయం

15.2 బడ్జెట్ స్వరూపం, ఖాతాలు, లోటులు, సంగ్రహపట్టిక

15.2.1 రెవెన్యూ లోటు

15.2.2 బడ్జెట్ లోటు

15.2.3 కోశలోటు - స్థూల, నికర కోశలోటులు

15.2.4 ప్రాథమిక లోటు

15.2.5 ద్రవ్యపరమైన లోటు

15.2.6 మూలధన పద్దులోటు

15.3 లోటు ద్రవ్య విధానం

15.3.1 లోటు ద్రవ్యవిధానం అవసరం, ప్రాముఖ్యం

15.4 భారతదేశంలో లోటు ద్రవ్య విధానం అమలుకు కారణాలు

15.5 లోటు ద్రవ్యవిధానం - పరిమితులు

15.6 లోటు ద్రవ్యవిధానం - జాగ్రత్తలు

15.7 బడ్జెట్‌లోటు కూర్పు, పూరించే పద్ధతులు

15.8 ప్రణాళికల కాలాలలో లోటు ద్రవ్య పరిమాణం

15.9 సారాంశం

15.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

15.11 పదకోశం

15.12 సంప్రదింపు గ్రంథాలు

15.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు ;

- ప్రభుత్వ బడ్జెట్‌లో ఏర్పడిన వివిధ రకాల లోటులను తెలుసుకొంటారు.

BRAOU

- సాంప్రదాయక బడ్జెట్ ఏర్పడిన సమిష్టి లోటుకు, దానికి సంబంధించిన లోటు ద్రవ్య విధానపు ప్రాముఖ్యతను చర్చించారు.
- లోటు ద్రవ్యవిధానములో ఇతర లోటులను పరిశీలిస్తారు.

15.1 పరిచయం

ఈ భాగం ప్రభుత్వ వనరుల సేకరణ ఖండంలో ఒక అంతర్భాం. ద్రవ్య రూప వనరులను అంటే రాబడులను, వ్యయాలలో జోడించి వివరించే విత్త వివరణను బడ్జెట్ అంటారు. ప్రభుత్వ పరంగా చర్చించినప్పుడు, రాబోయే సంవత్సరానికి సంబంధించిన అన్ని రకాల రాబడి, వ్యయాల శాస్త్రీయ అంచనాల విత్త పట్టికను బడ్జెటుగా నిర్వచించవచ్చు. బడ్జెట్‌లో మూడు రకాల సంఖ్యాత్మక వివరాలుంటాయి. గత సంవత్సరం వాస్తవిక రాబడి వ్యయాలూ, వర్తమాన సంవత్సరం యొక్క సవరించిన అంచనాలు, రాబోయే సంవత్సరం బడ్జెట్ అంచనాలు. ప్రతి బడ్జెట్ రెండు ఖాతాల కూర్పు. వీటిని రెవెన్యూ లేదా వర్తమాన, మూలధన ఖాతాలని వ్యవహరిస్తారు. ప్రతి ఖాతాలో వేరువేరు రకాల రాబడి వ్యయాలను నమోదు చేస్తారు. ప్రతి ఖాతాలో రాబడి కన్న వ్యయం అధికంగా ఉన్నప్పుడు లోటు ఏర్పడుతుంది. రెండు ఖాతాలను కలిపి సమిష్టిగా పరిశీలించినప్పుడు సమగ్ర వ్యయం, రాబడిని మించి ఉన్నప్పుడు బడ్జెట్ పరమైన లోటు ఏర్పడుతుంది. ఈ భాగంలో ముమ్మందు వీటిని వివరంగా చర్చించి, వాటి సాపేక్ష గుణదోషాలను, ప్రాముఖ్యాన్ని తెలుపడం జరిగింది.

15.2 బడ్జెట్ స్వరూపం - ఖాతాలు, లోటులు, సంగ్రహ పట్టిక

BRAOU

వివిధ రకాల లోటులను, వాటి పరిమాణాలను, గుణదోషాలను తెలుసుకోటానికి ముందు, ఇటీవలి కాలానికి సంబంధించిన భారతప్రభుత్వ 1995-96 సంగ్రహ బడ్జెట్‌ను పరిశీలిద్దాం. రెండు ప్రధాన ఖాతాలతో సహా, వివిధ రకాల లోటులు వివరాలను పట్టిక 15.1లో తెలుసుకొంటారు.

పట్టికలో రాబడిని, వ్యయాలను వివిధ కోణాల నుంచి వర్గీకరించివీలుకల వివరాలు తెలుపబడలేదు. సంక్షిప్తంగా రెవెన్యూ, మూనధనరాబడులు ఇంకా రెవెన్యూ రాబడులలో పన్ను, పన్నేతర రాబడులు ఉన్నాయని తెలుసుకోవాలి. ప్రభుత్వ వ్యయం రెవెన్యూ, మూలధన వ్యయాలుగా ఇంకా ప్రణాళికా, ప్రణాళికేతర వ్యయాలుగా (Plan-Non-Plan Expenditures) వివరించబడ్డాయి. మూలధన ఖాతా వ్యయానికి, ప్రణాళికా వ్యయానికి కొంత భేదమున్నప్పటికీ, సారూప్యత కూడా ఉందని గుర్తించాలి. బడ్జెట్ నివేదికలో తెలిపే ప్రణాళికా వ్యయాన్ని చాలామంది సరిగా అర్థం చేసుకోరు. కేంద్ర ప్రభుత్వం తన వివిధ మంత్రిత్వ శాఖలకు, తన ప్రభుత్వ రంగ సంస్థలకు, రాష్ట్రప్రభుత్వాల ప్రణాళికా విత్తానికి సమకూర్చే వ్యయాన్ని ప్రణాళికా వ్యయంగా బడ్జెట్‌లో సూచిస్తారు. దీనినే కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పరమైన మద్దతు (Budgetary Support) అంటారు. బడ్జెట్‌లో తెలిపే ప్రణాళికా వ్యయం, ఆ సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాలు చేపట్టే ప్రణాళికా వ్యయాలు మొత్తం వేరువేరని గుర్తించాలి. ప్రణాళికా వ్యయాల మొత్తం వేరువేరు అని గుర్తించాలి. మొదటి రకం వ్యయం (Plan Expenditure) సమగ్ర కేంద్ర, రాష్ట్రాలు ప్రభుత్వరంగ ప్రణాళికా వ్యయం (Overall Plan expenditure) లో ఒక భాగం మాత్రమేనని స్పష్టంగా అవగాహనం చేసుకోవాలి.

పట్టిక 15.1 కేంద్రప్రభుత్వ 1995-96 బడ్జెట్ - రాబడి, వ్యయాలు, లోటులు (రూ. కోట్లు)

వివరాలు	1993-94 (వాస్తవిక అంకెలు) 1	1994-95 (సవరించిన అంచనాలు) 2	1995-96 (బడ్జెట్ అంచనాలు) 3
I. రెవిన్యూ రాబడులు	75453	88770	100787
II. మూలధనపద్దు రాబడులు	55440	67502	66364
IIA. వసూలుచేసుకొన్న క్రితం కేంద్ర ఇతరులకు ఇచ్చిన రుణాలు, ఇతరరాబడులు	13143	12467	13730
IIB. రుణాలు, ఇతర బాధ్యతలు	42297	55035	52634
III. మొత్తం రాబడులు III=I+II	130893	156272	167151
IV. రెవిన్యూ వ్యయం	108169	122902	136328
V. మూలధన పద్దు వ్యయం, చెల్లింపులు	33684	39370	35823
VI. ప్రణాళికా వ్యయం	42855	48761	48500
VII. ప్రణాళికేతర వ్యయం	98998	113511	123651
VIII. మొత్తం వ్యయాలు VIII=IV+V or VI+VII	141853	162272	172151
IX. వడ్డీ చెల్లింపులు	36695	44000	52000
లోటులు			
1. రెవిన్యూ లోటు (1=I-IV)	32716	34132	35541
2. బడ్జెట్ లోటు (2=III-VIII)	10960	6000	5000
3. కోశలోటు (స్థూలంగా) (3=VIII-I-IIA or 3=2+IIB)	53257	61035	57634
4. ప్రాథమిక లోటు (4=3-IX)	23562	17035	5634
5. నికరకోశ లోటు (5=3-రాష్ట్రాలకు ఇచ్చిన చిన్న మొత్తాల పొదుపు రుణాలు	48257	51386	50634

మూలం : కేంద్రప్రభుత్వ బడ్జెట్ 1995-96

BRAOU

పట్టిక 15.1.1 స్థూల, నికర కోశ, ప్రాథమిక లోటులు - భారతదేశ ప్రభుత్వం
(స్థూలదేశీయోత్పత్తిలో శాతంలో)

సంవత్సరాలు	కోశలోటు		ప్రాథమికలోటు	
	స్థూలంగా	నికరంగా (Net)	స్థూలంగా	నికరంగా (Net)
	1	2	3	4
1990-91	8.33	5.73	4.32	3.35
1991-92	5.90	4.00	1.58	1.45
1992-93	5.72	4.30	1.29	1.66
1993-94	7.66	5.85	3.00	4.10
1994-95 (సవరించిన అంచనాలు)	6.70	4.80	1.87	1.75
1995-96 (బడ్జెట్ అంచనాలు)	5.50	4.12	0.54	0.91

మూలం: రిజర్వుబ్యాంకు వార్షిక నివేదిక 1994-95

గమనిక: నికర అంకెలు కేంద్రం రాష్ట్రాలకు, ఇతరులకు ఇచ్చిన రుణాలు పోగా లేదా కేంద్రం నికరంగాచెల్లించిన వడ్డీ.

ఉదాహరణకు 1995-96 సంవత్సరంలో కేంద్ర బడ్జెట్‌లో తెలిపిన ప్రణాళికా వ్యయం రూ. 4850 కోట్లుకాగా, ఆ సంవత్సరంలో సమిష్టి ప్రణాళికా పెట్టుబడి వ్యయం రూ. 172151 కోట్లు. అంటే మొత్తం ప్రణాళికా వ్యయంలో బడ్జెట్‌లో తెలిపిన రూ. 4850 కోట్లు 28 శాతం, ఈ 28 శాతం బడ్జెట్ పరమైన మద్దతును సూచిస్తుంది. మరొక విషయమేమంటే మొత్తం 1995-96 సంవత్సరం ప్రణాళికా పెట్టుబడి రూ. 172151 కోట్లుకాగా, దానిలో కేంద్ర ప్రణాళికా వ్యయం (కేంద్ర ప్రభుత్వం + కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు) రూ. 78849 కోట్లు లేదా 46 శాతం మాత్రమే, అంటే మిగతా 54 శాతం రాష్ట్రాల ప్రణాళికా విత్తమని గమనించాలి.

పట్టిక 15.1లో 5 రకాల లోటుల పరిమాణాలను సూచించడం జరిగింది. ఇవి కాకుండా, మరొక రెండు రకాల లోట్లు కూడా ఉండవచ్చు. మూలధన హద్దులోటు (లేదామిగులు), ద్రవ్యపరమైన (Monetised Deficit) లోటు.

మొదట పట్టికలో తెలిపిన 5 రకాల లోట్లను నిర్వచించి, ఇక్కడ వ్యాఖ్యానిద్దాం.

15.2.1 రెవెన్యూలోటు (Revenue Deficit)

ఇది రెవెన్యూ ఖాతాకు సంబంధించినది. రెవెన్యూ రాబడి (నిజమైన ఆదాయం లేదా పన్నుల, పన్నేతర ఆదాయం) రెవెన్యూ వ్యయం కన్న తక్కువ ఉన్నప్పుడు, రెవెన్యూ లోటు ఏర్పడుతుంది. రెవెన్యూ ఖర్చు, రెవెన్యూ రాబడికన్నా ఎక్కువగా ఉన్న భాగాన్ని రెవెన్యూ లోటుగా నిర్వచించవచ్చు. పట్టిక ప్రకారం ఇటీవలి మూడు సంవత్సరాలలో భారత ప్రభుత్వ రెవెన్యూ లోటు దాదాపు రూ 33000 కోట్ల నుంచి రూ. 36000 కోట్లవరకు ఉంది. 1977-78 సంవత్సరం వరకు రెవెన్యూ

ఖాతాలో మిగులు ఉండేది. 1978-79 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఈ ఖాతాలో లోటు ఏర్పడడం విచారకరం. అన్ని లోట్ల కంటే, ప్రధానంగా ఈలోటు ప్రభుత్వ విత్త స్థోమతను సూచిస్తుంది. దీనిని తగ్గించటానికి, వీలైతే మిగులు ఉండటానికి ప్రయత్నించాలి. రెవెన్యూ వ్యయంలోని పెరుగుదల వల్ల, అదనంగా నూతన సేవలు ప్రజలకు లభించవని గమనించాలి.

15.2.2 బడ్జెట్ లోటు (Budgetary Deficit)

దీనినే సమగ్ర Overall) బడ్జెట్ లోటు అని కూడా అంటారు. రెండు ఖాతాలలోని వ్యయాల నుంచి, రెండు ఖాతాలలోని రాబడులను తగ్గించినప్పుడు ఏర్పడే అంతర్యాన్ని బడ్జెట్ లోటుగా అర్థం చేసుకోవచ్చు. మరొక విధంగా చెప్పాలంటే ప్రభుత్వం యొక్క అన్ని రకాల చెల్లింపులు, (వ్యయాలు), అన్ని రకాల రాబడులు (ఆదాయం + ఋణాలు) కన్న అధికంగా ఉన్న అంతర్యాన్ని బడ్జెట్ లోటు అంటారు. దీనిని గణించడంలో రిజర్వ్‌బ్యాంక్ నుంచి ప్రభుత్వం తీసుకొనే తాత్కాలిక ఋణాన్ని ఉపేక్షించడం జరుగుతుంది. పట్టికలో తెలిపిన ప్రకారం 1993-94 సంవత్సరంలో ఈ లోటు సుమారు రూ. 11000 కోట్లు. 1995-96 సంవత్సరం అంచనా రూ 5010 కోట్లుకాగా, ప్రస్తుతం లభ్యమైన సమాచారం ప్రకారం ఈ లోటు 5 అంకెలలో ఉంటుందని భావిస్తున్నారు. (అంటే రూ. 100,00 కోట్లుకు పైగా).

15.2.3 కోశపరమైన లోటు (Fiscal Deficit)

ఇది ప్రభుత్వం యొక్క సమగ్ర విత్త శ్రేయస్సును, అన్ని రకాల ఋణాలను తెలుపుతుంది. దీనిని లెక్కించడానికి మూలధన ఖాతాలోని ఋణరాబడులను బడ్జెట్ లోటుకు కలుపుతారు.

ప్రభుత్వ ఆదాయం కన్నా (రెవెన్యూ ఆదాయం + మూలధన ఖాతాలో తెలిపిన కొన్ని రకాల రాబడులు ఉదాహరణకు తిరిగి కేంద్రానికి చెల్లించబడిన మాజీ ఋణాలు), ప్రభుత్వ వ్యయం అధికంగా ఉన్న తేడాను కోశపరమైన లోటుగా నిర్వచించవచ్చు. అంటే ఈ లోటును గణించటానికి కేంద్రం ఇచ్చిన ఋణాలతో సహా అన్ని రకాల చెల్లింపుల నుంచి కేంద్రం నిజమైన ఆదాయాన్ని తగ్గించాలి. ప్రస్తుతం దీని పరిమాణం సుమారు రూ 57634 కోట్లు. దీనిని స్థూల కోశపరమైన లోటుగా తెలపవచ్చు. దీని నుంచి రాష్ట్రాలు చిన్న పొదుపు మొత్తాలను సేకరించనందుకు ఇచ్చిన ఋణాలను తగ్గిస్తే, నికరకోశపరమైన లోటు తెలుస్తుంది. నికరకోశ పరమైనలోటు ప్రస్తుతం సుమారు రూ. 51000 కోట్లు. స్థూలకోశ లోటు భారాన్ని సులభంగా అర్థం చేసుకొనటానికి జాతీయాదాయంలో శాతంగా తెలుపుతారు. ప్రస్తుతం ఇది 6 శాతం (జి. డి.డి.పి నిష్పత్తి)

15.2.4 ప్రాథమిక లోటు (Primary Deficit)

గతంలోని ప్రభుత్వాలు తీసుకొన్న ఋణాల ప్రభావం, వర్తమాన ప్రభుత్వం నికర రాబడిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఏటేటా ప్రభుత్వం చెల్లించే వడ్డీ మొత్తంలో, ప్రధాన భాగం భూత కాలానికి సంబంధించినది కాబట్టి వడ్డీ చెల్లింపులు పోగా ఉన్న కోశపరమైన లోటును, ప్రాథమికలోటు అంటారు. ఇట్లా ప్రాథమిక లోటును లెక్కించటానికి స్థూల కోశపరమైన లోటునుంచి, వడ్డీ చెల్లింపులను మినహాయించాలి. 1995-96 సంవత్సరంలో వడ్డీ చెల్లింపులు రూ. 52000 కోట్లు, స్థూల కోశపరమైన లోటు రూ. 57634 కోట్లని పట్టిక 15.1 తెలుపుతుంది. కాబట్టి రూ.

57634 కోట్లలో రూ. 52000 రూ. తీసివేతగా ప్రాథమిక లోటు వస్తుంది. 5634 కోట్లు. ఇది జాతీయాదాయంలో షుమారు 1 శాతం వుంది.

15.2.5 ద్రవ్యపరమైన లోటు (Monetised Deficit)

చక్రవర్తి కమిటీ నివేదిక (1985) ననుసరించి భారత ప్రభుత్వం ద్రవ్యపరమైన లోటును కూడా ప్రకటిస్తున్నది. బడ్జెట్ లోటు కేంద్రప్రభుత్వం రిజర్వు బ్యాంకుపై ఏమేరకు ఆధారపడుతున్న విషయాన్ని పాక్షికంగా మాత్రమే తెలుపుతుంది. కేంద్రం రిజర్వు బ్యాంకు నుంచి తీసుకొన్న అన్ని రకాల విత్త సహాయాన్ని ద్రవ్యపరమైన లోటు ప్రతిబింబిస్తుంది. తాత్కాలిక కోశ బిల్లుల ద్వారా తీసుకొనే విత్తం మాత్రమే బడ్జెట్‌లోటు తెలుపుతుంది. అమ్మని దీర్ఘకాలిక సెక్యురిటీలను రిజర్వు బ్యాంకు తానుకొన్నట్లు భావించి, ఆమొత్తాన్ని ఇంకా సాధారణంగా ఇచ్చే తాత్కాలిక కోశ బిల్లుల మొత్తాన్ని కేంద్రానికి ఇస్తుంది. ఈ రెండింటి మొత్తాన్ని ద్రవ్యపరమైన లోటు తెలుపుతుంది. ఈ లోటు భావన ఉద్దేశమేమంటే, ప్రభుత్వం రిజర్వు బ్యాంకుపై విత్తానికి ఆధారపడటంవల్ల ఋణం తీసుకొనడంవల్ల), కరెన్సీ ఏ మేరకు అధికంగా జారీ అవుతున్నదో తెలపడం, సంక్షిప్తంగా, రిజర్వు బ్యాంకు ప్రభుత్వానికిచ్చిన నికర పరపతిలో పెరుగుదలరను ద్రవ్యపరమైన లోటుగా నిర్వచించవచ్చు. ఈ లోటు ఇంచుమించుగా బడ్జెట్ లోటు పరిమాణానికి సమానం, లేదా కొంత అధికంగా ఉండవచ్చు. అమ్మి కేంద్ర సెక్యూరిటీల విలువ రిజర్వు బ్యాంకు వద్ద ఎక్కువ ఉంటే, ద్రవ్యపరమైన లోటు బడ్జెట్‌లోటుకన్న చాలా ఎక్కువగా ఉంటుందని గమనించాలి.

15.2.6 మూలధన పద్దు లోటు

రెవెన్యూ ఖాతాలో లోటు ఉన్నట్లే, మూలధన ఖాతాలోకూడా లోటు ఉండవచ్చు. మూలధన చెల్లింపులు, మూలధన రాబడుల కంటే అధికంగా ఉన్న తేడాను మూలధనపద్దు లోటుగా నిర్వచించవచ్చు. గతంలో పెక్కు సంవత్సరాలలో ఈ ఖాతాలో లోటులు ఉండేవి. ప్రస్తుత సంవత్సరంలో ఈ ఖాతాలో మిగులు ఉన్నట్లు పట్టిక 15.1 తెలుపుతుంది. (మూలధన రాబడులు రూ. 66364 - మూలధన చెల్లింపులు రూ. 35828, రూ. 30536 మిగులు). ప్రభుత్వ విత్త శ్రేయస్సుకు, ప్రజాసంక్షేమానికి రెవెన్యూ మిగులు, మూలధన ఖాతాలోటు ఉండడం సముచితమని అర్థికవేత్తల అభిప్రాయం.

1996 సంవత్సరం వరకు భారతదేశంలో 3 రకాల లోటుల గురించి మాత్రమే దత్తాంశాలు అందుబాటులో ఉండేవి. ఇవి రెవెన్యూ, మూలధన, బడ్జెట్ లోటులు. చక్రవర్తి నివేదిక సిఫారసు ఆధారంగా ద్రవ్యపరమైన లోటు ప్రచారంలోకి వచ్చింది. ప్రభుత్వ దుబారా వ్యయం పెరిగి, ప్రభుత్వ ఋణాలు విపరీతంగా పెరగడంవల్ల ఇంకా అంతర్జాతీయ సంస్థల (ముఖ్యంగా ఐ.ఎం.ఎఫ్.) ప్రభావంగా, కోశపరమైన లోటు ఇంకా ప్రాథమిక లోటు భావనలు ప్రచారంలోకి వచ్చాయి. ప్రస్తుతం అంతర్జాతీయ, భారతీయ అర్థిక వేత్తలందరూ కోశపరమైన లోటు ప్రమాదాన్ని నొక్కి చెబుతున్నారు. రెవెన్యూ లోటు గురించి అంతగా పట్టించుకోవడం లేదు. ఇట్లాంటి దృక్పథం శోచనీయం. కోశపరమైనలోటు (అన్ని రకాల అధిక ఋణాలు) స్వతఃగా కీడు చేయదు. తీసుకొన్న ఋణాలను అనుత్పాదక వ్యయాలకు ఉపయోగించినప్పుడే హానికరం. అభివృద్ధి కలాపాలకు ఉపయోగించినంతకాలం, సత్ఫలితాలు కీడుకన్న అధికంగా ఉంటాయి.

BRAOU

ఇంతవరకు భారతదేశ కేంద్ర ప్రభుత్వం సోదాహరణంగా బడ్జెట్‌లోని ఖాతాలను, ముఖ్యమైన లోటులను, వాటి పరిమాణాలను వివరించి, వ్యాఖ్యానించాం. ప్రస్తుతం బడ్జెట్ లోటును పూరించడానికి అమలు చేసే లోటు ద్రవ్యవిధానాన్ని (Deficit Financing) సమగ్రంగా పరిశీలిద్దాం.

15.3 లోటు ద్రవ్య విధానం (Deficit Financing)

నికరంగా రెవెన్యూ, మూలధన ఖాతాలలో లోటు ఉన్నప్పుడు, బడ్జెట్ లోటు ద్వారా స్థూలజాతీయ వ్యయానికి, అదనపు వ్యయాన్ని ప్రత్యక్షంగా కల్పించడాన్ని లోటు ద్రవ్యవిధానం అంటారు. ప్రభుత్వం తన వ్యయానికి తన సాధారణ ఆదాయ, ఋణాలు సరిపోనపుడు కేంద్ర బ్యాంకు నుంచి అదనపు విత్త సహాయాన్ని పొందుతుంది. 1934 రిజర్వుబ్యాంకు చట్టం ప్రకారం, కేంద్రప్రభుత్వం రిజర్వుబ్యాంక్ నుంచి ఏమేరకైన సహాయాన్ని డిమాండ్ చేయవచ్చు, ఎట్లాంటి పరిమితి విధించబడలేదు. ప్రభుత్వ స్థూల వ్యయ, ఆదాయ వ్యత్యాసాన్ని లోటు ద్రవ్యవిధానం ద్వారా పూరిస్తారు.

15.3.1 లోటుద్రవ్య విధానం అవసరం, ప్రాముఖ్యం

జె. ఎం. కేన్స్‌తో ... అనేక ఆధునిక అభివృద్ధి ఆర్థికవేత్తలు లోటు ద్రవ్య విధానాన్ని సమర్థిస్తారు. కేన్సు వృద్ధి చెందిన దేశాలు ఎదుర్కొనే మాంద్య పరిస్థితులను పరిష్కరించడానికి "గోతిని త్రవ్వి తిరిగి పూడ్చండి." కరెన్సీను ముద్రించి ఖర్చు చేయండి అని సలహా ఇచ్చాడు. అయితే మూడవ ప్రపంచ దేశాల స్థితులు, సమస్యలు వేరు. అయినప్పటికీ కేన్సు సాహసోపేతంగా సూచించిన లోటు ద్రవ్యవిధానాన్ని వృద్ధి చెందుతున్న దేశాల ఆర్థికాభివృద్ధికి ఉపయోగించవచ్చు. ఈ దేశాలలోని నిరర్థకంగా ఉన్న శక్తివంతమైన మానవ, భౌతిక సంపదను సద్వినియోగం చేయడానికి ప్రభుత్వం పెద్ద మొత్తంలో అభివృద్ధి వ్యయాన్ని చేపట్టాలి. సాధారణ ఆదాయం, మార్కెట్ ఋణాలు, ...దుపు సరిపోవు, లోటు ద్రవ్యం అవసరం. లోటు ద్రవ్య విధానం అతిశక్తివంతమైన సాధన ఇది ప్రభుత్వానికి ఒక వరం లాంటిది, దాదాపు నిశుల్కంగా దానిని పొందవచ్చు. ఋణా... ...ని చౌక వనరుల సేకరణ మార్గం. కత్తి, బాంబుల వలెనే ఈ సాధనం కూడా మేలు చేస్తుంది, ... చేస్తుంది. దానిని ఏవిధంగా, ఏస్థితిలో, ఏ కలాపాలకు ఉపయోగిస్తారో అన్న విషయాలు లోటు ద్రవ్య విధానం యొక్క సాపేక్ష గుణ, దోషాలను నిర్ణయిస్తాయి. పథకాలు లేదా ఆర్థిక కలాపాలు రెండు రకాలు. ఉత్పాదక, అనుత్పాదక ఇంకా స్వల్ప, దీర్ఘకాలిక లేదా ఫలన కాలాలు కలిగిన కాలాపాలు: ఈ రెండు రకాల పథకాలు అవసరం. ఈ రెండింటిపై ఏ మోతాదులో పెట్టుబడి జరుగుతుందో దానిని బట్టి లోటు ద్రవ్యవిధానం యొక్క మంచి, చెడు ఫలితాలు ఆధారపడి ఉంటాయి. అంతేకానీ, స్వతఃగా లోటు ద్రవ్యవిధానం పనికిరాదని, సంప్రదాయ ఆర్థిక వేత్తలు తెలిపిన సంతులిత బడ్జెట్ ఉత్తమమని వాదించటం వివేకవంతమైంది కాదు. నాయ్‌నున్ సిద్ధాంతాన్ని లేదా సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని ఆధారంగా తీసుకొని, వివిధరంగాల మధ్య వనరులను సంతులితంగా కేటాయించినప్పుడు ద్రవ్యోల్బణ ప్రతి ద్రవ్యోల్బణ లేదా అల్ప, అధిక ఉత్పత్తులు ఏర్పడవు. లోటు ద్రవ్యవిధానం ఇట్లాంటి స్థితిలో మేలు చేస్తుంది. జడత్వంగా ఉన్న వనరులను క్రియాశీలకంగా ఉత్తేజపరచడానికి, నిరుద్యోగాన్ని తగ్గించడానికి, వృద్ధి ప్రక్రియను త్వరితం చేయడానికి ఏటేటా కొంతైనా లోటుద్రవ్యం అవసరం. ఈ వీడోమర్లు కూడా పారిశ్రామికంగా వృద్ధి చెందిన దేశాల మనుగడకు, పురోగతికి ఏటేటా నూతన ద్రవ్యం సప్లయ్‌ను సమర్థించాడు. గౌతం మాథూర్ వంటి ఆధునిక ఆర్థిక వేత్తలు లోటు ద్రవ్యవిధానం సమర్థవంతమైన చౌక విధానమని వాదించారు.

BRAOU

అయితే కొందరు ఆర్థికవేత్తలు ఈ విధానాన్ని అపోహల వల్ల ఇంకా వ్యవహారిక ఇబ్బందుల వల్ల తిరస్కరిస్తారు. సంప్రదాయ వాదులు ఇంకా ఆధునిక ద్రవ్య వాదుల (Modern-Monetarists) ద్రవ్యరాశి సిద్ధాంతాన్ని (Quantity Theory of Money) సంకుచితంగా, హేతువిరుద్ధంగా అర్థం చేసుకొని, లోటు ద్రవ్యవిధానం ద్రవ్యరాశిని పెంచి ద్రవ్యోల్బణ శక్తులను రెచ్చగొడుతుందని వాదించారు. వీరి వాదనలో కొంత సత్యము ఉన్నప్పటికీ, నిశిత పరిశీలనకు తట్టుకోలేదు. ద్రవ్యరాశి పెరిగినంత మాత్రాన, ద్రవ్యోల్బణం ఏర్పడదు. ద్రవ్యరాశి పెరుగుదల ద్రవ్యోల్బణానికి ఆవశ్యకనియమం (Necessary Condition) మాత్రమే, సర్వాప్తక నియమం (Sufficient Condition) కాదు. ఆర్థికవృద్ధి, ఉద్యోగిత పెరుగుదలకు పెట్టుబడి పెంచాలని అందరూ అంగీకరిస్తారు. పెట్టుబడిని పెంచడానికి వాస్తవ పొదుపే కాకుండా (Y-C=S expost), సంభావ్యపొదుపును లోటు ద్రవ్యం ద్వారా వాడవచ్చు.

సైద్ధాంతికంగా లోటు ద్రవ్యవిధానం చౌకగా, సులభంగా, సమర్థవంతంగా సహాయపడే సాధనం. కానీ వ్యావహారికంగా, దానిని ఉపయోగించడంలో పెక్కు సాధక బాధకాలున్నాయి. ప్రజాస్వామ్య దేశాలలో, జనరంజక (Populist) కలాపాలకు, అనుత్పాదక వ్యవహారాలను పరిపాలించే రాజకీయపార్టీ దానిని పెడదారిలో పెట్టి దుర్వినియోగం చేస్తున్నారు. కాబట్టి ఆర్థిక వేత్తలు, ప్రతిపక్షాలు లోటు ద్రవ్యం పరిమాణంపై పరిమితిని విధించాలని అభిప్రాయం వ్యక్తపరిచారు. ఇంతేకాకుండా, లోటుద్రవ్యం ద్రవ్యోల్బణం వింతగా ఉండాలంటే, స్వల్ప, దీర్ఘకాలిక ఫలన కాలంగల పథకాలపై (Short & Long gestation Projects) సంతులితంగా కేటాయించాలి. ఇట్లా చెప్పడం సులభం, కానీ అనువర్తింపచేయడం చాలా కష్టమైన పని. లోటు ద్రవ్యవిధానం అతి సున్నితమైన సాధనం లేదా శాస్త్రం. దానిని ఉపయోగించడంలో నేర్పు, ఆర్థికవ్యవస్థ పనిచేస్తున్న స్వభావాన్ని అర్థం చేసుకొనడం అవసరం.

15.4 భారతదేశంలో లోటు విధానం అమలుకు కారణాలు

ప్రణాళికల ఆరంభం నుంచి లోటు మొత్తం పెరగడానికి అనేక కారణాలున్నాయి. వాటిలో ప్రధానంగా కొన్నింటిని మనమిక్కడ పరిశీలిద్దాం.

(1) ప్రభుత్వం అనుత్పాదక కార్యక్రమాలపై చేసే వ్యయం ఎక్కువగా ఉంటున్నది. ప్రధానంగా ప్రభుత్వ యంత్రాంగపు ఖర్చు, రక్షణశాఖపై చేసే వ్యయం, కరువు బత్తెం మొదలైనవి.

(2) ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికల వ్యయానికి తగినంత ఆదాయాన్ని సాధారణ విధానాల ద్వారా పన్నును విధించడం, ప్రజల నుంచి ఋణాలు సహాయం అవసరం. అంతకు చాలకుంటే లోటు ద్రవ్య విధానం తప్పనిసరి.

(3) పన్నుల విధానం చాలా లోపభూయిష్టమైంది. పన్నులు సరిగా చెల్లించ కుండటం. పన్నుల వసూలుకు ఎక్కువ ధనం ఖర్చవడం, వ్యవసాయరం ఆదాయంపై పన్నుల మినహాయింపు ప్రధానంగా ఉన్నాయి. పన్నుల ద్వారా లభించిన ఆదాయం చాలకుంటే ప్రభుత్వం లోటు ద్రవ్య విధానం పై ఆధారపడుతోంది.

(4) స్వదేశంలో ఋణాలు పొందలేకపోవడం, బ్యాంకింగ్ సౌకర్యాలు సమర్థవంతంగా లేకపోవడంవల్ల కూడా లోటు ఏర్పడుతున్నది. అనేక మంది ప్రజల మధ్య పంచబడిన తక్కువ ఆదాయం తిరిగి రావడం లేదు. ఈ కారణాల వల్ల, రాబడి వ్యయం కన్న తక్కువగా ఉండి లోటు పెరగడానికి కారణమవుతోంది.

BRAOU

(5) ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించుకునే సందర్భంలో వివిధ రంగాలలో సాధించవలసిన అభివృద్ధిరేటును కూడా నిర్ణయించుకొంటుంది. వీటిని సాధించడానికి తగినంత ఆదాయం లేదా రాబడి సాధారణ విధానాల ద్వారా పొందలేని సందర్భంలో, లోటు ద్రవ్యవిధానాన్ని అవలంబిస్తుంది.

15.5 లోటు ద్రవ్యవిధానం - పరిమితులు

ముందుగా వివరించిన దుష్ఫలితాలు, పరిస్థితులకు ప్రధాన కారణం, లోటుద్రవ్యం ఒక నిర్ణీత పరిమితిలో ఉండక పోవడమే. భారతదేశంలో ప్రతిప్రణాళికలో లోటు ద్రవ్యమొత్తం ప్రారంభకాలంలో నిర్ణయించిన మొత్తం కన్న ఎక్కువగానే ఉంటున్నది. అయితే ఏదేశం లోనేనా ఒక గరిష్ఠ పరిమితిని నిర్ణయించడం చాలా కష్టం. ఒక సురక్షితమయిన పరిమితిని నిర్ణయించే సందర్భంలో కింద వివరించిన విషయాలను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

(1) లోటుమొత్తం ఆర్థికవ్యవస్థ అవసరాలకు సరిపోనంతగా మాత్రమే ఉండడం మంచిది. ఇది కింది విషయాలపై లోటుపరిమాణం ఆధారపడి ఉంటుంది.

(a) ద్రవ్యం సంఫరా, ధరల స్థాయి మధ్య గతంలో కలిగిన అనుభవాలు.

(b) జాతీయోత్పత్తి పెరుగుదలరేటు

(c) పరపతి - గుణకం రేటు

(d) ధరల పెరుగుదలను ఎదుర్కోడానికి ప్రజలకున్న సహనం.

(e) ఆర్థిక వ్యవస్థ ద్రవ్యత్వం కావడం.

(2) మిగులు బడ్జెట్‌ను పొందడానికి ప్రభుత్వం చేసే ప్రయత్నాలపై లోటు పరిమితిని నిర్ణయించవచ్చు.

(3) నిత్యావసరధర వస్తువుల ధరలు ఉద్యోగుల జీత భత్యాలు పెరగటం మొదలయిన వాటిపై కూడా లోటులు బడ్జెట్ నిర్ణయం ఆధారపడి ఉంటుంది.

పైన వివరించిన విషయాలు లోటు పరిమితిని నిర్ణయించడానికి చాలా ఉపకరిస్తాయి. లోటు ద్రవ్యవిధానం ఎక్కువ జనాభా, సంపన్న మయిన వనరులుగల దేశాలు ఆర్థికాభివృద్ధికి చాలా అవసరం. అయితే ఇది ఒక పరిమితిని దాటిన తరవాత అనేక దుష్ఫలితాలకు దారితీస్తుంది. ఈ రకమైన పరిస్థితి నేడు మనదేశంలో కూడా ఉంది.

15.6 లోటు ద్రవ్యవిధానం - జాగ్రత్తలు

లోటు ద్రవ్యవిధానం మంచి ఫలితాలు ఇచ్చేంతవరకు అమలుచేసుకోవచ్చు. ఈ విధానంపై పరిమితి విధించుకొని వ్యవస్థలో అభివృద్ధికి అనుకూలమైన పరిస్థితులను ఏర్పరచుకోవచ్చు. మనదేశంలో ఈ విధానంపై పరిమితిలేదు. అభివృద్ధి చెందిన దేశాలు ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నాయి.

BRAOU

(1) ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడనంతవరకు ద్రవ్యం సప్లయ్‌ని పెంచుకోవచ్చు.

(2) వినియోగవస్తువులు, అత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంచాలి.

(3) ఫలనకాలం తక్కువగా ఉండే పథకాలకు, పరిశ్రమలకు లోటు ద్రవ్య విధానాన్ని వర్తింపచేయాలి.

(4) జీతాలు, ద్రవ్యవేతనాలను పెంచడంతోపాటు ధరల మార్పును, ప్రతికార వలయాన్ని పరిశీలిస్తూ ఉండాలి.

15.7 బడ్జెట్ లోటు కూర్పు - పూరించే పద్ధతులు

ఇంతవరకు జరిగిన చర్చలో వివిధరకాల లోటులను, ముఖ్యంగా బడ్జెట్ లోటుకు సంబంధించిన లోటు ద్రవ్యవిధానాన్ని తెలుసుకొన్నాం. గత 45 సంవత్సరాలలో ఎంపిక చేసిన 4 సంవత్సరాలలో లోటుద్రవ్యం కూర్పులను, దానిని భర్తీ చేసే మార్గాలను ప్రస్తుతం పరిశీలిద్దాం. కావలసిన దత్తాంశాలను పట్టిక 15.2 లో పొందుపరచడం జరిగింది. పట్టిక ప్రకారం, రెవెన్యూ మూలధన ఖాతాలలోని లోటులు, మిగులుల పరిమాణాలను బట్టి సమిష్టి లోటు అంటే బడ్జెట్ లోటు ఏర్పడుతుంది. 1950-51 సంవత్సరంలో రూ 4 కోట్లు మాత్రమే లోటు ఏర్పడగా, 1980-81 లో 4 అంకెలను చేరుకొంది. 1990-91 లో రూ. 11000 పైగా, 1994 - 95 లో రూ 6000 కోట్లమేరకు లోటులు ఏర్పడ్డాయి.

పట్టిక 15.2 కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ స్వరూపం (రూ. కోట్లు)

వివరాలు	1950-51	19[illegible]	1990-91	1994-95
	1	2	3	4
A. రెవిన్యూ ఖాతా				
(i) జమలు	406	13829	57650	86,084
(ii) వ్యయాలు	347	15544	76212	118811
(iii) మిగులు (+) లేదా లోటు (-)	+59	-1715	-17562	-32,725
B. మూలధన ఖాతా				
(i) జమలు	104	9432	39015	59615
(ii) వ్యయాలు	182	10294	31800	32888
(iii) మిగులు (+) లేదా లోటు (-)	-78	-862	+ 7215	+26727
C. ఇతరాలు	+15	-	-	-
D. మొత్తంమీద లోటు (-) [A (iii) + B (iii) + C]	(-)4	(-)2577	(-)11347	(-)6000
ద్రవ్య సమీకరణ మార్గాలు				
ట్రెజరీ బిల్లులు (-) (RBI & అమ్మకం)	-16	-2754	-11769	-6000
(ii) నగదు నిల్వలు, పెరుగుదల +	+ 12	+177	+422	—

మూలం : R.B.I. Report on Currency & Finance Budget of Govt. of India 1994-95

BRAOU

ఈ లోటులను పూరించడానికి ప్రధాన భాగాన్ని రిజర్వుబ్యాంకుకు తాత్కాలిక కోశబిల్లులను అమ్మి మరికొంత లోటును ప్రభుత్వం తన నగదు నిలువలను తగ్గించి పూరించింది. నగదు నిలువల సర్దుబాటు సాధారణంగా అప్రధాన సాధనం కాబట్టి బడ్జెట్ లోటు భర్తీలోటు ద్రవ్యం ద్వారా జరుగుతుంది. బడ్జెట్ లోటు మేరకు, రిజర్వు బ్యాంకు నూతన ద్రవ్యాన్ని కోశబిల్లుల పూచీ ఆధారంగా ముద్రించి చలామణి చేస్తుంది.

15.8 ప్రణాళికల కాలాలలో లోటు ద్రవ్యం పరిమాణం

అంతిమంలో అమలులో ఉన్న 8వ ప్రణాళికతో సహా, పూర్తిచేసిన 7 పంచవర్ష ప్రణాళికలలో చేపట్టిన లోటు ద్రవ్య వనరులను పరిశీలిద్దాం. వివరాలను పట్టిక 15.3 లో తెలపడం జరిగింది.

పట్టిక 15.3 భారతదేశ పంచవర్ష ప్రణాళికలలో లోటుద్రవ్యం పాత్ర, జాతీయాదాయంలో బడ్జెట్ లోటు (శాతంలో)

ప్రణాళిక	లోటుద్రవ్యం		కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ లోటు (జీ.డీ.పీ.కు శాతం)
	అం[illegible]లోటు	వాస్తవిక లోటు	
	1	2	3
మొదటి ప్రణాళిక	290 (14)	333 (17)	0.65
రెండవ ప్రణాళిక	1200 (25)	954 (20)	1.58
మూడవ ప్రణాళిక	550 (17)	1133 (13)	0.83
నాల్గవ ప్రణాళిక	850 (5)	2060 (13)	1.04
ఐదవ ప్రణాళిక	1000 (3)	1354 (4)	0.66
ఆరవ ప్రణాళిక	5000 (5)	15684 (14)	1.54
ఏడవ ప్రణాళిక	14000 (8)	38545 (17)	1.38
ఎనిమిదవ ప్రణాళిక	20000 (15)	–	–
1992-93	3589 (6.8)	7202 (9.2)	1.16
1993-94	6000 (5.6)	9060 (9.8)	0.79

మూలం: పంచవర్ష ప్రణాళికలు, ఆర్థికసర్వేలు, భారత ప్రభుత్వం

గమనిక: బ్రాకెట్లలోని అంకెలు మొత్తం ప్రణాళికా వ్యయంలో శాతాలు. మూడవ కాలమ్‌లోని అంకెలు ఉజ్జాయింపులు శాతంలో

పట్టిక 15.3 ను పరిశీలిస్తే రెండు వాస్తవాలు తెలుస్తాయి. ప్రతి ప్రణాళికలో లోటు ద్రవ్యం పరిమాణం, దాని వాటా సమానంగా లేవు. దాని కనిష్ఠ, గరిష్ఠ పరిమాణం రూ 300 కోట్ల నుండి రూ. 39000 కోట్లవరకు లేదా 4 శాతం నుంచి 20 శాతం మేరకుంది. రెండో నగ్న సత్యమేంటే ప్రణాళికా వేత్తలు, సంప్రదాయ వాదుల సలహా మేరకు దాదాపు ప్రతిప్రణాళికలో లోటు ద్రవ్యవిత్తానికి అల్పస్థానం ఇచ్చినప్పటికీ, వాస్తవంగా ప్రణాళిక అంతానికి లక్ష్యానికి మించి లోటు ద్రవ్యాన్ని చేపట్టారు. ఎనిమిదోవ ప్రణాళిక కూడా ప్రచార నిమిత్తమై 5 శాతం వాటాను ఆపాదించింది. కాని లభ్యమైన మొదటి 2 సంవత్సరాల సమాచారం, లోటు ద్రవ్యం వాటా రెండింతలైంది. (5 శాతం నుంచి

BRAOU

దాదాపు 10 శాతానికి పెరిగింది.) అధిక లోటు ద్రవ్య విధానాన్ని ప్రభుత్వం, ప్రణాళికా వేత్తలు ప్రారంభంలో ఖండించినప్పటికీ, విధిలేనప్పుడు చౌకగా లభించే లోటు ద్రవ్యవనరులను సద్వినియోగం చేసుకొన్నారు, సమర్థించుకొన్నారు. లోటుద్రవ్యం నిజంగా ద్రవ్యోల్బణాన్ని కలిగిస్తే, మొదటి ప్రణాళికా కాలంలో 14 శాతంకు బదులు 17 శాతం మేరకు లోటు ద్రవ్యం వాడినప్పటికీ, ధరలు పెరగలేదు సరికదా, ధరలు రెండు సంవత్సరాలలో తగ్గాయి.

పట్టిక 15.3 3వ నిలువు వరుసలో బడ్జెట్ లోటును జాతీయాదాయానికి శాతంగా తెలపడం జరిగింది. బడ్జెట్ లోటు సుమారు 0.7 శాతం నుంచి 1.7 శాతం వరకు కలదు. ఏమైనప్పటికీ ప్రతి ప్రణాళికా విత్తానికి, ప్రతి వార్షిక బడ్జెట్‌లో లోటు ద్రవ్యవిధానం చేపట్టవలసి వచ్చింది. ద్రవ్యోల్బణంరేటు లోటు ద్రవ్యం పరిమాణం, వాటాతో సంబంధం లేకుండా, గత 45 సంవత్సరాలలో ప్రవర్తించింది.

15.9 సారాంశం

ఈ భాగంలో బడ్జెట్ కూర్పు, లోటుల స్వభావం, లోటుల రకాలను, వాటి పరిమాణాలను చర్చించాం. వివిధ రకాల లోటుల నిర్వచనాలతో సహా, వాటి పరిమాణాలను పరిశీలించాం. లోటుబడ్జెట్ సంబంధంగల లోటు ద్రవ్యవిధానం, అంటే రిజర్వు బ్యాంకు కోశ బిల్లుల పూచీపై తాత్కాలికంగా కేంద్రప్రభుత్వానికి అందచేసే విత్తాన్ని కొంత సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఎనిమిది పంచవర్ష ప్రణాళికల పెట్టుబడులకు లోటు ద్రవ్యం ఏ మేరకు తోడ్పడిందో తెలుసుకొన్నాం. ప్రణాళికలలో లోటు ద్రవ్యంతోసహా, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లోటులను కూడా పరిశీలించాం. లోటు ద్రవ్య పరిమాణం, వాటాకు, ద్రవ్యోల్బణానికి ప్రత్యక్ష సంబంధం లేదని కూడా గమనించాం.

BRAOU

15.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వానికి 40 పంక్తులలో జవాబులు వ్రాయండి.

1. లోటు ద్రవ్యవిధానం అంటే ఏమిటి? ఆవశ్యకతను తెలిపి వివిధ లోటుల భావనలను వివరించండి.

2. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో లోటు ద్రవ్యవిధానం ఎలా గణిస్తారు? లోటు విధానం అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రమే పరిమితమయిందా? తెలపండి.

3. భారతదేశంలో వివిధ ప్రణాళికలలో అవలంబించిన లోటు విధానాన్ని వివరిస్తూ ఈ విధానంవల్ల లాభనష్టాలను తెలుపండి.

4. లోటు విధానం పరిమితి దాటితే సంభవించే దుష్ఫలితాలు ఏమి? దాని నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలపండి.

15.11 పదకోశం

Deficit Financing : లోటుద్రవ్యవిధానం

Revenue Account : రెవెన్యూ ఖాతా

Capital Account	:	మూలధన ఖాతా
Sources of Revenue	:	ఆదాయ వనరులు
Balanced Budget	:	సమతౌల్య బడ్జెట్
Depression	:	ఆర్థిక మాంద్యం
Public Expenditure	:	ప్రభుత్వవ్యయం
Infrastructure	:	అవస్థాపన సౌకర్యాలు
Budget Deficit	:	బడ్జెట్ లోటు
Fiscal Deficit	:	కోశ(సంబంధమైన), (ఆర్థిక)లోటు
Revenue Deficit	:	రాబడి లోటు
Primary Deficit	:	ప్రాథమికలోటు
Monetised Deficit	:	ద్రవ్యపరమైనలోటు
Cash Reserves	:	నగదు నిల్వలు
Unproductive Expenditure	:	అనుత్పాదక వ్యయం
Inequalities	:	అసమానతలు
Plan Expenditure	:	ప్రణాళికా వ్యయం
Fiscal Expenditure	:	కోశసంబంధమైన వ్యయం
Inflation	:	ద్రవ్యోల్బణం
Accounts	:	ఖాతాలు, పద్దులు
Budget Estimates	:	బడ్జెట్ అంచనాలు
Revised Estimates	:	సవరించిన అంచనాలు

BRAOU

15.12 సంప్రదించవలసిన గ్రంథాలు

1. The Government of India : **"Economic Survey 1994-95"**
2. Reserve Bank of India : **Report on Currency and Finance, 1991-92**
3. The Government of India : **Budget at a Glance, 1992-93, 1993-94, 1994-95 & 1995-96**

4. Vaish, M.C. & Agarwal H.S. : **"Public Finance"**, V Edition, Wiley Eastern, 1992

5. Mankar, H.G. : **"Economic Policy and Economic Planning II"** Edition. New Age International, 1995

రచయిత: జి. చంద్రశేఖర్‌రావు
SIMs Dr. B.S. Rao

- - - -

BRAOU

భాగం-16 : కేంద్రప్రభుత్వ బడ్జెటేతర వనరులు - నిర్దేశిత ధరలు

విషయక్రమం

16.0 లక్ష్యాలు

16.1 పరిచయం

16.2 కేంద్రప్రభుత్వరంగ సంస్థల అంతరంగిక ఇంకా బడ్జెటేతర వనరులు

16.3 కార్యనిర్వాహక మండలి, పార్లమెంటు నియంత్రణలు పన్నులుకాని రాబడి, నిర్దేశిత ధరలు

16.3.1 పన్నుల రాబడులు

16.3.2 మూలధన రాబడులు

16.3.3 పన్నులుకాని రాబడులు

16.4 కేంద్రం యొక్క బడ్జెటేతర వనరులు, ప్రణాళికా విత్తం

16.5 ప్రపంచ వనరుల ప్రాముఖ్యతకు గల కారణాలు

16.6 నిర్దేశిత ధరలు

16.6.1 నిర్దేశిత ధరల విధానం ఉద్దేశాలు

16.6.2 నిర్దేశిత ధరలు కనిపించని పన్నులు

16.6.3 నిర్దేశిత ధరల గుణక ప్రభావం

16.6.4 నిర్దేశిత ధరల సవరణల వలన సమకూరిన రాబడి

16.6.5 కేంద్ర ప్రభుత్వ రంగ ప్రణాళిక పెట్టుబడి - కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల వాటా

16.7 సారాంశం

16.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

16.9 పదకోశం

16.10 సంప్రదింపు గ్రంథాలు

16.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- కేంద్రప్రభుత్వ అంతరంగిక బడ్జేతర వనరుల సేకరణ ఎలా జరుగునో **పరిశీలిస్తారు.**

BRAOU

- ప్రణాళిక విత్త మార్పులో వనరుల పాత్రను, దాని ప్రాముఖ్యతను తెలుసుకొంటారు.
- బడ్జెట్ సంబంధిత నిర్దేశిత ధరల విధానాన్ని కేంద్రప్రభుత్వం ఏవిధంగా పార్లమెంట్‌ను ఉపేక్షించి వనరులను సేకరించునో నిశితంగా పరిశీలిస్తారు.

16.1 పరిచయం

వనరుల సేకరణకు సంబంధించిన ఆరో ఖండంలో ఈ భాగం ఒక అంతర్భాగం. ప్రభుత్వ రంగ సంస్థల (Public Sector Enterprises) విత్తసేకరణ పద్ధతులను, ఆదేశిత ధరల సాధనంతో సహా చర్చించవలసిన అవసరముంది. సంక్షిప్తంగా చెప్పాలంటే ప్రభుత్వరంగ సంస్థలు ఏ మార్గాల ద్వారా ప్రణాళికా విత్తాన్ని సేకరిస్తాయి, వాటిపై పార్లమెంటు లేదా బడ్జెట్ నియంత్రణ ఏవిధంగా ఉంధో చర్చించడం జరుగుతుంది. భారత రాజ్యాంగం (Constitution) ప్రకారం, ప్రతి సంవత్సరం రాబోయే సంవత్సరానికి సంబంధించిన రాబడి వివరాలను కార్యనిర్వాహక మండలి (Executive Council), పార్లమెంటుకు విధిగా సమర్పించాలి. కేంద్రప్రభుత్వం దేశీయ, విదేశీయ అన్ని రకాల ద్రవ్య వ్యవహారాలను బడ్జెట్ లేదా "వార్షిక విత్త వివరణ (Annual Financial Statement)" ద్వారా తెలపాలి. అయితే రాజ్యాంగ నిబంధనలు ఉన్నప్పటికీ, కొన్ని వనరుల సేకరణ బడ్జెట్ పరిధినుంచి తప్పించుకొంటాయి. (escape the budgetary dragnet) ప్రభుత్వ రంగ సంస్థల ఆంతరంగిక వనరులు, వాటి బడ్జెట్ పరంకాని వనరులు ఈ కోవకు చెందుతాయి. ఇటీవలి కాలంలో నిర్దేశిత ధరలను బడ్జెట్ సమావేశానికి ముందు భారత ప్రభుత్వం పెంచడం ఆనవాయితిగా మారింది. కేంద్రం ఈ పద్ధతిద్వారా "పన్నులుకాని ఆదాయాన్ని" పెంచడం ఒక ముఖ్యమార్గంగా రూపొందింది ఇట్లా పెంచడానికి కేంద్రానికి పార్లమెంటు లేదా బడ్జెట్ అనుమతి అవసరం లేనందున, కార్యనిర్వాహక అధికారులకు ఈ పద్ధతి ఆకర్షనీయంగా ఉంటుంది. ముమ్ముందు ఈ భాగంలో కేంద్రప్రభుత్వ రంగ సంస్థల వనరుల సేకరణ గురించి, బడ్జెట్‌తో వాటి సంబంధాన్ని వివరిస్తారు.

16.2 కేంద్రప్రభుత్వరంగ సంస్థల ఆంతరంగిక వనరులు - బడ్జెటేతర వనరులు

ఇంతకుముందు తెలిపిన ప్రకారం, రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం తన అన్నిరకాల రాబడి, వ్యయాలను పార్లమెంటుకు తెలిపి, అనుమతి పొందవలసి ఉన్నప్పటికీ, కొన్ని వనరుల వివరాలు బడ్జెట్‌లో నమోదు చేయడం జరగదు. ఇవి కేంద్రం ఆధీనంలో వస్తుసేవలను ఉత్పత్తి చేసే సంస్థలకు (Public Enterprises) సంబంధించినవి. వీటి వనరులను ఆంతరంగిక, బడ్జెట్ పరంగాని వనరులని తెలుసుకొన్నాం. వాటి వస్తుసేవల ధరలను ప్రభుత్వం నిర్దేశించి, అధిక మొత్తాలను సంపాదించడానికి ప్రయత్నిస్తుంది. ఇట్లాంటి రాబడులే కాకుండా ప్రభుత్వరంగ సంస్థలు బాహ్యంగా వాణిజ్య పరమైన రుణాలను, బరిండ్లు, డిబెంచర్ల ద్వారా రాబడిని, సరకులు అమ్మినవారు ఇచ్చే పరపతి (Suppliers Credit) డిపాజిట్లు, అంతర్ సంస్థల నిధుల బదిలీల ద్వారా వనరులను సమకూర్చుకొంటాయి. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక వీటిని బడ్జెట్ పరంగాని వనరులని పేర్కొంది. పంచని లాభాలు, తరుగుదల (Depreciation), ఇంకా ఇతర నిధులను వాటి ఆంతరంగిక నిధులుగా తెలపవచ్చు. ఈ రెండు రకాల (బడ్జెట్ పరంగాని, ఆంతరంగిక) వనరులు బడ్జెట్ అంచనాలలో తెలపరు. బడ్జెట్‌లోని భాగం కానందువల్ల, పార్లమెంటుకు వాటిపై నియంత్రణ లోపిస్తుంది. అయితే కార్యనిర్వాహక మంత్రిమండలికి అది నియమించిన ప్రభుత్వరంగ సంస్థల అధికారుల ద్వారా ఈ నిధులపై విశేష అధికారాలున్నాయి.

BRAOU

16.3 కార్యనిర్వాహక మండలి, పార్లమెంటు నియంత్రణలు - పన్నుకాని రాబడి, నిర్దేశిత ధరలు

కేంద్రప్రభుత్వ రాబడిని స్థూలంగా 3 భాగాలలో విభజించవచ్చు. (a) పన్నులరాబడి (b) మూలధన రాబడులు (Capital receipts) (c) పన్నులు కాని రాబడులు. వీటిని వివరంగా పరిశీలిద్దాం.

16.3.1 : పన్నుల రాబడి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పరోక్ష, ప్రత్యక్ష పన్నుల ద్వారా లభించే ఆదాయాలను పన్నుల రాబడులంటారు. ఉదాహరణకు, వ్యవసాయ, వ్యవసాయేతర పన్నులు, కార్పొరేషన్, కంపెనీల లాభాలపై, సంపద, బహుమానంపై, వ్యయాలపై, ఎస్టేట్‌లపై, ఎక్సైజ్, కస్టమ్స్ సుంకాలు విధించగా, పన్నురూపంలో వచ్చే ఆదాయాలను దీని క్రిందికి వస్తాయి. పార్లమెంటుకు పన్నుల రాబడిపై గరిష్ఠ నియంత్రణ ఉంది. పన్నువేసే అధికారం, మూల్యాంకనం చేసే బాధ్యత దానికుంది. అయితే పన్ను ప్రతిపాదనలు (Proposals) ప్రభుత్వ ఆధీనంలో ఉండటంవల్ల, కార్యనిర్వాహక మండలికి పన్ను రాబడిపై కొంత అధికారం ముంది. ఋణాల రాబడిలో ప్రభుత్వ అధికారం పన్నులకన్నా అధికంగా ఉంది. ఋణాల గరిష్ఠ పరిమితిని నిర్ణయించడానికి పార్లమెంటుకు అధికారముంది. పన్నులుకాని రాబడి సేకరణలో ప్రభుత్వానికి చాలా స్వేచ్ఛ ఉంది, అంటే పార్లమెంటు అజమాయిషి చాలా స్వల్పం.

16.3.2 మూలధన రాబడులు

మూలధన వస్తువుల పెరిగిన విలువపై పన్నులు విధించగా వచ్చిన ఆదాయాలను మూలధన రాబడుల క్రిందికి వస్తాయి. రోడ్లు, భవనాలు, ఆనకట్టల నిర్మాణాల వంటి వాటిపై విధించే పన్నులపై వచ్చేవి. పట్టిక 16.1 వీటి సాపేక్ష వాటాలు. ఇటీవలి కాలం దత్తాంశాలను తెలుపుతుంది. పట్టిక ప్రకారం, వార్షిక బడ్జెట్ రాబడులకు పన్నులు దాదాపు సగాన్ని, మూలధన రాబడులు సుమారు మూడో భాగాన్ని, పన్నులుకాని రాబడులు సుమారు ఆరో భాగాన్ని సమకూర్చాయి. పార్లమెంటుకు వీటిపై వివిధ మోతాదులలో (Degrees) నియంత్రణ ఉంది.

BRAOU

పట్టిక 16.1 కేంద్ర బడ్జెట్‌లో మూడు రకాల రాబడుల వాటాలు (శాతంలో)

సంవత్సరం	పన్నుల రాబడి 1	పన్నులుకాని రాబడి 2	మూలధన రాబడి 3	మొత్తం 4
1988-89	51	14	35	100
1989-90	49	17	34	100
1990-91	48	13	39	100
1991-92	49	16	35	100
1992-93	49	17	34	100
1993-94	49	17	34	100

మూలం: Indian Public Finance Statistics 1993.

16.3.3 పన్నులుకాని రాబడులు

కేంద్రప్రభుత్వానికి పన్నులుకాని రాబడి నాలుగు ప్రధాన మార్గాల ద్వారా సమకూరుతుంది (a) **వడ్డీరాబడులు** (b) ప్రభుత్వరంగ సంస్థల ఆదాయం (c) వివిధ రకాల సేవల అమ్మకం (d) **బాహ్యగ్రాంట్లు. శాఖీయ** సంస్థల (Departmental Enterprises). ఉదాహరణకు భారత రైల్వేల నుంచి **మిగులు, శాఖీయంకాని** (Non-Departmental) సంస్థల ఉదాహరణకు ఎచ్.ఎం.టీ. ఎన్.టీ.పీ.సీ **ల** వంటి సంస్థలనుంచి ప్రభుత్వానికి సమకూరిన లాభాలు ఒకరకమైన పన్నుకాని రాబడులుగా **పేర్కొనవచ్చు**. పట్టిక 16.2 పన్నులుకాని రాబడుల మొత్తాలను, వాటి సాపేక్ష వాటాలను **తెలుపుతుంది.**

పట్టిక 16.2 పన్నులుకాని రాబడిలో నాలుగు ప్రధాన భాగాల ఆదాయాలు, వాటాలు (రూ. కోట్లు)

సంవత్సరం	1988-89	1989-90	1990-91	1991-92	1992-93	1993-94
వివరాలు	1	2	3	4	5	6
1. పన్నులుకాని రాబడి	9777	13688	11948	15866	20578	22223
వీటిలో రూ.కోట్లు	6973	8466	8738	10933	12436	14532
(a) వడ్డీరాబడి	(71)	(62)	(73)	(69)	(60)	65
(b) ప్రభుత్వరంగ సంస్థల	862	563	1066	2410	3861	3651
రాబడి	(9)	(4)	(9)	(15)	(19)	(17)
(c) బాహ్యగ్రాంట్లు	600	754	586	947	1104	1365
	(6)	(6)	(5)	(6)	(5)	(6)
(d) సేవల రాబడి	1104	1159	1015	1004	2300	1975
వీటిలో	(11)	(8)	(8)	(6)	11	(9)
(1) కోశసేవలు	729	836	563	518	1437	1247
సామాజిక సాంఘిక సేవలు	66	67	74	90	114	142
ఆర్థిక సేవలు	309	256	378	396	749	586

BRAOU

మూలం: GOI Budgets & Indian Public Finance Statistics

గమనిక : 1. బ్రాకెట్ల లోని అంకెలు శాతాలు

2. ఇతర రాదులను తెలుపనందువలన, వాటాల మొత్తం 100 కు సమానంగా ఉండదు.

పట్టిక ప్రకారం, వడ్డీ రాబడి వాటా మొత్తం పన్నులుకాని రాబడులలో సుమారు మూడింటిలో రెండుభాగాలు. ప్రభుత్వరంగ సంస్థల, సేవల రాబడి ఉమ్మడిగా సుమారు అయిదో భాగాన్ని మొత్తం పన్ను కాని రాబడిలో వాటాలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వరంగ సంస్థల రాబడి, సేవల రాబడి ప్రభుత్వం వాటి ఉత్పత్తులకు నిర్దేశించిన ధరలపై ప్రత్యక్షంగా ఆధారపడి ఉంటాయి. ఈ ధరలను

నిర్ణయించడంలో ప్రభుత్వానికి పార్లమెంటు అనుమతి అవసరంలేదు. నిర్దేశిత ధరలను పెంచడంవల్ల పన్నులుకాని రాబడికి సంబంధిత బడ్జెట్ పరమైన ఆదాయం పెరుగుతుంది. గమనించవలసిన విషయం ఏమంటే ఈ రాబడులను బడ్జెట్ అంచనాలలో చేర్చినప్పటికీ, నిర్దేశిత ధరల సవరణలు లేదా సర్దుబాట్లు (revisions of administered prices) సాధారణంగా బడ్జెట్ పరంగానివి. అంటే నిర్దేశిత ధరలను పెంచే ప్రతిపాదనలు బడ్జెట్‌లో చేర్చరు. నిర్దేశిత ధరలను పెంచడం వల్ల ప్రభుత్వరంగ సంస్థల మొత్తం పంచని లాభాలు పెరుగుతాయి. పెరిగిన ఈ లాభాలు వాటి ఆంతరంగిక వనరులలో ఒక ముఖ్య భాగమని, వాటిని బడ్జెట్‌లో ఇక్కడ తెలపరని గుర్తించుకోవాలి. ఇట్లా ప్రభుత్వం దొడ్డిద్వారం ద్వారా తన లోటును భర్తీ చేసుకోడానికి, ప్రణాళికా విత్తాన్ని పెంచటానికి ప్రయత్నిస్తుంది.

16.4 కేంద్రం తాలుకు బడ్జెటు పరంగాని వనరులు, ప్రణాళికా విత్తం

ఇంతకు ముందు తెలిపిన ప్రకారం ప్రభుత్వరంగ సంస్థల పంచని లాభాలు, తరుగుదల నిధి, బాహ్యవాణిజ్య రుణాలు, డిపాజిట్లు మొదలగునవి. బడ్జెట్ పరంగాని, ఆంతరంగిక వనరులు ప్రభుత్వ వార్షిక బడ్జెట్‌లో చూపించడం జరగదు. వీటిలో పంచని లాభాలు, తరుగుదల నిధితో సహా ఇతర నిధులను ఉమ్మడిగా ఆంతరంగిక వనరులంటారు వాణిజ్యపరమైన రుణాలు, డిపాజిట్లు, అమ్మకం దారులు ఇచ్చే పరపతి, డిబెంచర్లు బాండ్ల ద్వారా పొందిన నిధులను ఎనిమిదవ ప్రణాళిక బడ్జెట్ పరంగాని వనరులంటారు. అయితే, విశాలంగా విచారిస్తే రెండు రకాల రాబడులను "బడ్జెట్ పరంగానివి" గా తెలుపవచ్చు. ఇటీవలి కాలంలో ఇట్లాంటి వనరులు ప్రణాళికా విత్తంలో ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. ఈ సత్యాన్ని పట్టిక 16.3 ద్వారా సులభంగా గమనించవచ్చు.

16.3 పట్టిక కేంద్ర ప్రణాళికా పెట్టుబడిలో ప్రభుత్వరంగ సంస్థల వాటా (శాతంలో)

BRAOU

సంవత్సరం	ప్రభుత్వ రంగ సంస్థల వాటా	ప్రభుత్వ రుణాలు మూలధన రాబడుల వాటా
	1	2
1988-87	26	39
1987-88	32	58
1988-89	30	58
1989-90	43	40
1990-91	46	36
1991-92	50	43
1992-92	52	38
1993-94	54	35

మూలం : Indian Public Finance Statistics

కేంద్రవార్షిక ప్రణాళికా విత్తానికి ప్రభుత్వరంగ సంస్థలు దాదాపు సగభాగాన్ని అందిస్తున్నట్లు పట్టిక ద్వారా స్పష్టమవుతుంది. ఇది కాకుండా, ఋణవిత్తం మూలధన రాబడి మరొక ప్రధాన విత్త ఆధారమని కూడా పట్టిక సూచిస్తుంది. సాపేక్షంగా ప్రభుత్వరంగ సంస్థల వాటా ఇటీవలి

కాలంలో భాగా పెరిగినట్లు గమనించితిమి. వీటి వాటా పెరగటానికి కారణమేమంటే ప్రభుత్వ వర్తమాన ఖాతాలో లోటు ఏర్పడడం, ఋణాల భారాన్ని తగ్గించుకోవాలన్న ప్రయత్నం శోచనీయమైన విషయమేమంటే ప్రభుత్వరంగ సంస్థ తమ వాటాను పెంచుకొనడంలో పంచని లాభాలపై ఎక్కువ ఆధారపడకుండా, మార్కెట్ రుణాలను, డిపాజిట్లను, డిబెంచర్ల-బాండ్ల అమ్మకాన్ని పెంచి రాబడులను పెంచుకొంటున్నాయి. అంటే వాటి స్వంత నిధులవాటా చెప్పుకోతగినంత అనుపాతంలో లేదు. ఇట్లా ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ పొదుపు, మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడుతున్నాయి. శాఖీయ, శాఖీయంకాని సాధారణ ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడి విత్త సేకరణ గురించి విచారిద్దాం. ఈ రెండు రకాల సంస్థలలో, శాఖీయ సంస్థల (రైల్వేలు, ముద్రణాలయం, మొ.) వాటా సాపేక్షంగా తక్కువ - సుమారు 30 శాతం అంటే ఇతర ప్రభుత్వరంగ సంస్థలు (శాఖీయంకానివి, వీటి సంఖ్య ప్రస్తుతం 245) 70 శాతం మేరకు విత్తాన్ని సేకరిస్తున్నాయి.

16.5 ప్రభుత్వరంగ సంస్థల వనరుల ప్రాముఖ్యతకు గల కారణాలు

కింద తెలిపిన కారణాల వల్ల ప్రభుత్వ, ప్రణాళికా విత్తాలకు ప్రభుత్వరంగ సంస్థల వనరులకు ప్రాముఖ్యత విశేషంగా ఉంది.

(1) ఇదివరకే తెలిపిన ప్రకారం కేంద్ర ప్రణాళికా మొత్తం పెట్టుబడిలో, వాటి వాటా దాదాపు 50 శాతం. ప్రభుత్వ వర్తమాన ఖాతాలోని మిగులు దిగజారడంవల్ల, రుణాత్మకంగా మారడంవల్ల ఈ సంస్థల వనరులకు ప్రాధాన్యత చేకూరుతున్నది. రుణాత్మక వర్తమాన ఖాతా మిగులు అర్థమేమంటే సాధారణ పరిపాలనా వ్యయానికి, ప్రభుత్వం అభివృద్ధి విత్తానికి సేకరించిన నిధులలో కొంత భాగాన్ని అనుత్పాదక వ్యయంగా మార్చవలసి వస్తున్నది.

(2) ప్రభుత్వ విధానాలను అంటే ప్రజాక్షేమ కలాపాలను చేపట్టడానికి ప్రభుత్వరంగ సంస్థల ద్వారా ప్రైవేట్ లేదా మార్కెట్ పరంగా నిధులను సేకరించడం అవసరం. వీటి ద్వారా మార్కెట్ పరమైన ప్రైవేట్ మిగుళ్ళను సమీకరించడం ద్వారా, ప్రభుత్వ వనరుల కొరత (Resource cruch) ఒత్తిడి తగ్గుతుంది. అయితే మాధ్యమిక, దీర్ఘకాలంలో ఇట్లాంటి నిధుల సేకరణ వల్ల ప్రభుత్వరంగ సంస్థల వడ్డీ భారం పెరుగుతుంది. ఒకవిధంగా రుణభారాన్ని సమర్థించవచ్చు. గత రెండు, మూడు దశాబ్దాలలో అనేక ప్రభుత్వరంగ సంస్థలు విత్తపరంగా బలహీనంగా ఉన్నాయి. నష్టాలకు గురిఅయ్యాయి. ఇట్లాంటి నష్టాలను, అల్పరాబడులను నివారించి, వాటి మనుగడను పటిష్ఠం చేయడానికి, ఈ సంస్థలను బాధ్యతాయుతమైన వాటిగా (accountable) తీర్చి దిద్దటం అవసరం. తమ ప్రణాళికా విత్తాన్ని తామే సేకరించుకొని, వడ్డీను చెల్లించినప్పుడు అవి బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తాయన్న ఆశాభావముంది.

(3) ప్రభుత్వరంగ సంస్థల వనరుల పెరుగుదలవల్ల ప్రభుత్వానికి (కార్యనిర్వాహక మంత్రిమండలి. పార్లమెంటు నియంత్రణ నుంచి స్వేచ్ఛ లభిస్తుంది. కారణమేమంటే, ఈ సంస్థల అనేక రాబడులు బడ్జెట్‌లో భాగం కావు, పార్లమెంటు అనుమతి అవసరం లేక పోవడం, అయితే ఈ స్వేచ్ఛ ఒక విధంగా కీడుకు, దుర్వినియోగానికి దోహదపడుతుంది. ప్రజాకర్షణీయ (Populist) చర్యలను చేపట్టడానికి ప్రభుత్వానికి వీటి నిధులవల్ల అవకాశం లభిస్తుంది. వీటిని అమలు చేయడానికి వర్తమాన ఖాతా మిగులును శూన్యం చేసి లేదా రుణాత్మకంగా మార్చి, అభివృద్ధి విత్తానికి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థల ఆంతరంగిక, బడ్జెట్ పరంగాని వనరులపై ఆధారపడుతుంది. ఇట్లా ప్రస్తుతం భారత దేశంలో జరగడం శోచనీయం. ఈ పతనాన్ని నిలుపుచేయాలి.

ప్రభుత్వ రంగ సంస్థల రాబడుల స్థాయి, పంచకుండా నిలువ ఉంచుకొన్న వాటి లాభాలు, ఇతర నిధులు వాటి ధరల విధానంపై గణనీయంగా ఆధారపడి ఉంటాయి. (ధరల విధానమేకాకుండా, వాటి ఉత్పాదకత, ఉత్పత్తి వ్యయాల స్థాయులపై కూడా వాటి విత్తశ్రేయస్సు ఆధారపడి ఉంటుందని గమనించాలి). ఈ సంస్థల, ఇతర ప్రభుత్వ సేవల నిర్దేశిత ధరలను పెంచినప్పుడు, వాటి అంతరంగిక విత్త వనరులు వృద్ధి చెందడమే కాకుండా, ప్రభుత్వానికి పంచిన లాభాల, మూలధన ఋణాలపై ఇచ్చిన వడ్డీల వల్ల ఆదాయం పెరుగుతుంది. ఇంతేకాకుండా ప్రభుత్వం భరించే సబ్సిడీ భారం కూడా తగ్గుతుంది. ఇట్లా ప్రభుత్వ వనరుల కొరత సమస్యకు "నిర్దేశిత ధరల" ఉపయుక్త విధానం ఒక పరిష్కార మార్గమని తెలపవచ్చు.

16.6 నిర్దేశిత ధరలు (Administered Prices)

ఇంతవరకు నిర్దేశిత లేదా మార్కెట్ శక్తుల ఆధారంగా నిర్ణయించబడని ధరల ప్రాముఖ్యతను, పెరుగుతున్న వాటి ప్రాధాన్యతను పరిశీలించాం. ప్రస్తుతం నిర్దేశిత ధరల భావనను, వాటి ఉద్దేశాలను, వాటి సవరణలలో ఇమిడి ఉన్న ప్రభావాలను కొంత విపులంగా పరిశీలిద్దాం.

గార్డినర్ మీన్స్ అనే వ్యక్తి మొదటి సారిగా నిర్దేశిత ధరల భావనను ప్రవేశపెట్టాడు. క్రయ, విక్రయ దారుల బేరసారాల వల్ల కాకుండా, పరిశ్రమలలో ధరల నిర్ణయం యాజమాన్య నిర్ణయాల (managerial decisions) వల్ల జరుగుతుందని అతను సూచించాడు. ఈ కారణం వల్ల "నిర్దేశిత ధర" అన్న పదం వాడుకలోకి వచ్చింది. వాటాల, ఇతర మార్కెట్లలో చర్య ప్రతిచర్యల ఫలితంగా ఏర్పడే ధరలకు విరుద్ధంగా నిర్దేశిత ధరలు ఏకపక్షంగా అమలు చేయబడుతాయి. సాధారణ మార్కెట్ ఆధారిత ధరలు సప్లయ్, డిమాండ్‌ల సాపేక్ష కొరతలను బట్టి స్పందించి క్రయ, విక్రయ దారుల బేరాల ప్రభావాన్ని కలిగి ఉంటాయి. అంటే మార్కెట్ ధరలు అనిశ్చితంగా, తరుచుగా మార్పుచెందే విధంగా ఉంటాయి. వీటికి విరుద్ధంగా, నిర్దేశిత ధరలు యాజమాన్య నిర్ణయాల వల్ల రూపొందడంవల్ల ఎక్కువ స్థిరంగా, అంచనా వేయటానికి వీలుగా, తక్కువ బదుదొడుకులతో ఉంటాయి.

16.6.1 నిర్దేశిత ధరల విధానం ఉద్దేశాలు

ప్రభుత్వపరంగా నిర్ణయించిన ధరలు రెండు రకాల ఉద్దేశాలను సాధించడానికి సహకరిస్తాయి. వాటిలో ఒకటి ప్రమేయ (functional) ఉద్దేశం. ఉదాహరణకు ఒక వస్తువు లేదా సేవ వినియోగాన్ని పెంచి సంక్షేమాన్ని వృద్ధి చేయడం, ఆరోగ్యానికి భంగకరమైన సిగరేటు, సారా వినియోగాన్ని తగ్గించి ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, చౌకధరలకు అవస్థాపన సౌకర్యాలను, ఉత్పాదకాలను సరఫరా చేసి పెట్టుబడులను పెంపొందించడం. నిర్దేశిత ధరల రెండవ ఉద్దేశం. విత్తపరమైనది - ప్రభుత్వానికి కావలసిన నిధులను సేకరించడం. ఇటీవలి కాలంలో ఈ రెండో ఉద్దేశానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. కారణమేమంటే రెవెన్యూ ఖాతాలోని ప్రణాళికేతర వ్యయం (Non-Plan Expenditure in Revenue Account) రాబడిని మించి పోవడం. పెరుగుతున్న ప్రణాళికేతర వ్యయానికి ఒక కారణమేమంటే గత 5 దశాబ్దాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ వ్యయాలు. (Maintenance Costs). పలు రకాల సామాజిక, ఆర్థిక కార్యక్రమాలు, పథకాలు, సంస్థలు, స్థాపించబడ్డాయి. వీటన్నింటికీ సిబ్బంది వ్యయం, ఉత్పాదకాల వ్యయం, అవస్థాపన వ్యయం అవసరం కాబట్టి కేంద్రం యొక్క సబ్సిడీ భారం పెరిగింది. అనేక శ్రేయో పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు స్వయం - విత్త (Self-financing) అంశాలు కావని ఇక్కడ గుర్తుంచుకోవాలి. రాజకీయ, సాంఘిక

కారణాల వల్ల వ్యవసాయ ఉత్పాదకాల వస్తువుల అమ్మకంలో ప్రభుత్వం సబ్సిడీలను పెద్ద స్థాయిలో భరించడం జరుగుతున్నది. ఈ కారణాల వల్ల కాలానుగతంగా కేంద్రం రెవెన్యూ రాబడి, ప్రణాళికేతర ఇంకా సాధారణ వ్యయాలకు సరిపోవడం లేదు. వీటి మధ్యగల తేడాను పూరించడానికి కేంద్రం అనేక అదనపు వనరుల సేకరణ చర్యలను అమలు చేస్తున్నది. ఇట్లాంటి చర్యలలో ఒక ముఖ్యమైన చర్య ప్రభుత్వరంగ సంస్థల ఉత్పత్తుల నిర్దేశిత ధరలను ఊర్ధ్వంగా సవరించడం (upward revision)

16.6.2 నిర్దేశిత ధరలు కనిపించని పన్నులు (Concealed Taxation)

ప్రభుత్వం ఇంకా దాని ఆధీనంలో ఉన్న ఉత్పత్తి సంస్థలు సరఫరా చేసే పెక్కు వస్తుసేవల విషయంలో ఏకస్వామ్య మార్కెట్ ఉంటుంది. అంటేవాటి వస్తుసేవల ధరలు ఏ స్థాయిలో నిర్దేశించినప్పటికీ, ప్రత్యామ్నాయ అవకాశాలు లేనందువల్ల, ప్రజలు తప్పనిసరిగా వాటిని కొంటారు. అంటే వాటి ధర డిమాండ్ వ్యాకోచత్వం అల్పం (Less price elasticity of demand). ఈ కారణంవల్ల నిర్దేశిత ధరల సవరణలను (revisions) దాగి ఉన్న లేదా కనపడని పన్నుగా అన్వయించవచ్చు. పన్ను అంటే పొందే ప్రయోజనంతో సంబంధంలేని నిర్బంధ చెల్లింపు. కాబట్టి నిర్దేశిత ధరలు కూడా నిర్బంధ చెల్లింపులని తెలుపడంతో సందేహం లేదు. ఏకస్వామ్య అధికారం వల్ల రైళ్ళు, టెలిఫోను, తంతితపాలా సేవలకు సమీప ప్రత్యామ్నాయాలు లేవు. కాబట్టి వీటి రేట్లను, ధరలను పెంచినప్పుడు, అధిక సంఖ్య ప్రజలు ఇబ్బందిగా ఉన్నప్పటికి వాటిని డిమాండ్ చేస్తారు.

16.6.3 నిర్దేశిత ధరల గుణక ప్రభావం

నిర్దేశిత ధరలకు గుణక ప్రభావాన్ని (Multiplier Effect Snow ball effect) ఉంటుంది. ఝూమండల్ ఆర్థికవేత్తల ఒక అధ్యయనం ప్రకారం (Economic & political weekly, Aug 15, 1987), 1970-71 - 1983-84) కాలంలో గ్యాసు, ముతుక నూనె (Crude oil) నిర్దేశిత ధరలు 16 రెట్లు, బొగ్గు 8 రెట్లు, పెట్రోలియం వస్తువులు 4 రెట్లు, ఇతర నిర్దేశిత ధరలు 2 రెట్లు పెరిగాయి. ఇదే కాలంలో అన్ని వస్తువులకు ధరలు 2.2 రెట్లు పెరిగాయి. పైన తెలిపిన 6 వస్తువులు ఇంకా విద్యుచ్ఛక్తి, రైలు చార్జీలు, సిమెంటుతో సహా 9 వస్తువుల నిర్దేశిత ధరల ప్రభావాన్ని మాత్రమే పరిగణిస్తే, సూచించిన కాలంలో వాటి ప్రథమ స్థాయి (First round) ప్రభావం సగటు ద్రవ్యోల్బణంలో 50 శాతం మేరకు ఉందని అంచనా వేశారు. వీటి ప్రభావంవల్ల జరిగిన వేతనాల, ఇతర సర్దుబాట్లను గణిస్తే 9 నిర్దేశిత ధరలకు మొత్తం ప్రభావం సార్వత్రిక ద్రవ్యోల్బణాన్ని (ధరలను) పెంచడంలో 60 శాతం వాటా ఉంది. గమనించవలసిన విషయమేమంటే, ఈ 9 వస్తువులు అన్ని రకాల వస్తుసేవల ఉత్పత్తికి కీలకమైనవి. ఈ ఆర్థికవేత్తల అంచనాలు 50 - 60 శాతం ప్రభావాన్ని సూచించగా, అధికార అంచనాల ప్రకారం వాటి ప్రభావం 24 శాతం మాత్రమేవి. అయితే అధికార అంచనాలు తక్కువ అంచాలని చాలామంది అంగీకరించారు. ఏమైనప్పటికీ, ఇతర కారకాలతో సహా నిర్దేశిత ధరల పెరుగుదలకు సార్వత్రిక ద్రవ్యోల్బణంపై విశేష ప్రభావం ఉంటుంది.

16.6.4 నిర్దేశిత ధరల సవరణల వల్ల సమకూరిన అదనపురాబడి

నిర్దేశిత ధరలను పెంచడంవల్ల కేంద్రానికి సమకూరిన అదనపు రాబడి గురించి కొన్ని అంచనాలు అందుబాటులో ఉన్నాయి. పట్టిక 16.4 లో కొన్ని రకాల నిర్దేసిత ధరల ను పెంచడంవల్ల సమకూరిన ఆదాయం వివరాలు తెలపడం జరిగింది.

BRAOU

పట్టిక 16.4 నిర్దేశిత ధరల సవరణ - కేంద్రానికి సమకూరిన రాబడి

(రూ . కోట్లు)

వివరాలు	1988-89 1	1989-90 2	1990-91 3	1991-92 4	1992-93 5	1993-94 6
1. రైళ్ళు	622	876	892	584	1366	1848
2. తపాలా సమాచారము	549	0	645	0	0	0
3. కేంద్ర బడ్జెట్ లోటు	7940	11750	10772	7032	7202	4314
4. కేంద్రం బడ్జెట్ లోటులో రైళ్ళు, తపాలా, సమాచారాల వాటా (శాతంలో)	15	7	14	8	19	43

మూలం : Indian Public Finance Statistics 1991-1993

పట్టిక 16.4 ప్రకారం, రేట్లు చార్జీల పెరుగుదలవల్ల అదనంగా లభించిన ఆదాయం గణనీయంగా ఉంది. రైళ్ళ, సమాచార శాఖల అదనపు రాబడి కేంద్రప్రభుత్వ బడ్జెట్ లోటులో 10 శాతం నుంచి 40 శాతం వాటాలను కలిగి ఉన్నాయి. మరొక విధంగా తెలిపితే, వాటి రేట్లను చార్జీలను పెంచకపోతే, ఆ మేరకు (10 శాతం - 40 శాతం) బడ్జెట్ లోటు అధికంగా ఉండేది. 1988-89 సంవత్సరానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల (రైళ్ళ తపాలా సమాచార మినహా) అదనపు రాబడిని పరిశీలిద్దాం. ఈ సంవత్సరంలో వాటి అదనపు ఆదాయం (నిర్దేశిత ధరల పెరుగుదలవల్ల) రూ 1172 కోట్లు. ఇది సుమారుగా రైళ్ళ సమాచారం శాఖల అదనపు ఆదాయానికి సమానం. ఇట్లా నిర్దేసిత ధరలను పెంచడం ద్వారా కేంద్రానికి, దాని ఆధీనంలోని సంస్థలను అధిక రాబడులు సమకూరుతున్నాయి.

BRAOU

16.6.5 కేంద్ర ప్రభుత్వరంగ ప్రణాళిక పెట్టుబడి - కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల వాటా

ఈ భాగాన్ని ముగించటానికి ముందు 8వ పంచవర్ష ప్రణాళికకు ప్రభుత్వరంగ సంస్థ విత్త సేవను మరొక సారి తెలుసుకొందాం. 8వ ప్రణాళిక సమిష్టి ప్రభుత్వ+ప్రైవేటు నికర పెట్టుబడి లక్ష్యం రూ7,98,000 కోట్లు. దీనిలో ప్రభుత్వరంగ స్థూల పెట్టుబడి (outlay) రూ 4,34, 100 కోట్లు. ఈ రూ. 4,34,100 కోట్లలో కేంద్రప్రభుత్వరంగ (Central Public Sector) ప్రత్యక్షంగా రూ. 3,32,615 కోట్లను, రాష్ట్రాల ప్రణాళికా సహాయానికి రూ 78500 కోట్లు ఖర్చు చేయడమవుతుంది. పట్టిక 16.5 లో రూ. 3,32,615 కోట్లు వనరులను ఏమార్గాల ద్వారా సేకరించబడుతుంది. కేంద్రప్రభుత్వరంగ సంస్థలు ఎంత సమకూరుస్తాయి అనే వివరాలు తెలుపడం జరిగింది.

పట్టిక 16.5 కేంద్రప్రభుత్వ రంగ 8వ ప్రణాళికా (1992-97) విత్త ఆధారాలలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల వాటా

వివరాలు	అభివృద్ధి విత్తం (రూ. కోట్లు) 1	వాటా (శాతంలో) 2
1. వర్తమాన ఖాతాలోని మిగులు	22020	7
2. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నిధులు	144140	43
3. రుణాలు, మూలధన రాబడులు	117755	35
4. లోటు ద్రవ్యం	20,000	6
5. నికర విదేశ సహాయం	28700	9
మొత్తం	3,32,615	100

మూలం : 8th 5-year plan, Vol -I, p. 115

పట్టిక 16.5 ప్రకారం కేంద్రప్రభుత్వ రంగ సంస్థల వ్యక్తిగత వాటా ఇతర 4 వైయక్తిక వాటాలకన్న అధికంగా ఉంది. ఖచ్చితంగా చెప్పాలంటే ఈ సంస్థల వాటా 43 శాతం మరొక విషయాన్ని గుర్తుంచుకొందాం. వర్తమాన ఖాతా రాబడిలోని మిగులు యొక్క సేవ 7 శాతం గా అంచనావేయడం జరిగింది. ఇది నిజంగా సాధించడానికి నిర్దేశిత ధరలను గణనీయంగా 1992-97 కాలంలో పెంచవలసి ఉంది. గతించిన 8వ ప్రణాళికా మొదటి 3 సంవత్సరాలలో బొగ్గు, ఉక్కు, ఖనిజ నూనెలు, రైలు, సమాచార సేవల, ఛార్జీలు ఎరువుల, ఇతర వస్తువుల ధరలు విశేషంగా పెంచబడినాయని ఇక్కడ గుర్తుంచుకోవాలి.

BRAOU

16.7 సారాంశం

పార్లమెంటు, కేంద్ర బడ్జెట్ నియంత్రణ నుంచి కొన్ని రకాల రాబడులు తప్పించుకొంటున్నాయి. వీటిని కేంద్రప్రభుత్వరంగ సంస్థల అంతరంగిక, బడ్జెట్ పరంకాని వనరులను గుర్తించాం. ఒక విధంగా ఈ రెండింటిని కూడా బడ్జెట్‌కు బాహ్యాంకాలు (Extra Budgetary) అని వ్యాఖ్యానించవచ్చు. ఈ వనరుల స్థాయి ప్రధానంగా నిర్దేశిత ధరల సవరణలపై ఆధారపడి ఉంటుంది. ఇటీవలి కాలంలో పన్నుల వలెనే, నిర్దేశిత ధరల సవరణలు వార్షిక ఆనవాయితీగా మారాయి. ఇవి పన్నులుకాని రాబడిని పెంచటానికి ముఖ్యమైన సాధనం. విధానాలను అమలు చేసే ప్రభుత్వానికి (Executive) ఈ మార్గం ఆకర్షణీయంగా ఉంటుంది. కారణమేమంటే పార్లమెంటు అనుమతి, బడ్జెట్‌లో తెలపడం అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు ప్రత్యక్షంగా కేంద్ర వార్షిక ప్రభుత్వరంగ ప్రణాళికా విత్తానికి దాదాపు 50 శాతం వరకు నిధులను సమీకరిస్తున్నాయి. కాలానుగతంగా కేంద్రానికి ఈ సంస్థల రాబడుల శాతం మొత్తం నిధులలో పెరుగుతున్నది. జనాకర్షణీయ (Populist) కార్యక్రమాల పెరుగుదలవల్ల, ఇతర ప్రణాళికేతర వ్యయవృద్ధివల్ల కేంద్రప్రభుత్వ వర్తమాన ఖాతాలో లోటు పెరుగుతున్నది. దానిని భర్తీ చేయటానికి, ప్రణాళికా పెట్టుబడులను, నిధులను కేటాయించటానికి నిర్దేశిత ధరల సవరణలు సులభమార్గమని ప్రభుత్వం భావిస్తున్నది. ఇట్లా జరగడం శోచనీయం. అయితే ఒక విధంగా నిర్దేశిత ధరల పెరుగుదలను సమర్థించవచ్చు. ఇటీవలి కాలంలో సరళీకృత విధానం, విస్తృతపోటీ పరిస్థితులు, ప్రైవేట్ రంగ విస్తరణ విధానాలు అమలు చేయడం జరుగుతున్నాయి. కాబట్టి పోటీని తట్టుకొని

ప్రభుత్వ సహాయం సబ్సిడీలు లేకుండా ప్రభుత్వరంగ సంస్థలు వ్యవహరించడానికి ఈ చర్యలు తోడ్పడతాయని ఆశిద్దాం. ఏమైనప్పటికీ, ప్రస్తుతం, ఇంకా ప్రభుత్వరంగ సంస్థలు ఏకస్వామ్య స్థితిలో పనిచేస్తున్నాయి. వాటి అనేక రకాల కీలక వస్తుసేవల ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలు లేనందువల్ల, నిర్దేశిత ధరల పెరుగుదల కనపడని పెరిగిన పన్నుల నిస్సందేహంగా చెప్పవచ్చు. మార్కెట్ పరమైన అనేక వస్తువుల ధరలకు విరుద్ధంగా, నిర్దేశిత ధరలు యాజమాన్య నిర్ణయాల వల్ల ప్రభావితమవుతాయి. నిర్దేశిత ధరలు సాంఘిక ఆర్థిక శ్రేయస్సును పెంచటానికి లేదా సాధారణ ఇంకా ప్రణాళికా విత్తాన్ని సేకరించటానికి ఉద్దేశించబడుతాయి. శోచనీయమైన విషయమేమంటే ఇటీవలికాలంలో ఈ ధరలను ముఖ్యంగా రాబడిని పెంచటానికి సాధనంగా ఉపయోగిస్తున్నారు.

16.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. కింది ప్రశ్నకు 40 పంక్తులలో జవాబులు రాయండి.

1. నిర్దేశిత ధరలంటేఏమి? కేంద్రప్రభుత్వ రాబడిపై, కేంద్రప్రభుత్వరంగ సంస్థల ఆంతరంగిక నిధులను పెంచడంలో వీటి పాత్ర ఏమేరకుందో పరిశీలించుము?

II. కింది వాటిపై లఘుటీకలు రాయండి.

1. మార్కెట్ ధరలు, నిర్దేశిత ధరలు
2. ప్రభుత్వరంగ సంస్థల ఆంతరంగిక నిధులు, బడ్జెట్ పరంకాని వనరులు, వర్తమాన ఖాతాలోని మిగులు గూర్చి సంక్షిప్తంగా వ్రాయండి.

BRAOU

16.9 పదకోశం

Administered prices	:	నిర్దేశిత ధరలు/ఆదేశిత ధరలు/మార్కెటు పరంకాని యాజమాన్య నిర్ధారిత ధరలు
Extra Budgetary	:	బడ్జెట్ పరంకాని లేదా బడ్జెట్‌కు బాహ్యంగా
Internal Resources	:	ఆంతరంగిక వనరులు
Suppliers credit	:	సరకులు అమ్మినవారికి ఇచ్చిన పరపతి
Depreciation Fund	:	తరుగుదలనిధి
Capital Receipts	:	మూలధన రాబడులు
Plan Finance/Financing Plan	:	ప్రణాళికా విత్తం, ప్రణాళికా విత్త విధానం
Central Public sector	:	కేంద్రప్రభుత్వరంగం
Central Public Enterprises	:	కేంద్రప్రభుత్వరంగ సంస్థలు

Retained profits	:	పంచని లాభాలు
Community Services	:	సమాజిక సేవలు
Non-Tax Revenue	:	పన్నులు కాని రాబడి
Managerial Decisions	:	యాజమాన్య నిర్ణయాలు
Resource Modification	:	వనరుల సేకరణ
Executive /Govt	:	కార్యనిర్వాహక మండలి/ ప్రభుత్వం
Revisions	:	సవరణలు/హెచ్చుదగ్గులు
Statement	:	వివరణ
Attractive	:	ఆకర్షణీయం
Annual Feature	:	వార్షిక ఆనవాయితి
Dragnet	:	పరిధి/నియంత్రణ
Commercial Loans	:	వాణిజ్య పరమైన ఋణాలు
Legislative Sanction	:	శాసకీయ అనుమతి
Populist	:	జనాకర్షణీయ/జనరంజక

16.10 సంప్రదింపు గ్రంథాలు

1. Government of India : **"Indian Public Finance Statistics", 1993 Ministry of Finance, Delhi, 1994.**

2. Government of India : "Eight 5-Year Plan 1992-97, Vol-I", **Planning Commission, Delhi, 1992**

3. Jha & Mondle : **"Administered Prices Impact" Economic & Political Weekly Aug 15, 1987**

రచయిత: డా. రాహుల్ శాస్త్రి

SIMs & PR by Dr. B.S. Rao

- - - -

BRAOU

భాగం-17 : ఆర్థికాభివృద్ధికి వనరులు

విషయక్రమం

17.0 లక్ష్యాలు

17.1 పరిచయం

17.2 భౌతిక, విత్త ప్రణాళికా రచనలు, ఆర్థికాభివృద్ధిలో విత్తం ప్రాధాన్యత

17.2.1 వనరుల సేకరణ, విస్తృత భావన, అవస్యకత

17.3 వనరుల సేకరణ - ప్రభుత్వరంగం పాత్ర

17.4 భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రధాన విత్త ఆధారాలు - వర్గీకరణ

17.4.1 వర్తమాన ఖాతాలోని మిగులు (BCR) - ప్రధానంగా పన్ను విత్తం

17.4.1.1 వర్తమాన ఖాతా మిగులు భావన

17.4.1.2 ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రాబడి

17.4.1.3 పన్నులుకాని వర్తమాన విత్తం

17.4.2 ప్రభుత్వరంగ సంస్థల మిగులు, ఇతర పద్ధతుల ద్వారా వాటి విత్త సేకరణ

17.4.3 దేశీయ రుణాలు, వివిధ మూలధన రాబడులు, ఇతర బాధ్యతల ద్వారా విత్త సేకరణ

17.4.3.1 చిన్న మొత్తాల పొదుపు సేకరణ

17.4.4 లోటు ద్రవ్య విత్తం

17.4.5 విదేశీ విత్త వనరులు లేదా విదేశ సహాయం

17.5 భారత ప్రభుత్వరంగ ప్రణాళికా విత్తంలో వివిధ ఆధారాల వాటాలు

17.5.1 ఇటీవలి కాలంలో వనరుల సేకరణ - సంఖ్యాత్మక పరిశీలన

17.6 ప్రభుత్వరంగ వనరు సేకరణ విధాన ప్రభావం

17.7 సారాంశం

17.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

17.9 పదకోశం

17.10 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

17.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- ఆర్థికాభివృద్ధికై వనరులను సమకూర్చడంలో విత్తం ప్రాధాన్యతను తెలుసుకొంటారు.
- ఆర్థికాభివృద్ధిని, సాంఘిక న్యాయాన్ని సాధించడంలో పంచవర్ష ప్రణాళికలలో సూచించిన విధంగా బడ్జెట్ సాధనం ద్వారా ప్రభుత్వాలు ఏవిధంగా వివిధ వర్గాలనుండి వనరులను ఎలా సమీకరించునో పరిశీలిస్తారు.
- వివిధ ఆధారాల నుండి నిధులను సేకరించినప్పుడు వాటి ప్రభావాలను ఎలా వుంటాయో పరిశీలిస్తారు.

17.1 పరిచయం

ఈ భాగమందు ప్రభుత్వ విత్త శాస్త్రంలో బడ్జెట్, వనరుల సేకరణ అనే ఖండంలో ఒక అంతర్భాగం. ఈ పాఠానికి ముందు, బడ్జెట్ల గురించి, వాటి వర్గీకరణ గురించి బడ్జెట్‌లో భాగం కాని (Extraneous) విధించిన ధరల, (Administered prices) ద్వారా వనరుల సేకరణ గురించి మీరు తెలుసుకొన్నారు. వీటి నేపథ్యంలో, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వరంగం ఏ విధంగా నిధులను సేకరించుకుంటుందో తెలుసుకొందాం.

17.2 భౌతిక, విత్త ప్రణాళికా రచనలు, ఆర్థికాభివృద్ధితో విత్తం ప్రాధాన్యత

ఏదైనా ఆర్థికవ్యవస్థ, సాధించ దలచిన ఉద్దేశాలను ముందుగా నిర్ణయించుకొని, కాలపరిమితిని సూచిస్తుంది. ఉద్దేశాలను మొదలు భౌతికంగా వివరిస్తారు. ఉదాహరణకు ఆహార ధాన్యాల ఉత్పత్తిని 174 మిలియన్ టన్నుల నుంచి 220 మిలియన్ టన్నులకు 1992-97 సంవత్సరాలలో సాధించడం, ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి శ్రామికులు, నీటి పారుదల సౌకర్యాలు, మేలు రకపు విత్తనాలు, విద్యుచ్ఛక్తి, నీటి యంత్రాలు, ఎరువులు, మొదలయిన వాటిని కూడా పెంచవలసి ఉంటుంది. అంటే భౌతికంగా వివిధ వస్తుసేవల సప్లయ్ గురించి, వాటి సంతులనం లేదా మైత్రి గురించి వివరంగా తెలపవలసి ఉంటుంది. భౌతిక ప్రణాళికలో సూచించిన వివిధ లక్ష్యాలను సాధించడానికి భౌతిక వనరుల సేకరణ అవసరం. భౌతిక వనరులంటే మానవ, సహజ, ఇతర మానవేతర వనరుల సమీకరణ లేదా ప్రోగుచేయడం. ఆధునిక వ్యవస్థలన్నీ చాలా వరకు మార్కెట్ ధరలవల్ల ప్రభావిత మవుతున్నాయి, ద్రవ్యం ఆధారంగా పనిచేస్తున్నాయి. కాబట్టి భౌతిక ప్రణాళికను, ద్రవ్యప్రణాళికగా రూపాంతరీకరణం చేయాలి. ఇదివరకు తెలిపిన ఆహార ధాన్యాల ఉదాహరణను తిరిగి పరిశీలిద్దాం. ఒకవేళ ఒక మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచటానికి వ్యవసాయదారులకు రూ 600 కోట్ల ద్రవ్య వనరులు అవసరమైతే దానిలో నావద్ద తమ స్వంత నిధులుంటే, ద్రవ్యప్రణాళికలో మిగతా రూ. 300 కోట్ల పరపతి గురించి ఆధారాలు చర్చించడం జరుగుతుంది. సంక్షిప్తంగా, భౌతికంగా ఒక లక్ష్యాన్ని సాధించడానికి దానికి మద్దతునిచ్చే ద్రవ్యనిధుల సేకరణగురించి వివరించవలసి ఉంటుంది. ప్రణాళిక అధికారులు 'విత్తపరంగా మైత్రిని (Consistency) సాధించటానికి కృషి చేస్తారు. భారత పంచవర్ష ప్రణాళికలలో సూచించిన ఉద్దేశాల సాధన, ప్రధానంగా ప్రభుత్వరంగంపై ఆధారపడిఉంది. ఇటీవలి ప్రణాళికలలో ప్రభుత్వరంగ వనరుల సేకరణ మొత్తం ప్రణాళికా వ్యయంలో సగం కనుక తక్కువ ఉన్నప్పటికీ (ఉదాహరణకు 8వ పంచవర్ష ప్రణాళికలో దాని వాటా 45 శాతం), కావలసిన నిధుల

పరిమాణం అధికంగా ఉంది. ఉద్దేశాల సాధనకు ప్రభుత్వరంగం రూ 4,34,100 కోట్లనిధులను 8 వ ప్రణాళికా కాలంలో సేకరించవలసి ఉంది.

17.2.1 వనరుల సేకరణ విస్తృత అర్థం, అవసరం

ప్రణాళికలకు కావలసిన విత్త సేకరణ అభివృద్ధి ప్రణాళికలో ఒక ముఖ్యాంశం. విత్త వనరుల సేకరణ నిర్వహణకు ప్రణాళికలు ప్రాధాన్యమిస్తాయి. వనరుల సేకరణకు సాధనంగా విత్తం సహాయపడుతుంది. ప్రణాళికను అమలు పరచటానికి కావలసిన నిధులను పోగుచేసే పథకాన్ని వనరుల సేకరణగా నిర్వచించవచ్చు. మరొక విధంగా తెలపాలంటే, (భౌతిక) మూలధన సంచయనానికి కావలసిన నిధుల సేకరణ ప్రక్రియను వనరుల సేకరణగా అర్థం చేసుకోవచ్చు. వనరుల సేకరణను ఒక స్థితిగా భావించవచ్చు. ఈ స్థితిలో దాగిఉన్న, జడత్వంగా ఉన్న వనరులను క్రియాశీలకంగా మార్చి దేశీయ సంపదను సద్వినియోగం చేయడమవుతుంది. ప్రతి దేశంలో (పేదదేశంలోకూడా) అన్ని సమయాలలో పొదుపు లేదా వనరులు వేరువేరు ప్రాంతాలలో వ్యక్తుల, సంస్థల ఆధీనంలో విస్తరించి ఉంటాయి. చిన్న మొత్తాలలో విస్తరించి ఉన్న వనరులను సంఘపరమైన సాధారణ నిధిగా ఏర్పరచి, కాంక్షించిన పెట్టుబడులను చేపట్టడం ద్వారా ఆర్థికాభివృద్ధి పుంజుకొంటుంది. అక్రమ ఉపయోగాన్ని, అల్పఉపయోగాన్ని లేదా నిరర్థకంగా ఉపయోగించిన వనరుల నిలువుధలను కూడా వనరుల సేకరణ ప్రక్రియగా విశాల అర్థంతో అన్వయించుకోవచ్చు. తర్లోక్ సింగ్ ప్రకారం, ఉద్దేశపూర్వక నిర్ణయాల ప్రకారం ప్రధాన పెట్టుబడులను ప్రతిపాదించడం, వ్యయాన్ని నియంత్రించడం, ఆచరణలో ఉన్న కలాపాలు పనిచేసే తీరును (Functioning) పరిశీలించడం మొదలయిన వాటిని వనరుల సేకరణ పరిధిలో చేర్చవచ్చు.

ఇంతకుముందు తెలిపిన ప్రకారం, ప్రణాళికల విజయానికి భౌతిక లక్ష్యాలకు, విత్తవనరులకు మధ్య పొత్తు ఉండాలి. సరిపోయే విత్తవనరుల సేకరణను విస్మరించి, జనాకర్షణ లక్ష్యాలను నిర్ణయించడం తాత్కాలిక రాజకీయ ఉద్దేశాలకు అనువుగా ఉండవచ్చు. కానీ సాధించడానికి వీలుపడదు. ప్రణాళికలు విఫలమై అనేక రకాల అసమతూకాలకు, ద్రవ్యోల్బణానికి, ఇతర అవాంఛనీయ పరిస్థితులకు దారితీస్తుంది. సాంఘిక, రాజకీయ, ఆర్థిక ఒత్తిడులు అధికమై, సాధించిన వృద్ధికూడా పతనమైపోతుంది. విత్త వనరుల సేకరణను అశ్రద్ధచేసినప్పుడు, మంచి ప్రణాళికైన కూడా ఓటమికి గురి అవుతుంది. ద్రవ్యోల్బణాన్ని నివారించడానికి, విదేశీ చెల్లింపుల సమస్య తలెత్తకుండా చూడటానికి, డిమాండ్, సప్లయ్‌ల అసంతులితాలను నివారించడానికి, భౌతిక లక్ష్యాలకు అనుగుణంగా విత్తప్రణాళిక, విత్త వనరుల సేకరణ క్రమబద్ధంగా నిర్వహించవలసి ఉంటుంది.

BRAOU

ఆర్థికాభివృద్ధిలో కీలకాంశం త్వరితంగా మూలధన సంచయనం సాధించడం. కాబట్టి వనరుల సేకరణ అవసరం. ఇంకా ముఖ్యం. సూటిగా మూలధన సంచయనాన్ని పెంపొందించడంతో సంబంధం ఉందని స్పష్టమవుతుంది. కావలసినంత విత్త వనరుల సేకరణ జరిగేటప్పుడు మూలధనసంచయనం వీగిపోయి అభివృద్ధి కుంటుపడుతుందని ప్రత్యేకంగా నొక్కిచెప్పనవసరం లేదు. మరొక విషయం ఇక్కడ గుర్తుంచుకొందాం. వనరుల సేకరణ కేవలం పరిమాణాత్మక (సంఖ్యాత్మక) సమస్య మాత్రమే కాదు. అంటే కొన్ని వేలకోట్ల రూపాయల విత్త వనరులను పోగుచేయటం మాత్రమేకాదు. ఏయే ఆధారాల ద్వారా ఎంతెంత మొత్తాలను కాలానుగతంగా సంతులనంగా సేకరించడం కూడా ముఖ్యాంశమే. అప్పుల ఊబిలో ముఖ్యంగా విదేశీ రుణాల ఊబిలో - నలిగి పోకుండా జాగ్రత్త వహించాలి. వనరుల సేకరణ ఆధారాలు ద్రవ్యోల్బణ అగ్నికి ఆజ్యం పొయ్యకుండా చూడాలి. అంటే ధరల స్థిరత్వం దెబ్బతినకుండా ఉండాలి. సేకరించిన నిధుల యజమానులకు చెల్లించే వడ్డీ భారంగా ఉండకూడదు. ఆదాయ అసమానతలను తగ్గిస్తూ, భాటకరాబడి వర్గాన్ని (Rentier-Class) సమర్థించకుండా ఉండాలి.

వనరుల సేకరణ కూర్పు, విధానానికి సంబంధించిన మరికొన్ని వివరాలను ముందు పుటలలో తెలుసుకొందాం.

17.3 వనరుల సేకరణ - ప్రభుత్వరంగం పాత్ర

ఆర్థికాభివృద్ధిలో సాంఘిక, రాజకీయ, ఆర్థిక, సంస్థాపర వ్యవస్థాపనకు ప్రజల దృక్పథాలకు, చారిత్రక సంఘటనలకు పాత్రఉంది. ఈ అంశాలే కాకుండా మూలధన సంచయనం ఇంకా దానితో సంబంధం గల సాంకేతిక ప్రగతి అతి ప్రధానమైంది. అల్పస్థాయి మూలధనం ఆర్థిక వ్యవస్థ అల్పాభివృద్ధికి కారణమనీ, ఇంకా ఫలితమనీ గుర్తుంచుకోవాలి. మూలధన సంచయనం కాలానుగతంగా అంచెలలో చేపట్టే పెట్టుబడి పై ఆధారపడుతుంది. ఆధునిక కాలంలో పెట్టుబడి, పొదుపు చేసేవారు వివిధ తరగతులకు చెంది ఉంటారు, వారు చేసే పెట్టుబడి - పొదుపు ఉద్దేశాలు వేరువేరుగా ఉంటాయి. కాబట్టి వేరు వేరు తరగతులకు చెంది, సుదీర్ఘంగా విడదీయబడి పొదుపు చేసేవారిని, పెట్టుబడి దారులతో సంవిధానం చెయ్యాలి. వారిమధ్య ప్రత్యక్ష సంబంధం చాలా బలహీనంగా ఉంటుంది. కాబట్టి వివిధ ఏజెంట్లు, సంస్థల ద్వారా పొదుపు లేదా వినియోగం - కాని వర్తమాన సంభావ్యవనరులను సమీకృతం చేయాలి. బ్యాంకులు, విత్త సంస్థలు, యూనిట్ నిధులు (Mutual Funds) భీమా కంపెనీలు, సహకార, ఇతర సంఘాల పొదుపును సేకరించడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. ఈ సంస్థలన్నీ స్వచ్ఛందంగా, ప్రోత్సాహకాల (incentives) ద్వారా హామీ, భద్రతలను కలిగించి వర్తమాన ఆదాయంలో కొంతభాగాన్ని పోగుచేసి, పెట్టుబడిదారులకు బదిలీ చేస్తాయి. అయితే అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ఇట్లాంటి స్వచ్ఛంద సంస్థలు సాపేక్షంగా, అల్పంగా, బలహీనంగా ఉండటంవల్ల ఇంకా సమర్థవంతంగా లేనందువల్ల, పెద్ద ఎత్తున పొదుపును సమీకరించలేక పోతున్నాయి. కాబట్టి ప్రభుత్వం కోశ, ద్రవ్య, ఇతర విధానాలను ఉపయోగించి పెద్ద మొత్తాలలో వనరుల సేకరణచేసి కొంత ప్రైవేట్ రంగానికి, మరికొంత ప్రత్యక్షంగా ప్రభుత్వరంగం ద్వారా మూలధన సంచయనం, అవస్థాపన సౌకర్యాల శీఘ్రవృద్ధికి పూనుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన జగదీశ్‌భగవతి ఆర్థిక వేత్త ప్రకారం, ఆర్థికాభివృద్ధి ప్రారంభ సమయాన ఒకదేశం ఎంత వెనుకబడి ఉంటే, ప్రభుత్వం లేదా రాజ్యం (State) జోక్యం ఎక్కువగా అవసరమవుతుంది. మాంద్యస్థితిలో కూడా, పెట్టుబడిదారీ వ్యవస్థలో ప్రభుత్వం ద్వారా వనరుల సేకరణ, పెట్టుబడి అవసరమని దశాబ్దాల క్రితం (1936 లో) జే. ఎం. కేన్స్ శాస్త్రీయంగా వాదించాడు. ఏది ఏమైనప్పటికీ, దశాబ్దాల-శతాబ్దాల మేరకు వలస విధానంలో కుంగిపోయి, రాజకీయ స్వతంత్రాన్ని 1950 ప్రాంతంలో సాధించిన భారత్‌వంటి అనేక దేశాలకు, ప్రభుత్వరంగం ద్వారా పెద్ద ఎత్తున విత్త భౌతిక వనరుల సేకరణ, కేటాయింపు చాలా అవసరం. చివరగా ప్రణాళికా విత్తం విస్తృత అర్థాన్ని మరొకసారి తెలుసుకొందాం. భారత ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక ప్రకారం, ప్రణాళికా విత్తానికి (Financing the Plan) మూడు దృక్పథాలున్నాయి. (Three angles) ముఖ్యమైన విత్త ఆధారాల అంచన, అంచనా వేసిన వనరులను ఉపయోగించే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలమధ్య కేటాయింపు, వనరుల ఆధారాల, ఉపయోగాల మైత్రిని సమిష్టి ఆదాయ, వినియోగ, పొదుపువృద్ధితో సరిచూడటం (Check) చేయడం.

17.4 భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రధాన విత్తఆధారాలు - వర్గీకరణ

ప్రభుత్వరంగ విత్త అవసరాలను మాత్రమే దృష్టిలో ఉంచుకొని, విత్త ఆధారాలను గురించి తెలుసుకొందాం. భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను మూలధన సంచయనాన్ని తలపెట్టినప్పుడు, ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా విత్తవనరులను సేకరిస్తుంది. అభివృద్ధి విత్తాన్ని అనేక ఆధారా

లనుంచి సేకరించడంవల్ల విత్తాన్ని ఇచ్చేవారి భారం అధికంగా ఉండదు. ఈ ఆధారాలలో కొన్ని దేశీయమైనవి, మరికొన్ని బాహ్యమైనవి, కొన్ని బడ్జెట్ పరమైనవి కాగా మరికొన్ని బడ్జెట్‌కు బాహ్యాంకమైనవి. ఇంతేకాకుండా కొన్ని సాపేక్షంగా నూతనమైనవి, మరికొన్ని సంప్రదాయమైనవి. వీటన్నిటినీ, సౌకర్యానికై, స్థూలంగా రెండు ముఖ్యశీర్షికలలో లేదా ఐదు పద్దులలో వర్గీకరించవచ్చు.

I. దేశీయ వనరులు

1. వర్తమాన ఖాతాలోని మిగులు - ప్రధానంగా పన్నుల విత్తం.
2. ప్రభుత్వరంగ సంస్థల మిగులు, వాటి ఇతర విత్తసేకరణ
3. దేశీయ రుణాలు
4. లోటు ద్రవ్యం

II. నికర విదేశీ వనరులు

పైన తెలిపిన ఆధారాల గురించి వివరంగా తెలుసుకొందాం.

I. దేశీయ వనరులు

17.4.1 వర్తమాన ఖాతాలోని మిగులు ప్రధానంగా పన్ను విత్తం

17.4.1.1 వర్తమాన ఖాతా మిగులు భావన

మొదట వర్తమాన ఖాతా అంటే ఏమిటి, దానిలోని మిగులు అంటే ఏమిటి అన్న భావనలను తెలుసుకొందాం. వెనుకటి 14వ భాగమందు బడ్జెట్ వర్గీకరణ గురించి తెలుసుకొన్నారు. ప్రతి బడ్జెట్ వర్తమాన లేదా రెవెన్యూ ఖాతా, మూలధన ఖాతాలుగా విభజించడం మవుతుంది. ప్రతి ఖాతాలో రాబడి, వ్యయ ఉపశీర్షిక లుంటాయి. రెవెన్యూ వ్యయం ముఖ్యోద్దేశం ప్రజలకు ప్రస్తుతం ప్రభుత్వం సమకూరుస్తున్న సేవలను ప్రస్తుతం ప్రభుత్వం సమకూరుస్తున్న సేవలను కొనసాగించడం. ఈ సేవలలో ముఖ్యమైనవి - విద్య, వైద్యం, రక్షణ, శాంతి, భద్రతలు. వీటిపై జరిగే వ్యయాన్ని పూరించడానికి ప్రభుత్వం పన్నులు విధించి, పన్నులుకాని సేవలనందించి ఆదాయాన్ని సమకూర్చుకొంటుంది. రెవెన్యూ ఖాతాలో వ్యయాన్ని మించి ఆదాయం సమకూరినప్పుడు, మిగులు ఏర్పడుతుంది. దీనినే వర్తమాన ఖాతాలోని శేషం లేదా మిగులు (BCR) గా నిర్వచిస్తారు.

ఈ మిగులును మూలధన ఖాతాలోని పెట్టుబడి వ్యయానికి - అంటే అభివృద్ధి పద్దులపై కర్చుచేస్తారు. వర్తమాన ఖాతా మిగులు ఏమేరకు ఉండాలి, మిగులుకు సహకరించే పన్నులరాబడి, పన్నులుకాని రాబడిమార్పు ఏవిధంగా ఉండాలన్న సమస్య ఎదురవుతుంది. దీనికి సంబంధించిన వివరాలను ఇప్పుడు తెలుసుకొందాం.

అనాదిగా రాజులు, ప్రజాతంత్ర ప్రభుత్వాలు సాధారణ వ్యయాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు పన్ను సాధనాన్ని గణనీయంగా ఉపయోగించారు. సంప్రదాయ ఆర్థికవేత్తలు సంతులిత బడ్జెట్‌ను సమర్థించిన విషయాన్ని 14వ భాగంలో తెలుసుకొన్నారు. వారు ప్రభుత్వం ఆర్థికాభివృద్ధి, కలాపాలను వ్యక్తుల పరం చేయాలని, ప్రభుత్వం ఆర్థిక వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదని, పన్నులు తటస్థంగా ఉండాలని వాదించారు. సాధారణ వ్యయాలు పెరిగినప్పుడు, వాటికి అనుగుణంగా పన్నుల

BRAOU

రాబడిని పెంచవలెనని తెలిపారు. ఆధునిక కాలంలో ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న మాజీ వలస వ్యవస్థలలో - సంప్రదాయ ఆర్థిక వేత్తల సంతులిత బడ్జెట్ ప్రతిపాదన అంగీకారంగా లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే పన్ను విత్తానికి అభివృద్ధి విత్త సేకరణలో ప్రధాన పాత్ర ఇవ్వాలని అనేకులు సలహాలిచ్చారు.

17.4.1.2 ప్రత్యక్ష, పరోక్ష పన్నులరాబడి

ఒకవేళ పన్ను విత్తానికి ప్రాముఖ్యమిస్తే, ఎట్లాంటి పన్నుల రాబడిని సేకరించాలి అన్న సమస్య ఎదురవుతుంది. పన్నులు రెండు రకాలు - ప్రత్యక్ష, పరోక్ష పన్నులు. భారత్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కింది ప్రత్యక్ష పన్నులను విధిస్తాయి. వ్యవసాయ, వ్యవసాయేతర ఆదాయ పన్నులు, కార్పోరేషన్ లేదా కంపెనీ లాభాల పైపన్ను సంపద, బహుమానం, వ్యయం, ఎస్టేటు (మరణించిన వ్యక్తుల ఆస్తులపై) పన్నులు. మూలధన వస్తువుల పెరిగిన విలువపై పన్ను (Capital gains Tax), భూమిశిస్తు మొదలయినవి. వీటన్నింటిలో రాబడి దృష్ట్యా కార్పోరేషన్, ఆదాయం, సుంకాలు ముఖ్యమైనవి. మిగతా పన్నులు ప్రభుత్వ ఖజానాకు అంతగా తోడ్పడనప్పటికీ, కొన్ని సాంఘిక న్యాయానికి, విలాస వినియోగాన్ని తగ్గించడానికి, వనరులను ప్రాధాన్యం కాని రంగాల నుంచి ప్రాధాన్య రంగాలకు తరలించటానికి పనికి వస్తాయి. ప్రస్తుతం భారతదేశంలో ప్రభుత్వాల మొత్తం పన్నుల ఆదాయంలో ప్రత్యక్ష పన్నుల వాటా 20 శాతం కన్న తక్కువ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విడదీసి ప్రత్యక్ష పన్నులను గణిస్తే వాటి వాటాలు వరసగా 20 శాతం కన్న కొద్దిగా హెచ్చుగా, 5 శాతం కన్న తక్కువగా ఉన్నాయి. సంక్షిప్తంగా, భారత్‌లోని ప్రభుత్వాలు కాలానుగతంగా ప్రత్యక్ష పన్నుల నుంచి కాకుండా పరోక్ష పన్నుల ద్వారా అధిక రాబడిని సమకూర్చుకొంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే వివిధ పరోక్ష పన్నులలో ముఖ్యమైనవి. దిగుమతి సుంకాలు, ఎక్సైజు పన్నులు అమ్మకం పన్ను, మోటారు వాహనాలపన్ను, వినోదం పన్ను, మిగతా పరోక్ష పన్నుల నుంచి లభించే రాబడి గణనీయంగా లేదు. ఇట్లాంటి పరోక్ష పన్నుల ద్వారా విత్తసేకరణ వల్ల కలిగే ఫలితాలను ఇక ముందున తెలుసుకొంటారు.

17.4.1.3 పన్నులు కాని వర్తమాన విత్తం (Non-Tax Revenue)

ప్రభుత్వాలు తమ సాధారణంగా, అభివృద్ధి పరమైన వ్యయాల కోసం, కొంతవరకు పన్నులు కాని ఆధారాల ద్వారా విత్తాన్ని సేకరించుకొంటాయి. వీటిలో ముఖ్యమైనవి. ఫీజులు, జుర్మానాలు, గ్రాంటులు, బహుమతులు, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఉత్పత్తి సంస్థల లాభాలు. వర్తమాన (1995-96) సంవత్సరంలో భారతప్రభుత్వానికి మొత్తం రెవెన్యూ రాబడిలో దీని ద్వారా 26 శాతం మేరకు విత్తం లభిస్తుంది. అంటే స్థూల రెవెన్యూ రాబడిలో పన్నుల నుంచి నాల్గింటిలో 3 వంతులు, పన్నులు కానివి. ఒక వంతు రాబడిని సమకూర్చుస్తున్నాయి.

వర్తమాన ఖాతాలోని, మిగులు ప్రధానంగా పన్నుల రాబడి వల్ల సమకూరుతుంది. పన్నులు కేవలం ప్రభుత్వానికి ప్రత్యక్షంగా ఆధాయాన్ని చేకూర్చడమే కాకుండా, నిధుల సేకరణకు పరోక్షంగా తోడ్పడతాయి. పరిమాణాత్మకంగా పెద్ద మొత్తంలో విత్తాన్ని సంక్రమింప చేయడమే కాకుండా (ఉదాహరణకు) 1995 - 96 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వానికి స్థూల పన్నుల రాబడి రూ 74000 కోట్లకుపైగా ఉంది. గుణాత్మకంగా పన్నుల నుంచి పొందిన పొదుపును మూలధన సంచయనం వంటి ఉత్పాదక కలాపాలకు బదిలీ చేయవచ్చు. ఇంతేకాకుండా చట్టా వ్యాపారానికి,

BRAOU

అనుత్పాదక కలాపాలకు పోకుండా చూడవచ్చు. ఇక్కడ ఒక సత్యాన్ని గుర్తుంచుకోవాలి. అభివృద్ధి విత్త సేకరణలో, ప్రాధాన్య రంగాలకు విత్తాన్ని చేకూర్చడం ఎంత ముఖ్యమో, ప్రాధాన్యం కాని (Non-Property) రంగాలకు విత్తం/వనరులు లభించకుండా లేదా అల్పంగా లభించేటట్లు చేయడం అంతే ముఖ్యమైనది. పన్నులు విశ్చల సాధనం (State Instrument) గా వినియోగాన్ని అదుపుచేసి దేశీయ పొదుపును పెంచుతుంది. ఇంకా చలనాత్మక సాధనంగా, ఉద్దేశపూర్వకంగా పెరుగుతున్న ఆదాయాలలోని కొంత భాగాన్ని దుబారా వినియోగవ్యయంగా మారకుండా చేయగలుగుతుంది. పన్నుల సాధనాన్ని సరైన విధంగా ఉపయోగిస్తే ప్రైవేట్ పొదుపు - పెట్టుబడి స్థాయి పెరుగుతుంది. పన్నుల రాయితీలు, పన్నులను పెంచి, జరిమానాలను విధించి, వనరులను సమర్థనీయంగా ఉపయోగించడానికి ఈ సాధనం సహాయపడుతుంది. ప్రత్యేకమైన పన్ను విధానం ద్వారా విదేశ పెట్టుబడులను, పొదుపును ఆకర్షించవచ్చు. ఈ ప్రయోజనాలే కాకుండా, వర్తక శేషంలో మిగులు ఉండటానికి సరియైన ఎగుమతి - దిగుమతి పన్నుల విధానం తోడ్పడుతుంది. ఇవన్నీ వనరుల సేకరణకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు నిస్తాయి.

ప్రణాళికా సంఘం వారు తమ ప్రారంభ అంచనాలలో, వర్తమాన ఖాతా మిగులుపై చాలా ఆశలు పెట్టుకొన్నారు. ఈ ఆశలు చాలా ప్రణాళికలలో నెరవేరలేదని, ముందు తెలపబోయే గణాంక సమాచారం ద్వారా తెలుస్తుంది. అనేక ప్రణాళికలలో ఈ పద్దు ద్వారా లభించిన వనరులు అతిస్వల్పం లేదా రుణాత్మకం. దీనికి ముఖ్యకారణం. ప్రణాళికేతర (Non-Plan) వ్యయాన్ని అదుపు చేయక పోవడం, ఇంకా పన్నుల ద్వారా గణనీయంగా రాబడి సమకూర్చుకోక పోవడం. మరొక విధంగా చెప్పాలంటే ఈ పద్దు ప్రణాళికా విత్తానికి చేసిన సేవలో నామమాత్రమే.

17.4.2 ప్రభుత్వరంగ సంస్థల మిగులు, ఇతర పద్ధతుల ద్వారా వాటి విత్తసేకరణ

BRAOU

భారత్ 1948 లో మొదటి పారిశ్రామిక తీర్మానాన్ని ఆమోదించి, మిశ్రమ ఆర్థిక వ్యవస్థను చేపట్టింది. ఇలాంటి వ్యవస్థలో వివిధ ఆర్థిక కలాపాలను ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు ఏకకాలంలో చేపడతాయి, ఇంకా పోటీగా పరస్పర సహాయకారులుగా ప్రవర్తిస్తాయి. పారిశ్రామికీకరణానికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు, సాంఘిక న్యాయానికి దాదాపు 3 దశాబ్దాల (1950 నుంచి 1980 ప్రాంతం) వరకు ప్రభుత్వరంగానికి పెద్దపీట వేశారు. భారత ఆర్థిక వ్యవస్థ కీలక స్థానాలలో ప్రభుత్వరంగానికి నియంత్రణాధికారం ఇచ్చారు. కేంద్రంతో సహా రాష్ట్రప్రభుత్వాలు కూడా ప్రభుత్వ రంగాన్ని విస్తృతం చేశాయి. పర్యవసానంగా ఈ రోజు (1994)లో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో 245 ఉత్పత్తి - వ్యాపార - సేవల సంస్థలు (Public Sector Undertakings) పనిచేస్తున్నాయి. ఇవి కాకుండా 54 పరిగణించిన (Deemed) కంపెనీలు, 8 కార్పోరేషన్లు, 5 భీమా కంపెనీలు ఉన్నాయి. అట్లాగే రాష్ట్రప్రభుత్వ ఆధీనంలో 968 ప్రభుత్వరంగ సంస్థలు పనిచేస్తున్నాయి. ఇట్లా భారత్‌లో ప్రభుత్వరంగ సంస్థల మొత్తం సంఖ్య 1280, పైన తెలిపిన విభాగేతర (Non-Departmental) సంస్థలు, కాకుండా, విభాగేయ (Departmental) సంస్థలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు రైల్వేలు, రిజర్వు బ్యాంకు, తపాలా, సమాచార శాఖ, అడవులు. ప్రభుత్వ ఆధీనంలో జాతీయం చేయబడిన 20 వాణిజ్య బ్యాంకులు, 196 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు కలవు. ఈ ప్రభుత్వ రంగ సంస్థలలో ఎన్నో యూనిట్లు లాభాలను సంపాదిస్తున్నాయి. వాటి యజమానులు ప్రభుత్వాలు కావడంవల్ల, అవి ఆర్జించిన లాభాలలో కొంత డివిడెండ్‌గా ప్రభుత్వానికి చెల్లిస్తాయి. అవి పంచిపెట్టిన లాభాలను (Dividends) ప్రభుత్వాలు తమ రెవెన్యూ ఖాతాలో "పన్నులుకాని" ఆదాయంగా నమోదు చేస్తాయి.

రెవెన్యూ ఖాతాలో తెలిపిన డివిడెండ్లు మొత్తాలనే కాకుండా, ప్రభుత్వరంగ సంస్థలు అభివృద్ధి విత్తానికి లేదా ప్రణాళికా వ్యయానికి (Plan Expenditure), ఇతర మార్గాల ద్వారా సేవ చేస్తాయి. పంచి పెట్టిన లాభాలు, సృష్టించిన అనేక నిధుల (ఉదాహరణకు తరుగుదలనిధి నుంచి కొంత మొత్తాన్ని అభివృద్ధి విత్తసేకరణకు తరలిస్తాయి. ఈ మార్గాలే కాకుండా, ఇటీవలి సంవత్సరాలలో ప్రభుత్వరంగ సంస్థలు తమ బాధ్యతపై (ప్రభుత్వహామీతో) మార్కెట్ నుంచి అప్పులను, డిబెంచర్లను అమ్మి, డిపాజిట్లు స్వీకరించి విత్త సేకరణ చేస్తున్నాయి. ఇట్లా వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వరంగ సంస్థలు విత్తాన్ని సేకరించాలని ప్రణాళికా సంఘం, ప్రభుత్వాలు సూచించాయి. 8వ ప్రణాళికా సమయంలో మొత్తం ప్రభుత్వరంగం (Public Sector) విత్తసేకరణలో, వీటి (ప్రభుత్వరంగ సంస్థల) పాటా గణనీయంగా (దాదాపు మూడోభాగం) ఉందని ముందు పుటలలో మీరు తెలుసుకొంటారు. ఏమేరకు ఈసంస్థలు విత్తాన్ని సేకరించాలి. ఏ మార్గాల ద్వారా సేకరించాలి అన్న సమస్యలను ప్రస్తుతం వాయిదా వేద్దాం.

17.4.3 దేశీయ రుణాలు, వివిధ మూలధన రాబడులు, ఇతర బాధ్యతల ద్వారా విత్తసేకరణ

దీనినే సంక్షిప్తంగా స్వదేశీ రుణ విత్తంగా (Internal Debt Financing) పేర్కొంటారు. భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను, మూలధన సంచయనాన్ని చేపట్టినప్పుడు, పన్నుల విత్తం, ప్రభుత్వ రంగ సంస్థల విత్తం సరిపోదు. ఈ విత్తాలను ఒక హద్దుమించి సేకరించడానికి వీలుపడదు. కాబట్టి దేశీయరుణ విత్తానికి పాత్రనివ్వవలసి ఉంటుంది. దేశీయ రుణసేకరణ వివిధ మార్గాలద్వారా అమలు చేస్తారు. వీటిలో ముఖ్యమైనవి. బహిరంగంగా మార్కెట్ ద్వారా దీర్ఘకాలిక బాండ్లను పూచీలను అమ్మకం, అమ్మకం కాని దీర్ఘ-మాధ్యమిక బాండ్లను రిజర్వుబ్యాంకు ఖరీదు చేసి విత్తాన్ని ప్రభుత్వానికి అందించడం. ఈ రెండు ప్రత్యక్ష రుణ సేకరణ పద్ధతులు. తపాలా కార్యాలయాలలో ప్రజలు నిలవచేసిన సొమ్మును, యోగక్షేమ నిధుల (Provident Fund) మిగులును వాడుకోవడం, ప్రభుత్వం వద్ద వివిధ పద్దుల కింద జమచేసిన డిపాజిట్లు, మొదలయిన మార్గాల ద్వారా ప్రభుత్వం పరోక్షంగా విత్తాన్ని సమీకరించుకొంటుంది. వీటిని రుణాలుగా కాకుండా బాధ్యతులుగా (Liabilities) తెలుపుతారు. తపాలా కార్యాలయాల ద్వారా సేకరించే విత్తాన్ని చిన్న మొత్తాల పొదుపుగా తెలుపుతారు. విశాలంగా పరిశీలిస్తే, చిన్న మొత్తాల వనరులనిచ్చే సంస్థలు తపాలా కార్యాలయాల వివిధ డిపాజిట్లే కాకుండా, యోగక్షేమ నిధులు, భారత యూనిట్ ట్రస్టు నిధులు మొదలైనవి కూడా భాగస్వాములు.

BRAOU

17.4.3.1 చిన్నమొత్తాల పొదుపు సేకరణకు

అభివృద్ధి విత్తంలో, ముఖ్యంగా అభివృద్ధిచెందుతున్న పేద దేశాలలో ప్రాముఖ్యముంది. అధిక సంఖ్యలో గల పేదవారి ఆదాయాలు తక్కువగా ఉంటాయి. వారిపై ఎక్కువ పన్నులు విధించి లేదా రుణాలు ప్రత్యక్షంగా తీసుకొని పొదుపును లేదా విత్తాన్ని పొందటం న్యాయంకాదు, సాధ్యపడదు. కాబట్టి వారిని బుజ్జగించి, ప్రోత్సాహక బహుమానాలు, రాబడులను కల్పించి, ఆకర్షణీయమైన పొదుపు పథకాలను సృష్టించి, ఐచ్ఛికంగా పేద ప్రజలను, దేశాభివృద్ధికి సేవ చేయటానికి చిన్న మొత్తాల పొదుపు పథకాలు తోడ్పడతాయి. ఇట్లాంటి పొదుపు వ్యక్తుల వినియోగాన్ని తగ్గించి, వాస్తవ ద్రవ్యపరమైన వనరులను అభివృద్ధికి తోడ్పటానికి తరలిస్తాయి. వ్యక్తిగతంగా పొదుపు స్వల్పమైనప్పటికీ (ఉదాహరణకు

రూ 100 ....1000), వాటిని సమీకరించినప్పుడు అవి పెద్ద మొత్తంగా మారతాయి. 8వ ప్రణాళికా కాలంలో చిన్న మొత్తాల పొదుపు (యోగక్షేమ నిధులతో సహా) ద్వారా సుమారు రూ 100 వేలకోట్లు ప్రోగుచేయడమవుతుంది. దేశీయ రుణాల శీర్షికలో పెక్కు రకాల మూలధన రాబడులను (Miscellaneous Capital Receipts) కూడా చేరుస్తారు. డిపాజిట్లు, అడ్వాన్సుల రాబడులు, బదిలీలు (Remittances), నిలువ నిధులు, కంటింజెన్సీ నిధి, మొదలయినవి. దీనిలో ఉపభాగాలు. 8వ ప్రణాళికా కాలంలో, దీని ద్వారా రూ. 2 లక్షల కోట్లు సమకూరుతాయని అంచనా వేశారు.

సంక్షిప్తంగా, దేశీయ రుణ నిధులు ప్రధానంగా వాణిజ్య బ్యాంకులు, జీవిత భీమా కార్పోరేషన్, భారత యూనిట్ ట్రస్టు, యోగక్షేమ నిధుల ద్వారా సమకూరుతాయి. ప్రభుత్వానికి ఈ ఆధారాలపై అధికారం గణనీయంగా ఉంది. వీటిని హామీ రుణ మార్కెట్‌గా (Captive Market) పేర్కొంటారు. చట్టరీత్యా (శాసకీయ ద్రవ్యత్వ నిష్పత్తి, (Statutory Liquidity Ratio) పైన తెలిపిన సంస్థలు తప్పనిసరిగా తమ నిధులలో కొంత భాగాన్ని ప్రభుత్వ సెక్యూరిటీలలో (బాండ్లు) పెట్టుబడి చేయాలి. కాలానుగతంగా, అభివృద్ధి విత్తాన్ని దేశీయ ఋణాల ద్వారా పెద్ద మొత్తంలో సేకరించడం జరుగుతుంది. ఉదాహరణకు, 8వ ప్రణాళిక ప్రకారం, దేశీయ రుణాలకు మొత్తం ప్రభుత్వరంగ అభివృద్ధి వ్యయంలో (Total outlay) 47 శాతం వాటాను కేటాయించారు.

17.4.4 లోటు ద్రవ్య విత్తం (Deficit Financing)

దేశీయ ద్రవ్య వనరుల సేకరణలో లోటు ద్రవ్యవిత్తం ఒక అంతర్భాగం. ఈ విత్తాన్ని రిజర్వుబ్యాంక్ భారత ప్రభుత్వానికి తాత్కాలిక కోశబిల్లుల (Adhoc Treasury Bills) పూచీపై అందిస్తుంది. వార్షిక బడ్జెట్ భాషలో దీనిని నిర్వచించినప్పుడు, ప్రభుత్వపు మొత్తం వ్యయం, మొత్తంరాబడి (అన్ని రకాల అప్పులతో సహా) కన్న ఎక్కువ ఉన్న అంతర్యాన్ని పూరించే నిధులను లోటుద్రవ్యంగా తెలుపవచ్చు. దీనిని బడ్జెట్‌లో సమిష్టి బడ్జెట్ లోటు (Overall Budgetary Deficit) గా పేర్కొంటారు.

BRAOU

సంతులిత బడ్జెట్‌ను సమర్థించే సంప్రదాయ ఆర్థికవేత్తలు, ద్రవ్యవాదం వారు, ఇతర ఆధునిక ఆర్థికవేత్తలు, రాజకీయ నాయకులు లోటు ద్రవ్య విత్తసేకరణను ఖండిస్తారు. వీరు లోటుద్రవ్య విధానాన్ని ద్రవ్యోల్బణంతో ముడిపెడతారు. సాధారణంగా, లోటు ద్రవ్య, విత్తం మేరకు నూతన కరెన్సీ ముద్రించబడి, ద్రవ్యం సప్లయ్ పెరుగుతుంది. ద్రవ్యరాశి సిద్ధాంతాన్ని (Quantity Theory of Money) గుడ్డిగా విశ్వసించి, లేదా తప్పగా అన్వయించుకొని లోటు ద్రవ్యవిత్తం, ద్రవ్యోల్బణ ఒత్తిడులకు దారితీస్తుందనీ, కాబట్టి అభివృద్ధి విత్తసేకరణకు ఈ ఆధారం అనుచితమని వాదిస్తారు. తార్కికంగా, సైద్ధాంతికంగా, ఇంకా సరైన చారిత్రక - దత్తాంశాల విశ్లేషణ ప్రకారం ఈ వాదన బలహీనమైంది. ఎందుకంటే ద్రవ్యం సప్లయ్ పెరిగినంత మాత్రాన ద్రవ్యోల్బణం ఏర్పడవలసిన అవసరం లేదు. ద్రవ్యోల్బణానికి ద్రవ్యం పెరుగుదల ఆవశ్యక నియమం. (Necessary Condition) మాత్రమే, పర్యాపక లేదా, సమగ్ర (sufficient) నియమంకాదు. ప్రధాన విషయమేమంటే, లోటు ద్రవ్య విధానం ద్వారా పెంచిన ద్రవ్యం సప్లయ్‌ను ఎట్లాంటి పద్దులపై ఏ నిష్పత్తిలో వ్యయం చేశారు. అదనంగా సృష్టించిన ద్రవ్యం ఉపయోగాన్ని బట్టి ద్రవ్యోల్బణం ఏర్పడవచ్చు. ఏర్పడకపోవచ్చు.

భౌతిక వనరులు (మానవ వనరులతో సహా) పుష్కలంగా ఉన్నప్పుడు, లోటు ద్రవ్యవిత్తాన్ని సమతూకంగా వాడినప్పుడు ఆ విత్తం వరం లాగా (శాపంగా కాదు) పని చేస్తుంది. ఈ విత్తం ప్రభుత్వ ఆధీనంలో ఒక శక్తిమంతమైన సాధనం. జడత్వంగా, స్తబ్దతగా ఉన్న వనరులను క్రియాశీలకంగా

మార్చి, అభివృద్ధికి తోడ్పడుతుంది. శోచనీయమైన విషయమేమంటే, భారత ప్రభుత్వ అధికారులు ఒకవైపు లోటు ద్రవ్య విత్తాన్ని ఖండిస్తూ, విధిలేనప్పుడు - ముఖ్యంగా అనుత్పాదక, అభివృద్ధిరహిత వ్యయాలకు విత్తాన్ని వాడటం - అలవాటుగా మారింది. ఒక హద్దు వరకు లేదా సంతులితంగా ఈ విత్తాన్ని వాడడం శ్రేయస్కరం. లోటు ద్రవ్యాన్ని నిరపేక్షంగా లెక్కించక, సాపేక్షంగా గణించడం ఉత్తమం. అంటే లోటు ద్రవ్యం రూ 100 కోట్లు రూ 100 కోట్ల రూ 5000 కోట్లు అని లెక్కించక జాతీయాదాయంలో శాతంగా లేదా ప్రణాళికా మొత్తం వ్యయంలో ఎంతభాగమో తెలపడం సరైన పద్ధతి. రుణ విత్తానికన్న ఇంకా పరోక్ష పన్నుల విత్తానికన్న లోటు విత్తవిధానం శక్తిమంతమైనదే కాకుండా, చౌకైనదికూడా, ఎందుకంటే వడ్డీభారం శూన్యం. భారత్‌లో అన్ని ప్రణాళికలలో కేంద్రప్రభుత్వ వార్షిక బడ్జెట్‌లో లోటు ద్రవ్య విత్తం ఒక సాధారణ పద్దుగా మారింది. ప్రణాళికా విత్తానికి ఈ సాధనం ఏ మేరకు ఉపయోగించబడుతున్నదో తరవాత తెలుసుకొందాం.

17.4.5 విదేశీ విత్తవనరులు లేదా విదేశీ సహాయం

దీనినే బాహ్య వనరులుగా లేదా నికర విదేశీ మూలధన ప్రవాహంగా తెలుపుతారు. ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలు శీఘ్రగతి ఆర్థికాభివృద్ధిని సాధించడానికి విదేశీ విత్తాన్ని సేకరించాయి. వ్యవస్థాపన సౌకర్యాలు లోపించడంవల్ల, గతంలో విదేశీయుల దోపిడీకి గురికావడంవల్ల, మూలధన సంచయనం - పారిశ్రామికీకరణం అల్పస్థాయిలో ఉండడం వల్ల, సంస్థాపర సంస్కరణలు జరగనందువల్ల, పేదరికం, నిరుద్యోగం ప్రబలి ఉండటం వల్ల, భారత్‌వంటి వెనుకబడిన వృద్ధిచెందుతున్న దేశాలు విదేశీ సహాయాన్ని అంటే విదేశీ వనరులను సేకరించడం చాలా అవసరం. బ్యాటరీలేని యంత్రాన్ని ప్రథమంలో నడిపించటానికి ఊపు (Kick starter) అవసరమైన విధంగా, విదేశ సహాయం ప్రారంభంలో అవసరం. విదేశీ రుణాలవల్ల ఇతర దేశాలలోని భౌతిక, సాంకేతిక వనరులు స్వదేశానికి తరలించబడతాయి. ఉత్పాదక రంగాలలో స్వావలంబన (Self-reliance) కోసం విదేశ రుణాలను వినియోగించినప్పుడు వడ్డీ చెల్లించడం, అసలు తిరిగి చెల్లించడం భారంగా ఉండదు. విదేశీ సహాయం అనేక విధాలుగా పొందవచ్చు. సహాయక నిధులను (Grants-in-aid), బహుమానాలను, విదేశస్థుల నుంచి పొందడం ఉత్తమోత్తమం. కానీ ఇట్లాంటి విదేశ సహాయం, మొత్తం విదేశీ వనరుల బదిలీలో చాలా స్వల్పం. వడ్డీ ప్రాతిపదికపై ఇచ్చే రుణాలు ప్రధాన భాగంగా ఉంటున్నాయి. అధికారిక (Official) రుణాలకన్న, వాణిజ్య పరమైన రుణాలే అధికంగా ఇవ్వబడుతున్నాయి. స్వల్పకాలిక, తక్కువ కిస్తులలో తిరిగి చెల్లించే రుణాల కన్న దీర్ఘకాలిక రుణాలు ఇంకా సుదీర్ఘంగా విడదీసిన వాయిదాలలో తిరిగి చెల్లించే విదేశ అప్పులు మేలుకరమని చెప్పవచ్చు.

అయితే విదేశ రుణాలను నిరంతరంగా తీసుకొన్నప్పుడు అంతర్జాతీయ రుణ ఊబిలో (Debt Trap) చిక్కే ప్రమాదం ఉంది. వడ్డీ చెల్లించడమే అతి భారంగా మారుతుంది. ఏటేటా కొత్త రుణాన్ని తీసుకొని పాత రుణాన్ని, వడ్డీని చెల్లించే స్థితి ఏర్పడుతుంది. వడ్డీ భారమే కాకుండా, లభించే విదేశ అప్పులు కఠోరమైన షరతులతో కూడుకొని ఉంటాయి. అంతర్జాతీయ సంస్థయైన ఐ.ఎం.ఎఫ్, ఇతర దేశాలు విదేశ బ్యాంకులు భారత్‌కు సమకూరుస్తున్న నిధులలో ముఖ్యభాగం ఈ కోవకు చెంది ఉన్నాయి. రాజకీయ, వర్తక, సైన్యపరమైన (military) కట్టుదిట్టాలు, ఆంక్షలు విధించి విదేశ సహాయాన్ని అందించడం సాధారణ విషయంగా మారింది. కాబట్టి విదేశ రుణ విత్తాన్ని అదుపులో ఉంచి, సాధ్యమైనంత వరకు దేశీయ వనరులపై ఆధారపడడం ఉచితం.

BRAOU

విదేశ సహాయం లేదా నికర విదేశీ వనరుల బదిలీ, గ్రాంటులు, బహుమానాలు, అప్పుల రూపంలోనే కాకుండా విదేశీయుల ప్రత్యక్ష పెట్టుబడుల (Direct Foreign Investment) ద్వారా, పోర్ట్ ఫోలియో పెట్టుబడులు (Portfolio-Investment) ద్వారా (వాటాల మార్కెట్‌లో పెట్టుబడులు) పొందవచ్చు. భారత్‌లో సరళీకృత, అంతర్జాతీయ విలీన విధానాలను 1991 నుంచి ప్రవేశపెట్టి, పైన తెలిపిన చివరి రెండు పద్ధతుల ద్వారా పెద్ద మొత్తాలను విదేశాల నుంచి పొందటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొన్ని రంగాలలో విదేశీయుల ప్రత్యక్ష పెట్టుబడి ద్వారా విదేశ వనరులను పొందడం మంచిదని కొందరు భావిస్తారు.

17.5 భారత ప్రభుత్వరంగ ప్రణాళికా విత్తంలో వివిధ ఆధారాల వాటి వాటాలు

ఏటేటా ఖర్చు చేస్తున్న మొత్తం అభివృద్ధి విత్తంలో, ప్రభుత్వం రంగం వాటా దాదాపు 50 శాతం మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రభుత్వ రంగం స్థూల పెట్టుబడి వ్యయం (total outlay) రూ 1960 కోట్లు అమలులో ఉన్న 8వ పంచవర్ష ప్రణాళికలో మొత్తం పెట్టుబడి (నికర) వ్యయం రూ 798,000 కోట్లుకాగా, ప్రభుత్వ రంగం నికర పెట్టుబడి రూ 3,63,000 కోట్లు, స్థూల పెట్టుబడి రూ 4,34,100 కోట్లుగా నిర్ణయించడం జరిగింది. మరొక విధంగా తెలిపినప్పుడు, స్థూల జాతీయాదాయం (G.D.P) లో మొత్తం పెట్టుబడి అనుపాత 23.2 శాతం. దీనిలో 21.6 శాతం పాయింట్లు దేశీయంగా, 1.6 శాతం పాయింట్ల మేరకు అంతర్జాతీయంగా వనరులు సేకరించడం జరుగుతుంది. అంటే 8వ ప్రణాళికకు కావలసిన విత్త వనరులు 93 శాతం మేరకు భారతీయుల నుంచి, 7 శాతం వరకు విదేశస్తుల నుంచి సేకరించడ మవుతుంది. నిరపేక్ష అంకెలలో తెలిపినప్పుడు 93 శాతం రూ 7,43,000 కోట్లకు, 7 శాతం రూ 55,000 కోట్లకు సమానం. మొత్తం బాహ్య ప్రపంచ నిధుల సేకరణలో ప్రభుత్వ రంగం 6 శాతం, ప్రైవేటు రంగం 39 శాతం మేరకు ఉపయోగించుకొంటాయి. రాబోయే పుటలలో కేవలం ప్రభుత్వరంగ స్థూల అభివృద్ధి వ్యయానికి, అంటే నికర పెట్టుబడి మాత్రమే కాకుండా, స్థూల అభివృద్ధి వ్యయానికి (including current outlay) సంబంధించిన విత్త వనరుల సేకరణను పరిశీలించడం జరిగింది. ఉదాహరణకు, 8వ ప్రణాళికా కాలంలో ప్రభుత్వరంగం లక్ష్యంగా స్వీకరించిన రూ. 4,34,100 కోట్లు ఏయే ఆధారాల నుంచి, ఎంతెంత సమీకరించు కొంటుందో తెలుసుకొందాం. వివరాలను పట్టించు కోకుండా, గత $4\frac{1}{2}$ దశాబ్దాలలో ప్రభుత్వరంగం సేకరించిన నిధుల ఆధారాలను సంక్షిప్తంగా మొదట పరిశీలిద్దాం. భారత పంచవర్ష ప్రణాళికల విత్తం, ప్రధానంగా దేశీయ వనరుల నుంచే పోగుచేయడం జరుగుతున్నట్లు తెలుసుకొన్నాం. ఉజ్జాయింపుగా దేశీయ వనరుల వాటా 80 శాతం నుంచి 90 శాతం వరకు, విదేశీ వనరుల వాటా 10 శాతం నుంచి 20 శాతం వరకు ఉంది. ఖచ్చితంగా తెలిపినప్పుడు ప్రస్తుత ప్రణాళికలో విదేశ సహాయం కేవలం 7 శాతం కాగా, మూడో ప్రణాళికలో దాని వాటా అత్యధికంగా ఉంది. - దాదాపు 28 శాతం.

BRAOU

17.5.1 ఇటీవలి కాలంలో వనరుల సేకరణ - సంఖ్యాత్మక పరిశీలన

ఇంతకుముందు తెలిపిన ప్రకారం, అభివృద్ధి విత్తం ఆధారాలలో కొన్ని దేశీయమైనవి, మరికొన్ని అంతర్జాతీయమైనవి. దేశీయ వనరులను స్థూలంగా 4 ఉప భాగాలలో విడదీసి 7వ, 8వ పంచవర్ష ప్రణాళికలలో ప్రభుత్వరంగ విత్త సేకరణను ఒకటో పట్టిక 17.1 ఆధారంగా పరిశీలిద్దాం.

పట్టిక 17.1 ప్రభుత్వరంగ విత్తవనరుల సంచయనం సమకూర్పు (శాతంలో)

విత్త ఆధారాలు	7వ ప్రణాళిక 1985=90 తొలి అంచనాలు 1	7వ ప్రణాళిక 1985=90 సవరించిన వాస్తవ అంకెలు 2	8వ ప్రణాళిక 1992-97 అంచనాలు 3
A. దేశీయ వనరులు			
1. వర్తమాన రెవిన్యూఖాతాలో మిగులు BCR అదనపు పన్నుల రాబడితోసహా ARM	8.9	1.9	8.1
2. ప్రభుత్వరంగ సంస్థల విత్త సేకరణ	32.7	17.0	34.1
4. దేశీయ రుణాలు మొ.	40.6	55.0	46.6
4. లోటు ద్రవ్య విత్తం	7.8	17.0	4.6
మొత్తం (1+2+3+4)	90.0	90.9	93.4
B. నికర అంతర్జాతీయ మూలధనం ధనం బదిలీ (విదేశ సహాయం)	10.0	9.1	6.6
సమగ్ర మొత్తం (A+B లేదా 1 నుంచి 5)	100	100	100
	(1,80,000)	(2,26,638)	(4,34,100)

ఆధారాలు : 8వ పంచవర్ష ప్రణాళిక, రిజర్వుబ్యాంక్ కరెన్సీ, ఫైనాన్స్ 1993-94

గమనిక : 1. కుండలీ కరణాలలోని అంకెలు. రూ. కోట్లు

2. BCR= Balance from Current Revenue

3. ARM = Additional Resource Mobilisation

BRAOU

పై పట్టిక నుంచి కొన్ని ఆసక్తికరమైన విషయాలను సులభంగా అర్థం చేసుకోవచ్చు. 7వ ప్రణాళిక తొలి అంచనాల, 8వ ప్రణాళిక అంచనాల వ్యక్తిగత విత్త ఆధారాల అనుపాతాలు దాదాపు ఒకే విధంగా కలవు. రెండింటిలో కూడా దేశీయ రుణ విత్తం అతి ప్రధాన ఆధారంగా, ప్రభుత్వరంగ సంస్థల విత్త ఆధారం రెండో ముఖ్య ఆధారంగా ఉంది. కానీ వాస్తవ అంకెల ప్రకారం (రెండో నిలువ వరుస), 7వ ప్రణాళిక వ్యక్తిగత విత్త ఆధారాల అనుపాతాలు 7వ ప్రణాళిక తొలి అంచనాలకు ఇంకా ప్రస్తుత 8వ ప్రణాళిక అంచనాలకు చాలా వైవిధ్యముంది. అంచనాలు చాలా తారుమారు అయ్యాయి. ఉదాహరణకు, 7వ ప్రణాళిక 9 శాతం మేరకు పన్నుల ద్వారా ప్రణాళికావిత్తాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకోగా (ఒకటవ నిలువ వరుస), వాస్తవంగా ఈ ఆధారం 2 శాతం మేరకు మాత్రమే లభించింది. అట్లాగే ప్రభుత్వరంగ సంస్థలనుంచి మొత్తంలో 3 వ భాగం ఆశించగా, 17 శాతం మాత్రమే సాధ్యమైంది. ఫలితంగా దేశీయ ఋణ విత్తవనరుల వాటా 41 శాతం నుంచి 55 శాతంకు పెంచవలసి వచ్చింది. లోటు ద్రవ్యవిత్తానికి సంబంధించిన ఒక సత్యాన్ని గమనిద్దాం. ఈ ఆధారం నుంచి 8 శాతం సేకరించాలని అంచనా వేయగా, దాని వాటా రెండింతలు (17

శాతం)గా మారింది. దీని ఆధారంగా, ఇంకా ప్రస్తుత సమాచారం ఆధారంగా, 8వ ప్రణాళికలో లోటు ద్రవ్య విత్త ఆధారానికి ప్రణాళికా సంఘం సూచించిన అతి తక్కువ వాటా 5 శాతం అల్ప అంచనాగా, శాస్త్రీయ మైనది కాదని గమనించాలి. గడిచిన అన్ని ప్రణాళికలలో దీని వాస్తవిక వాటా 10 శాతం నుంచి 20 శాతం వరకు ఉంది. (వివరాలకు అనుబంధ పట్టికను చూడండి) 8వ ప్రణాళిక అంచనాల ప్రకారం ప్రభుత్వరంగ విత్త వనరులు ప్రధానంగా (సగానికన్న తక్కువ. 47 శాతం దేశీయ రుణాల ద్వారా, ప్రభుత్వరంగ సంస్థల నుంచి 3వ భాగం సమకూరుతాయి. గత 4 శబ్దాలలో ప్రణాళికా విత్తానికి, అంతర్జాతీయ నిధులు 10 శాతం నుంచి 20 శాతం వరకు తోడ్పడ్డాయి. కాబట్టి ఉదార (సరళీకృత) విధానం అంతర్జాతీయ విలీన విధానాన్ని (Globalisation Policy) పాటిస్తున్న ప్రస్తుత స్థితులలో విదేశ విత్తం సూచించిన 7 శాతం కన్న గణనీయంగా పెరిగే అవకాశముంది.

17.6 ప్రభుత్వరంగ వనరుల సేకరణ విధాన ప్రభావం

భారత్‌లో ప్రభుత్వాలు ఆదాయాల, వ్యయాలలో అందరికన్న పెద్ద శ్రీమంతులు, ఖర్చు సంస్థలు కూడా. కాబట్టి ప్రభుత్వాలు ఏవిధంగా (ఏఏ పద్దులపై ఎంతెంత) వ్యయం చేస్తాయి, వ్యయానికి కావలసిన విత్త వనరులను ఏ విధంగా సేకరిస్తాయి, అన్న విషయాల స్థిరత్వంతో సాంఘిక న్యాయంతో కూడిన ఆర్థికాభివృద్ధిపై గణనీయంగా ప్రభావం చూపుతాయి. చాలాకాలం వరకు ఆర్థికవేత్తలు భౌతిక మూలధన సంచయనానికి ముఖ్యంగా పెట్టుబడి మొత్తానికి (Volume of Investment), ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర నిచ్చారు. ఉత్తర కేన్సియన్లు పెట్టుబడి మొత్తానికీ కాకుండా పెట్టుబడి విధానాన్ని (Pattern of investment) కూడా నొక్కిచెప్పారు. ఈ రెండు చలాంకాలే కాకుండా, వృద్ధిరేటు, వృద్ధి స్వభావం (Character of growth) పెట్టుబడి వనరులు (ప్రణాళికా విత్తం) ఏయే ఆధారాల ద్వారా పోగుచేయడమవుతుందో, వాటి మీద కూడా ఆధారపడుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని, భారత ప్రభుత్వరంగ ప్రణాళికా విత్త వనరుల సేకరణ విధానం, దాని ప్రభావాల గురించి పరిశీలిద్దాం.

BRAOU

అభివృద్ధి చెందిన దేశాలలో విత్తవనరుల సేకరణ సమస్య తీవ్రమైందికాదు. ఎందుకంటే ఈ దేశాలలో పొదుపు-ఆదాయ నిష్పత్తి గణనీయంగా ఉంది. (జపానువంటి వృద్ధి చెందిన దేశాలలో పొదుపు - పెట్టుబడులు 25 శాతం నుంచి 33 శాతం వరకు ఉన్నాయి. వీటికి విరుద్ధంగా భారత్‌వంటి అల్పాభివృద్ధి చెందిన దేశాలలో పొదుపురేటు అల్పం, వినియోగం అధికం. భారత్ మొదటి ప్రణాళిక ప్రారంభాన పొదుపురేటు 7 శాతం, ప్రస్తుతం 22 శాతం కాబట్టి భారతదేశం సాధ్యమయ్యే న్ని ఆధారాలనుంచి వనరులను సేకరించవలసి ఉంటుంది. పన్ను విత్తం ముఖ్యమైనప్పటికీ, పేదరికం వల్ల దీనిని అంతగా ఉపయోగించలేము. భారత్‌లో పన్నుల జాతీయాదాయం నిష్పత్తి 1950 లో 7 శాతం కాగా ప్రస్తుతం 17 శాతం శోచనీయమైన విషయమేమంటే, ఈ నిష్పత్తి $2\frac{1}{2}$ రెట్లు పెరిగినప్పటికీ, ప్రత్యక్ష పన్నుల వాటా దిగజారి పరోక్ష పన్నుల వాటా పెరిగింది. 1950-94 కాలంలో ప్రత్యక్ష - పరోక్ష పన్నుల సాపేక్ష వాటాలు వరసగా 37 శాతం, 63 శాతంగా కాగా ఈ రోజు 17 శాతం, 83 శాతం ఆదాయాలు పెరిగినప్పుడు ప్రత్యక్ష పన్నుల వాటాను పెంచవలసి ఉంటుంది. రాజకీయ కారణాల వల్ల, వ్యతిరేక తక్కువ ఉన్న పరోక్ష పన్నులను పెంచి ప్రభుత్వాలు రాబడిని పెంచుకొంటున్నాయి. దీనివల్ల ఆదాయ అసమానతలు పెరుగుతూ, ద్రవ్యోల్బణ శక్తులు తీవ్రమై పేద ప్రజలకు పన్నులు భారంగా మారాయి. అంటే సాంఘిక, న్యాయంలో వృద్ధిని సాధించటానికి, ప్రణాళికా విత్తసేకరణలో ఒక ఆధారమైన పన్నులు తోడ్పడంలేదు.

ప్రభుత్వరంగ సంస్థలు గత 4 దశాబ్దాలలో మొత్తం ప్రణాళికా పెట్టుబడిలో 3 శాతం నుంచి 17 శాతం వరకు విత్తాన్ని కూర్చాయి. 8వ ప్రణాళిక (7వ ప్రణాళిక తొలి అంచనాల మాదిగా) వాటినుంచి మొత్తం విత్తంలో 3వ భాగాన్ని అందించాలని నిర్ణయించింది. నిరపేక్షంగా సుమారు రూ 1½ లక్షకోట్లు (34 శాతం) అని సేకరించాలి. ఈ లక్ష్యం దాదాపు అసాధ్యం. అసాధ్యమైనా వాంఛనీయం కాకపోవచ్చు. వాటి లాభాల గత అనుభవం ఈ లక్ష్యాన్ని సాధించటాన్ని సమర్థించదు. లక్ష్యాన్ని సాధించటానికి అవి బహిరంగ మార్కెట్ నుంచి వాణిజ్య వడ్డీరేటులపై రుణాన్ని తీసుకోవాలి. అట్లా చేసినప్పుడు వడ్డీ భారం పెరిగి దీర్ఘకాలంలో అవి పతనమయ్యే అవకాశముంది. అంతే కాకుండా వాటి ఉత్పత్తి ధరలు గణనీయంగా పెరగాల్సి ఉంటుంది. ఈ చర్య ఆర్థిక వ్యవస్థ ఉత్పత్తి వ్యయాన్ని చెడుగా ప్రభావితం చెయ్యవచ్చు. కాబట్టి, ప్రభుత్వరంగ విత్త వనరులను అధికంగా రాబట్టడం అనుమానాస్పదం, అనుచితం.

పట్టిక 17.2 పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వం రంగం వనరుల సేకరణ (శాతంలో)

విత్త ఆధారాలు	పంచవర్ష ప్రణాళికలు							వార్షిక ప్రణాళికలు		
	I.	II.	III.	IV.	V.	VI.	VII.	1992-93	1993-94	1994 95
	1.	2	3	4	5	6	7	8	9	10
A దేశీయ వనరులు										
1. వర్తమాన ఖాతాలో మిగులు	32.5	21.8	28.8	26.8	49.9	31.5	1.9	- 2.9	- 18.8	- 13.7
అదనపు పన్నులరాబడితో సహా										
2 ప్రభుత్వరంగ సంస్థల విత్త సేకరణ	5.9	3.3	5.1	7.0	2.2	5.2	17.0	24.1	34.1	33.7
3 దేశీయరుణాలు మొ.	35.0	30.7	24.6	40.5	29.7	41.4	55.0	57.7	64.9	62.5
4. లోటు ద్రవ్య విత్తం	17.0	20.6	13.2	12.8	3.4	14.2	17.0	9.2	9.8	5.6
మొత్తం (1+2+3+4)	90.4	76.4	71.7	87.1	85.2	92.3	90.9	88.1	90.0	88.1
5 నికర విదేశీ మూలధనం బదిలీ (విదేశీసహాయం)	9.6	23.6	28.3	12.9	14.8	7.7	9.1	11.9	10.0	11.9
సమగ్ర మొత్తం	1960	4600	8577	16160	39303	110821	226638	77885	92747	107906
లేదా (1+2+3+4+5)	100	100	100	100	100	100	100	100	100	100

ఆధారాలు : 1) ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక, భారత ప్రభుతవ విత్త స్టాటిస్‌టిక్స్, రిజర్వుబ్యాంక్ కరెన్సీ, ఫైనాన్స్

2) బ్రాకెట్లలోని అంకెలు రూ. కోట్లు

BRAOU

దేశీయ రుణ విత్త ఆధారంపై నిరపేక్షంగా ఎక్కువ ఆశించవచ్చు. పట్టిక 17.2 ప్రకారం, గడచిన 4 దశాబ్దాలలో ఈ ఆధారం 25 శాతం నుంచి 41 శాతం వరకు విత్తాన్ని అందించింది. గతంలో, ప్రస్తుత ప్రణాళిక కాలంలో దేశీయ రుణ విత్త సేకరణ విధానంలో ముఖ్యమైన భేదముంది. గత సంవత్సరాలలో ఎస్. ఎల్. ఆర్ (శాసకీయ ద్రవ్యత్వ నిష్పత్తి) సాధనాన్ని ఉపయోగించి, ఇంకా చౌకవడ్డీరేటును ఇచ్చి ప్రభుత్వరంగం బ్యాంకులు, విత్త సంస్థలు, ఇతర సంస్థల నుంచి తక్కువ వడ్డీ భారంతో విత్త సేకరణ చేయడం జరిగింది. నూతన ఆర్థిక విధానం మార్కెట్‌కు ప్రాధాన్యం ఇవ్వడంవల్ల, మార్కెట్ ఆధారిత (అధిక) వడ్డీరేట్లు ప్రకారం ప్రభుత్వ రుణసేకరణ చేస్తున్నది.

ప్రస్తుతం రెవెన్యూ ఆదాయంలో సగానికి పైగా వడ్డీ చెల్లించడానికి (1995-96 లో రూ 52000 కోట్లమేరకు వడ్డీ భారం) రాబడిని ఖర్చుచేస్తున్నారు. ఇట్లా వడ్డీభారం అధికంగా ఉన్న రుణసేకరణ అభివృద్ధి పథకాలకు సంపూర్ణ మద్దతు నివ్వలేదు. రుణాల నిచ్చే వారు సాధారణంగా మధ్యతరగతి, సంపన్న వర్గాలు, కాబట్టి రుణ విత్తం ఆదాయ అసమానతలకు, భాటక వర్గ మద్దతుకు దారితీయవచ్చు.

విదేశీయ సహాయం ద్వారా వనరుల సేకరణ ఒక హద్దువరకు చేయడం తప్పనిసరి, ఇంకా వాంఛనీయం. సమస్య ఏమంటే, ఏ రూపంలో విదేశవనరులను సంపాదించాలి? సహాయక గ్రాంట్లు, బహుమానాలు, అధికారిక సహాయం-రుణాలు ఇంకా ప్రపంచ బ్యాంకు, ఐ.డి.పి. ఋణాలు ఉత్తమోత్తం. కానీ వీటినుంచి లభించే విత్త అధికంగా లేదు. వాణిజ్య పరమైన ముఖ్యంగా స్వల్పకాలిక అప్పులు, ప్రధానంగా స్వీకరించడమవుతోంది. వీటితో సహా ఇటీవల ప్రత్యక్ష పెట్టుబడులను, పోర్ట్‌ఫోలియో పెట్టుబడులను విదేశస్తులనుంచి ఆకర్షించడానికి ప్రయత్నం జరుగుతోంది. ఇది చౌవకగా కనబడినప్పటికీ, విదేశస్తులకు ఇచ్చిన హామీ షరతులను బట్టి వాటి సాపేక్ష ఫలితాలు ఆధారపడి ఉంటాయి. మొత్తానికి ఒక కాలం వరకు, ఒకహద్దు వరకు మాత్రమే విదేశ వనరులకు అభివృద్ధి విత్తంలో పాత్ర నివ్వవచ్చు. అభివృద్ధి విత్తాన్ని ప్రధానంగా దీర్ఘకాలంలో దేశీయంగా సమీకరించుకోవాలి.

ఇంతవరకు జరిగిన పరిశీలన ప్రకారం అయిదు ప్రధాన విత్త ఆధారాలలో, నాలుగు ఆధారాలు పరిమితులు ఉన్నట్లు తెలుసుకొన్నాం. కాబట్టి లోటు ద్రవ్య విత్తానికి వనరుల సేకరణలో ప్రాధాన్యం ఇవ్వాలి. సాపేక్షంగా సిద్ధాంతరీత్యా ఈ సాధనం సులభమైంది, చౌకగా ఉంటుంది, ఇంకా అతిశక్తి మంతమైంది. అనుమానాలకు స్వస్తి చెప్పి, ధైర్యంగా దీని ద్వారా విత్తాన్ని సేకరించి, సంతులితంగా ఉత్పాదక రంగాలకు కేటాయించి ఆర్థికవృద్ధిని త్వరితం చేయవచ్చు. కానీ రాజకీయ బలహీనతల వల్ల, ఇతర కారణాలవల్ల, ఈ ఆధారాన్ని ఎక్కువగా ఉపయోగించుకోక పోవడం దురదృష్టం.

17.7 సారాంశం

ఆర్థికాభివృద్ధి అనే విభిన్న కారకాల చర్య ప్రతిచర్యల ఫలితం. త్వరిత గతి మూలధన సంచయనానికి ప్రముఖస్థానముంది. దీనిని సాధించటానికి భౌతిక ప్రణాళికతోబాటు, విత్త ప్రణాళిక అవసరం. విత్త సేకరణ పరిమాణాత్మకంగా, గుణాత్మకంగా చేపట్టాలి. వృద్ధిచెందుతున్న భారత్ వంటి పేదదేశం, ప్రజల సహజ పొదుపురేటు స్వల్పంగా ఉండటంవల్ల, ఆదేశపూర్వకంగా (బలవంతంగా), పరోక్షంగా పొదుపును పెంచవలసి ఉంటుంది. దేశీయ, సంప్రదాయ విత్త ఆధారాలు కొంతవరకు తోడ్పడుతాయి. విదేశ సహాయం, లోటుద్రవ్య విత్తం తప్పనిసరిగా చేపట్టాలి. విత్త ఆధారాలను స్థూలంగా అయిదు పద్దులలో కుదించవచ్చు. ప్రతి విత్త ఆధారానికి సాపేక్ష ప్రయోజనాలు, పరిమితులున్నాయి. ప్రతి ఆధారాన్ని ఉచిత నియమాలను పాటిస్తూ, ఒక హద్దువరకే ఉపయోగించాలి. గత 4 దశాబ్దాలలో భారత ప్రణాళికలకు ప్రధానంగా దేశీయ వనరుల ద్వారా విత్తాన్ని సమకూర్చడం జరిగింది. వీటి వాటా 80 శాతం నుంచి 90 శాతం వరకు కలదు. 8వ ప్రణాళిక ప్రభుత్వరంగ సంస్థల నుంచి అధికంగా వనరులను (34 శాతం) పొందాలని లక్ష్యంగా పెట్టుకొంది. దేశీయ రుణాలకు 47 శాతం వాటాను కేటాయించింది. ఇట్లాంటి విత వనరుల విధానం సాంఘిక న్యాయంతో శీఘ్ర ఆర్థికాభివృద్ధిని సాధించకపోవచ్చు అన్న అనుమానాన్ని చారిత్రికంగా సైద్ధాంతికంగా సమర్థించవచ్చు. కాలమాన పరిస్థితుల ప్రకారం, అభివృద్ధి విత్తంలో కూడా మార్పులు రావడం సహజం. భారతదేశంలో ప్రస్తుతం చేపడుతున్న విత్త వనరుల సేకరణ సైద్ధాంతికంగా, సమర్థనీయం కాక పోయినప్పటికీ, వర్తమాన పరిస్థితులు అమలులో ఉన్న వనరుల సేకరణ విధానాన్ని సమర్థిస్తాయి.

BRAOU

17.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

1. భౌతిక, విత్త ప్రణాళికా రచనల సంబంధాన్ని తెలిపి, విత్త వనరుల సేకరణ ప్రాముఖ్యాన్ని వివరించండి.
2. భారత్‌లో ప్రభుత్వరంగ ప్రణాళికలకు విత్తాన్ని ఏయే ఆధారాలనుంచి సేకరిస్తారు? వివిధ ఆధారాల పాత్ర ఏమి?
3. విత్త వనరుల ప్రాముఖ్యాన్ని తెలిపి, భరత్ ఏడో, ఎనిమిదో పంచవర్ష ప్రణాళికలలో తలపెట్టిన విత్త వనరుల సేకరణ విధానాన్ని సహేతుకంగా విమర్శించండి.

II. కింది వాటిపై లఘుటీకలు రాయండి.

1. భౌతిక, విత్త ప్రణాళికలు
2. దేశీయ రుణ విత్తం, లోటు ద్రవ్య విత్తము

17.9 పదకోశం

Total Outlay	:	అభివృద్ధి వ్యయం
Resource Mobilisation	:	వనరుల సేకరణ
Net Investment	:	నికర పెట్టుబడి
Financing Plans	:	ప్రణాళికలకు విత్తకల్పన
Physical & Financial Planning	:	భౌతిక, విత్త ప్రణాళికా రచన
Quantity Theory of Money	:	ద్రవ్యరాశి సిద్ధాంతం
Net Inflow of Foreign Capital	:	నికర విదేశీ వనరుల తరలింపు, విదేశ వనరులు
Deficit Financing	:	లోటు ద్రవ్య విత్తం
Ad-hoc Treasury Bills	:	తాత్కాలిక కోశ బిల్లులు
Tax - Financing	:	పన్నుల విత్తం
Debt - Financing	:	రుణాల విత్తం
Direct & indirect Taxes	:	ప్రత్యక్ష, పరోక్ష పన్నులు
Gross Domestic Products (GDP)	:	స్థూలదేశీయోత్పత్తి
Insurance Company	:	భీమా కంపెనీ
Sources of Finance	:	విత్త వనరులు ఆధారాలు

BRAOU

Dividends	:	పంచిపెట్టిన లాభాలు
Stabilisation	:	స్థిరీకరణ
Departmental/Non Departmental	:	శాఖీయ (విభాగేయ) విభాగేతర సంస్థలు
Consistency	:	మైత్రి
Rentier Class	:	భాటక - రాబడి వర్గం
Provident Fund	:	యోగక్షేమ నిధి
Misc. Capital Receipts	:	వివిధ రకాల మూలధన రాబడులు
B.C.R. (Balance from Current Revenue)	:	వర్తమాన ఖాతాలోని మిగులు
Non-Tax Revenue	:	పన్నులు కాని ఆదాయం
State/Dynamic Instrument	:	నిశ్చల, చలన సాధన
Debt - Trap	:	రుణ ఊబి
Public Sector	:	ప్రభుత్వరంగం
Public Sector Enterprises	:	ప్రభుత్వరంగ సంస్థలు,
Self-Reliance	:	స్వావలంబన

17.10 సంప్రదింపు గ్రంథాలు

1. Government of India : **Eight 5 - Year Plan Vol - I Planning Commission, Delhi, 1992**
2. Government of India : **India Public Finance, Statistics 1993, Ministry of Finance, Delhi, 1994**
3. VG Manker, ; **Economic Policy & Planning Wiley Eastern, Hyderabad, 1995, Ch 14.**

రచయిత: డా. ఎం. వెంకటేశ్వర్లు

SIMs & PR by Dr. B.S. Rao

BRAOU

BRAOU

ఖండం - VII : ప్రభుత్వ ఆదాయం - పన్నుల విధానం

నేడు ప్రపంచంలోనే అన్ని ఆర్థిక వ్యవస్థలు, ప్రభుత్వాలు ప్రజాశ్రేయస్సునే దృష్టిలోవుంచుకొని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నవి. ఈ లక్ష్యసాధన నిమిత్తం నేటి ప్రభుత్వాలు వివిధ రకాల పన్నుల రూపంలో వనరులను సమకూర్చుకొంటాయి. ఈ వనరులు ప్రత్యక్ష, పరోక్ష పన్నులుంటాయి. ఈ సేకరించిన వనరులను ప్రజాసంక్షేమాభివృద్ధిపైనను, ప్రజాసంక్షేమానికి దోహదపడే ప్రభుత్వ రంగ సంస్థలపై పెట్టుబడులు చేసి వ్యయం చేస్తాయి. ఆశించిన మేరకు ప్రభుత్వ రంగ సంస్థలు లాభాలు చేకూర్చకపోవడంలో ప్రభుత్వం ఈ సంస్థలను ప్రవేటు పరం చేసి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థాయిలలో వస్తూత్పత్తి జరపాలని ప్రభుత్వం ఆలోచన విధానంలో మార్పులు వచ్చాయి. ఈ నేపద్యంలో ఆర్థికాభివృద్ధికి కోశ విధానం ఎలా తోడ్పడుతుంది.

ఈ ఖండంలో మొత్తం ఆరు భాగాలున్నవి.

భాగం - 18 : భారతదేశ పన్నుల, వ్యయ విధానాలు

భాగం - 19 : భారత దేశ పరోక్ష పన్నుల వ్యవస్థ - లక్షణాలు

భాగం - 20 : భారత ప్రభుత్వ వ్యయం

భాగం - 21 : ప్రభుత్వరంగ సంస్థలు - పెట్టుబడుల దోరణులు

భాగం - 22 : కోశ విధానం - ఆర్థికాభివృద్ధి

భాగం - 23 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విత్తం.

BRAOU

BRAOU

భాగం-18 : భారతదేశ పన్నుల వ్యవస్థ - ప్రత్యక్ష పన్నులు

విషయక్రమం

18.0 లక్ష్యాలు

18.1 పరిచయం

18.2 ప్రత్యక్ష - పరోక్ష పన్నులు

18.3 భారతదేశ పన్నుల వ్యవస్థ - ముఖ్యలక్షణాలు

18.3.1 వివిధ పన్నులు రాబడి పెరుగుదల

18.3.2 పన్ను రాబడిలో పరోక్ష పన్నుల రాబడి ఎక్కువగా వుండడం

18.3.3 పన్నులు ప్రధానరాబడి వనరులు

18.3.4 స్థూల జాతీయోత్పత్తిలో పన్నుల మొత్తం తక్కువగా ఉండటం

18.3.5 తిరోగామి స్వభావంతో పన్నుల వ్యవస్థ

18.3.6 పన్నుల ఎగవేత (Tax Evasion)

18.4 భారతదేశ ప్రత్యక్ష పన్నుల విధానం

18.4.1 భారతదేశ ప్రత్యక్ష పన్నుల లక్షణాలు

18.4.2 ప్రత్యక్ష పన్నుల స్వరూపం - రాబడి పెరుగుదల ధోరణులు

18.4.3 వృష్టి ఆదాయపన్ను

18.4.3.1 సమతల, సోపాన పన్నుల విధానం

18.4.3.2 ఆదాయపు పన్నుల ప్రాముఖ్యత

18.4.4 ఆదాయపన్ను - వ్యవసాయాదాయంపై పన్ను

18.4.4.1 కె.ఎన్. రాజ్ కమిటీ

18.4.5 ఆదాయపన్ను - వ్యయ పన్ను

18.4.5.1 వ్యయపన్ను సుగుణాలు

18.4.5.2 వ్యయపన్ను - విమర్శనాత్మక సమీక్ష

18.4.6 కార్పోరేషను పన్ను

18.4.7 మూలధనదాయంపై పన్ను

18.4.8 కానుకలపై పన్ను

BRAOU

18.4.9 మరణ సుంకాలు

18.4.10 సంపద పన్ను

18.5 ప్రత్యక్ష పన్నుల వ్యాకోచత్వం, బాయాన్సీ

18.6 ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు

18.6.1 పన్ను విచారణా సంఘం - 1953

18.6.2 ప్రత్యక్ష పన్నులు - కాల్డర్ సిఫార్సులు

18.6.3 భూత్‌లింగం, మహావీర్ త్యాగి కమిటీలు

18.6.4 ప్రత్యక్ష పన్నుల విచారణా సంఘం

18.6.5 కే. ఎన్. రాజ్ కమిటీ సిఫార్సులు

18.6.6 చోక్సీ కమిటీ సిఫార్సులు

18.6.7 రాజా. జె. చెల్లయ్య కమిటీల నివేదికలు (1985 & 1991)

18.7 సారాంశం

18.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

18.9 పదకోశం

18.10 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

18.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- భారతదేశ పన్నుల వ్యవస్థను, దాని ముఖ్య లక్షణాలను గూర్చి తెలుసుకొంటారు.
- ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భావవివరణ, వాటి వర్గీకరణ, లక్షణాలు, దాని పెరుగుదల ధోరణులను చర్చిస్తారు.
- ప్రత్యక్ష పన్నుల రాబడి వ్యాకోచత్వం, బాయాన్సి గురించి క్లుప్తంగా వివరిస్తారు.
- భారతదేశ ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలోనున్న లోపాలను చర్చించి, వీటి సమీకరణకు వివిధ కమిటీల సిఫారస్సులను, సలహాలను చర్చిస్తారు.

18.1 పరిచయం

ఆధునిక ప్రభుత్వాల కార్యకలాపాలు ప్రతిదేశంలోను బహుముఖంగా విస్తరించాయి. దేశ భద్రత మొదలుకొని ప్రజా శ్రేయస్సు వరకు అనేక కార్యకలాపాలను నిర్వహించవలసిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఉంది. సంక్షేమ రాజ్యస్థాపన నేడు ప్రపంచంలోని అన్ని ఆర్థిక వ్యవస్థల ప్రధాన లక్ష్యం,

ఈ లక్ష్యసాధన దిశలో ఆర్థిక వ్యవస్థ పయనించాలంటే ప్రభుత్వానికి అవసరమైన ఆర్థిక వనరులు (Financial Resources) పుష్కలంగా ఉండాలి. ప్రతిదేశ ఆర్థిక వ్యవస్థలోను పన్నులు ప్రభుత్వానికి ప్రధాన ద్రవ్యవనరులను సమకూర్చే మార్గాలుగా ఉంటాయనేది నిర్వివాదాంశం. ప్రభుత్వం ద్రవ్య వనరులను ప్రధానంగా పన్నులు (Taxes), ఫీజులు (Fees) ప్రత్యేక విధింపులు (Special Assessments), కానుకలు (Gifts), దానాలు (Donations) ప్రభుత్వరంగ సంస్థల లాభాలు (Profits from Public Enterprises), రుణాలు (Loans) వంటి మార్గాల ద్వారా సమకూర్చుకొంటుంది. అన్ని మార్గాల నుంచి ప్రభుత్వం సేకరించే ఆర్థిక వనరులను కలిపి ప్రభుత్వ రాబడి (Public Revenue) అంటారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులను సమకూర్చే అన్ని మార్గాలలో పన్నులు ప్రధానపాత్ర వహిస్తాయి.

పన్నులను వివిధ రకాలుగా వర్గీకరించవచ్చు. ఇటువంటి వర్గీకరణకు మూలాధారం పన్నురూపం; పద్ధతులు. ఆధునిక పన్నుల వ్యవస్థలో సాధారణంగా కింది రకాల పన్నులుంటాయి.

1. ప్రత్యక్ష లేదా పరోక్ష పన్నులు (Direct or Indirect Taxes)

2. ప్రత్యేక, విలువ అధారిత డ్యూటీలు (Specific and Ad Valorem Duties)

3. పురోగామి, తిరోగామి, అనుపాత డిగ్రెస్సివ్ పన్నులు (Progressive, Regressive, Proportional and Degressive Taxes).

అయితే ఈ వర్గీకరణ అర్థం, పైన పేర్కొన్న పన్నులు ఒక దానికొకటి వ్యతిరేకమైనవి కాదు. అవి ఒక దానికొకటి పరస్పర పూరకాలుగా ఉంటాయి. మనదేశ పన్నుల వ్యవస్థలో కూడా పైన పేర్కొన్న వివిధ వర్గీకరణలు సమ్మిళిత మిశ్రమంగా కన్పిస్తుంటాయి.

18.2 ప్రత్యక్ష, పరోక్ష పన్నులు (Direct and Indirect Taxes)

చట్టం ప్రకారం ఏ వ్యక్తి పై పన్ను విధిస్తారో, ఆ వ్యక్తే ఆ పన్ను చెల్లించినట్లయితే దానిని ప్రత్యక్ష పన్ను అని, అలాకాకుండా ఒకరిపై విధించిన పన్నులో కొంత భాగంగాని, మొత్తంగాని ఇతరులపైకి బదిలీ (Shift) చేయడానికి వీలు ఉన్నట్లయితే, దానిని పరోక్ష పన్ను అని అంటారు. క్లుప్తంగా చెప్పాలంటే బదిలీ చేయడానికి వీలున్న పన్నులను పరోక్ష పన్నుల (Indirect taxes)నీ, అట్లా బదిలీ చేయడానికి వీలులేని పన్నులను ప్రత్యక్ష పన్నుల (Direct taxes)నీ విభజించవచ్చు.

కొంతమంది ఆర్థిక వేత్తలు పన్ను ప్రభావం ప్రాతిపదికగా వర్గీకరించారు. పన్ను తొలిభారం (Impact), అంతిమ భారం (Incidence) ఒకే వ్యక్తిపైగల పన్నులు ప్రత్యక్ష పన్నులనీ; ఈ ప్రభావాలు వేరు వేరు వ్యక్తులపై ఉన్నప్పుడు పరోక్ష పన్నులుగా వర్గీకరించారు. షిరాస్ అభిప్రాయంలో వ్యక్తుల ఆదాయాలు, సంపదలపై విధించిన పన్నులు ప్రత్యక్ష పన్నులు. వీటిని చెల్లింపుదారులు ప్రత్యక్షంగా ప్రభుత్వానికి చెల్లిస్తారని పేర్కొన్నాడు. ఇవి మినహాయించి మిగతా పన్నులన్నీ పరోక్ష పన్నులని అభిప్రాయపడ్డారు. ఈ వర్గీకరణ పన్ను చెల్లింపు పద్ధతిపై ఆధారపడి ఉంది. అయితే ఇది అసహజమైన వర్గీకరణ. ఎందుకంటే అన్ని పన్నులు కూడా చెల్లింపుదారులు ప్రభుత్వానికి నేరుగా చెల్లిస్తారు. ఆదాయం మీద, ఆస్తిమీద విధించే పన్నులను ప్రత్యక్ష పన్నులనీ, వ్యయం మీద విధించే పన్నులను పరోక్ష పన్నులనీ, అలాగే ప్రభుత్వానికి పన్ను చెల్లించే వారికి మధ్య ప్రత్యక్ష సంబంధం ఉన్న పన్నులను ప్రత్యక్ష పన్నులనీ, అట్లా ప్రత్యక్ష సంబంధంలేని పన్నులను పరోక్ష పన్నులని వర్గీకరించడమైంది. ఆదాయం ఆధారంగా విధించే పన్నులు ప్రత్యక్ష పన్నులనీ, వ్యయం ఆధారంగా

BRAOU

విధించే పన్నులు పరోక్ష పన్నులనీ ఏ. ఆర్. ప్రెస్టు ఆర్థికవేత్త నిర్వచించాడు. పై నిర్వచనాలను విస్తృత ప్రాతిపదికగా అన్వయించినప్పుడు, ఆదాయపు పన్ను, సంపదపన్ను, కానుకలపన్ను మొదలైనవి. ప్రత్యక్ష పన్నులుగా, అమ్మకం పన్ను ఎగుమతి దిగుమతి సుంకాలు (Customs Duties), ఎక్సైజు సుంకాలు (Excise Duties) మొదలైనవి పరోక్ష పన్నులుగా చెప్పవచ్చు. అయినప్పటికీ శాస్త్రవేత్తల మధ్య ఈ వర్గీకరణకు సంబంధించి భిన్నాభిప్రాయాలున్నాయి. ఏ వర్గీకరణ లేదా నిర్వచనం కూడా కచ్చితమైనదనీ, దోషరహితమైన (Flawless) దనీ, ప్రామాణికమైన (Standard) దని భావించడానికి వీలులేదు. ఎందుకంటే ఒక దేశంలో ప్రత్యక్ష పన్నులుగా భావించినవి, మరో దేశంలో ప్రత్యక్ష పన్నులుగా ఉండే అవకాశం కలదు. ఉదాహరణకు మనం ప్రత్యక్ష పన్నుగా భావించే ఆదాయపు పన్నును 1868లో అమెరికన్ సుప్రీంకోర్టు పరోక్ష పన్నుగా ప్రకటించింది. ఐరోపా దేశాలలో వ్యక్తులపైన, ఆస్తులపైన విధించే పన్నులు ప్రత్యక్ష పన్నులనీ, వ్యక్తులు చేసే పనులపై విధించే పన్నులను పరోక్ష పన్నులనీ భావిస్తారు. ఏ దేశమైనప్పటికీ ప్రభుత్వం విధించే పన్నులలో ఈ రెండు పన్నులూ కలిసే ఉంటాయనేది సుస్పష్టం. అయితే పరోక్ష పన్నుల కంటే, ప్రత్యక్ష పన్నుల విషయంలో ప్రజలు కనిష్ట త్యాగానికి (Least Sacrifice) గురవుతారనీ, ప్రత్యక్ష పన్నులే మేలైనవనీ, ప్రముఖ ఆర్థిక వేత్త జె. ఆర్. హిక్స్ తెలిపాడు.

పన్నుల వ్యవస్థను రూపొందించేటప్పుడు ప్రభుత్వం ఈ రెండింటికి తగు ప్రాముఖ్యమివ్వవలెనని 'డిమార్కో' అనే ఆర్థికవేత్త అభిప్రాయపడ్డాడు. ఇంగ్లాండుకు చెందిన ప్రముఖ రాజనీతిజ్ఞుడు గ్లాడ్‌స్టన్ ఆర్థికవ్యవస్థలలో ప్రత్యక్ష పరోక్ష పన్నులను ఇద్దరు అందమైన సోదరీమణులుగా పోల్చాడు. ఏ ఆర్థిక వ్యవస్థలోనైనా పన్నుల వ్యవస్థ తన లక్ష్యాలను సాధించాలంటే ప్రత్యక్ష పరోక్ష పన్నులకు మధ్య ఒకే విధమైన సమతూకం తప్పని సరిగా ఉండాలి. పన్నుల విధానంలో సమగ్రతను సాధించడానికి ప్రత్యక్ష పరోక్ష పన్నులు రెండూ అవసరమే. మనదేశ పన్నుల వ్యవస్థలో కూడా ఈ రెండు రకాల పన్నులు సహజీవనం సాగిస్తున్నాయి.

BRAOU

18.3 భారతదేశ పన్నుల వ్యవస్థ - ముఖ్య లక్షణాలు

స్వాతంత్ర్యానంతరం మనదేశ పన్నుల విధానానికి ప్రభుత్వం సముచితమైన ప్రాధాన్యమివ్వడం జరిగింది. పన్నుల వ్యవస్థకు సంబంధించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం, పన్నుల వ్యవస్థ సమర్థవంతంగా పని చేయడానికి, పన్నుల వ్యవస్థ న్యాయమైనదిగానూ, ఉత్పాదకత ఉండేది గానూ, సమత్వ సూత్రానికి అనువుగా ఉండేదిగానూ రూపొందించడానికి చాల ప్రయత్నాలు చేయం జరిగింది. భారత పన్నుల వ్యవస్థలో కింది లక్షణాలు ప్రస్ఫుటంగా కన్పిస్తాయి. వీటిని 6 రకాలుగా విభజించవచ్చును.

18.3.1 వివిధ పన్నులు రాబడి పెరుగుదల (Rising Tax Revenue)

ఇటీవలి కాలంలో పన్నుల ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడి బాగా పెరిగింది. జాతీయాదాయంలోని పెరుగుదలకు సారూప్యమైన రీతిలో ఈ పెరుగుదల లేనప్పటికీ, మొత్తం మీద స్పష్టమైన పెరుగుదల ఉందని చెప్పవచ్చు. 1950-51లో కేంద్ర-రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాల పన్ను రాబడి రూ. 660 కోట్లు ఉండగా, 1992-93 సంవత్సరం నాటికి ఈ రాబడి రూ 1,14,165 కోట్లకు చేరుకుంది. ప్రస్తుత ధరలలో జాతీయాదాయంలో పన్ను రాబడిని శాతాల రూపంలో చెబితే 1950-51లో జాతీయాదాయంలో పన్ను రాబడి 6 శాతం ఉండగా 1960-61 లో 10.2 శాతం

కు 1970-71 లో 14 శాతంనకు, 1980-81 లో 14.6 శాతంనకు, 1992-93 నాటికి 16.3 శాతానికి చేరుకుంది.

18.3.2 పన్ను రాబడిలో పరోక్ష పన్నుల రాబడి ఎక్కువగా ఉండడం

ప్రభుత్వానికి వచ్చే పన్ను రాబడిలో పరోక్ష పన్నుల వాటా, ప్రత్యక్ష పన్నుల కన్న చాలా ఎక్కువగా కలదు. 1950-51 లో ప్రత్యక్ష పన్నుల ద్వారా ప్రభుత్వానికి రు 230 కోట్ల ఆదాయం సమకూరగా పరోక్ష పన్నుల ద్వారా రూ. 430 కోట్ల ఆదాయం సమకూరింది. 1992-93 లో పరోక్ష పన్నుల రాబడి రూ. 9479 కోట్ల కాగా, ప్రత్యక్ష పన్నుల ద్వారా కేవలం రూ. 19,386 కోట్లు మాత్రమే చేకూరినాయి. పన్ను రాబడిలో పరోక్ష పన్నుల వాటా 1950-51లో 65 శాతం ఉండగా, 1 992-9ర3 లో 83 శాతం కు పెరిగింది. నేటికీ పన్ను రాబడిలో మూడు వంతులకు పైగా పరోక్ష పన్నుల వల్ల లభిస్తున్నది.

18.3.3 పన్నులు ప్రధాన రాబడి వనరులు (Major Sources of Finance)

ప్రణాళికా వ్యయానికి అవసరమైన వ్య వనరులను సమకూర్చడంలో పన్నులు కీలకమైన పాత్ర నిర్వహించు చున్నాయి. 1950-51 లో ప్రభుత్వ మొత్తం రెవెన్యూ వ్యయం రూ 731 కోట్లు కాగా దీనిలో పన్నుల ద్వారా 86 శాతం వనరులను ప్రభుత్వం సమకూర్చుకొన్నది. 1991-92 ప్రభుత్వ మొత్తం వ్యయానికి 83 శాతం వరకు ద్రవ్య వనరులు పన్నులు సమకూర్చినాయి.

18.3.4 స్థూల జాతీయోత్పత్తిలో పన్నుల మొత్తం తక్కువగా ఉండటం

పన్ను రాబడి పెరుగుతున్నప్పటికీ, అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి చూసినప్పుడు, మనదేశంలో జాతీయాదాయం పెరుగుదలకు అనుగుణ్యమైన రేటులో ఉన్న రాబడి పెరగడం లేదు. మనదేశ స్థూల జాతీయోత్పత్తిలో (Gross Domestic Product) పన్నుల 17.7 శాతం మాత్రమే ఉండగా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలలో ఈ శాతం ఎక్కువగా కలదు. స్వీడన్‌లో జాతీయాదాయంలో పన్ను రాబడి 40 శాతం, ఫ్రాన్సులో 39 శాతం, అమెరికాలో 29 శాతం ఉన్నాయి.

BRAOU

18.3.5 తిరోగామి స్వభావంతో పన్నుల వ్యవస్థ

మనదేశ పన్నుల వ్యవస్థలో పరోక్ష పన్నులు ప్రముఖస్థానం ఆక్రమించటం వల్ల, పన్ను వ్యవస్థకు తిరోగామి స్వభావం ఉంది. తత్ఫలితంగా ఆర్థిక వ్యత్యాసాలు, ద్రవ్యోల్బణ ధోరణులు పెరిగి పవనాలు అనుకూలంగా లేనప్పుడు పన్ను వసూళ్ళు తగ్గే అవకాశముంది. వ్యవసాయ రంగంలోని ఆదాయాలు, ఆదాయపన్ను విధింపు పరిధిలోకి రాకపోవడం పన్నుల వ్యవస్థలోని మరో ప్రధానమైన లోపం. పన్ను చట్టాలలోని సంక్లిష్టత వల్ల, తరచు మార్పులు చేయడం వల్ల పన్నుల వ్యవస్థ తన నిశ్చితత్వాన్ని, సులభత్వాన్ని కోల్పోయింది.

18.3.6 పన్నుల ఎగవేత (Tax Evasion)

పన్నుల చట్టాలలో అనేక లోపాలు ఉండడం వల్ల, తీవ్రమైన పన్ను ఎగవేతకు దారితీసింది. తీవ్రమైన పన్ను ఎగవేత దుష్ఫలితం ఎక్కువ మొత్తాలలో నల్లధనం (Black money) పేరుకు పోవుతున్నది. ఈ గుప్త ధనాన్ని వ్యక్తులు ఉత్పాదక కార్యకలాపాలకు కాకుండా అవాంఛనీయ రహస్య కార్యకలాపాలకు

వినియోగించడం వల్ల, ఆర్థిక వ్యవస్థ అనేక రకాలైన బడుదుడుకులకు గురి అవుతున్నది. జస్టిస్. వాంఛూ కమిటీ వారు 1968-69 సంవత్సరంలో పన్ను ఎగవేత రూ 470 కోట్లు ఉంటునని అంచనా వేశారు.

భారతదేశంలో ఆదాయపు పన్నుల ఎగవేతవల్ల దాదాపు రూ 3000 కోట్లు నల్లధనం ఉండవచ్చని అంచనా వేశారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ (National Institute of Public Finance and Policy) వారి అంచనా ప్రకారం 1983-84 సంవత్సరం నాటికి మనదేశంలో రూ. 36,000 కోట్ల వరకు నల్లధనం ఉంది. పన్ను ఎగవేత వల్ల పోయిన ఆదాయాలు 1956-57 సంవత్సరాలలో రూ 2 కోట్లు లేదా రూ 300 కోట్లు ఉండవచ్చని కాల్డర్ అనే బ్రిటిష్ ఆర్థిక వేత్త అభిప్రాయపడ్డాడు. పన్ను ఏగవేతకు తోడు పన్నుల సేకరణలో, వసూళ్ళలో అవినీతి, జాప్యాలు చాలా ఎక్కువగా ఉన్నాయి.

18.4 భారతదేశ ప్రత్యక్ష పన్నులు

భారతదేశంలో ప్రత్యక్ష పన్నుల ముఖ్యమైన లక్షణాలు, ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలో ఉన్నటువంటి వివిధ రకాలైన ముఖ్యమైన పన్నులు, వాటిని విధించే పద్ధతులు, విధింపులో ఉన్నటువంటి ఇబ్బందులు, ప్రత్యక్ష పన్నురాబడి పెరుగుదల ధోరణులు కింది భాగంలో చర్చించుతున్నాం.

18.4.1 భారత ప్రత్యక్ష పన్నుల లక్షణాలు

ప్రత్యక్ష పన్నులు వ్యక్తుల ఆదాయాలు, వారికున్న సంపదను బట్టి విధించడం వల్ల వ్యక్తుల చెల్లింపు సామర్థ్య సూత్రానికి అనువుగా ఉన్నాయి. మన దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రత్యక్ష పన్నులు ప్రభుత్వానికి ఆర్థిక వనరులను సమకూరుస్తున్నాయి. అయితే ప్రభుత్వ ఖజానకు ద్రవ్య వనరులను సమకూర్చడంలో పరోక్ష పన్నులు ప్రముఖపాత్ర వహిస్తున్నాయి. ప్రత్యక్ష పన్నులరాబడి పెరుగుతున్నప్పటికి, వాటి వ్యాకోచత్వం తక్కువగా ఉంది. జాతీయోత్పత్తిలో ప్రత్యక్ష పన్నుల రాబడి అతి తక్కువగా ఉండటాన్ని పై భాగంలో వివరించాం. భారత పన్నుల వ్యవస్థలో ప్రత్యక్ష పన్నులు కేవలం కొద్ది మంది వ్యక్తులపైన, సంస్థలపైన విధించి, ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన వ్యవసాయరంగాన్ని పూర్తిగా విస్మరించారు. అంతేకాకుండా, ప్రత్యక్ష పన్నుల చట్టాలలో అనేక లోపాలుండటంవల్ల పన్నుల ఎగవేతకు దారితీస్తున్నది. పన్ను ఎగవేత విపరీత ధోరణులవల్ల, నల్ల ధనం విపరీతంగా పేర్కొనిపోయి ఆర్థిక వ్యవస్థలో అనేక అవాంఛనీయ సంఘటనలకు, దుష్పలితాలకు దారితీస్తున్నాయి. మన ప్రత్యక్ష పన్నుల చట్టాలలో ఉన్న లోసుగులవల్ల సమస్యలు ఎక్కువై కొన్నివందలకోట్ల రూపాయల పన్ను రాబడిని ప్రభుత్వం నష్టపోతున్నది. మన ప్రత్యక్ష పన్నులు ఉత్పాదకత (productivity) ఆశించినంతగా లేక పోవటం వల్ల, ప్రభుత్వం పరోక్ష పన్నులపైనే ఎక్కువగా ఆధారపడవలసి వస్తుంది. మనదేశంలో ప్రత్యక్ష పన్నుల వసూళ్ల వ్యయం (Cost of direct tax Collection) కూడా ఎక్కువగా ఉండటాన్ని మరో ప్రధాన లక్షణంగా పేర్కొనవచ్చు. మన దేశంలో ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించే శక్తివంతమైన సాధనంగా ప్రత్యక్ష పన్నులు పనిచేస్తున్నాయి. అయితే ప్రత్యక్ష పన్నులకు పెద్ద మొత్తాలలో పన్ను చెల్లింపు ఉండడంవల్ల నేరుగా ప్రభుత్వానికి చెల్లించటం వల్ల ప్రజాదరణ ఉండటం లేదు. మన ప్రత్యక్ష పన్నులకు పురోగమిత్వ లక్షణం ఉన్నప్పటికీ, వీటి పరిధి ఇంకా విస్తృత పరచవలసి ఉంది.

BRAOU

18.4.2 ప్రత్యక్ష పన్నుల స్వరూపం, రాబడి పెరుగుదల ధోరణులు

భారతదేశ పన్నుల వ్యవస్థలో ప్రత్యక్ష పన్నులపాత్ర కనీస స్థాయిలో ఉండాలన్నది మన పన్ను వ్యవస్థ ముఖ్య లక్షణాలలో ఒకటిది ముందుగా చెప్పాం. మనదేశంలో విధిస్తున్న పన్నులను సాధారణంగా మూడు రకాలుగా విభజించవచ్చు.

1. ఆదాయ, వ్యయాలపై పన్ను (Taxes on Income and Expenditure)

2. ఆస్తి, మూలధన లావాదేవీలపై పన్నులు (Taxes on property and capital Transactions)

3. వస్తుసేవలపై పన్నులు (Taxes on commodities and services)

మొదటి రెండు రకాల పన్నులను ప్రత్యక్ష పన్నులనీ, మూడో రకపు కింద వర్గీకరించిన పన్నులను పరోక్ష పన్నులనీ అంటారు. మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా తమకు సంక్రమించిన అనేక ప్రత్యక్ష పన్నులను విధిస్తున్నాయి. ఆయా పన్నులకు సంబంధించిన చట్టాలను తయారుచేయటం, మార్పులు ప్రతిపాదించటం, వసూలు, మొదలైనవి రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం జరుగవలసి ఉంది. మన దేశంలో విధిస్తున్న ప్రత్యక్ష పన్నులలో ముఖ్యమైనవి ఆదాయపన్ను, వ్యయపన్ను, కార్పోరేషను పన్ను, కానుకలపన్ను, ఎస్టేటుసుంకం, సంపదపన్ను, వడ్డీరాబడిపన్ను, (interest tax), భూమిశిస్తు వ్యవసాయాదాయంపై పన్ను మొదలైనవి. ప్రభుత్వ పన్నులరాబడిలో పరోక్ష అన్నదానికి ఎంతో ఆర్థిక పరమైన ప్రాధాన్యత ఉంది. ప్రభుత్వం పన్నులను విధించేటప్పుడు ప్రత్యక్ష పరోక్ష పన్నులలో దేనికి ప్రాధాన్య -ివ్వాలి అనే విషయంలో విత్త శాస్త్రవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదు. దేశ ఆర్థిక పరిస్థితులను, అభివృద్ధి లక్ష్యాలు- కావలసిన ఆర్థిక వనరులు మొదలైన అంశాలను దృష్టిలో పెట్టుకొని కొందరు ప్రత్యక్ష పన్నుల వైపు మొగ్గు చూపితే, మరికొందరు పరోక్ష పన్నులవైపు మొగ్గు చూపారు. అయితే గణాంక వివరాలను పరిశీలిస్తే తెలిసే విషయమేమంటే ప్రపంచంలో అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్, జపాన్ వంటి దేశాలలో పన్నుల ద్వారా వసూలయ్యే ఆదాయం ఎక్కువగా ఉందని, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వం పన్నుల ద్వారా సేకరించిన రాబడిలో పరోక్ష పన్నులకే ప్రాధాన్యం ఉందని తెలుస్తుంది.

BRAOU

భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వం పరోక్ష పన్నులపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తున్నది. మనదేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ ఖజానాకు ప్రత్యక్ష పన్నులకన్నా పరోక్ష పన్నుల ద్వారా వచ్చే రాబడి నానాటికి పెరుగుతున్నది. వివిధ సంవత్సరాలలో ప్రత్యక్ష పన్నుల రాబడిలో పెరుగుదలను కింది పట్టిక 18.1 ద్వారా తెలుసుకోవచ్చు. ప్రత్యక్ష పన్నుల రాబడి 1950-51 సంవత్సరంలో రూ. 230 కోట్లు కాగా 1994-95 (B.E.) నాటికి రూ. 26,682 కోట్లు గా అంచనా వేయడమైంది. అయితే వివిధ సంవత్సరాలలో ప్రత్యక్షపన్నుల రాబడి పెరుగుతున్నప్పటికీ, పరోక్ష పన్ను రాబడి చాలా హెచ్చురేటులో పెరిగింది. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే మొత్తం పన్ను రాబడిలో పరోక్ష పన్నులపాత్ర ఎంత ఎక్కువగా ఉన్నదో విశదమవుతుంది.

పట్టిక 18.1 మొత్తం పన్నురాబడిలో ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వాటా

(రూ. కోట్లు)

సంవత్సరం	ప్రత్యక్ష పన్నులు	పరోక్ష పన్నులు	మొత్తం పన్నులు	స్థూలజాతీయోత్పత్తిలో మొత్తం పన్నుల శాతం
1950-51	230	430	660	6.0
1960-61	420	1040	1460	10.0
1970-71	1100	3590	4690	14.0
1980-81	3268	16576	19844	14.6
1985-86	6252	37015	43267	16.5
1990-91	12259	75463	87723	16.4
1991-92	16656	86542	103198	16.8
1994-95 *	26682	114263	140945	15.50

మూలం : 1. ఆర్థిక సర్వే, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ

2. భారతప్రభుత్వవిత్తగణాంకములు 1994 ఆర్థిక మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ

3. * అంచనాలకు ముందున్న సమాచారం,

అందుబాటులో ఉన్న గణాంక వివరాలను పరిశీలిస్తే పరోక్ష పన్నులవల్ల వచ్చే రాబడి ప్రత్యక్ష పన్నులకన్న ఎక్కువగా ఉండి, ప్రతి బడ్జెట్ అంచనాలలోను పరోక్ష పన్నులు క్రమేపి పెరిగి ప్రత్యక్ష పన్నుల నుంచి వచ్చే రాబడి తగ్గుముఖం పడుతోందని తెలుస్తున్నది. 1950-51 సంవత్సరంలో మొత్తం పన్ను రాబడిలో ప్రత్యక్ష పన్నుల శాతం 36 కాగా 1993-94 సంవత్సరంలో ఈ రాబడి 23 శాతంనకు పడిపోయింది.

1950-51 సంవత్సరంలో ప్రత్యక్ష పన్నులవల్ల కేంద్ర ప్రభుత్వానికి వచ్చిన రాబడి రూ 117 కోట్లు కాగా, పరోక్ష పన్నుల ద్వారా వచ్చినది. రూ. 227 కోట్లు అదేవిధంగా 1960-61 సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల రాబడి రూ 206 కోట్ల కాగా పరోక్ష పన్నుల రాబడి రూ. 600 కోట్లు. 1970-71 నాటికి ప్రత్యక్ష పన్ను ద్వారా వచ్చిన రాబడి రూ. 857 కోట్లు కాగా, పరోక్ష పన్నుల రాబడి రూ 2,340 కోట్లుకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వ మొత్తం రాబడిలో 1950-51 లో పరోక్ష పన్నుల రాబడి రూ. 2,340 కోట్లుకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వ మొత్తం రాబడిలో 1950-51లో పరోక్ష పన్నుల శాతం 56.2 కాగా 1960-61 లో 77 శాతం కు పెరిగింది. 1970-71 లో పరోక్ష పన్నుల శాతం 73.2. దీనిని బట్టి ప్రతి సంవత్సరం పరోక్ష పన్నుల శాతం పన్ను రాబడిలో పెరుగుతుండగా, ప్రత్యక్ష పన్నుల శాతం తగ్గుముఖం పడుతుందని తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వాల పన్నుల రాబడిలో కూడా పరోక్ష పన్నుల ప్రాముఖ్యం పెరుగుతున్నది. మొత్తం రాష్ట్ర ప్రభుత్వాల పన్ను రాబడిలో 1951-52 సంవత్సరంలో పరోక్ష పన్నుల శాతం 65 కాగా 1960-61 నాటికి ఇది 66.8 శాతానికి, 1970-71 లో 82.9 శాతానికి, 1992-93 సంవత్సరంలో శాతానికి పెరిగింది. అంటే కేంద్ర ప్రభుత్వం కంటే రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యక్ష పన్నుల కన్నా పరోక్ష పన్నులపై ఎక్కువగా ఆధారపడుతున్నాయని గమనించవచ్చు.

BRAOU

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులవల్ల వచ్చే మొత్తం రాబడి 1950-51లో రూ. 257 కోట్లు కాగా, 1960-61 లో ఈ రాబడి రూ 447 కోట్లు, 1970-71 లో రూ 1,115 కోట్లు. అదే విధంగా పరోక్ష పన్నుల ద్వారా వచ్చే మొత్తం రాబడి 1950-51 లో రూ 374 కోట్లు కాగా, 1960- 61లో ఈ రాబడి రూ 905 కోట్లు, 1970-71 లో ఇది రూ 3,589 కోట్లుకు చేరుకుంది. శాతాల రూపంలో చెబితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం పన్నురాబడిలో 1950-51 లో పరోక్ష పన్నుల వాటా 59.4, 1960-61లో 66.8, 1970-71 లో 76.9.

పట్టిక 18.2 కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వాల బడ్జెట్ కార్యకలాపాలు

(రూ. కోట్లు)

ప్రభుత్వరాబడి మార్గం	1980-81	1989-90	1990-91	1991-92	1992-93	1993-94 (RE.)	1994-95 (B.E.)
మొత్తం రాబడి	24,563	1,03,115	1,10,607	1,33,834	1,53,195	1,68,885	1,91,932
a) పన్ను రాబడి	19,844	77,693	87,723	1,03,198	1,14,165	1,21,930	1,40,945
i) ప్రత్యక్ష పన్నులు	3,268	11,165	12,259	16,656	19,386	22,470	26,682
ii) పరోక్షపన్నులు	15,576	66,528	75,464	86,542	94,779	99,460	1,14,263
పన్నేతర రాబడి	4,719	25,422	22,884	30,636	39,030	46,955	47,153
స్థూల జాతీయోత్పత్తి (శాతంలో)							
మొత్తం రాబడి	18.1	22.6	20.7	21.7	21.9	21.5	21.1
a) పన్నుల రాబడి	14.6	17.0	16.4	16.7	16.3	15.5	15.5
i) పత్యక్ష పన్నులు	2.4	2.4	2.3	2.7	2.8	2.9	2.9
ii) పరోక్ష పన్నులు	12.2	14.6	14.1	14.0	13.5	12.6	12.6
b) పన్నేతర రాబడి	3.5	5.6	4.3	5.0	5.6	6.0	5.6

మూలం : ఆర్థిక సర్వే 1991-95 భారత ప్రభుత్వం

సూచనలు : RE = సవరించిన అంచనాలు BE = బడ్జెట్ అంచనాలు

పట్టిక 18.2 ను పరిశీలించినట్లైతే, మొత్తం పన్ను రాబడిలో ప్రత్యక్ష పన్నుల రాబడి పెరుగుతున్నప్పటికీ, తులనాత్మకంగా పరోక్ష పన్నుల రాబడి పెరుగుదలతో పోల్చి చూసినపుడు ఈ పెరుగుదల ఆశించిన రీతిలో లేదని తెలుస్తున్నది.

మనదేశ ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలో నున్న కొన్ని ముఖ్యమైన పన్నుల స్వరూప, స్వభావాలను, ప్రాముఖ్యతను, వాటిని అమలు చేయటంలో ఉన్న అవరోధాలను వివరించడానికి ముందు ప్రయత్నం చేస్తాం.

BRAOU

18.4.3 వ్యష్టి ఆదాయపు పన్ను (Personal Income Tax)

చెల్లింపు సామర్థ్యాన్ని అనుసరించి విధించదగిన పన్నులలో ముఖ్యమైంది వ్యష్టి ఆదాయపుపన్ను. ఆదాయపు పన్ను భారతదేశంలో ప్రభుత్వానికి రాబడిని ఒనగూర్చే ప్రత్యక్ష పన్నులలో ఒకటి. 1857 వ సంవత్సరంలో జరిగిన సిపాయిల తిరుగుబాటువల్ల ప్రభుత్వానికి ఆర్థిక పరమైన చిక్కులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం ఈ ఆర్థిక పరమైన ఇబ్బందులను తొలగించుకోవడానికి మొట్టమొదటి సారిగా 1860లో ఆదాయపు పన్నును విధించింది. మొదట ఈ పన్నును 5 సంవత్సరాలకు మాత్రమే అమలు చేశారు. 1886 నుండి ఈ పన్నును ప్రతి సంవత్సరం విధించబడుచున్నది. ఈ పన్ను విధింపులో క్రింది లక్షణాలు కన్పిస్తాయి.

1. కొంత నిర్ణీత ఆదాయ స్థాయి వరకు ఈ పన్ను చెల్లించవనవసరం లేదు. ఈ కనీస ఆదాయ స్థాయిని కనీస జీవన ప్రమాణాన్ని అనుసరించి నిర్ణయించడం జరుగుతుంది.

2. పన్నును సమతల పద్ధతిలో (Slab System) గానీ, సోపాన పద్ధతి (Step System) లో గానీ, పురోగామి విధానంలోగాని విధించడం జరుగుతుంది.

3. ఆర్జిత ఆదాయాలకు (Earned Incomes), అనార్జిత ఆదాయాలకు (Unearned Incomes) పన్ను విధింపులో స్పష్టంగా తేడా కన్పిస్తుంది.

4. ప్రతి బడ్జెట్ లో మినహాయింపులు, రాయితీలు ప్రకటించడం జరుగుతుంది. యివి బడ్జెట్ బడ్జెట్ కు మార్పు చెందుతూ ఉంటాయి.

18.4.3.1 సమతల, సోపాన పన్ను విధానం (Slab System and Step Systems)

ఆదాయపన్నును స్లాబ్ పద్ధతిలో గానీ, సోపాన పద్ధతలోగాని విధించవచ్చు. స్లాబ్ పద్ధతిలో ఎంత ఆదాయం ఉన్నవారైనా నిర్ణీత ఆదాయ స్థాయిల స్లాబ్ పద్ధతిలో ఉపాంత పన్ను రేటు, సగటు రేటు వేరుగా ఉంటుంది. సోపాన పద్ధతిలో విభిన్న ఆదాయాలవారు విభిన్నరేట్లలో మొత్తం ఆదాయంమీద పన్ను చెల్లించవలసి ఉంటుంది. తక్కువ ఆదాయ వర్గాలనుంచి ఎక్కువ ఆదాయ వర్గాలకు పోయిన కొద్దీ మొత్తం ఆదాయం మీద చెల్లించవలసిన పన్నురేటు పెరుగుతూ ఉంటుంది. ఆదాయస్థాయి మారగానే మొత్తం ఆదాయంమీద పన్నురేటు కూడా పెరుగుతుంది. సోపాన పద్ధతిలో ఉపాంత పన్ను రేటు ప్రసక్తి ఉండదు.

ఆదాయపు పన్ను విధింపులో ప్రభుత్వం అనేక మినహాయింపులను ప్రతి ఏటా ప్రకటిస్తుంది, అయితే ఈ ఉపశమన చర్యలు జీవిత భీమా ప్రీమియంల చెల్లింపులు, యోగక్షేమనిధి చెల్లింపు, జాతీయ పొదుపు సర్టిఫికేట్ ల కొనుగోలు మొదలైన వాటికి సంబంధించిన పొదుపు విషయాలకు మాత్రమే వర్తిస్తాయి.

BRAOU

పట్టిక 18.3 1995-96 బడ్జెట్‌లో ఆదాయపు పన్ను రేట్లు

పన్ను రేటు	వివిధ ఆదాయ స్లాబ్‌లు (రూ.)	
	పాతస్లాబ్ (1994-95 సం.)	క్రొత్తస్లాబ్ (1995-96 సం.)
పన్ను లేదు	0 - 30,000	0 - 35,000
20 శాతం	30,001 - 50,000	35,001 - 60,000
30 శాతం	50,001 - 1,00,000	60,001 - 1,20,000
40 శాతం	1,00,000 కి పైబడి	1,20,000 కి పైబడి

పట్టిక 18.3లో 1995-96 బడ్జెట్‌లో ఆదాయపు పన్ను రేట్లు స్లాబ్‌ను తెలుపును.

1995-96 వార్షిక బడ్జెట్‌లో ఆదాయపుపన్ను మినహాయింపు స్థాయిని రూ. 35,000 గా ప్రకటించారు. అంతేకాకుండా కార్పొరేతర ఆదాయాలపై (Non-Corporate Incomes) విధిస్తున్న 12 శాతం సర్‌ఛార్జీను ఉపసంహరించడం జరిగింది. వ్యష్టి ఆదాయపు పన్ను రేట్లు మారనప్పటికీ పన్ను విధించదగిన ఆదాయాల స్లాబ్‌లను విస్తృతి చేయడం జరిగింది. అల్పాదాయ వర్గాల వారికి, శారీరక పరమైన లోపాలున్న (Handicapped) వ్యక్తుల విషయంలో ఆదాయ పన్నులో మరిన్ని రాయితీలు, తగ్గింపులు ఈ బడ్జెట్‌లో ప్రకటించడం జరిగింది. 65 సంవత్సరాల లేదా అంతకుపైబడి వయస్సున్న భారతీయ పౌరులకు (Senior Citizens) అంతకుముందున్న 20 శాతం పన్ను రిబేట్‌ను 40 శాతంనకు పెంచారు. ఆదాయపుపన్ను మినహాయింపు పరిమితిని రూ 35,000 నుండి 40,000 కు 1995-96 బడ్జెట్‌లో పెంచడమైంది.

BRAOU

పట్టిక 18.4 ఆదాయ పన్ను రాబడి (రూ. కోట్లు)

సంవత్సరం	రాబడి	సంవత్సరము	రాబడి
1950-51	132.72	1979-80	1340.31
1960-61	167.38	1980-81	1506.39
1965-66	271.8	1984-85	1810.00
1969-70	348.5	1985-86	1964.00
1971-72	536.74	1989-90	5004.01
1975-76	1214.36	1992-93	7895.71
1977-78	1002.02	1994-95 (అ.ఉ.)	10925.00

మూలం : పై పట్టికల వలెనే

పట్టిక 18.5 ప్రభుత్వరాబడి - ఆదాయపన్నురాబడి (రూ. కోట్లు)

సంవత్సరం	ఆదాయపు పన్నురాబడి	కేంద్రప్రభుత్వం మొత్తం పన్ను రాబడులు	మొత్తం రాబడిలో ఆదాయపుపన్ను శాతం
1975-76	1214	12223	9.9
1979-80	1340	16760	8.0
1981-82	1476	25023	5.9
1982-83	1570	30,574	5.1
1992-93	7896	54114	10.65
1994-95	10925	62742	12.54

మూలం : పై పట్టికల వలెనే.

* సవరించక ముందు అంచనాలు

పై పట్టికల ప్రకారం మొత్తం ప్రభుత్వరాబడిలో ఆదాయపు పన్నురాబడి పెరుగుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో దీని ప్రాముఖ్యం గణనీయంగా పెరగలేదని, ఆదాయపు పన్ను ఉత్పాదకత, వ్యాకోచత్వం ఆశించిన రీతిలో లేవని తెలిసింది. అంతేకాకుండా మనదేశంలో ఆదాయపు పన్ను చెల్లించే వారి శాతం మొత్తం జనాభాలో 0.2 మాత్రమే ఉంది. అదే ఇంగ్లాండు దేశంలో అయితే ఈ శాతం 35 వరకు ఉంటుంది.

18.4.3.2 ఆదాయపు పన్ను ప్రాముఖ్యత

ఆదాయపు పన్ను చెల్లింపు సామర్థ్యానికి అనువుగా ఉంటుంది. పన్ను భారం ఇతరులకు బదిలీ చేయడానికి వీలుండదు. పన్ను భారాన్ని పంపిణీ చేయడంలో ఇమిడి ఉన్న సమత్వం, న్యాయం ఈ పన్ను విధింపు ద్వారా సాధించవచ్చు. దీని సహాయంతో ఆర్థిక వ్యవస్థలో నెలకొని ఉన్న ఆదాయ సంపద పంపిణీలోని వ్యత్యాసాలను కొంతవరకు తొలగించవచ్చు.

18.4.4 ఆదాయపుపన్ను వర్సెస్ వ్యవసాయ ఆదాయపుపన్ను

చెల్లింపు సామర్థ్యాన్ని అనుసరించి విధించదగిన పన్నులలో ముఖ్యమైంది ఆదాయపుపన్ను. ఒక నిర్ణీత ఆదాయస్థాయిని దాటిన ప్రతి ఒక్కరూ ఈ పన్ను చెల్లింపు పరిధిలోకి వస్తారు. అయితే మన దేశంలో ఆదాయపుపన్నును పరిశీలిస్తే వేతనాల వల్ల వచ్చే ఆదాయం, గృహసంబంధమైన ఆస్తుల ద్వారా ఆర్జించే ఆదాయం, సెక్యూరిటీలపై పెట్టిన పెట్టుబడులపై వచ్చేవడ్డీ, వ్యాపార లేదా వృత్తుల ద్వారా వచ్చే లాభం మొదలైన వాటిపై మాత్రమే చెల్లించవలసి ఉంది. భారతదేశఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం ప్రాథమిక రంగం జాతీయాదాయంలో వ్యవసాయ, వ్యవసాయసంబంధ కార్యకలాపాల నుంచి వచ్చే వాటా 33 శాతం ఎక్కువ మంది ప్రజలకు జీవనోపాధికూడా ఈ రంగమే కల్పిస్తున్నది. కానీ ఈ రంగం నుంచి ప్రత్యక్ష పన్నుల రూపంలో వచ్చే రాబడి చాలా తక్కువ. పరోక్ష పన్నులను కలిపిననూ, వ్యవసాయరంగం వాటా ఆశించిన రీతిలో లేదు.

వ్యవసాయ రంగంలో ప్రధానమైన పన్నులు రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే భూమిశిస్తు (Land Revenue), వాణిజ్య పంటలపై సర్‌ఛార్జీ, కొన్ని రాష్ట్రాలలో మాత్రమే విధిస్తున్న స్వల్పపరిమాణంలో వ్యవసాయ ఆదాయంపై పన్ను. వ్యవసాయ ఆదాయంపై తగిన రీతిలో పన్ను విధించక పోవడం భారతదేశ ఆదాయపుపన్ను చట్టంలో ఉన్న పెద్ద లోపంగా పేర్కొనవచ్చు. భారత ప్రత్యక్ష పన్నుల వ్యవస్థ పట్టణాదాయాల (Urban incomes) పైనే తనదృష్టి ప్రధానంగా కేంద్రీకరించి, వ్యవసాయాదాయాలను విస్మరించింది. ఆదాయపుపన్ను నుంచి వ్యవసాయ ఆదాయాన్ని మినహాయించడం న్యాయసమ్మతంగా లేదని "భారత పన్ను విచారణా సంఘం" (1925) పేర్కొంది. 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం వ్యవసాయ ఆదాయాలపై పన్ను విధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు సంక్రమించింది. ప్రస్తుతం భారత వ్యవసాయ రంగంలో నెలకొని ఉన్న వ్యవస్థాపరమైన పరిస్థితులు, లోపాలు ప్రభుత్వం ఈ రంగం నుంచి ఆర్థిక వనరులు సమకూర్చుకోడానికి వీలుగా లేవు. సరియైన మదింపు వివరాలు (Assessment returns) లేకపోవటంవల్ల, లోపభూయిష్టమైన పన్నుపాలన, లోపభూయిష్టంగా జరిగిన భూమి పంపిణీ, సరియైన పన్ను ఆదాయం (Tax Base) లేకపోవడం వ్యవసాయ ఆదాయాలపై పన్ను విధించడంలో ప్రధాన అవరోధాలు.

వ్యవసాయ ఆదాయాన్ని, వ్యవసాయేతర రంగాలనుంచి వచ్చే ఆదాయాన్ని భిన్న కోణంలో చూడడం న్యాయం కాదేమో. వ్యవసాయేతర రంగాల నుంచి వచ్చే ఆదాయాలపై ప్రభుత్వం పన్ను విధింపులో పురోగామి సూత్రాన్ని (Progressive) పాటిస్తూ ఉండగా వ్యవసాయ ఆదాయాలపై అసలు ఆదాయపుపన్ను విధించక పోవడం, ఆదాయపన్ను విధింపులో ప్రభుత్వ అసమర్థత, ప్రత్యక్ష పన్నుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు వెల్లడవుతున్నాయి.

వ్యవసాయాదాయానికి సంబంధించి సంతవరకు మొట్టమొదటి సారిగా 1938 సంవత్సరంలో బీహార్ రాష్ట్రం ఈ పన్ను విధించింది. ఆ తరువాత అస్సాం రాష్ట్ర ప్రభుత్వం విధించింది. నేడు చాలా (దాదాపు డజను) రాష్ట్రాలలో ఈ పన్ను విధింపు జరుగుతున్నప్పటికీ రాబడిని దృష్టిలో పెట్టుకుంటే ప్రభుత్వ రాబడి చాలా స్వల్పంగా ఉంది. అన్ని రాష్ట్రాలకు కలిపి ఈ పన్ను నుంచి వచ్చిన ఆదాయం 1951-52లో రూ. 4.4 కోట్లు మాత్రమే. 1957-58 లో రూ. 7.8కోట్లు, 1960-61 లో రూ. 9.5 కోట్లు, 1963-64 లో రూ. 9.3 కోట్లు. 1965-66లో 10 కోట్లు మాత్రమే. ఈ ఆదాయం 1992-93 నాటికి రూ. 111 కోట్లుకు పెరిగింది. కొన్ని అందుబాటులో ఉన్న గణాంక వివరాలను పరిశీలిస్తే, దేశంలో మొత్తం పన్ను రాబడిలో వ్యవసాయ ఆదాయంపై వచ్చిన పన్నుల రాబడి 1950-51 లో 8.6 శాతం, 1955-56వో 2.0 శాతం, 1960-61లో 1.6 శాతం, 1969-70 లో 0. 8 శాతంగా మాత్రమే ఉంది. ఇది 1992-93 నాటికి 0.09 శాతానికి తగ్గటం విశేషం. కొంతకాలం విధించిన తరవాత అనేక రకాలైన ఒత్తిడులు (Pressures), వసూళ్లలోని జాప్యాలు, పన్ను విధింపుకు, మదింపుకు తగిన సమాచారం సరియైన ప్రమాణాలు లేని కారణంగా రద్దుచేశాయి.

18.4.4.1 కె. ఎన్. రాజ్ కమిటీ

వ్యవసాయ ఆదాయాలపై పన్నువిధింపులోగల సాధక బాధకాలను పరిశీలించడానికి భారత ప్రభుత్వం 1972 (ఫిబ్రవరి)లో కే.ఎన్.రాజ్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ తన నివేదికను 1972 (అక్టోబర్)లో ప్రభుత్వానికి సమర్పించింది. ప్రస్తుతం అమలులో ఉన్న భూమి శిస్తు విధానంలోని లోపాలను అంటే వివిధ ప్రాంతాల మధ్య, ఒకే ప్రాంతంలోని వివిధ ప్రదేశాల

మధ్య నెలకొని ఉన్న విస్తారమైన భేదాలను క్షుణ్ణంగా పరిశీలించిన తరవాత ఈ కమిటీ అనేక సిఫార్సులను ప్రభుత్వానికి సూచించడం జరిగింది. ఈ కమిటీ తన నివేదికలో పన్ను పురోగామిత్వం (Lack of Progressivity) వ్యవసాయాదాయాలపై లేకపోవడాన్ని ప్రధాన లోపంగా పేర్కొంది. ఈ కమిటీ ముఖ్య సిఫార్సులను మనమిక్కడ పరిశీలిద్దాం.

1. భూమి శిస్తు స్థానంలో వ్యవసాయ కమతాల పన్నును (Agricultural Holdings Tax) విధించి, భూమి శిస్తు విధానాన్ని తొలగించాలి.

2. వ్యవసాయ ఆస్తులపై పన్ను విధించడంతోపాటు, అలాంటి ఆస్తుల ద్వారా వ్యక్తి జరిపిన లావాదేవీలవల్ల పొందిన మూలధన లాభాలపై (Capital gains) కూడా పన్ను విధించాలి.

3. పన్ను విధింపుకై వ్యవసాయ ఆదాయం, వ్యవసాయేతర కార్యక్రమాల ద్వారా వచ్చిన ఆదాయాలు రెండింటిని పాక్షికంగా అనుసంధానం చేయాలి.

4. పన్ను విధింపు వల్ల కలిగిన పన్ను భారం (Incidence of taxation) వ్యవసాయ ఆదాయాలపైన, వ్యవసాయేతర ఆదాయాలపై సమానంగా ఉండాలి.

5. పన్ను విధింపుకోసం భర్త భార్య ఇద్దరి ఆదాయాలను కలిపి కుటుంబాన్ని పన్ను చెల్లించే ఒక యూనిట్‌గా పరిగణించాలి.

6. హిందూ అవిభక్త కుటుంబాన్ని ఇకపై ప్రత్యేక పన్ను యూనిట్ (Tax entity) గా అంగీకరించరాదు.

7. వ్యవసాయానికయ్యే మొత్తం ఖర్చును లెక్కించడానికి సాగునీటికి ధర నిర్ణయించవలె. అయితే ఇందులో ఇమిడిఉన్న సబ్సిడీ అంశాన్ని లెక్కలోకి తీసుకోరాదు.

8. ప్రతి రాష్ట్రంలో భూమికి సంబంధించి అనేక విషయాలను సేకరించి, తగిన విచారణలు జరిపి అభివృద్ధి పథకాలను వృద్ధి పరచడానికి, ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించడానికి వీలుగా భూమి కమీషన్ (Land Commission) ను ఏర్పాటు చేయాలి. రాజ్ కమిటీ సిఫారసులకు సంబంధించి ఒక బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగింది. ఆ బిల్లులో పొందు పరిచిన అంశాలు 1973 కేంద్రవార్షిక బడ్జెట్‌లో చేర్చడం జరిగింది. ప్రణాళికా సంఘం కూడా వ్యవసాయాదాయంపై పన్ను విధింపునకై కొన్ని ప్రతిపాదనలు చేసింది. భూమిశిస్తుపై సర్‌ఛార్జీ వేయవలెనని, దీని వల్ల ఏటా రూ. 140 కోట్లు అదనపు రాబడి వస్తుందని సూచించటం జరిగింది. కేంద్ర ప్రభుత్వం రాజ్ కమిటీ ప్రతిపాదనలకు సంబంధించి ఆదాయపు పన్ను మదింపులో వ్యవసాయ, వ్యవసాయేతర ఆదాయాలను అనుసంధానంచేసి ఉమ్మడిగా పరిగణనలోకి తీసుకోవాలనే ప్రతిపాదనను అంగీకరించింది. అయితే ఈ కమిటీ సూచించిన వ్యవసాయ కమతాలపై పన్ను (Agricultural Holdings Tax) విధింపును రాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరించాయి.

BRAOU

18.4.5 ఆదాయపు పన్ను - వ్యయంపై పన్ను (Income Tax - Expenditure Tax)

వినియోగదారుని ఆర్థిక శ్రేయస్సుకు, అతని ఆదాయ స్థాయి సరియైన సూచికని కొందరి అభిప్రాయము. పన్ను విధించడానికి ఆదాయస్థాయినే ఆధారంగా తీసుకొంటారు. అయితే వ్యక్తి వ్యయం కూడా పన్ను విధింపునకు ప్రత్యామ్నాయ ఆధారంగా తీసుకోవచ్చని చాలామంది ఆర్థిక వేత్తలు

అభిప్రాయపడ్డారు. జాన్ స్టూవర్టు మిల్, మార్షల్, పిగూ, ఇర్వింగ్ ఫిషర్ వంటి ఆర్థిక వేత్తలు వ్యయంపై పన్ను మంచి ప్రత్యక్ష పన్నుగా పేర్కొన్నారు.

నికొలస్ కాల్డర్ అనే బ్రిటిష్ ఆర్థికవేత్త సిఫారసుల ననుసరించి, వ్యయంపై పన్ను విధించిన దేశాలలో భారతదేశం మొదటిది. ఆదాయంపై పన్ను విధించడం కన్న వ్యక్తి చేసిన వ్యయంపై పన్ను విధించడం న్యాయ సమ్మతమనీ, ఆదాయాన్ని నిర్వచించడం కన్నా వ్యయాన్ని నిర్వచించడం సులభమనీ కాల్డర్ భావించాడు. వ్యక్తికి సంబంధించిన వ్యయం, పన్ను విధింపునకు సరియైన ప్రాతిపదికగా ఉంటుందని, ఆదాయపు పన్ను స్థానంలో వ్యయ పన్నును విధించడం వల్ల పన్ను ఎగవేత చాలావరకు అరికట్టవచ్చని కాల్డర్ సూచించారు.

కాల్డర్ సిఫారసుల ననుసరించి వ్యయపన్ను చట్టం మనదేశంలో 1957లో టీ.టీ. క్రిష్ణమాచారి, (విత్తమంత్రి) హయాంలో విధించడమైంది. ఏప్రిల్, 1 1958 లో మనదేశంలో మొదటిసారిగా ఈ పన్నును విధించారు. ఈ పన్ను పద్ధతిలో ప్రతి సంవత్సరం చేసిన వ్యయంపై ఆ తరువాత సంవత్సరం పన్ను చెల్లించవలసి ఉంటుంది. ఉదాహరణకు 1957-58 సంవత్సరానికి సంబంధించిన వ్యయం పైపన్ను 1958 సంవత్సరంలో విధించినప్పటికీ, పన్ను చెల్లింపు 1958-59 సంవత్సరంలో ఉంటుంది. వ్యయాన్ని అరికట్టడంలో సఫలత్వాన్ని సాధించినా కొద్దీ, ఈ పన్నుల వల్ల వచ్చే రాబడి తగ్గిపోతుంది. 1960-61లో ఈ పన్ను వల్ల వచ్చిన రాబడి రూ 90 లక్షలు మాత్రమే. 1965-66 లో ఈ పన్ను రాబడి రూ. 42 లక్షలు తగ్గిపోయింది. 1962 ద్రవ్యచట్టం (Finance Act) ఈ పన్ను విధింపును నిలుపుదల చేసింది. 1964 సంవత్సర ద్రవ్య చట్టం 1964-65 సంవత్సరం నుంచి ఈ పన్నును పునరుద్ధరించింది. 1966 వ సంవత్సరపు ద్రవ్యచట్టం ఈ పన్నును మనదేశంలో పూర్తిగా రద్దు చేసింది. ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే ఆదాయ వనరుగా తన లక్ష్యసాధనలో ఈ పన్ను పూర్తిగా విఫలమయింది. తిరిగి ఇటీవలి సంవత్సరంలో కొన్ని రకాల వ్యయాలపై ఈ పన్నును విధిస్తున్నారు. నవంబర్ 1987 నుంచి అమలులోకి వచ్చేటట్లు భారత ప్రభుత్వం పాక్షికంగా వ్యయపన్ను చట్టాన్ని జారీ చేసింది. ఈ చట్టాన్ని అనుసరించి విలాసవంతమైన హోటళ్ళో వసతి, ఆహారం, పానీయాలు, ఇతర సేవలు మొదలగునవి వ్యయంపై 10 శాతం చొప్పున పన్ను విధించబడింది. ఈ పన్నురేటును తరవాత సంవత్సరంలో 10 శాతం నుంచి 20 శాతం పెంచడమే. 1994-95 బడ్జెటులో దీనిని మరల 10 శాతంకు కుదించడం జరిగింది.

BRAOU

18.4.5.1 వ్యయ పన్ను సుగుణాలు

వ్యయంకై పన్ను మదింపు వసూళ్ళు కొంతవరకు కష్ట సాధ్యమైనప్పటికీ, వ్యయంపై పన్నుకు ఈ కింది సుగుణాలున్నాయి. వాటిని ఒక్కొక్కదాని మనం పరిశీలిద్దాం.

1.పొదుపు, పెట్టుబడులపై దుష్ఫలితాలు తక్కువ: పొదుపు, పెట్టుబడి మొత్తాలపై ఆదాయపు పన్ను హానికరమైన ప్రభావాలను కలిగిస్తుంది. ఎందుకంటే పొదుపు మొత్తాలపై వచ్చే వడ్డీలు, పెట్టుబడుల నుండి ఆర్జించే లాభాలు తిరిగి ఆదాయపు పన్ను విధింపరు పరిధిలోకి వస్తాయి. పొదుపు చేయాలనే కోరిక, పని చేయాలనే కోరి (Willing & ability to save) పై వ్యయపన్ను తక్కువ దుష్ఫలితాలను కలుగజేస్తుంది.

2. ద్రవ్యోల్బణ ఒత్తిడులను తగ్గిస్తుంది: విలాసవ్యయంపై వ్యయపన్నును విధించడంవల్ల ఆడంబర వ్యయాలు (Conspicuous Consumption) చాలా వరకు నియంత్రించడమవుతుంది. లేకుంటే

మిగులు ఆదాయం వల్ల విలాస వ్యయం పెరిగి ఆ వస్తువుల ధరలు విపరీతంగా పెరిగే ప్రమాదముంది. ఆడంబర వ్యయాలు చేసే ధనిక వర్గాలపై ఈ పన్ను ఎక్కువ మొత్తంలో విధించడంవల్ల వారు తమ విలాస వ్యయాన్ని తగ్గించి వృధా కర్చులను ఉత్పాదక మార్గాల వైపు (Productive Channels) మళ్ళించే అవకాశముంది. అంటే వ్యక్తుల పొదుపు, పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది.

3. **సమత్వ సూత్రానికి అనుగుణమైంది:** ఒక వ్యక్తి ఆదాయ ఆర్జన పొదుపు వల్ల కాకుండా, వ్యయం చేయడం ద్వారా సమాజంపై ఎక్కువ భారం మోపుతున్నాడనీ, అందువల్ల వ్యయపన్ను విధింపు న్యాయమని సమర్ధించవచ్చు.

4. **పన్ను ఎగవేతను నల్లధనాన్ని అరికట్టవచ్చు** ఆదాయపు పన్నులో పన్ను ఎగవేతకు అవకాశమిచ్చే దొడ్డి దారు (Loopholes) ఉన్నాయి. అందువల్ల పన్ను చెల్లింపు దారులు ఆ దొడ్డి దారుల ఆధారంగా పన్ను ఎగవేతకు ప్రయత్నం చేస్తారు. అధిక స్థాయిలో ఆదాయపు పన్నుకు పురోగామి స్వభావం ఉన్నప్పుడు, పన్ను చెల్లింపుదారులు పన్ను చెల్లింపునుంచి తప్పించుకోవడానికి అధికమొత్తాలలో వృధా ఖర్చులను ప్రకటనలపైన వినోదాలపైన చేస్తుంటారు. వ్యయపన్ను విషయంలో, ఈ ఖర్చులు పన్ను విధింపు పరిధికిందికి వచ్చి పన్ను చెల్లింపు దారులు పన్ను ఎగవేతకు పాల్పడకుండా కొంతమేరకు నియంత్రిస్తుంది. భారతదేశంలో ఆదాయ పన్ను ఎగవేత చాలా హెచ్చుగా ఉన్నదనే విషయం నిర్వివాదాంశం. ఆదాయపుపన్ను ఎగవేతవలన నల్లధనం విపరీతంగా పెరుగుతుంది. వ్యయపన్ను విధించడం వలన నల్లధనానికి ప్రోత్సాహముండదు. ఆదాయపు పన్ను ఎగవేత వల్ల పోయిన ఆదాయాలు సుమారు రూ 200 నుండి 300 కోట్ల వరకు ఉండవచ్చని కాల్డర్ అభిప్రాయపడ్డాడు.

18.4.5.2 వ్యయపన్ను - విమర్శనాత్మక సమీక్ష

ఈ వ్యయ పన్నుల విధానంలో అనేక సుగుణాలు ఉన్నప్పటికీ అనేక కారణాలవల్ల వ్యయపన్ను విమర్శలకు గురి అయింది. వ్యయపన్ను విధించడం, దానిని వసూలు చేయటం చాలా కష్టతరమైన పని. ఈ విషయాన్ని వ్యయపన్నును సమర్ధించిన కాల్డర్ కూడా అంగీకరించాడు. పన్ను చెల్లింపు దారు చేసే ఖర్చును లెక్కించడం చాలా కష్టమైన పని. పన్ను ఎగవేతను వ్యయపన్ను కూడా నివారించలేదు. ఆదాయ విషయంలో మాదిరిగానే, వ్యక్తి తన వ్యయ విషయంలో కూడా దొంగ లెక్కలు చూపడానికి ఆస్కారం ఉంది. వ్యయపన్నులో పొదుపును మినహాయించడం వల్ల ఆర్థిక స్తోమత, సంపద కేంద్రీకరణలకు (Concentration of Economic Power and Wealth) దారి తీస్తుంది. వ్యయంపై పన్నువిధించినపుడు పాలనా నిర్వహణకు సంబంధించిన ఇబ్బందులు ఏర్పడతాయి. పైగా సమాజంలో అందరు వ్యక్తులు ప్రభుత్వానికి కొద్దో గొప్పో పన్నుల రూపంలో చెల్లించడం మనేది ఈ పన్ను విధింపులో సాధ్యపడదు.

వ్యయ పన్ను పొదుపును ప్రోత్సహించటం ద్వారా ఆర్థిక అసమానతలు పెరగడానికి దోహదం చేస్తుందనే విమర్శ ఉంది. ఎందుకంటే పొదుపు వర్గాలు సాధారణంగా ధనిక వర్గాలై ఉంటాయి. తప్పించుకోవడానికి వీలులేని కొన్ని అత్యవసర పరిస్థితులలో వ్యక్తులు అదనపు వ్యయాలు చేయవలసి వస్తుంది. ఇలా అదనపు వ్యయాలు చేయడం-వలన వ్యక్తులు రెండుసార్లు ఇబ్బందులకు గురికావచ్చు. అదనంగా చేసిన వ్యయం ఒక ప్రక్క భారమైతే దానిపై తిరిగి పన్ను చెల్లింపు అదనపు భారమవుతుంది.

ఒక ధనికుని కన్న పెద్ద కుటుంబానికి ఉన్న ఒక పేదవాని వ్యయం హెచ్చుస్థాయిలో ఉంటుంది. పన్ను చెల్లింపు భారం దనికుని కన్నా పేదవానిపైన ఎక్కువగా ఉంటుంది. ఈ కారణాలవల్ల పన్ను తిరోగామి ఫలితాలకు దారితీస్తుంది.

ఒక వ్యక్తి వ్యయం అతని చెల్లింపు సామర్థ్యానికి సూచిక కాలేదు. A, B అనే ఇద్దరు వ్యక్తులు సమానమైన ఆదాయాలు పొందుతున్నారని భావిద్దాం. A కుటుంబంలో ఎక్కువ కుటుంబ సభ్యులు ఉన్నారని భావిస్తే, సహజంగా A కుటుంబ వ్యయం ఎక్కువగా ఉంటుంది. B కుటుంబ సభ్యులు తక్కువగా ఉండడం వల్ల అతనికయ్యే వ్యయం తక్కువగా ఉంటుంది. ఎక్కువ వ్యయం చేసే 'A' ఎక్కువ పన్నులు చెల్లించగలడని భావించడం న్యాయసమ్మతం కాదు. నిజానికి ఈ రెండు కుటుంబాల ఆదాయాలు సమానమైనప్పటికీ 'A' పన్ను చెల్లింపు సామర్థ్యం 'B' తో పోల్చితే తక్కువ.

ఆర్థిక మాంద్య కాలంలో ఈ పన్ను విధింపు మంచిది కాదు. ఎందుకంటే ఈ పన్ను విధింపు వ్యయంపరై కోత విధించి, పొదుపును పెంచి మాంద్య స్థితిని మరింత జటిలం చేస్తుంది. ఈ పన్ను మదింపు, వసూళ్ళ నిమిత్తం సమర్థవంతమైన పాలనా యంత్రాంగం అవసరం. భారతదేశం వంటి అభివృద్ధి చెందుచున్న దేశాలలో అట్టి సమర్థవంతమైన యంత్రాంగాన్ని సమకూర్చుకోవడం కష్టసాధ్యం.

ఏమైనప్పటికీ, వ్యయపన్నును, ఇతర పన్నులతో కలిపి కావలసిన పాళ్ళలో విధించినప్పుడు సత్ఫలితాలు సాధించవచ్చు. కేవలం వ్యయపన్ను మాత్రమే అభివృద్ధి చెందుతున్న దేశాలలో పన్ను ఆశయాల సాధనకు అనుగుణమైంది కాదు. ఇతర పన్నులతో అనుబంధంగా దీనిని ప్రవేశపెడితే ఆశించిన ఫలితాలను సాధించవచ్చు.

18.4.6 కార్పొరేషను పన్ను (Corporation Tax)

BRAOU

సంయుక్తవాటాల (జాయింటు స్టాక్) కంపెనీలు, ఇతర కంపెనీలు మొదలైన వాటి నికర లాభాలపై విధించే పన్నును కార్పొరేషను పన్ను అంటారు. కంపెనీలు ఆదాయపన్ను పన్నుతోపాటు కార్పొరేషను పన్ను కూడా చెల్లించవలసి ఉంటుంది. కంపెనీలు తమ నికరాదాయంపై విధించిన 'సూపర్‌టాక్స్' (Super Tax) ను మొదలు చెల్లించాలి. ఆ పన్ను చెల్లించిన తరవాత మిగిలినదే పంపిణీ చేయదగిన ఆదాయం (Distributable Income). మొదటి ప్రపంచ యుద్ధ అనంతరం మనదేశంలో కంపెనీలపై సూపర్‌టాక్స్‌ను విధించారు. 1939 సంవత్సరం వరకు ఈ 5000 కు మించి ఆదాయమున్న కంపెనీలు ఈ పన్నును చెల్లించవలసి ఉండేది. భారత పన్నుల విచారణా కమిటీ చేసిన సిఫార్సుల ననుసరించి 1939 లో పన్ను మినహాయింపు స్థాయిన కంపెనీలకు తీసివేశారు. అంటే కంపెనీలు ఆదాయంతో నిమిత్తం లేకుండా సూపర్ టాక్స్‌ను చెల్లించవలసి ఉండేది. కంపెనీల నికర లాభాల (Net Profits) పైనే ఈ పన్ను విధించడం జరిగింది. పన్నురేటు 6 శాతంగా ఉండేది.

కార్పొరేట్ ఆదాయాలపై పన్ను, లాభాలు ఆర్జించే కార్పొరేషన్లు మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. మత పరమైన సంస్థలు, చారిటబుల్ ట్రస్టులు, శాస్త్రీయ ప్రగతి కొరకు లాభదృష్టితో కాకుండా నడపే సంస్థలు, వ్యవస్థలు ఈ పన్ను చెల్లింపు నుండి మినహాయించడం జరిగింది. కంపెనీలపై విధించిన కార్పొరేషన్ ఆదాయపన్నును, పన్ను విధించిన కార్పొరేషన్ ఆదాయపన్నును, పన్నువిధించదగిన నికర లాభాలనుండి కంపెనీలు చెల్లించవలసి ఉంటుంది. స్థూల లాభం నుంచి కంపెనీలు వడ్డీల కింద చెల్లించే మొత్తాలు, వేతనాలు, తరుగుదల వ్యయం (Depreciation Cost) మినహాయించిన తరవాత మిగిలిన మొత్తం నికర లాభంగా పరిగణించడమవుతుంది. పన్ను చెల్లించిన

తరవాత మిగతా మొత్తం లాభం. కంపెనీ వాటాదార్లకు డివిడెండ్ల రూపంలో పంచడం జరుగుతుంది. కంపెనీ ఆర్జించే అలాంటి ఆదాయాలు డివిడెండ్, సర్‌టాక్స్ చెల్లింపు కిందికి వస్తాయి. కాబట్టి కార్పొరేషన్ పన్ను = డివిడెండ్లపై పన్ను + లాభాలపై సర్‌టాక్స్

1961వ సంవత్సరంలో పన్నుల సేకరణలో ముఖ్యమైన మార్పులు తేవటం జరిగింది. 1960 వ సంవత్సరం వరకు కంపెనులు పంపిణీచేసిన లాభాలపై చెల్లించిన పన్ను వాటాదారు డివిడెండ్ ఆదాయంపై చెల్లించే పన్నుగా భావించబడి, వాటాదారు చెల్లించవలసిన ఆదాయపన్ను జమకట్టేది లేదా రిఫండ్ యిచ్చేది. కానీ పన్నుల సేకరణలో తలపెట్టిన మార్పుల ప్రకారం కంపెనీలు వాటాదర్లకు చెల్లించే డివిడెండ్స్ నుంచి 'ఫ్లాట్ రేటు'లో ఆదాయపుపన్ను చెల్లించేటప్పుడు అతని పక్షాన కంపెనీలు చెల్లించిన పన్నును అతడు చెల్లించవలసిన పన్ను కోసం జమకట్టుకోవడం జరుగుతుంది. అంటే పంపిణీ చేయబడిన లాభాలపై కంపెనీలు చెల్లించే పన్ను, వాటాదార్లు చెల్లించే పన్ను వేరుచేసినందువల్ల, కంపెనీలు చెల్లించే ఆదాయపు పన్ను, సూపర్‌టాక్స్‌ల భారం కంపెనులే పూర్తిగా భరించవలసి వచ్చింది. వాటాదార్లు డివిడెండు ఆదాయంపై ప్రత్యేకంగా పన్ను చెల్లించవలసి ఉండేది. 1968 వ సంత్సరంలో సౌలభ్యం కోసం ఆదాయపు పన్నును, సూపర్‌టాక్స్‌ను కలిపి వేయడం జరిగింది.

కార్పొరేషన్ పన్నువల్ల ఒకే ఆదాయంపై రెండుసార్లు పన్ను విధింపు జరుగుతున్నదనే విమర్శ ఉంది. కొంతమంది వ్యాపార నిపుణుల ప్రకారం కంపెనీ అనేది వాటాదార్ల సముదాయం. కంపెను వాటాదార్ల తరవున ఒక ఏజెంట్‌లా వ్యవహరిస్తుంది. అందువల్ల కంపెనీ ఆర్జించిన ఆదాయం వాస్తవంగా వాటాదార్లకి చెందిన ఆదాయమే. కార్పొరేషను పన్ను విధించడం వల్ల ఒకే ఆదాయంపై వాటాదార్లు రెండుసార్లు పన్ను చెల్లించవలసి వస్తుందని వారి వాదన.

1994-95 బడ్జెట్‌లో కార్పొరేషను పన్నుకు సంబంధించి అనేక రాయితీలు ప్రకటించడమైంది. వాటిని ప్రత్యక్ష పన్నుల రంగంలో చేపట్టిన సంస్కరణలు అనే శీర్షికలో చర్చించడం జరిగింది. వివిధ సంవత్సరాలలో కార్పొరేషను పన్ను వలన వచ్చిన రాబడిని క్రింది పట్టికలో చూస్తాం.

పట్టిక 18.6 కార్పొరేషను పన్ను రాబడి (రూ. కోట్లు)

సంవత్సరం	రాబడి	సంవత్సరము	రాబడి
1950-51	41	1979-80	1392
1960-61	111	1980-81	131
1970-71	371	1990-91	5335
1971-72	472	1992-93	8899
1975-76	862	1994-95	1248

మూలం : ఆర్థిక సర్వేలు, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ

BRAOU

పట్టిక 18.7 స్థూల పన్నురాబడిలో ఆదాయు, కార్పొరేషన్ పన్నులు, వాటాలు, (శాతంలో)

పన్ను	1990-91	1991-92	1992-93	1993-94 (RE)	1994-95 (BE)
ప్రత్యక్ష పన్నులు	19.1	22.6	24.3	27.6	28.4
i) వ్యష్టి ఆదాయం	9.3	10.0	10.6	12.4	12.5
ii) కార్పొరేషన్ పన్ను	9.3	11.7	11.9	13.7	14.3
స్థూల జాతీయోత్పత్తిలో (శాతంలో)					
ప్రత్యక్ష పన్నులు	2.1	2.5	2.6	2.7	2.7
i) వ్యష్టి ఆదాయం	1.0	1.1	1.1	1.2	1.2
ii) కార్పొరేషన్ పన్ను	1.0	1.4	1.3	1.3	1.4

మూలం : ఆర్థిక సర్వే 1994 - 95,

భారత ప్రభుత్వ విత్త గణాంకములు 1994-95 భారత ఆర్థిక మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ.

18.4.7 మూలధనాదాయంపై పన్ను (Capital Gains Tax)

ఈ విధమైన పన్నును మొదట 1947 లో విధించారు. ప్రారంభంలో రూ. 15,000 మూలధనాదాయాన్ని ఈ పన్ను చెల్లింపునుంచి మినహాయించారు. రూ. 15000 లకు మించిన ఆదాయంపై పురోగామి రేట్లలో పన్ను విధించినారు. రూ. 10 లక్షలకు మించిన ఆదాయంపై ఈ పన్ను రేటును 31.25 శాతం నిర్ణయించడం జరిగింది. వ్యక్తులకు ఆస్తులను సంపాదించడానికైన మూలధనాదాయంగా ఉన్న ఆదే ఆస్తుల విలువను పన్ను చట్టా వ్యాపారాన్ని (Speculation) అరికడుతుందని ఆర్థి సంఘంలోని నిపుణుడైన ఒక సభ్యుడు తెలిపాడు.

యుద్ధకాలంలో కొంతమంది హఠాత్తుగా ధనికులయ్యారు. పెట్టుబడుల ధరలు ఊహించని రీతిలో పెరగడంవల్ల అధిక లాభాలు చేకూరినాయి, పేదవారు ఎక్కువ కష్టపడవలసి వచ్చింది. ఈ పరిస్థితిని నివారించడానికి 1947లో ఈ పన్నును విధించారు. అప్పట్లో ఈ పన్ను విధించిన తరవాత మూలధన ఆస్తుల ధరలు తగ్గినాయి. ఈ పన్నువల్ల ప్రభుత్వానికి కేవలం ఒక కోటి రూపాయల రాబడి మాత్రమే సమకూరింది. దీనిని దృష్టిలో పెట్టుకొని 1950 ఏప్రిల్ 1న ప్రభుత్వం ఈ పన్నును రద్దు చేయడం జరిగింది. అయితే కాల్డర్ సిఫారసుల ననుసరించి 1957 ఏప్రిల్ 1 నుండి మళ్ళీ ఈ పన్నును విధించారు. కంపెనీలు తమకు వర్తించే ఆదాయపు పన్ను రేట్లలో మాత్రమే మొత్తం మూలధనాదాయంపై పన్ను చెల్లించవలసి ఉండేది. మూలధనాదాయ ఆస్తులను అమ్మేటప్పుడు కలిగే నష్టాన్ని ఇతర మూలధన ఆస్తులను విక్రయించడం వల్ల కలిగిన లాభాల ద్వారా తరవాత 8 సంవత్సరాలలో ఎప్పుడైనా భర్తీ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. అయితే రూ. 5000 కు తగ్గని నష్టాలకు మాత్రమే ఈ సౌకర్యం వర్తింపచేశారు. కంపెనీలు మాత్రం నష్టం ఎంతైనా రానున్న సంవత్సరాలలోని ఆదాయాల నుంచితగ్గించుకోవచ్చు. 1987-88 సంవత్సరం నుండి రూ 10,000 వరకు మూలధన ఆదాయాన్ని పన్ను నుండి మినహాయింపుగా ప్రకటించారు.

BRAOU

పన్ను చెల్లింపు దారుడు స్వల్పకాలం మాత్రమే ఉంచుకొనే ఆస్తులపై కలిగే లాభాలను, దీర్ఘకాలం ఉంచుకొనే ఆస్తులపై కలిగే లాభాలను 1962లో మూలధనాదాయాన్ని రెండు రకాలుగా వర్గీకరించారు. బదిలీ చేయడానికి పూర్వం 24 నెలల కన్నా తక్కువ కాలం ఉంచుకొన్న ఆస్తిని స్వల్పకాలిక ఆస్తి అనే, 24 నెలల కన్నా ఎక్కువకాలం ఉంచుకొన్న ఆస్తిని దీర్ఘకాలపుర ఆస్తిగా పరిగణించడం జరిగింది. మూలధనాదాయంపై పన్ను ద్వారా 1950-51 లో 3.8 కోట్ల ఆదాయం రాగా, 1988-89 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ. 169ర కోట్లు. 1992-93 బడ్జెట్ ప్రకారం మూలధనాదాయ పన్ను వ్యక్తులపైన, హిందూ అవిభక్త కుటుంబాలపైన 20 శాతం మేరకు, కంపెనీలు, వర్మలపై 40 శాతం చొప్పున విధించడం జరిగింది. గృహోపకరణ వస్తువులపై విధించే మూలధనాదాయపన్ను 1994-95 బడ్జెట్‌లో 30 శాతం తగ్గించటం జరిగింది.

18.4.8 కానుకలపై పన్ను (Gift Tax)

కానుకలపై పన్ను విధించమని కాల్డర్ సిఫారసులు చేశాడు. ఈ సిఫారసు మేరకు కానుక పన్ను మనదేశంలో 1958 సంవత్సరంలో మొదటిసారిగా విధించారు. మరణ సుంకాల చెల్లింపులోను, సంపదన పన్ను చెల్లింపులోను ఉన్న పన్ను ఎగవేతలను అరికట్టడానికి ఈ పన్ను దోహదం చేస్తుందని కాల్డర్ సూచించాడు.

ఒక వ్యక్తి వేరొక వ్యక్తికి స్థిర, చరాస్తులలో వేటినైనా ఉచితంగా బదిలీ చేసినట్లయితే దానిని కానుక అంటారు. అదే ప్రకారం స్థిర చరాస్థులను మార్కెట్ విలువ కంటే తక్కువ విలువకు బదిలీ చేస్తే, మార్కెట్ విలువకు, వ్యక్తి చెల్లించిన ధరకు గల భేదాన్ని కానుక అంటారు. కానుక పన్ను విధించని కొన్ని అంశాలను ఈ సందర్భంగా పేర్కొనటం జరిగింది.

1. ఇతర దేశాలలో ఉన్న స్థిరాస్తుల విషయంలో
2. ప్రభుత్వం పన్ను చెల్లింపునుంచి స్పష్టంగా మినహాయించిన తపాలా కార్యాలయం పొదుపు మొత్తాలు
3. పన్ను చెల్లింపుదారుడు ప్రవాస భారతీయుడైతే (Resident Indian) ఇతర దేశాలలోని చరాస్తి.
4. భార్యా భర్తలు ఒకరి నొకరు ఒకే సంవత్సరంలో గానీ, కొన్ని సంవత్సరాలలోగానీ లక్షరూపాయల వరకు ఇచ్చే కానుక (దీనిని 1964లో రూ 50,000 కు తగ్గించడం జరిగింది)
5. వ్యక్తులు తమ పిల్లల విద్యాభివృద్ధి విషయంలో న్యాయసమ్మతంగా ఇచ్చే కానుకలు
6. వ్యక్తులు తమ దగ్గర ఉద్యోగం చేసే వారి విషయంలో వారి సౌకర్యం కోసం యిచ్చే - కానుక
7. ప్రభుత్వానికి గాని, స్థానిక సంస్థలకుగాని పరోపకారం చేయడానికై ఏర్పడిన సంస్థలకు ఇచ్చేదానం మొదలైనవి.

ఈ పన్ను విధింపులో ముఖ్యోద్దేశం కొంత వరకు ఆర్థిక అసమానతలను తొలగించి, మరణ సుంకాల చెల్లింపునుంచి తప్పించుకొనే వారిని పన్ను చెల్లింపు పరిధిలోనికి తీసుకురావడం పన్నుల విచారణా సంఘం కానుకలపై పన్ను విధించడాన్ని వ్యతిరేకించింది. కానీ కాల్డర్ ఈ పన్నును రూ. 10,000 మించి కానుకలపై కానుక స్వీకరించే వ్యక్తికి సంక్రమించే మొత్తం కానుక నికర విలువపై పురోగామి రేట్లలో పన్ను విధించమని సిఫార్సు చేశాడు.

BRAOU

ప్రాథమికంగా, ఈ పన్ను చెల్లించే బాధ్యత దాతపై మాత్రమే ఉంది కానీ ఒకవేళ కానుకపన్ను వసూలు చేసే అధికారి ఉద్దేశంలో, కానుక పన్నుదాత నుంచి రాబట్టడానికి అవకాశం లేదని భావించినప్పుడు, అట్లాంటి సందర్భంలో పన్ను కానుక గ్రహీత (Donee) నుండి వసూలు చేస్తారు. కింది పట్టికలో వివిధ సంవత్సరాలలో ఈ పన్ను ద్వారా ప్రభుత్వానికి వచ్చిన రాబడిని సూచించబడింది.

పట్టిక 18.9 కానుక పన్ను వలన వచ్చిన రాబడి (రూ. కోట్లు)

సంవత్సరము	రాబడి
1960-61	0.89
1971-72	3.62
1972-73	3.75
1977-78	5.56
1980-81	6.51
1990-91	3.38
1992-93	9.33
1994-95 (*)	5.00

మూలం : (1) ఆర్థిక సర్వేలు, భారతవిత్త గణాంకాలు 1974, ఆర్థిక మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ.

(2) * అంచనాలు ఊహించినవి.

1994-95 వార్షిక బడ్జెట్‌లో బంధువుల వివాహ సందర్భంలో ఇచ్చే కానుకలపై విధించే పన్ను మినహాయింపున రూ 30,000 ల నుంచి రూ 1 లక్షకు పెంచడం జరిగింది. కానుక పన్ను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా కొంత కాలానికి ఎస్టేటు డ్యూటీని రద్దుచేసేటట్లుగా ఉండాలని కాల్డర్ సూచించాడు. ఒక వ్యక్తి తన జీవిత కాలంలో ఇచ్చే బహుమతులకు, అతని మరణానంతరం వారసులకు చెందే ఆస్తికి తేడా చూపవలసిన అవసరం లేదని కాల్డర్ భావించాడు.

BRAOU

18.4.9. మరణ సుంకాలు (Death Duties)

ఒకవ్యక్తి మరణానంతరం, అతని వారసులకు సంక్రమించే ఆస్తులపై విధించే పన్నులను మరణ సుంకాలు అంటారు. ప్రాచీన ఈజిప్టు, రోమ్ దేశాలలో చాలాకాలం కిందటనే ఈ పన్నులు అమలులో ఉండేవి. మధ్య యుగంలో అనేక ఐరోపాదేశాలలో కూడా ఈ పన్నులు ప్రభుత్వ రాబడిలో పాత్ర వహించాయి. మరణ సుంకాలు రెండు రూపాలలో విధించడం జరుగుతుంది.

1. ఎస్టేట్ డ్యూటీ 2. వారసత్వపు పన్ను మరణించిన వ్యక్తి ఆస్తి మొత్తం విలువపై పన్నులు విధిస్తే; వాటిని ఎస్టేట్ డ్యూటీలు అంటారు. మరణించిన వ్యక్తి వారసులకు సంక్రమించే ఆస్తి విలువను బట్టి పన్ను విధిస్తే దానిని వారసత్వపు పన్ను అంటారు.

భారత రాజ్యాంగం ప్రకారం వ్యవసాయ భూములను మినహాయించి అన్ని రకాల ఆస్తులపైన ఎస్టేట్ డ్యూటీలను విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. వ్యవసాయ ఆస్తులపై ఇట్టి పన్నులు విధించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కలదు. రాజ్యాంగంలోని 252 వ నిబంధన కింద

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ ఆస్తులపై కూడా పన్ను విధించే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉంది. వ్యవసాయ భూములపై విధించే ఎస్టేట్ డ్యూటీల ద్వారా వచ్చే రాబడిని, ఆయా వ్యవసాయ భూములు ఉన్న రాష్ట్రాలకే పంపిణీ చేయబడుతుంది.

వ్యవసాయేతర ఆస్తులపై విధించే ఎస్టేట్ డ్యూటీల రాబడిని ఆర్థిక సంఘ సిఫార్సుల మేరకు రాష్ట్రాల మధ్య పంచబడుతుంది. ఈ పన్నును వ్యక్తుల నికర ఆస్తులపైననే విధిస్తున్నారు. మరణించిన వ్యక్తికి ఉండే రుణాలను ఆ ఆస్తులనుంచి తీసిన తరవాత, మిగతా ఆస్తి విలువపై పన్ను విధిస్తారు. ఈ పన్నును స్లాబ్ పద్ధతిలో పురోగామి రేట్లలో విధించేవారు.

ఇక్కడ ఎస్టేట్ అనే పదానికి విస్తృతార్థం ఉంది. ఎస్టేట్ విలువ కట్టుటకు ద్రవ్యం, వెండి, బంగారం, గృహోపకరణాలు, సెక్యూరిటీలు, వ్యాపార ఆస్తులు, రావలసిన బాకీలు, కార్లువంటి వాహనాలు, వ్యవసాయ భూమి మొదలైనవన్నింటినీ లెక్కలోకి తీసుకొంటారు. మరణించిన వ్యక్తి ఎస్టేట్ వల్ల లాభాన్ని పొందేవారు ఆ వ్యక్తి మరణించిన 6 నెలల లోపు ఆవ్యక్తికి సంబంధించి అన్ని ఆస్తుల వివరాలను పన్ను విధింపు అధికారులకు సమర్పించాలి. ఈ పన్నును 1953 అక్టోబర్ 15 వ తేదిన మనదేశంలో విధించడం జరిగింది. 1988 లో రద్దుచేయడం జరిగింది.

స్థిరాస్తిపై చెల్లించవలసిన పన్నును నాలుగు సంవత్సరాలలో సమాన వాయిదాలలో గానీ, ఎనిమిది అర్ధసంవత్సర వాయిదాలలోగానీ వడ్డీతో కలిపి చెల్లించడానికి అవకాశం కల్పించడం జరిగింది. ప్రారంభంలో ఈ పన్ను మినహాయింపు వ్యక్తులకు లక్షరూపాయలుగా ఉండేది. 1958లో ఈ మినహాయింపు స్థాయిని రూ 50,000 కు తగ్గించడం జరిగింది. అంతేకాకుండా కింది వాటిని కూడా పన్ను విధింపు నుంచి మినహాయింపు పొందడానికి అనుమతించడం జరిగింది.

1. మరణాన్ని, మరణ సుంకాలను దృష్టిలో పెట్టుకొని చేసే కానుకలను అరికట్టడం కోసం విల్లుదారు (Testator) మరణానికి రెండు సంవత్సరాల ముందు చేసిన కానుకలపై పన్నులేదు.

2. గృహోపకరణానికి సంబంధించిన పనిముట్లు, మరణించిన వ్యక్తి తన జీవిత కాలంలో విధించిన పనిముట్లు రూ. 25,000 వరకు

3. మరణ సుంకాల విదింపు కోసం అట్టిపెట్టి ఉంచిన ధనం

4. భీమా పాలసీ, మరణించిన వ్యక్తి తన జీవితంపై రూ 5,000 వరకు చేసుకున్న భీమా, పురాతన వ్రాతపతులు, కళాఖండాలు

5. దహన సంస్కారాలపై రూ. 1,000 వరకు ఖర్చులు

6. మరణించిన వ్యక్తిపై ఆధారపడి ఉన్న స్త్రీల వివాహాలకోసం ఒక్కొక్కరి వివాహానికి రూ 10,000 రూ. వరకు

మరణ సుంకాలు విధించడంలో ఆస్తి మదింపు (Assessment of Property) సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలున్నాయి. ఒకే కుటుంబంలో మరణాలు త్వరత్వరగా సంభవించినచో ప్రతిమరణ సమయంలో పన్ను చెల్లించవలసి ఉంటుంది. మరణ సుంకాల వల్ల వచ్చే రాబడికంటే వాటి వసూలు కయ్యే ఖర్చు ఎక్కువగా ఉండడంవల్ల, మరణ సుంకాల విధింపు ఒక ఆశయమైన ఆదాయం సమకూర్చడం. ఆదాయ, సంపద పంపిణీలలో ఉన్న వ్యత్యాసాలు తగ్గింపు నెరవేరనందువల్ల ఎస్టేటు సుంకం విధింపును 1988 లో రద్దు చేయడం జరిగింది.

BRAOU

18.4.10 సంపద పన్ను (Wealth Tax)

కాల్డర్ సిఫార్సుల ననుసరించి 1957, ఏప్రిల్ 1వ తేదీనుంచి సంపద పన్నును విధించారు. వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు (Undivided Hindu families), కంపెనీలు ఈ పన్నును నికర సంపదపై చెల్లించవలసి ఉంది. నికర సంపద అంటే సంపద మదింపు (Assessment of Wealth) తేదీనాటికి అప్పులను మినహాయించగా మిగిలిన సంపద 1960 నుంచి కంపెనీలను సంపదపన్ను చెల్లింపునుంచి మినహాయించడం జరిగింది. వ్యక్తుల ఆదాయాలు మాత్రమే చెల్లింపు సామర్థ్యానికి (ability to pay) సరియైన ప్రమాణాలు కావని, ఆదాయం - సంపదల రెండింటి సమ్మేళనాన్ని చెల్లింపు సామర్థ్యానికి తగిన ప్రమాణాలు తీసుకోవాలని కాల్డర్ సూచించాడు. సంపదపన్ను ఆదాయ-సంపద పంపిణీలలోని వ్యత్యాసాలను తొలగించడానికి కూడా చాలావరకు దోహదం చేస్తుంది.

పన్ను మినహాయింపు స్థాయిని వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాల విషయంలో రూ 1లక్షకు, కంపెనీల విషయంలో రూ. 5 లక్షలకు నిర్ణయించడం జరిగింది. తరువాత ఈ పన్ను సమగ్రంగా అర్థం చేసుకోవడానికి, ఆస్తులకు (Assets), సంపదకు (Wealth) గల భేదాన్ని తెలుసుకోవాలి. ఆస్తి కింద అన్ని రకాలైన స్థిర, చరాస్తులు వస్తాయి. కానీ సంపద పన్ను చట్టాన్ని అనుసరించి వ్యవసాయ భూములు, వాటిలోగల పంట చెట్లు మొదలైనవి ఆస్తులుగా పరిగణించరు. నికరాస్తి అంటే సంపదపన్ను చట్టంలోని సూత్రాల దృష్ట్యా లెక్కించిన మొత్తం ఆస్తుల విలువ మాత్రమే.

ఈ పన్ను విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం అనేక రాయితీలను బడ్జెట్ ద్వారా ప్రకటించబడినాయి. 1992-93 వార్షిక బడ్జెట్ ప్రకారం అనుత్పాదక ఆస్తులపై మాత్రమే సంపద పన్ను విధించడమైంది. ఇదివరకటి మినహాయింపు పరిమితిని రూ. 15 లక్షలకు పెంచాడు. వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు కంపెనీలు సంపద పన్నును 1 శాతం చొప్పున చెల్లించవలసి ఉంటుంది. వివిధ సంవత్సరాలలో ఈ పన్ను ద్వారా ప్రభుత్వానికి వచ్చిన రాబడి ఈ కింద పట్టికలో చూపడం జరిగింది.

BRAOU

పట్టిక 18.9 సంపదపన్ను రాబడి (రూ. కోట్లు)

సంవత్సరం	రాబడి	సంవత్సరము	రాబడి
1950-51	--	1980-81	67.4
1960-61	8.2	1990-91	231.2
1971-72	2.5	1992-93	467.6
1977-78	48.5	1994-95	125.0

మూలం: ఆర్థిక సర్వేలు, భారత ప్రభుత్వం న్యూ ఢిల్లీ. భారత ప్రభుత్వ విత్త గణాంకాలు, 1994.

ఈ పన్ను సమత్వ సూత్రం, ఆదాయ సంపద పంపిణీలలోని వ్యత్యాసాల తొలగింపు దృష్ట్యా చాలా సమర్థనీయం. పన్ను ఎగవేత, ప్రోత్సాహకాలపై దుష్ఫలితాల ప్రభావం పన్ను విధింపు వల్ల తక్కువ స్థాయిలో ఉంచవచ్చు. కానీ పన్ను మినహాయింపుగా అనుమతించిన పరిమితి చాలా ఎక్కువగా ఉండటం వల్ల వ్యక్తులు ఎక్కువ సంపద ఉంచుకునేటట్లు చేసుకోవడానికి సంపద పన్ను చట్టం అవకాశం కల్పించడం వలన, పన్ను ముఖ్య ఉద్దేశం నెరవేరడంలేదు.

18.5 ప్రత్యక్ష పన్నుల వ్యాకోచత్వం, బాయన్సీ

మనదేశంలో ప్రత్యక్ష పన్నులకు వ్యాకోచత్వం, బాయన్సీ చాలా తక్కువ. పన్ను వ్యాకోచత్వ అనగా ప్రబల ఆదాయ స్థూల జాతీయోత్పత్తి 1 శాతం మారినచో, ఫలితంగా పన్ను రాబడిలో కలిగే మార్పు - పన్ను బాయోన్సీని లెక్కించడానికి పన్నురేటులోని మార్పు, ఆదాయంలోని మార్పు, మినహాయింపులను ఉమ్మడిగా పరిగణిస్తారు.

జాతీయాదాయంలో పెరుగుదల కనుగుణంగా పన్ను రాబడి పెరగటంలేదు. అత్యవసర, క్లిష్ట సమయాలలో ప్రభుత్వం ప్రత్యక్ష పన్నుల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోలేక, పరోక్ష పన్నులపై ఎకువగా ఆధారపడవలసి వస్తున్నది. హేతుబద్ధమైన పన్నుల వ్యవస్థలో ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలో, వాటికి వ్యాకోచత్వ గుణం ఎక్కువగా ఉండాలి. ఇవి లోపిస్తే ఆర్థిక అసమానతలను తొలగించి సాంఘిక న్యాయం (Social Justice) సాధించాలనే లక్ష్యం నెరవేరదు. భారతదేశ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పరోక్ష పన్నులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నాయి. తత్ఫలితంగా పన్నుల విధింపుకు మూల స్తంభాలైన సమత్వ నియమానికి, సాంఘిక న్యాయానికి భంగం వాటిల్లుతున్నది. భారత ప్రత్యక్ష పన్నుల వ్యవస్థ పట్టణాదాయాలపైనే దృష్టి కేంద్రీకరించి, వ్యవసాయ ఆదాయాలను పూర్తిగా విస్మరించింది. ఇటువంటి ద్వంద్వ వైఖరుల వలన పన్ను రాబడి ఉత్పాదకతలేమి, పన్ను ఎగవేత మొదలై దుష్ఫలితాలు కలగజేయడమేకాక, పన్ను వ్యాకోచత్వం పెరగడానికి వీలుండదు. ప్రత్యక్ష పన్నుల వ్యాకోచత్వాన్ని పెంచవలెనంటే ప్రత్యక్ష, పరోక్ష పన్నుల మధ్య సముచిత రీతిలో సమన్వయం సాధించవలసి ఉంది. హేతుబద్ధమైన పన్ను రేట్లను అనుసరించి, పన్ను చెల్లింపుదారులలో నైతిక ప్రమాణాలను వృద్ధి పరచి పన్ను ఎగవేతను అరికట్టడం ద్వారా ప్రత్యక్ష పన్నుల వ్యాకోచత్వ, బాయన్సీలను పెంచవచ్చు. ఈ దిశగా ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలను కింది శీర్షికలో వివరించారు.

18.6 ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు

ప్రత్యక్ష పన్నుల విధానంలో అనేక సంస్కరణలు చేపట్టడానికి తగిన సూచన లిచ్చుటకు ప్రభుత్వం అనేక కమిటీలను ఏర్పాటు చేసింది. వివిధ కమిటీల సిఫార్సులను కింద చర్చిస్తున్నాం.

BRAOU

18.6.1 పన్ను విచారణా సంఘం (Taxation Enquiry Commission)

భారత ప్రభుత్వం ఏప్రిల్ 1953 లో జాన్ మథాయ్ అధ్యక్షతన పన్నులకు సంబంధించిన అన్ని విషయాలను కూలంకషంగా చర్చించుటకు, పన్ను విచారణా సంఘాన్ని నియమించింది. ఈ సంఘపు సిఫారస్సులు ముఖ్యమైన వాటిని పరిశీలిద్దాం.

1. ప్రత్య పన్నుల వ్యవస్థలో హేతుబద్ధమైన పురోగామిత్వాన్ని సాధించాలి. సమర్థవంతమైన పన్ను విధింపు, వసూలు ప్రక్రియలను చేపట్టడం ద్వారా ఆదాయ సంపదలలని వ్యత్యాసాలను తొలగించడానికి కృషి చేయాలి.

2. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు కావలసిన ద్రవ్య వనరుల సేకరింపు దృష్ట్యా, అధిక ఆదాయ వర్గాలవారి వినియోగ పోకడలపై ఎక్కువ నియంత్రణలు విధించాలి.

3. ప్రైవేట్ వినియోగం నుండి ద్రవ్యం వనరులను ప్రభుత్వ పెట్టుబడి వైపు మళ్ళించడం తన ప్రధాన కర్తవ్యంగా భావించి, ప్రభుత్వం అందుకు వీలుగా తన విధానాలను, పన్ను స్వరూపాన్ని తగిన రీతిలో బహుముఖంగా విస్తృతి చేయాలి.

4. ప్రస్తుత పన్ను స్వరూపం, అమలులో ఉన్న పన్ను రేట్లు ద్రవ్య వనరులను పన్నుల ద్వారా పూర్తిగా సేకరించడానికి వీలుగా లేవు. అధిక రేటులో పన్ను విధింపువల్ల అధిక ఆదాయ వర్గాల ప్రజలలో పనిచేయాలనే కోరిక పై దుష్ఫలితాలను రోజురోజుకు తీవ్రతరం చేస్తున్నది. దీనిని నివారించడానికి పన్ను విధింపు తరవాత నికర వ్యష్టి ఆదాయంపై ఒక పరిమితి విధించాలి.

5. ప్రత్యక్ష పన్నులను అధిక మొత్తాలలో విధించడం వల్ల పన్ను ఎగవేత ఎక్కువగా ఉండి పరోక్ష పన్నులు ద్రవ్య వనరుల సేకరణలో అధిక పాత్రను వహిస్తున్నాయి. కాబట్టి ప్రత్యక్ష పన్నురేట్లను వీలైనంత వరకు తక్కువ స్థాయిలో ఉంచడానికి ప్రయత్నం చేయాలి.

6. ప్రభుత్వ రాబడిని పెంచేందుకు ప్రభుత్వరంగానికి ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి.

7. వీలైనంత వరకు లోటు ద్రవ్య విధానాన్ని విడనాడాలి.

8. వస్తువులపై పన్ను పెరుగుతున్న దృష్ట్యా ఉప్పుపై పన్నును సమర్థనీయమని కమీషన్ భావించింది.

9. రాజ్యాంగంలోని 263 అధికారం కింద "అఖిల భారత పన్ను మండలి" "(All India Taxation Council)"ను ఏర్పాటుచేయాలి. వివిధ రాష్ట్రాల మధ్య, రాష్ట్రాలు - కేంద్ర ప్రభుత్వాల మధ్య పన్ను విధానాలకు (Tax Policies), పన్ను పాలనకు (Tax Administration) సంబంధించి సమన్వయం సాధించడానికి ఈ మండలి కృషి చేయాలి.

18.6.2 ప్రత్యక్ష పన్నుల సంస్కరణలు కాల్డర్ సిఫార్సులు

పన్నుల విచారణా సంఘం (1953-54) చేసిన సిఫార్సులను కొద్ది మార్పులతో ప్రభుత్వం అంగీకరించినప్పటికీ, ప్రత్యక్ష పన్నులకు సంబంధించి ఈ సంఘం సిఫార్సులు ఆశించిన రీతిలో లేవని ప్రభుత్వం భావించింది. భారత ప్రభుత్వం రెండో పంచవర్ష ప్రణాళికా అవసరాలను దృష్టిలో ఉంచు కొని, పన్ను రాబడి పెంచే మార్గాలను సూచించడానికి మొత్తం భారత పన్నుల వ్యవస్థను సమూలంగా అధ్యయనం చేసి తగు సూచనలు, సంస్కరణలను ఇవ్వడానికి పన్నుల వ్యవస్థను పటిష్టమైనదిగా రూపొందించి, మెరుగులు దిద్ది అభివృద్ధి చేయడానికి జనవరి, 1956 లో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య నికోలస్ కాల్డర్‌ను మనదేశానికి ఆహ్వానించింది. ప్రత్యక్ష పన్నులలో న్యాయం, సమర్థత లోపించాయని కాల్డర్ తన పరిశీలనలో వెల్లడించాడు. పన్నుల ఎగవేతకు సూచించాడు. ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దడానికి సంపద పన్ను, మూలధనాదాయ పన్ను (Capital Gains Tax), కానుకలపై పన్ను, వ్యయపన్ను వంటి కొత్త పన్నులను కాల్డర్ సూచించాడు. ఈ పన్నులకు సమన్వయపరిస్తే, ప్రభుత్వానికి పన్నుల ద్వారా వచ్చేరాబడి పెరగడం మాత్రమే కాకుండా, పన్నుల ఎగవేత (Evasion) చాలా వరకు అరికట్టబడుతుందని కాల్డర్ సూచించాడు.

కాల్డర్ తన పరిశీలనను, అధ్యయనాన్ని ప్రత్యక్ష పన్నులకు మాత్రమే పరిమితం చేశాడు. పన్ను చెల్లించగల శక్తికి (Taxable capacity), ఆదాయం సరియైన కొలప్రమాణం, సూచిక కాదని కాల్డర్ భావించాడు. పన్ను చెల్లింపుకు సంబంధించి పన్ను చెల్లింపుదారులకి సరియైన (గణాంక) సమాచారం అందడం లేదని, తత్ఫలితంగా పన్ను ఎగవేతకు ఆస్కారమిస్తున్నాదని తెలిపాడు.

18.6.2.1 భూత లింగం (1967), మహావీర్ త్యాగి (1968) కమిటీలు

ప్రత్యక్ష పన్నులను పరిశీలించి, పన్ను ఎగవేతను అరికట్టే మార్గాలను సూచించటానికి వీలుగా ఈ కమిటీల నియామకం జరిగింది. మహావీర్ త్యాగి కమిటీ తన నివేదికలో ఆదాయ, సంపదలను మదింపు (assess) చేసే పద్ధతి, పన్ను చెల్లింపు దారులకు తాము చెల్లించవలసిన పన్ను మొత్తాలకు సంబంధించి సరియైన సమాచారాన్ని తెలియజేయటం ద్వారా పన్ను ఎగవేతను చాలా వరకు అరికట్టవచ్చునని తెలియజేసింది. ఈ కమిటీల సిఫార్సుల కనుగుణంగా అనేక మార్పులు ప్రత్యక్ష పన్నుల విషయంలో ప్రవేశపెట్టినప్పటికీ, పన్నుల ఎగవేత అరికట్టబడక, నల్లధన ప్రభావం ఎక్కువైంది.

18.6.2.2 కే. ఎన్. వాంఛూ కమిటీ - 1970

పన్నుల ఎగవేత, నల్లధనం విస్తృతి చెందడం వంటి అంశాలను పరిశీలించి తగు సూచనలు చేయడానికి మాజీ భారత ప్రధాన న్యాయమూర్తి కే.ఎన్. వాంఛూ అధ్యక్షతన 1970 మార్చిలో భారత ప్రభుత్వం ప్రత్యక్ష పన్నుల విచారణా సంఘాన్ని నియమించింది. ఇది తన నివేదికను మార్చి, 1972 లో సమర్పించింది. ఇది తన పరిశీలనలో పన్ను ఎగవేతకు ప్రధానమైన కారణం అధిక రేట్లతో పన్ను విధించడమేనని పేర్కొంది.

పన్నుల ఎగవేత, నల్లధనాలకు ఒకదానితో మరొకటి సంబంధం ఉందని ఈ కమిటీ తన పరిశీలనలో తెలిపింది. అధిక పన్ను రేట్లవల్ల పన్ను చెల్లింపు దారులలో పన్ను చెల్లించడంలో ఇమిడి ఉన్న ఇబ్బందుల వల్ల పన్ను ఎగవేయడమే మంచిదనే అభిప్రాయం చోటుచేసుకొన్నద. పొదుపు చేయాలనే కోరిక, సామర్థ్యాన్ని తగ్గిస్తుందని ఈ కమిటీ భావించింది. అందువల్ల ప్రస్తుతం అమలులో ఉన్న ప్రత్యక్ష పన్ను రేట్లను తగ్గించాలని సిఫార్సు చేసింది. దీని కనుగుణంగానే 1974-75 లో ఆదాయపన్ను గరిష్ఠ రేటును 77 శాతంకు తగ్గించడం జరిగింది. ఈ కమిటీ సిఫార్సులలో కొన్ని ప్రధానమైనవి కింద చెప్పడం జరిగింది.

18.6.2.3 పన్ను ఎగవేత - నల్లధనం - అరికట్టే చర్యలు

లెక్కింపుకు రాని ఆదాయాన్ని (Unaccounted money) నల్ల ధనంగా ఈ కమిటీ నిర్వచించింది. నల్లధనం జాతీయాదాయాన్ని చాలా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నదని ఈ గుప్త ధనం అభివృద్ధి కార్యకలాపాలకు కాకుండా అవాంఛనీయ రహస్య లావాదేవీలకు వినియోగించడం జరుగుతోందని కమిటీ స్పష్టపరిచింది. పన్ను ఎగవేతను, నల్లధనాన్ని అరికట్టడానికి ఈ కమిటీ కింది సిఫార్సులు చేసింది.

a) సర్‌ఛార్జి కలుపుకొని ఉపాంత ఆదాయ పన్నురేటును (Marginal rate of Income - Tax) ప్రస్తుతం అమలులో ఉన్న 97.75 శాతం నుంచి 75 శాతంకు తగ్గించాలి.

b) పన్ను ఎగవేతను అరికట్టడానికి ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న నియమ నిబంధ నలు, నియంత్రణలు కట్టుదిట్టంగా అమలుచేయాలి. ప్రస్తుతమున్న వివిధ నియంత్రణలు, లైసెన్సింగ్, పర్మిట్ విధానాల ఉచితానుచితములను వాటి ఉపయోగితను పునఃపరిశీలించాలి.

c) వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, కంపెనీలు రాజకీయ పార్టీల కిచ్చే విరాళాలపై ప్రస్తుతం విధించిన నిర్బంధాలను నిబంధనలను కొనసాగించాలి. ఈ నిబంధనలను ఎలాంటి పరిస్థితులలోను ఉపసంహరించరాదు. ఎందుకంటే ఈ వర్గావారు ప్రభుత్వ పన్నుల విధానాన్ని చాలావరకు

BRAOU

ప్రభావితం చేస్తారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ఆదాయ-వ్యయ ఖాతాలను క్రమ పద్ధతిలో తనఖీ చేసి వాటి వివరాలను వార్షికంగా ప్రచురించాలి.

d) జాతీయాదాయంలో వ్యవసాయ రంగం వాటా సుమారు 50 శాతం అయినప్పటికీ, పన్ను రాబడిగా వ్యవసాయ రంగం నుంచి వచ్చేది. 1 శాతంకు మించడం లేదు, వ్యవసాయాదాయాలపై సారూప్యమైన ఒకే పన్ను విధానాన్ని (Uniform Tax) అనుసరించాలి.

e) ఆదాయపన్ను - అమ్మకం పన్ను అధికారుల మధ్య సన్నిహిత సంబంధాన్ని (Co-ordination) పెంపొందించాలి.

f) పాలనా సంబంధమైన చిక్కులు ఇమిడి ఉండటాన్ని దృష్టిలో పెట్టుకొని, వ్యయ పన్నును ఈ కమిటీ సిఫార్సు చేయలేదు. కానీ పన్ను చెల్లింపు దారులు తమ ఆదాయానికి సంబంధించిన లెక్కలతోపాటు (Income Tax returns), తమ వ్యయానికి సంబంధించిన వివరాలను పన్ను అధికారులకు సమర్పించేటట్లు చూడాలి.

g) రూ 5000 పైబడి లావాదేవీలు జరిపే ప్రతి పన్ను చెల్లింపు దారునికి, ఒక శాశ్వత అకౌంట్ సంఖ్యను (Permanant account number) కేటాయించాలి.

h) ప్రజల నైతిక స్థాయిని వృద్ధి పరిచే చర్యలను ప్రోత్సహించాలి.

18.6.2.4 పన్ను చెల్లింపు నుంచి తప్పించు కోవడాన్ని అరికట్టడం (Checking Tax Avoidance)

భారతదేశంలో పన్ను చెల్లింపు నుంచి తప్పించుకోవడానికి ప్రజలు, చిన్న అవిభక్త హిందూ కుటుంబాలుగా విడిపోవుతున్నారు. ఒక వ్యక్తి అట్లాంటి అవిభక్త హిందూ కుటుంబానికి చెంది ఉండి పన్ను విధించే కనీస ఆదాయానికన్న ఎక్కువ ఆదాయం పొందుతూ ఉంటే, పురోగామి రేటుతో పన్ను విధించాలి. అంతేకాకుండా అట్లాంటి ఆర్జనపై సర్‌ఛార్జి కలిపి పన్ను విధించాలి. ఒక కుటుంబంలో భర్త, భార్య, మైనర్ పిల్లలు, ఉన్నప్పుడు, అట్లాంటి కుటుంబాన్ని ఆదాయ మదింపు కోసం ఒక యూనిట్‌గా భావించరాదు. సంపద పన్ను, కానుకల పన్ను, ఎస్టేట్ డ్యూటీలకు సంబంధించి తీవ్ర స్థాయిలో నెలకొనిఉన్న పన్ను చెల్లింపు నుంచి తప్పించుకొనే విధానాన్ని నియంత్రించాలి.

BRAOU

18.6.2.5 పన్ను బకాయిలు (Arrears)

పన్ను బకాయిలు పేరుకు పోవడానికి పాలనా సంబంధమైన జాప్యాలు ముఖ్యమైన కారణంగా ఈ కమిటీ తన విచారణలో బహిర్గతం చేసింది.

18.6.2.6 పన్ను మినహాయింపులు - తగ్గింపులు (Exemptions and Deductions)

ఎస్టేట్ డ్యూటీకు సంబంధించి పన్ను మినహాయింపు రూ. 50,000 నుంచి రూ. 2,00,000 కు పెంచాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది. "జాతీయ అభివృద్ధి నిధిని" (National Development Fund) ఏర్పాటుచేసి, ఆ నిధికి స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చేటట్లు ప్రోత్సహించాలు.

పై విషయాలు మాత్రమే కాకుండా, పన్ను వసూలు యంత్రాంగాన్ని పటిష్టపరచి సమర్థవంతంగా అది పనిచేయటానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టాలని కూడా ఈ కమిటీ సూచించింది. భారత ప్రభుత్వం ఈ కమిటీ చేసిన అనేక సిఫార్సులను ఆమోదించి 1974-75 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో వాటిని పొందుపరచడం జరిగింది.

18.6.2.7 రాజ్ కమిటీ

వ్యవసాయాదాయాలపై పన్ను విధించడంలో గల సాధక బాధకాలను పరిశీలించడానికి భారత ప్రభుత్వం కె.ఎన్. రాజ్ అధ్యక్షతన 1972 లో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ సిఫార్సులను వ్యవసాయాదాయంపై పన్ను శీర్షికలో వివరంగా చర్చించడం జరిగింది.

18.6.2.7 ఛోక్సీ కమిటీ (1977)

1977 లో ప్రభుత్వం నియమించిన ఛోక్సీ అధ్యక్షతన ఏర్పాటైన "ప్రత్యక్ష పన్నుల శాసనాల కమిటీ" కొన్ని సిఫార్సులు చేసింది. వాటిలో కొన్ని ముఖ్యమైన సిఫార్సులను కింది తెలుపడం జరిగింది.

1. రూ. 2 లక్షల కు మించిన ఆదాయంపై ఉపాంత పన్నురేటు 60 శాతంకు మించరాదు.
2. ఆదాయ పన్నుపై విధించే సర్‌ఛార్జీని రద్దు చేయాలి.
3. ఆదాయ, సంపద కానుకల విధింపుల్లో పాలనా సంబంధమైన సామర్థ్యాన్ని (Administrative efficiency) పెంచడానికి వీలుగా, కొన్ని సంస్కరణలను సిఫార్సు చేసింది.
4. ఆదాయ, సంపద, కానుకల పన్నులన్నింటికీ సంబంధించి సమన్వయ రీతిలో ఒక శాసనాన్ని ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేసింది.

18.6.2.8 చెల్లయ్య కమిటీ నివేదికలు (1987)

భారత ప్రభుత్వం పన్నుల వ్యవస్థలో సంస్కరణలను సూచించటానికి 1985లో రాజా జె. చెల్లయ్య అధ్యక్షతన ఒక అధ్యయన బృందాన్ని నియమించింది. ఈ కమిటీ తన నివేదికను 1987 లో ప్రభుత్వానికి సమర్పించింది.

వ్యష్టి ఆదాయపు పన్నుకు సంబంధించి ఈ కమిటీ అనేక సంస్కరణలను సూచించింది. వ్యష్టి వినియోగపు పన్నును, ఆదాయ పన్ను స్థానంలో గానీ, ఆదాయ పన్నుకు అనుబంధంగా గానీ విధించడం సమర్థనీయమా? కాదా? అన్న విషయాన్ని పరిశీలించడానికి ప్రయత్నించింది. ఈ కమిటీ 1987-88 కేంద్రవార్షిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి ముందు తన మధ్యంతర నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సిఫారసులను అనుసరించి జాతీయ డిపాజిట్ పథకం ప్రవేశపెట్టబడింది. పూర్తి ప్రతిపత్తి గల వ్యయపన్నును (Full- Fledged Expenditure Tax) విధించడం సహేతుకమైనప్పటికీ, పాలనా పరంగా పరిశీలిస్తే అటువంటి పన్ను విధింపు సాధ్యం (Feasible) కాదని ఈ కమిటీ తన నివేదికలో పేర్కొంది. ఆదాయపుపన్ను ప్రయోజనాలకు హాని కలగని రీతిలో, పొదుపుకై దుష్ఫలితాలు కలుగకుండా మొత్తం పొదుపును ప్రోత్సహించేరీతిలో, మొత్తం కృషిచేయాలని సూచించింది. పన్నుల వ్యవస్థ నికర పొదుపును ప్రోత్సహించేదిగా ఉండాలని పన్ను మినహాయింపు పొందాలని సూచించింది.

భారత ప్రభుత్వం 1991 ఆగస్టులో చెల్లయ్య అధ్యక్షతన తిరిగి పన్ను సంస్కరణల కమిటీ (Taxation Reforms Committee) ని నియమించింది. ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలో ఈ కమిటీ ఎన్నో మార్పులను సూచించింది. వ్యష్టి ఆదాయం పన్నును పన్ను రేట్లను తగ్గించటం ద్వారా, మినహాయింపు

BRAOU

పరిమితిని పెంచటం, తక్కువ స్లాబ్‌లతో పునర్వ్యవస్థీకరించమని సూచించింది. అలాగే కార్పోరేషన్ పన్ను రేటును 1994-95 వ సంవత్సరం నాటికల్లా 40 శాతం తగ్గించాలని, స్వదేశీ విదేశీ కంపెనీల మధ్య పన్ను రేటు తేడా 10 శాతం కంటే మించరాదని సూచించటం జరిగింది. మూలధనాదాయం పన్ను, వ్యవసాదాయపన్ను రంగంలో కూడా పన్ను వ్యవస్థను హేతుబద్ధంగా మార్పుచేయడానికి ఎన్నో సూచనలను చేయటం జరిగింది. వడ్డీ ఆదాయం పై పన్నును రద్దు చేయాలని కానుకల పన్ను విధించడానికి మినహాయింపు పరిమితిని అప్పటికి ఉన్న రూ. 20,000 నుండి రూ. 30,000 కు పెంచాలని సూచించింది. ఈ కమిటీ చేసిన అనేక ప్రతిపాదనలను, సూచనలను 1992-93 బడ్జెట్‌లో, అటు తరవాత బడ్జెట్‌ల అమలు చేయడానికి ప్రయత్నించటం జరిగింది. పన్నుల వ్యవస్థలో ఈ కమిటీను పటిష్టపరచి అభివృద్ధి చెందిన దేశాల పన్నుల వ్యవస్థకు దీటుగా రూపొందించవచ్చు.

18.7 సారాంశం

ఏ ఆర్థిక వ్యవస్థలోనైనా ప్రత్యక్ష పరోక్ష పన్నులు పరస్పర పూరకాలుగా ఉన్నవని పరిశీలించాం. భారతదేశపన్నుల వ్యవస్థలో ప్రత్యక్ష పన్నుల రాబడి తగినంతగా లేదు. ముఖ్యంగా ప్రత్యక్ష పన్నుల వ్యాకోచత్వం, బాయన్సీలు చాలా తక్కువ. దీనికి ముఖ్యకారణం. పన్ను ప్రాతిపదిక, విస్తృతతికి సంబంధించి ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వ ద్వ వైఖరులేదు. అంటే వ్యవసాయరంగ ఆదాయాన్ని పూర్తిగా విస్మరించుట పన్ను ఎగవేత మొదలైనవిగా పేర్కొనటం జరిగింది.

ప్రత్యక్ష పన్నుల వ్యవస్థలోని ముఖ్యమైన పన్నులను ప్రత్యక్ష పన్నుల రాబడి పెరుగుదల వివరించాం. పటిష్టమైయన పన్నుల వ్యవస్థను తయారుచేయడానికి ప్రభుత్వం చేపట్టిన, చేపడుతున్న చర్యలను క్లుప్తంగా వివరించాం. ప్రభుత్వ వ్యవస్థ యొక్క కమిటీలను నియమించి, పన్ను వ్యవస్థను పరిశీలించి, సంస్కరించటానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను పరిశీలించాం.

18.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. కింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి 40 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. భారత పన్నుల వ్యవస్థ ముఖ్య లక్షణాలను చర్చించండి.
2. ప్రత్యక్ష, పరోక్ష పన్నులను విశదీకరించండి? మనదేశ పన్ను వ్యవస్థలో ప్రత్యక్ష పన్నులపాత్రను వివరించండి.
3. కాల్డరు ప్రతిపాదించిన వ్యయపన్ను, ఆదాయపన్ను కన్న మెరుగైనవి. నీవు భావిస్తావా?
4. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యక్ష పన్ను సంస్కరణలను వాటి ఆవశ్యకతను విశదీకరించండి.

II. కింది వాటిపై లఘుటీకలు రాయండి.

1. ఆదాయపు పన్ను - వ్యవసాదాయం
2. కాల్డరు ప్రతిపాదనలు
3. సంపదపన్ను

BRAOU

18.9 పదకోశం

Ability - to - pay	:	పన్ను చెల్లింపు సామర్థ్యం
Ad-Valorem Duties	:	విలువ ఆధారిత సుంకాలు
Agricultural Income Tax	:	వ్యవసాదాయపన్ను
Arrears	:	బకాయిలు
Assessment	:	మదింపు
Asset	:	ఆస్తి
Black Money	:	నల్ల ధనం
Buoyancy	:	బాయన్సీ
Capital Gains Tax	:	మూలధనాదాయపన్ను
Corporation Tax	:	కంపెనీల ఆదాయపన్ను
Cost of Collection	:	వసూలు వ్యయం
Customs Duties	:	ఎగుమతి, దిగుమతి సుంకాలు
Death Duties	:	మరణ సుంకాలు
Degressive Tax	:	డిగ్రెస్సీక పన్ను
Depreciation	:	తరుగుదల
Direct Taxes	:	ప్రత్యక్ష పన్నులు
Donations	:	దానాలు
Donee	:	కానుక గ్రహీత
Elasticity	:	వ్యాకోచత్వం
Enquiry Commission	:	విచారణాసంఘం
Estate Duty	:	ఎస్టేజు సుంకం
Expenditure Tax	:	వ్యయపన్ను
Fees	:	రుసుం

BRAOU

Financial Resources	:	ఆర్థిక వనరులు
Flawless	:	దోషరహిత
Gift Tax	:	కానుకపన్ను
Impact	:	తొలిభారం
Incidence	:	అంతిమ భారం
Income Tax	:	ఆదాయపన్ను
Indirect Tax	:	పరోక్ష పన్ను
Interest Tax	:	వడ్డీపన్ను
Land Revenue	:	భూమిశిస్తు
Least Sacrifice	:	కనిష్ఠ త్యాగం
Loans	:	ఋణాలు, అప్పులు
Personal Income Tax	:	వ్యష్టి ఆదాయపుపన్ను
Productivity	:	ఉత్పాదకత
Progressive Taxes	:	పురోగామి పన్నులు
Public Enterprises	:	ప్రభుత్వరంగ సంస్థలు
Public Revenue	:	ప్రభుత్వరాబడి
Reforms	:	సంస్కరణలు
Regressive Taxes	:	తిరోగామి పన్నులు
Sales Tax	:	అమ్మకపు పన్ను
Services	:	సేవలు
Shifting	:	బదిలీ
Slab System	:	సమతల పద్ధతి
Social Justice	:	సాంఘిక న్యాయం
Special Assessment	:	ప్రత్యేక విధింపులు
Standard	:	ప్రామాణిక ప్రమాణం

BRAOU

Step System	:	సోపాన పద్ధతి
Structure	:	స్వరూపం
Testator	:	విల్లుదారు
Wealth	:	సంపద

18.20 సంప్రదింపు గ్రంథాలు

1. భార్గవ, ఆర్. యస్ : ది థియరీ అండ్ వర్కింగ్ ఆఫ్ యూనియన్ ఫైనాన్స్ ఇన్ ఇండియా
2. చంద్రశేఖర్, యస్ : థియరీ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్
3. డాల్టన్, హెచ్ : పబ్లిక్ ఫైనాన్స్
4. మెహతా. జే. కె. : పబ్లిక్ ఫైనాన్స్
5. ప్రెస్ట్ ఎ. ఆర్ : పబ్లిక్ ఫైనాన్స్ ఇన్ డెవలపింగ్ కంట్రీస్
6. భారత ప్రభుత్వం : భారతప్రభుత్వం పన్నుల విచారణ కమిషను నివేదిక, 1954
7. " " : భారతప్రభుత్వం ప్రత్యక్షపన్నుల విచారణ (వాంఛూ) కమిటీ నివేదిక 1971
8. " " : భారత ప్రభుత్వ ఆర్థిక సర్వేలు, బడ్జెట్ ప్రసంగాలు

రచయిత: డా. రొక్కం సుదర్శనరావు

SIMs & PR by Dr. B.S. Rao

BRAOU

- - - -

భాగం-19 : భారతదేశపు పరోక్ష పన్నుల వ్యవస్థ

విషయక్రమం

19.0 లక్ష్యాలు

19.1 పరిచయం

19.2 భారతదేశ పరోక్ష పన్నుల లక్షణాలు

19.3 ఇటీవలి కాలంలో పరోక్ష పన్నుల సాపేక్ష పెరుగుదల

19.4 కేంద్రప్రభుత్వ ప్రధాన పరోక్ష పన్నులు

19.4.1 కేంద్ర ఎక్సైజు సుంకాలు

19.4.1.1 ఎక్సైజ్ సుంకాల రాబడి

19.4.1.2 ఎక్సైజ్ సుంకాల ప్రాముఖ్యత

19.4.2 కస్టమ్స్ సుంకాలు

19.4.3 సేవలపై పన్ను

19.4.4 కేంద్ర అమ్మకపు పన్ను చట్టం

19.5 పరోక్ష పన్నుల వ్యాకోచత్వం బాయోన్సీ

19.6 భారత పరోక్ష పన్నుల విధానంలో ప్రతిపాదించిన సంస్కరణలు

19.6.1 పరోక్ష పన్నుల విచారణా సంఘం సిఫారసులు

19.6.2 1945-95 బడ్జెట్‌లో ప్రతిపాదించిన పరోక్ష పన్నుల సంస్కరణలు

19.6.2.1 దిగుమతి సుంకాలు

19.6.2.2 మూలధన వస్తువులు

19.6.2.3 ముడి పదార్థాలు, మాధ్యమిక వస్తువులు

19.6.2.4 ఇతర రంగాలు

19.6.2.4.1 ఎక్సైజ్ సుంకాలు

19.6.2.4.2 సేవలపై పన్ను

19.7 సారాంశం

19.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

19.9 పదకోశం

19.10 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

19.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- భారతదేశపు పన్నుల వ్యవస్థలో పరోక్షపన్నులకు సంబంధించిన వివిధ అంశాలైనా ముఖ్యలక్షణాలు, దాని పెరుగుదల ధోరణులు, రాబడి బాయన్నీని చర్చిస్తారు.
- కేంద్రప్రభుత్వపు పరోక్ష పన్నులను, దాని సంస్కరణలను పరిశీలిస్తారు.

19.1 పరిచయం

ఈ భాగమందు భారతపన్ను విధానం ఖండంలో ఒక అంతర్భాగం. దీనికి ముందు భాగంలో భారత పన్నుల వ్యవస్థ ముఖ్యలక్షణాలను, ప్రత్యక్ష పన్నుల వివరాలు పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ నిధుల సేకరణలో పన్నులకు ప్రముఖ స్థానం కలదు. పన్నులు రెండు రకాలు - ప్రత్యక్ష, పరోక్ష, ఈ వర్గీకరణకు సరియైన ప్రాతిపదిక ఏది అనే విషయంపై ఆర్థికవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదు. ఈ విషయాన్ని ముందు భాగంలో వివరించాం. స్థూలంగా చెప్పాలంటే, ఆదాయ ఆధారంగా విధించే పన్నులను, ప్రత్యక్ష పన్నులనీ, వ్యయ ఆధారంగా విధించిన వాటిని పరోక్ష పన్నులనీ వర్గీకరిస్తారు. ఈ రెండు రకాల పన్నులకు, పన్ను విధానంలో ఉచిత ప్రాముఖ్యతను ఇవ్వవలసి ఉంటుంది. ఈ రెండు రకాల పన్నులను పూరకాలుగా భావించి పన్ను విధానాన్ని ప్రతిపాదించవలె.

భారత్‌లో విధించబడుచున్న పన్నులను సాధారణంగా మూడు భాగాలలో విభజిస్తారు. (1) ఆదాయ, వ్యయాలపై పన్నులు, (2) ఆస్తి, మూలధన లావాదేవీలపై పన్నులు, (3) వస్తుసేవలపై పన్నులు. వీటిలో మొదటి రెండు రకాల పన్నులను ప్రత్యక్ష సుంకాలుగా, మూడవరకం పన్నులను పరోక్ష పన్నులుగా గుర్తించవచ్చు.

BRAOU

19.2 భారతదేశంలో పరోక్ష పన్నుల లక్షణాలు, స్వరూపం, పెరుగుదల

కాలానుగతంగా అన్ని దేశాలలో ప్రభుత్వ వ్యయం పెరుగుటచే, ప్రభుత్వాలు పన్నులు, పన్నేతర మార్గాలద్వారా నిధులను సమీకరించుకొంటున్నాయి. సాధారణ కాలాపాల వ్యయానికి పన్నులపై ఎక్కువ ఆధారపడుతాయి. అయితే ప్రత్యక్ష పన్నుల కన్న పరోక్ష పన్నులకు రాబడి విషయంలో అగ్రస్థానాన్ని భారత్‌వంటి అభివృద్ధి చెందుతుచున్న దేశాలు ఇస్తున్నాయి. పెరుగుతున్న పన్నులరాబడులలో, అధిక భాగం పరోక్ష పన్నులు కలుగజేస్తున్నాయి. నాలుగింట మూడువంతుల పన్నురాబడి, పరోక్ష పన్నుల ద్వారా సమకూరుతున్నది. రెండు రకాల పన్ను మధ్య సమతూకం లోపిస్తున్నది. పరోక్ష పన్నులు ముఖ్యమైన రాబడి మార్గాలుగా ఉండటం వలన, పన్ను వ్యవస్థ తిరోగామి (Regressive) స్వభావాన్ని కలిగి ఉంది. అంటే సంపన్నులకన్న పేదవారిపై వాటి భారం అధికంగా కలదు.

పరోక్షపన్నుల వాటా అధికంగా ఉండటం వలన, ద్రవ్యోల్బణ శక్తులను ఉత్తేజపరుస్తున్నాయి. పరోక్ష పన్నుల రేట్లను పెంచుతూ, కొత్త వస్తువులను వాటి పరిధిలో చేర్చుతున్నారు. కేంద్రంతో సహా రాష్ట్రాలు కూడా పరోక్ష పన్నులను రాబడి సాధనాలుగా తరుచుగా వాడుతున్నారు. ప్రత్యక్ష పన్నులను తగురీతిలో సాధనంగా వాడకపోవడం దురదృష్టకరం. కేంద్రానికి ఎక్సైజ్, కస్టమ్స్ సుంకాలు,

రాష్ట్రాలకు అమ్మకం పన్ను కామధేనువుగా తోడ్పడుతున్నాయి. పన్నులు రాబడి కొరకు మాత్రమే విధించబడవు ఆర్థిక, సామాజిక ధ్యేయాలకు కూడా అవి తోడ్పడవలసి ఉంటుంది. సాపేక్షకంగా ప్రత్యక్ష పన్నులకు చిన్నపాత్ర నిచ్చి, మితిమీరిన స్థానాన్ని పరోక్ష పన్నులకు ఇవ్వడం వలన, ఆర్థిక అసమానతలు కుదించబడక, విస్తరిస్తున్నాయి. 1950-51 లో ప్రత్యక్ష పన్నులు రూ 230 కోట్లను అందించగా, పరోక్ష పన్నులు రూ 430 కోట్ల రాబడిని ఇవ్వ కలిగినాయి. 1945-45 నాటికి పరోక్ష పన్నుల రాబడి గణనీయంగా పెరిగి రూ. 1,14,263 కోట్లను సమకూర్చినాయి. ఇదే సంవత్సరంలో ప్రత్యక్షపన్నుల వాటా రూ. 26,682 కోట్లకు మాత్రమే పెరిగింది. మరొక విషయమేమంటే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలలో పరోక్ష పన్నువాటాలు పెరిగినప్పటికీ, సాపేక్షకంగా రాష్ట్రాలు కేంద్రాని కన్న ఎక్కువగా పరోక్ష పన్నులపై ఆధారపడుతున్నాయి.

పరోక్ష పన్నులు చిన్న, చిన్న మొత్తాలలో ధరతో కలిసి చెల్లించడం వలన, పన్ను విధింపు పనులు ప్రభుత్వానికి సులభంగా ఉంటుంది. ధరతోపన్ను ఇమిడి ఉండటంవలన, రాజకీయంగా ప్రజల ప్రతికూలత తక్కువ. పరోక్ష పన్నుల ఆధారాన్ని, పరిధిని పెంచుట సులభముకాబట్టి సమాజంలోని అన్ని వర్గాలనుండి ప్రభుత్వం పన్నుల ద్వారా ఆదాయాన్ని పొందగలుగుచున్నది. పరోక్ష పన్నుల ఎగవేతకు (Evasion) ఆస్కారం సాపేక్షంగా తక్కువ. ఈ పన్నుల వ్యాకోచత్వం, బాయన్సీ (Elasticity & Buoyancy) ప్రత్యక్ష పన్నుల కన్నా అధికంగా ఉన్నాయి. ఈ గుణాల వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పన్నులను అధికంగా విధిస్తున్నాయి.

19.3 ఇటీవలి కాలంలో పరోక్ష పన్నుల సాపేక్ష పెరుగుదల

ప్రభుత్వ పన్ను రాబడులలో, పరోక్ష పన్నులకు అగ్రస్థానం కలదని క్రితం తెలుసుకొన్నాం. ఈ సత్యాన్ని సంఖ్యాత్మకంగా 19.1 పట్టికలో వివరిస్తుంది.

పట్టిక 19.1 కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల ప్రత్యక్ష, పరోక్ష పన్నులు వాటాలు

(రూ. కోట్లు)

సంవత్సరం	మొత్తం పన్ను రాబడి	ప్రత్యక్ష పన్నులు	పరోక్ష పన్నులు
1980-81	19844 (100)	3268 (16)	16576 (84)
1989-90	77693 (100)	11165 (14)	66528 (86)
1990-91	87723 (100)	12259 (14)	75464 (86)
1991-92	103198 (100)	16656 (16)	86542 (84)
1992-93	114165 (100)	19396 (17)	94779 (83)
1993-94 (*)	121930 (100)	22470 (18)	99460 (82)
1994-95 (**)	140945 (100)	26682 (19)	114263 (81)

గమనిక : బ్రాకెట్లలోని అంకెలు శాతాలు

* సవరించిన అంచనాలు

** సవరించక ముందు అంచనాలు

BRAOU

పట్టిక 19.1A స్థూల జాతీయోత్పత్తిలో అనుపాతంగా (శాతంలో)

సంవత్సరం	మొత్తం పన్ను రాబడి 1	ప్రత్యక్ష పన్నులు 2	పరోక్ష పన్నులు 3
1980-81	14.6	2.4	12.2
1989-90	17.0	2.4	14.6
1990-91	16.4	2.3	14.1
1991-92	16.7	2.7	14.0
1992-93	16.3	2.8	13.5
1993-94 (RE *)	15.5	2.9	12.6
1994-95 (BE **)	15.5	2.9	12.6

* సవరించిన అంచనాలు

** సవరించక ముందు అంచనాలు

మూలం : ఆర్థిక సర్వే 1994-95

పట్టిక 19.1 నుంచి రెండు ఆసక్తి కర విషయాలు కనిపిస్తాయి. సాపేక్షంగా 1991-92 నుంచి పరోక్ష పన్నుల వాటా ఉపాంతంగా తగ్గినప్పటికీ, మొత్తం పన్నురాబడిలో వాటికి ఐదింటిలో 4 వంతుల (80 శాతంకు పైగా) భాగస్వామ్యం కలదు. జాతీయాదాయంలో అనుపాతంగా తెలిపితే, పన్ను రాబడులు సుమారు 16 శాతం. 1991-92 నుంచి పరోక్ష పన్నుల వాటా స్వల్పంగా తగ్గినప్పటికీ, అవి ఈ రోజుకూడా 15.5 శాతం లో 12.6 శాతం పాయింట్ల వాటా కలిగి ఉన్నాయి.

నిరపేక్షంగా మరొక లక్షణాన్ని గమనించవచ్చు. పట్టికలోని 15 సంవత్సర కాలంలో మొత్తం పన్ను రాబడి 7 రెట్లుల పెరుగగా, ప్రత్యక్ష పన్నుల ఆదాయం 8 రెట్లు పరోక్ష పన్నుల ఆదాయం సుమారు 7 రెట్లు పెరిగింది. ఏకోణాన్నుంచి పరిశీలించిననూ తెలిసేదేమంటే పరిమాణాత్మకంగా పరోక్ష పన్నుల రాబడి అతి ప్రధాన ఆదాయం పద్దు. అయితే ఇటీవలి కాలంలో సాపేక్షంగా నాటివాటా కొంత క్షీణించింది. అన్ని పన్నుల రాబడి ఈ రోజు సుమారు రూ $1\frac{1}{2}$ లక్షల కోట్లుకాగా, పరోక్ష పన్నుల నుంచి రూ. 1.14 లక్షల కోట్లు లక్ష్యమవుతున్నాయి.

రాబడిలో పరోక్ష పన్నులకు విశిష్టస్థానం ఉండటంవలన, కేంద్ర ప్రభుత్వం యొక్క కొన్ని ప్రధాన పరోక్ష పన్నులను వెయక్తికంగా వివరంగా తెలుసుకొనుట వాంఛనీయం.

19.4 కేంద్రప్రభుత్వ ప్రధాన పరోక్ష పన్నులు

కేంద్ర ప్రభుత్వం పెక్కు పరోక్ష పన్నులను విధిస్తున్నప్పటికీ, వాటిలో ముఖ్యమైనవి రెండు మాత్రమే. ఎక్సైజ్, కస్టమ్స్ సుంకాలు. ఈ రెండు రకాల పన్నులను, ఇటీవల విధించిన సేవల పన్నును ప్రస్తుతం వివరంగా పరిశీలిద్దాం.

19.4.1 కేంద్ర ఎక్సైజు సుంకాలు (Union Excise Duties)

1957-58 సంవత్సరంలో ఈ సుంకాలు కేంద్రానికి ప్రధాన రాబడి పన్నుగా మారింది. భారత రాజ్యాంగం ప్రకారం, కేంద్ర ప్రభుత్వం సారా, ఇతర మత్తు పదార్థాలు మినహా, అన్ని రకాల వస్తువుల ఉత్పత్తులపై ఎక్సైజు సుంకాలను విధించి, వసూలు చేసే అధికారం కలదు. ఇట్లా విధించి, వసూలు చేసిన రాబడి నుంచి, రాజ్యాంగం ప్రకారం కాకుండా, పార్లమెంటు అనుమతి మేరకు, కొంత భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సంక్రమణ (Devolution) చేయవచ్చు. దేశీయ వినియోగ ఉత్పాదక (మాధ్యమిక) వస్తువులైన పంచదార, సబ్బులు, టైర్లు ట్యూబులు, వివిధ రకాల యంత్రసామగ్రి, ఖనిజాలు, పెట్రోలియం, పత్తి, జనపనార మొదలగు వస్తువులపై ఎక్సైజ్ సుంకాలు విధించబడుచున్నాయి. కొన్నింటిపై విలువ ఆధారంగా (advolorem) ఎక్సైజు పన్నులు విధిస్తారు. పారిశ్రామికీకరణం మూలంగా ఎక్సైజ్ సుంకాల రాబడి పెరుగుచున్నది. కేంద్రం వసూలు చేసిన ఎక్సైజు సుంకాల రాబడిలో 9వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు, 45 శాతం రాష్ట్రాలకు చెల్లించారు.

కొన్ని వస్తువులను అమ్మటానికి, వినియోగించటానికి తీసుకొనే లైసెన్సు ఫీసును కూడా ఎక్సైజ్ సుంకంగా పరిగణిస్తారు. భూత్‌లింగం కమిటీ కొన్ని వస్తువులపై విధించే ఎక్సైజ్ సుంకాలకు స్వస్తి చెప్పి, 10 శాతం సాధారణ సుంకం విధించాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఎక్సైజ్ సుంకాలను క్రమంగా నిర్దిష్ట పద్ధతి ప్రకారంగా కాకుండా, విలువ ఆధారితంగా విధించాలనే విధానాన్ని, 1969 సంవత్సరం నుంచి అమలు చేశారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఉత్పత్తులైన అగ్గిపెట్టెల వంటి వస్తువులపై తక్కువరేటులో ఎక్సైజ్ సుంకాలను విధించడంవల్ల, వాటి వృద్ధికి అవకాశం కలదు. చేనేత, ఖాదీ వస్త్రాలపై ఈ సుంకాలను విధించక పోవడంవల్ల, అవి త్వరిత వృద్ధిని సాధించగలుగుతాయి. సంపన్నులుయోగించి రంగు టీవీల వంటిపై ఎక్కువ రేట్లు విధించి, ఎక్సైజు సుంకాలకు పురోగామిత్వం (Progressiveness) కల్పించబడింది.

1985 డిసెంబర్‌లో ప్రకటించిన దీర్ఘకాలిక కోశ విధానం (Long-term Fiscal policy) ఆధారంగా కొన్ని ముఖ్యమైన మార్పులు ప్రవేశపెట్టబడినాయి. దానిలో ఒకటి మోడ్వాట్ (Modvat Modified Value Added Tax) ఎల్. శ్రీ ఝూ సంఘం సిఫారసు చేసిన వ్యాట్ (Vat Value Added Tax) పద్ధతిని కొన్ని మార్పులతో ప్రవేశపెట్టి, మోడ్వాట్ గా రూపొందించారు. వ్యాట్ పద్ధతిలో అదనంగా పెరిగిన విలువపై పన్నువేయగా, మోడ్వాట్ విధానంలో మొదట మొత్తం ఉత్పత్తిపై పన్ను విధించి, ఆ ఉత్పత్తికి ఖరీదు చేసిన ఉత్పాదకాలపై ఇదివరకే చెల్లించబడిన పన్ను భాగాన్ని (కావలసిన రసీదులు చూపించిన పిదప) మినహాయించెదరు. 1986-87 బడ్జెట్‌లో ఈ మోడ్వాట్‌ను ప్రప్రథమంగా ప్రయోగాత్మకంగా కొన్ని వస్తువులపై విధించబడం జరిగింది. 1985 కేంద్ర ఎక్సైజు టారిఫ్ చట్టంలో ఎంపిక చేసిన 37 వస్తువులపై ఈ సుంకం విధించడం జరిగింది. పెట్రోలియం, పొగాకు వంటి ప్రత్యేక ఇబ్బందులున్న వస్తువులను మినహాయించి, మిగతా వస్తువులకు 1987-88 నుండి మొడ్వాట్‌ను వర్తింపచేశారు.

19.4.1.1 ఎక్సైజ్ సుంకాల రాబడి

1950 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఎక్సైజ్ సుంకాల వల్ల లభించిన రాబడిని పట్టిక 19.2 లో వివరించడం జరిగింది.

BRAOU

పట్టిక 19.2 కేంద్ర ఎక్సైజ్ సుంకాల ఆదాయం (రూ. కోట్లు)

సంవత్సరం	ఆదాయం
1950-51	68
1970-71	1760
1980-81	6500
1989-90	22,406
1990-91	24514
1991-92	25110
1992-93	30832
1993-94 (*)	31750
1994-95 (**)	36700

మూలం : ఆర్థిక సర్వేలు, ప్రభుత్వ విత్త గణాంకాలు, 1994

* సవరించిన అంచనాలు

** సవరించక ముందు అంచనాలు

1950లో కేవలం రూ. 68 కోట్ల రాబడినిచ్చిన ఎక్సైజు సుంకాలు, ఉత్పత్తుల పెరుగుదలవల్ల, రేట్ల పెరుగుదలవల్ల, సుంకం ఆధారాన్ని విస్తృతం చేయడం వల్ల గణనీయంగా కాలానుగతంగా పెరిగి, ఈ రోజు సుమారు రూ. 37000 కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వానికి సమకూర్చుతున్నాయి.

BRAOU

19.4.1.2 ఎక్సైజ్ సుంకాల ప్రాముఖ్యత

రాబడి దృష్ట్యా మాత్రమే కాకుండా ఇతర లక్ష్యసాధన కోసం కూడా ఎక్సైజ్ సుంకాలను విధించవచ్చు. ఎక్సైజ్ సుంకాలు ఆడంబర వినియోగమును అరికట్టడానికి తోడ్పడుతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వానికి ఈ సుంకాల ద్వారా అత్యధిక మొత్తంలో రాబడి సమకూరుచున్నది. ప్రత్యక్ష పన్నుల విషయంలో పన్ను ఎగవేతకు ఎక్కువ ఆస్కారం కలదు. అంతేగాక పనిచేయవలెనని, పొదుపు చేయాలనే కోరికలను కొంత తగ్గిస్తాయి. అంతేకాకుండా రాబడి దృష్ట్యా వ్యాకోచత్వ గుణము చాలా తక్కువగా ప్రభుత్వానికి వచ్చే రాబడి ఎక్కువగా ఉండదు. ఈ కారణంగా ఎక్సైజ్ సుంకాలు రాబడి సమకూర్చే ముఖ్య సాధనాలుగా ప్రముఖ రాబడిని నిర్వహిస్తున్నాయి. కేంద్ర ఎక్సైజ్ సుంకాల వలన వచ్చిన రాబడిని ఫైనాన్స్ కమీషన్ సిఫార్సుల మేరకు కేంద్ర, రాష్ట్రాల మధ్య పంపిణీ చేయబడుచున్నది.

19.4.2 కస్టమ్స్ (ఎగుమతి-దిగుమతి) సుంకాలు

వస్తువుల ఎగుమతి, దిగుమతులపై విధించే పన్నులను కస్టమ్స్ సుంకాలనీ, కేవలం దిగుమతులపై విధించే వాటిని టారిఫ్స్ అని అంటారు. భారత్‌లో ఈ సుంకాలను కేంద్ర ప్రభుత్వం మాత్రమే

విధించి, వసూలుచేసి, పూర్తిగా అనుభవిస్తుంది. దేశీయోత్పత్తులకు, పరిశ్రమలకు, విదేశాల పోటీ నుడి రక్షణ (Protection) కల్పించటానికి, వ్యాపారాన్ని రక్షించడానికి, ఆదాయ సముపార్జనకు ఈ సుంకాలను విధిస్తారు.

19.4.2.1 దిగుమతి సుంకాలు

కస్టమ్స్ సుంకాలలో ఎగుమతి పన్నులకంటే దిగుమతి సుంకాలకు రాబడి దృష్ట్యా విశిష్ట ప్రాముఖ్యం కలదు. ఎగుమతి పన్నుల నికర రాబడి ప్రస్తుత కాలంలో దాదాపు శూన్యమని చెప్పవచ్చు. కాబట్టి కస్టమ్స్ రాబడి వ్యావహారికంగా దిగుమతి పన్నుల ఆదాయమని గ్రహించాలి.

గత 4 దశాబ్దాలలో విదేశ వ్యాపారం విస్తరించడంవల్ల, ప్రణాళికా బద్ధ పురోగతిని చేపట్టడంవల్ల, ఇంకా సరళీకృత విధానం వల్ల దిగుమతుల పరిమాణం విశేషంగా పెరిగింది. ఫలితంగా రాబడి కూడా పెక్కురెట్లు వృద్ధి చెందింది. దేశీయ వ్యాపారానికి, పరిశ్రమలకు రక్షణ కల్పించడమే కాకుండా, ఆదాయ సముపార్జనకు, విదేశ చెల్లింపు శేషాన్ని నియంత్రించటానికి దిగుమతి సుంకాలను సాధనంగా ఉపయోగిస్తారు. పారిశ్రామికీకరణం ప్రారంభదశలో మూడు పదార్థాల, మూలధన సామగ్రి దిగుమతులు అధికంగా ఉండి, పారిశ్రామికీకరణం వృద్ధి చెందిన పిదప అవి తగ్గుతాయి. మొదట ప్రపంచ యుద్ధం తరువాత సాధారణ దిగుమతి పన్ను రేటు $7\frac{1}{2}$ శాతం ఉండేది. 1991 నుంచి భారత్ సరళీకృత, అంతర్జాతీయకరణ (liberalisation & globalisation) విధానాలను పాటిస్తున్నది. అంతకు పూర్వం గరిష్ఠ దిగుమతి రేటు 150 శాతంకు పైగా ఉండేది. 1991 నుంచి 1995 కాలంలో ఈ రేటును క్రమేపి తగ్గించి, ప్రస్తుతం 50 శాతంకు సవరించడం జరిగింది.

BRAOU

19.4.2.2 కస్టమ్స్ సుంకాల రాబడి

1950 సంవత్సరం నుండి ఇప్పటి వరకు ప్రభుత్వానికి సంక్రమించిన కస్టమ్స్ రాబడులను పట్టిక 19.3 లో వివరించడం జరిగింది.

పట్టిక 19.3 కస్టమ్స్ సుంకాల రాబడి (రూ. కోట్లు)

సంవత్సరం	రాబడి	సంవత్సరం	రాబడి
1950-51	160	1990-91	20644
1970-71	520	1991-92	22257
1980-81	3140	1992-93	23776
1989-90	18036	1993-94 (RE)	22500
		1994-95 (BE)	25200

మూలం : 19.2 పట్టిక లోవలె

పై పట్టిక ప్రకారం, 1970-71 వరకు కస్టమ్స్ రాబడి 3 అంకెలలో ఉండగా, 1980 - 81 లో 4 అంకెలకు, 1989-90 నుంచి 5 అంకెలకు వృద్ధి చెందింది. 1994-95 సంవత్సరంలో బడ్జెట్ అంచనాల ప్రకారం, కస్టమ్స్ వలన ప్రభుత్వానికి రూ 2520 కోట్లు సమకూరుతుంది.

19.4.2.3 ప్రత్యక్షపన్నులు, కస్టమ్స్ - ఎక్సైజ్ సుంకాలు తులనం

స్థూల పన్ను రాబడిలో, కేంద్రం విధించే ప్రత్యక్ష పరోక్ష పన్నులనూ ఇంకా, పరోక్ష పన్నులలో ముఖ్యమైన ఎక్సైజ్, కస్టమ్స్ సుంకాలను వాటాలుగా తెలిపి పరిశీలించడం వలన, పన్నుల సాపేక్ష ప్రాధాన్యతలు సులభంగా అర్థమవుతాయి. ఇటీవలి ఐదు సంవత్సరాలకు సంబంధించిన దత్తాంశాలను పట్టిక 19.4 లో కుదించడం జరిగింది.

పట్టిక 19.4 స్థూలరాబడిలో వ్యక్తిగత పన్నుల వాటా (రూ. కోట్లు)

అంశాలు	1990-91	1991-92	1992-93	1993-94 (RE)	1994-95 (B.E.)
I. ప్రత్యక్ష పన్నులు *	19.1	22.6	24.3	27.6	28.4
I. పరోక్షపన్నులు **	78.9	75.5	73.7	71.0	71.3
III. ఇతరములు ***	2.0	1.9	2.0	1.4	0.3
i). కస్టమ్స్ సుంకాలు	35.9	33.0	31.9	29.3	28.9
ii). ఎక్సైజ్ సుంకాలు	42.6	41.7	41.3	41.4	42.1
స్థూల జాతీయోత్పత్తిలో పన్నురాబడుల శాతంలో					
అంశాలు	1990-91	1991-92	1992-93	1993-94 (RE)	1994-95 (B.E.)
ప్రత్యక్ష పన్నులు *	2.1	2.5	2.6	2.7	2.7
పరోక్ష పన్నులు **	8.5	8.3	7.8	6.9	6.8
i). కస్టమ్స్ సుంకాలు	3.9	3.7	3.4	2.9	2.8
ii). ఎక్సైజ్ సుంకాలు	4.6	4.6	4.4	4.0	4.0

BRAOU

మూలం : ఆర్థిక సర్వే - 1994-95

* వ్యయపన్ను, వడ్డీ, సంపద, కానుక పన్నులు, ఎస్టేటు డ్యూటీలు కలుపుకొని

** ఇతర పన్నులు, సుంకాలతో సహా

పై పట్టిక ప్రకారం, ప్రస్తుత పరోక్ష పన్నుల వాటా 71 శాతం కాగా, ప్రత్యక్ష పన్నుల వాటా సుమారు 28 శాతం. పరోక్ష పన్నులలో కస్టమ్స్, ఎక్సైజ్‌ల వాటా సుమారు 98 శాతం. ఈ రెండు పన్నుల నిష్పత్తి ఉజ్జాయింపుగా 3.4. అంటే రెండు పన్నులనుండి రూ 7 సంక్రమిస్తే, రూ. 3 కస్టమ్స్ నుండి, రూ 4 ఎక్సైజ్ పన్నుల నుండి సమకూరుతున్నాయి. అయితే పట్టికలో మరుగుపడి ఉన్న ఒక సత్యాన్ని గుర్తుంచుకొందాం. స్థూలంగా తెలిసినప్పుడు ఎక్సైజు సుంకాలకు లభిస్తుంది. కానీ రాష్ట్రాలకు చెల్లించిన వాటాను మినహాయిస్తే, ఎక్సైజు సుంకాల స్థానం రెండవదిగా, కస్టమ్స్ ఆదాయం మొదటిదిగా స్పష్టమవుతుంది.

పట్టికలోని దిగువ భాగం దత్తాంశాలు స్థూల జాతీయాదాయంలో పన్ను రాబడుల శాతాలను తెలుపుతాయి. పట్టిక 19.4 పై భాగంలో తెలిసిన సమాధానాలను, ఈ శాతాలు ధృవ పరుస్తాయి:

19.4.3 సేవల పై పన్ను (Service Tax)

పారిశ్రామికీకరణంలో ముడిపడిఉన్న ఆర్థికాభివృద్ధి పంథాలో, జాతీయాదాయంలో పెరుగుతున్న భాగం సేవలు. కాబట్టి సేవల పై పన్ను విధించడాన్ని సమర్థించవచ్చు. సేవలపై పన్నును, పన్ను సంస్కరణల సంఘం (Tax Reforms Committee) సిఫారసు చేసింది. దాని సూచనల ఆధారంగా 1994-95 వార్షిక బడ్జెట్‌లో మొదటిసారిగా సేవల పన్ను ప్రయోగాత్మకంగా విధించడం జరిగింది. దేశీయ పరోక్ష పన్నుల ఆధారాన్ని (Base) విస్తృతపరచడం ఈ పన్నుయొక్క ఒక ఉద్దేశం. పెక్కు దేశాలలో భౌతిక వస్తువులను, సేవలను ఒకే విధంగా గుర్తించి రెండింటిపై సుంకాలు విధిస్తున్నారు.

మన దేశంలో మొదటిసారిగా సేవలపై పన్ను 1994-95 బడ్జెట్ ద్వారా దూరవాణి సేవలపై (Services of telephones), జీవిత భీమేతర (Non-life insurance), స్టాకు ఎక్స్చేంజ్ బ్రోకర్ల సేవలపై విధించబడింది. ఈ పన్నును టెలిఫోన్ బిల్లు మొత్తంలో 5 శాతం, భీమా సంస్థలు వసూలు చేసే నికర ప్రీమియంపై, స్టాక్ ఎక్స్చేంజ్ బ్రోకర్లు తాము అందజేసిన సేవలకై వసూలు చేసే బ్రోకరేజి లేదా కమీషన్‌పై విధించబడుతుంది. ఈ పన్నుకు వర్తింపజేయకుండా, దాని పరిధినుండి మినహాయించడం జరిగింది. సేవలపై పన్ను విధింపు ఆదాయం దృష్ట్యా మాత్రమే కాకుండా వివిధ పరోక్ష పన్నుల విషయంలోను, వస్తుసేవల విషయంలోను సమగ్రతను (Integrity) సాధించే దృష్ట్యా హేతుబద్ధమైనది, ఇంకా సమర్థనీయమైనది.

అంతిమంలో కేంద్రం విధించే మరొక పన్నును తెలుసుకొందాము. రాష్ట్రాలు విధించే అమ్మకం పన్నును జే.ఎస్.టీ. (General Sales Tax)గా, కేంద్రం విధించే అదే పన్నును సీ. ఎస్.టీ. (Central Sales Tax) అంటారు.

19.4.4 కేంద్ర అమ్మకపు పన్ను చట్టం (Central Sales-Tax Act, 1956)

ఈ చట్టాన్ని అనుసరించి అంతర్ రాష్ట్ర వ్యాపార, వాణిజ్యాలలో (Inter-state trade or commerce) ప్రత్యేక ప్రాధాన్యతగల వస్తువుల విషయంలో వాటి కొనుగోళ్ళు, అమ్మకాలపై కేంద్ర ప్రభుత్వం అధికారం నుండి రాష్ట్రాలకు ఇవ్వబడింది.

19.5 పరోక్ష పన్నుల వ్యాకోచత్వం, బాయెన్సీ (Elasticity & Buoyancy of Indirect Taxes)

పన్ను విధానం దేశం నిర్ణయించుకొన్న ఆర్థిక, సాంఘిక లక్ష్యాలను అనుగుణంగా ఉండాలంటే, పన్నుల వ్యవస్థను వ్యాకోచత్వం, బాయెన్సీ లక్షణాలుండాలి. విత్త వనరుల సమీకరణకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యక్ష, పరోక్ష పన్నులను సాధనంగా ఉపయోగిస్తున్నప్పటికీ, ప్రత్యక్ష పన్నుల కన్న పరోక్ష పన్నులకు వ్యాకోచత్వం, ఉత్పాదకత (Productivity), పరిధి (Scope) ఎక్కువగా కలదు. కాబట్టి పరోక్ష పన్నులకు భారత్‌లోని ప్రభుత్వాలు ప్రత్యేక స్థానాన్ని అపాదిస్తున్నాయి.

BRAOU

వ్యాకోచత్వం, బాయెన్సీ భావనలు వేరువేరు ఐనప్పటికీ, వాటి మధ్య కొంత సంబంధం కలదు. పన్ను రాబడిలోని పెరుగుదలను, ఆదాయం (జాతీయాదాయం) పెరుగుదలతో సంబంధించి నప్పుడు, ఆ పన్ను యొక్క వ్యాకోచత్వం తెలుస్తుంది. కచ్చితంగా తెలుపాలంటే, జాతీయాదాయం ఒక యూనిట్ ఉదాహరణకు 1 శాతం పెరిగినప్పుడు పన్నురాబడి ఎన్ని రెట్లు పెరుగుతుందో పన్ను వ్యాకోచత్వం తెలుపుతుంది. పన్ను వ్యాకోచత్వం ఏకత్వం (ఒకట) కన్న అధికంగా ఉంటే, ఆదాయం స్వల్పంగా పెరిగితే పన్ను రాబడి విశేషంగా పెరుగుతుందని అర్థం చేసుకోవాలి. పన్ను బాయెన్సీ భావన పన్ను వ్యాకోచత్వ భావన కన్న విస్తృతమైనది. బాయెన్సీను లెక్కించటానికి, ఆదాయం పెరుగుదలతో బాటు పన్నురేటు పెరుగుదల, పన్ను ఆధారం (Tax Base) కూడా పరిగణించబడుతాయి.

19.5.1 బాయెన్సీ గణాంక వివరాలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్యమైన పన్నుల బాయెన్సీల గణాంక సమాచారాన్ని ప్రస్తుతం పరిశీలిద్దాము. అంచనా వేసిన బాయెన్సీ వివరాలను పట్టికలు 19.5, 19.6 తెలుపుతాయి. పట్టిక 19.5 లో కేంద్రప్రభుత్వ పన్నుల వివరాలు, పట్టిక 19.6 లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య పన్నుల బాయెన్సీ గుణకాలు నమోదు చేయబడినాయి.

పట్టిక 19.5 కేంద్రప్రభుత్వ పన్ను బాయెన్సీ అంచనాలు (1970-90)

పన్ను వివరాలు	స్థూలజాతీయోత్పత్తికి సంబంధిత బాయెన్సీలు			వ్యవసాయేతర స్థూలజాతీయోత్పత్తికి సంబంధిత బాయెన్సీలు		
	1970-80	1980-90	1970-90	1970-80	1980-90	1970-90
	1	2	3	4	5	6
1. కార్పోరేషన్ పన్ను	1.32	0.95	1.06	1.16	0.88	0.97
2. ఆదాయం పన్ను	1.05	1.14	0.89	0.92	1.05	0.81
3. ప్రధాన ప్రత్యక్ష పన్నులు	1.18	1.03	0.97	1.04	0.95	0.88
4. ఎక్సైజ్ సుంకాలు	1.22	1.07	1.07	1.08	0.99	0.97
5. కస్టమ్స్ సుంకాలు	1.59	1.49	1.52	1.39	1.39	1.39
6. అన్నిరకాల కేంద్రప్రభుత్వ పన్నులు	1.30	1.18	1.17	1.14	1.10	1.06

మూలం : పన్ను సంస్కరణల కమిటీ, మాధ్యమిక నివేదిక, భారత ప్రభుత్వం, 1991

BRAOU

పట్టిక 19.6 రాష్ట్ర ప్రభుత్వ పన్నుల బాయోన్సీ అంచనాలు (1980-90)

రాష్ట్రాలు	అమ్మకపు పన్ను	రాష్ట్ర ఎక్సైజ్ సుంకాలు	మోటారు వాహనాల పన్నులు	స్టాంపు రిజిస్ట్రేషన్ సుంకాలు
	1	2	3	4
ఆంధ్రప్రదేశ్	1.18	1.10	1.02	1.07
అస్సాం	1.54	0.91	1.01	1.12
బీహార్	1.06	1.35	1.50	1.28
గోవా	1.07	1.34	1.16	1.54
గుజరాత్	1.25	1.09	1.19	1.30
హర్యానా	1.09	1.41	0.79	1.25
ఎ.చ్.పి	1.22	1.27	1.34	1.86
జె.కె	1.02	1.25	0.8	0.54
కర్నాటక	1.29	1.05	1.14	1.36
కేరళ	1.29	1.07	1.21	1.40
ఎం.పీ	0.96	1.22	0.80	1.17
మహారాష్ట్ర	1.07	1.34	1.16	1.54
ఒరిస్సా	1.22	1.26	1.41	1.16
పంజాబ్	0.99	1.17	0.87	0.83
రాజస్థాన్	1.06	1.18	1.42	1.29
తమిళనాడు	1.11	1.45	0.91	1.29
ఎం.పీ	1.18	1.56	0.94	1.31
పశ్చిమ బెంగాల్	1.10	0.88	0.98	1.25

మూలం : 19.5 పట్టిక వలెనే.

పట్టిక 19.5లో ఇమిడి ఉన్న కొన్ని విషయాలను బయట పెడదాం. ఇటీవలి దశాబ్దంలో (1980-90) క్రితం దశాబ్దంతో (1970-1980) పోల్చినప్పుడు, బాయెన్సీల విలువ కొంత తగ్గినట్లు కనపడుతుంది. ప్రత్యక్ష పన్నులకన్న పరోక్ష పన్నుల బాయెన్సీలు అధికంగా ఉన్నట్లు తెలుస్తుంది. అన్ని రకాల కేంద్ర పన్నుల సగటు బాయెన్సీ ఏకత్వంకన్నా ఎక్కువగా గలదు. పట్టిక 19.6 ప్రకారం రాష్ట్రాల పన్నుల బాయెన్సీలు కూడా ఇంచుమించుగా ఏకత్వానికన్న ఎక్కువగా కలవు. అంటే, కొన్ని రాష్ట్రాలను ఉపేక్షిస్తే, మిగతా రాష్ట్రాలలో 4 ప్రధాన పన్నుల రాబడి పెరుగుదల, రాష్ట్ర ఆదాయ (ఎస్.డీ.పి) పెరుగుదలకన్న ఎక్కువగా ఉండటాన్ని గమనించవచ్చు.

BRAOU

19.6 భారత పరోక్ష పన్నుల విధానంలో ప్రతిపాదించిన సంస్కరణలు

స్వాతంత్ర్యానంతరం మన ప్రభుత్వం వారు బ్రిటిష్ వారి అభిరుచులకు అనుగుణంగా, మలచబడిన మన ఆర్థిక వ్యవస్థను ప్రక్షాళన చేయాలని సంకల్పించారు. అందులో భాగంగానే మన పన్నుల వ్యవస్థలో అంటే ప్రత్యక్ష, పరోక్ష పన్నుల విధానంలో గణనీయమైన మార్పులు, సంస్కరణలు, నూతన విధానాలు ప్రవేశపెట్టడం వంటి చర్యలు చేపట్టబడినాయి. అనేక విచారణా సిఫార్సులను చేయుమని కోరడం జరిగింది. అట్లా నియమించబడిన కమీషన్లు మనదేశ పన్నుల విధానాన్ని, దేశ ఆర్థిక స్థితి గతులను క్షుణ్ణంగా పరిశీలించి మన ఆర్థికవ్యవస్థకు అనుగుణమైన, ఆచరణ యోగ్యమైన అనేక సిఫార్సులను, సంస్కరణలను ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధించి సూచించడం జరిగింది. ప్రత్యక్ష పన్నులకు సంబంధించి చేపట్టిన సంస్కరణలను, మార్పులను ముందు రాబోయే (ప్రత్యక్ష పన్నులనే భాగంలో) వివరంగా చర్చించాం. ఇప్పుడు ఈ భాగంలో పరోక్ష పన్నులకు సంబంధించిన సంస్కరణలను, నూతన విధానాలను చర్చించుదాం.

19.6.1 పరోక్ష పన్నుల విచారణా సంఘం సిఫార్సులు

పరోక్ష పన్నుల విధానాన్ని హేతుబద్ధం చేయుమార్గాలను, పద్ధతులను, ఆర్థిక వనరుల ఉపయోగితం సామర్థ్యాన్ని పెంపొందించటానికి వీలుగా 1977 వ సంవత్సరంలో భారత ప్రభుత్వం ఎల్.కె. ఝా, అధ్యక్షతన పరోక్ష పన్నుల విచారణా సంఘాన్ని (Indirect Taxation Enquiry Committee) నియమించారు. ఈ సంఘం తన నివేదికను 1978 వ సంవత్సరంలో ప్రభుత్వానికి సమర్పించింది. పరోక్ష పన్నులకు సంబంధించి ఈ కమిటీ తన నివేదికలో ప్రభుత్వానికి ముఖ్యమైన సిఫార్సులను పేర్కొనడం జరిగింది. వాటిని పరిశీలిద్దాం.

1. పూర్తిగా తయారైన వస్తువులపై సుంకాలను హేతుబద్ధీకరణ చేయుట ద్వారా త్వరిత గతిన పురోగామిత్వాన్ని సాధించవచ్చు. తద్వారా మన ఆర్థిక ప్రాధాన్యతలను (Economic Priorities) పూర్తి చేయుటకు వీలుపడుతుంది.

2. ప్రత్యేక ఆర్థిక కారణాల మినహా, మిగతా అన్ని సందర్భాలలోను ముడిపదార్థాలు, వాటి సన్నిహిత ప్రత్యామ్నాయ సామగ్రిపై ఒకే రకమైన రేట్లతో సుంకాలను విధించి హేతుబద్ధం (Rationalisation) చేయాలి.

3. ప్రత్యేక కారణాల దృష్ట్యా ప్రత్యేక వస్తువులపై ఇది వరకు అమలుచేస్తున్న అధిక రేట్లలో ఉన్న సుంకాలను ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలనే ఆశయసాధన దృష్ట్యా తగ్గించవలె.

4. పన్నుల విధింపులో ఇమిడిఉన్న దుష్ఫలితాలను (cascading effects) పరిష్కార మార్గంగా కాలం ఆధారంగా ఉండే ఒక కార్యక్రమ పథకాన్ని అమలు చేయవలె. ఉత్పాదకాల పన్ను ఉపశమన చర్యగా (Relief of Input Taxation) ఈ కమిటీ మాన్‌వాట్ విధానాన్ని అమలు చేయమని సిఫార్సు చేసింది.

B R A O U

5. ఎక్సైజ్ సుంకాల విషయంలో అమలులో ఉన్న విభిన్న పన్ను రేట్లను తగ్గించాలని తెలిపింది.

6. ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలను విధించినప్పుడు, ఆ ఉత్పత్తులకు ఉపయోగించిన ఉత్పాదకాలపై పన్ను మినహాయింపును ప్రకటించవలె.

7. వివిధ పన్నుల వలన కలిగే ప్రభావాలను (Incidence of Taxation) పరిష్కరించటానికి, మార్గాలను కనుగొనవలె.

8. అమ్మకం పన్ను ఉత్పత్తి ప్రక్రియలో కలిసిపోకుండా వినియోగ దారులపై విధించేవిగా ఉండవలె

9. ఒక రాష్ట్రం విధించే అమ్మకపు పన్ను ఆ రాష్ట్ర నివాసులను మాత్రమే ప్రభావితం చేసేదిగా ఉండవలె. ఇతర రాష్ట్ర నివాసులను ప్రభావితం చేసేదిగా ఉండరాదు.

10. అమ్మకం పన్ను పద్ధతులు, పన్ను, స్థూల నిర్మాణం విషయంలో వివిధ రాష్ట్రాల మధ్య సాధ్యమైనంతవరకు ఏకతారీతి సాధించవలె.

11. క్రమేపి రాష్ట్రాలు చివరి దశలో విధించే ఏకస్థానపు అమ్మకపుపన్నువిధానం వైపు తమ విధానాలను మార్పుచేయవలె.

ఈ కమిటీ సిఫారసులలో కొన్నింటిని భారత ప్రభుత్వం ఆమోదించి అమలు చేసింది, మరి కొన్ని ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

19.6.2 1994-95 బడ్జెట్‌లో ప్రతిపాదించిన పరోక్ష పన్నుల సంస్కరణలు

రాజా. జె. చెల్లయ్య అధ్యక్షతన నియమించిన పన్నుల సంస్కరణ సంఘం సిఫారసుల ఆధారంగా, 1994-95 కేంద్ర వార్షిక బడ్జెట్‌లో పరోక్ష పన్నుల పెక్కు సంస్కరణలు, మార్పులు ప్రవేశపెట్టడం జరిగింది. వీటిలో కొన్ని ఇదివరకే కొంత మేరకు అమలు చేయబడినాయి.

19.6.2.1 దిగుమతి సుంకాలు

దిగుమతి సుంకాల విధానంలో సంస్కరణలు చేపట్టుటలో ముఖ్యోద్దేశ్యాలు దిగుమతి మాధ్యమాల (Imported Intermediates), మూలధన వస్తువుల దిగుమతి వ్యయాలను వీలైనంతవరకు తగ్గించి ఆర్థిక వ్యవస్థపై ఉండే భారాన్ని తగ్గించడము. అంతేకాకుండా పోటీ తత్వాన్ని పెంచేందుకు, ఎగుమతుల విషయంలో ప్రోత్సాహకరమైన పోటీ విధానాన్ని పెంచడానికి భారతీయ పరిశ్రమలకు కల్పించిన అసమాన రక్షణ విధానాన్ని (Unduly high levels of protection) క్రమేపి తగ్గించవలెనని కూడా నిర్ణయించినారు. దీనివలన స్వదేశీ వినియోగదారులకు నాణ్యతగల వస్తువులు చౌకగా లభ్యమయ్యేటట్లు చేసి, వారి ప్రయోజనాలను అధికం చేయవచ్చని భావించారు.

గరిష్ఠ స్థాయిలో ఉన్న కస్టమ్స్ సుంకాలను క్రమేణా 150 శాతం మించి ఉన్న రేటునుంచి 50 శాతం కి తగ్గించడం జరిగింది. వినియోగ వస్తువుల దిగుమతులపై నియంత్రణా విధానం యదా విధంగా కొనసాగుతుంది. కస్టమ్స్ సుంకాల రేట్లను ఎండుద్రాక్ష, మత్స్యపానీయాలు, బాల్ రోలర్ బేరింగ్స్, బాదంపప్పు, ప్రయాణీకుల లగేజి విషయాలను మినహాయించి ప్రకటించిన తగ్గింపు రేట్లను అమలు చేయడం జరిగింది. పెట్టుబడిని పెంచాలనే లక్ష్యంతో కీలక ముడి పదార్థాలు, మూలధన వస్తువులపై సుంకాలను రేట్లను బాగా తగ్గించారు.

BRAOU

19.6.2.2 మూలధన వస్తువులు

వస్తు తయారీ రంగంలో పెట్టుబడ, పోటీ విధానాన్ని పెంచాలనే లక్ష్యంతో టారిఫ్ రేట్లలో చాలా ఎక్కువగా తగ్గింపులు ప్రకటించారు. టారిఫ్ విధానాన్ని పునః పరిశీలన జరపడం జరిగింది. యంత్రాలు, లోహరంగాలకు సంబంధించి అనేక సంస్కరణలు అమలు చేయబడినాయి. పథకాల దిగుమతులపై, సాధారణ మూలధన సామగ్రిపై, ప్రాథమిక కస్టమ్స్ సుంకాల రేట్లను 35 శాతం నుండి 25 శాతంకి తగ్గించారు.

యంత్ర పరికరాల విషయంలో కస్టమ్స్ సుంకాల రేట్ల విధానాన్ని పునః పరిశీలన జరిపి సరళీకృతం చేయడం జరిగింది. అంతకుముందు అమలులో ఉన్న వివిధ రకాలైన మార్పు చెందే సుంకాల రేట్లను (40 శాతం, 60 శాతం, 80 శాతం వరకు ఉండేవి) రెండు రేట్లకు (35 శాతం లేదా 45 శాతంకు కుదించారు. పన్ను సంస్కరణల కమిటీ సిఫార్సుల ననుసరించి పరిహారకపన్ను (Countervailing Duty) నుండి అంతకుముందు మినహాయింపు ఇచ్చి ఉన్న 42 వస్తువులపై తిరిగి పరిహార పన్నును విధించడం జరిగింది. దీనివలన రక్షణేతర సుంకాలలో సమానత్వం సాధించి (Equate Non-Protective Duties), మోడోవ్యాట్ విధానాన్ని మరింత హేతుబద్ధంగా అమలు చేయ వీలవుతుందని ప్రకటించారు. ఈ విధానాన్ని 1994-95 బడ్జెట్‌లో కూడా కొనసాగించి మూలధన వస్తువులపై 10 శాతం పరిహారపు పన్ను, విధించడం జరిగింది. వైద్య సాధన సంపత్తి దిగుమతుల విషయంలో అంతకు ముందు అమలులో ఉన్న బహుళ మినహాయింపుల విధానానికి స్వస్తి చెప్పడం జరిగింది. ప్రత్యేకించిన వైద్య సాధన సంపత్తిపై (Specified Medical equipment) దిగుమతి సుంకాలను ఎటువంటి పరిహారపు సుంకం లేకుండా 40 శాతం నుంచి 15 శాతం తగ్గించడం జరిగింది.

19.6.2.3 ముడి పదార్థాలు, మాధ్యమిక వస్తువులు

స్టీలుపై ఉన్న కస్టమ్స్ (75 శాతం, 85 శాతం వరకు ఉన్న 50 శాతం తగ్గించారు. ప్రాథమిక రూపంలో ఉండే రాగి, జింక్, సీసం వంటి నాన్ ఫెర్రస్ లోహాలపై ఉన్న దిగుమతి సుంకాలను 50 శాతానికి ఏకీకృతం (Unified) చేయడం జరిగింది. అంతర్జాతీయంగా స్వదేశీ లోహాల పరిశ్రమే పోటీగా నిలబెట్టడానికి ముడి లోహాలు, గాఢ అమ్లాలు, మెల్టింగ్ స్క్రాప్ (Melting Scrap), ఇనుపముడి ఖనిజాలపై ఏకరీతిగా 10 శాతానికి దిగుమతి సుంకాలను నిర్ణయించారు.

19.6.2.4 ఇతర రంగాలు

ఎలక్ట్రానిక్స్, తంతితపాల సౌకర్యాల విషయాలకు సంబంధించి టారిఫ్ విధానాన్ని హేతుబద్ధం చేయడం జరిగింది. కంప్యూటర్ భాగాలపై కస్టమ్స్ సుంకాన్ని 80 శాతం నుండి 50 శాతానికి, సాఫ్ట్‌వేర్ వస్తువులపై సుంకాలను 85 శాతం నుండి 20 శాతంకు తగ్గించారు. ఫార్మాస్యూటికల్ రంగానికి సంబంధించిన అనేక ముడిపదార్థాలపై అంతకుముందు ఉన్న 85 శాతం నుంచి 50 శాతం ఉన్న దిగుమతి సుంకాలను 50 శాతంనుండి 25 శాతంకు తగ్గించారు. స్వదేశీ గడియార పరిశ్రమను అంతర్జాతీయ పోటీగా నిలబెట్టడానికి వీలుగా ఈ పరిశ్రమకు సంబంధించిన కొన్ని విడి భాగాలపై దిగుమతి సుంకాన్ని 50 శాతం నుండి 25 శాతంనకు తగ్గించారు.

19.6.2.4.1 ఎక్సైజ్ సుంకాలు

ప్రస్తుతం అమలులో ఉన్న ఎక్సైజ్ సుంకాలకు సంబంధించి మోడ్‌వ్యాట్ పద్ధతిని సరళీకృతం చేసి హేతుబద్ధం చేసే లక్ష్యంతో 1994 ఫైనాన్స్ చట్టం ద్వారా దేశీయ వస్తువుల పన్ను విధానంలో పెద్ద తరహాలో సంస్కరణలు చేపట్టాలని ప్రభుత్వం నిశ్చయించింది. అమలులో ఉన్న ఎక్సైజ్ సుంకాల మోడ్‌వ్యాట్ విధానం అమలుకు సంబంధించి వ్యవహార లావాదేవీల వ్యయాన్ని (Transaction Costs) తగ్గించాలని భావించడం జరిగింది. దాని కనుగుణంగా అడ్ వొలరం (Ad-Valorem) రేట్ల సంఖ్యలో సగానికి పైగా తీవ్రమైన రీతిలో తగ్గింపు (Drastic Cut) ప్రకటించారు. అంతేకాకుండా ఎక్సైజ్ సుంకాల రేట్లను తగ్గించవలెనని భావించడం జరిగింది. రేట్లను తగ్గించే విధానం అప్పటికే అధిక మోతాదులో ఉన్న వస్తువుల విషయంలో యథాతథంగా కొనసాగించడం జరుగుతుంది.

ప్రస్తుతం ఉన్న మోడ్‌వ్యాట్ సూత్రాలను మూలధన వస్తువులు, పెట్రోలియం ఉత్పత్తులు, కృత్రిమ దారాలతో తయారయ్యే స్పన్ (Spun) దారపు ఉత్పత్తులకు వర్తింపజేయడం జరిగింది. ఈ విధానాన్ని అనుసరించడం వలన వస్త్రపరిశ్రమ విషయంలో అమలుచేసే పన్నుల విధానంలోని దుష్ఫలితాలను తగ్గించేందుకు దోహదపడుతుంది. పెట్రోలియం ఉత్పత్తులపై ఉన్న ఎక్సైజ్ సుంకాల విధానాన్ని హేతుబద్ధం చేయదలచి న్ని . . ్రోలియం ఉత్పత్తులపై అమలులో ఉన్న నిర్దిష్ట సూత్రాల సుంకాల రేట్లను (Specific Duty Rates) 10x శాతం అడ్‌వొలరం రేటులో విధించి పూర్వపు విధానాన్ని మార్పు చేయడం జరిగింది. అయితే మోటార్ స్పిరిట్ విషయంలో ఎక్సైజ్ సుంకం రేటు 20 శాతంగా నిర్ణయించారు. వివిధ రకాల కృత్రిమ దారాల, స్పన్ దారపు ఉత్పత్తుల విషయంలో ఏకరీతిలో 20 శాతం పన్ను విధించడం జరిగింది. నూలుదారాలపై 5 శాతం ఎక్సైజ్ సుంకాన్ని నిర్ణయించారు. ఫిలమెంట్ దారాలు, (Filament Yarn), పాలిస్టర్ ఫిలమెంట్ దారాల విషయంలో 60 శాతం, నైలాన్ ఫిలమెంట్ దారం విషయంలో 30 శాతం, విస్‌కోస్ ఫిలమెంట్ (Viscose Filament Yarn) దారం విషయంలో 15 శాతం రేట్లతో అడ్‌వొలరం సుంకాలను విధించారు.

మిల్లు, చేనేత వస్త్రాల విషయంలో అమ్మకం పన్నుకు బదులుగా అమలు చేస్తున్న, అదనపు ఎక్సైజ్ సుంకాల విషయంలో అడ్ వొలరం, నిర్దిష్ట రేట్లను 5 శాతం, 10 శాతం, 20 శాతం. అడ్ వొలరం రేట్లుగా మార్పుచేశారు. అన్ని లోహాలపై ఏకరీతిలో 15 శాతం ఎక్సైజ్ సుంకం విధించారు. కొన్ని ప్రత్యేకించిన ఇనుప సంబంధ ఉత్పత్తుల విషయంలో, దుక్క ఇనుము (Pig Iron) విషయంలో ఎక్సైజ్ సుంకాలను అతితక్కువ రేటులో 10 శాతం విధించడం జరిగింది.

ఎక్సైజ్ సుంకాల విషయంలో సంస్కరణల విధానం పైన పేర్కొన్న ముఖ్య వస్తువుల విషయంలో మాత్రమే కాకుండా ఆరోగ్యమందులు, రసాయనాలు, హోమియోపతి, ఆయుర్వేద మందులు, రసాయనాలర ఆధారిత ఉత్పత్తులు, కాగితం, సిగరేట్లు, సబ్బులు, చెప్పులు, పాన్ మసాల, ఉన్ని, జనపనార ఉత్పత్తులు మొదలైన వస్తువుల విషయంలో కూడా అమలు చేయడం జరిగింది విద్యుత్ (Electcity) ఆధారం లేకుండా తయారయ్యే సబ్బులను ఎక్సైజ్ సుంకాల విధింపు నుండి మినహాయించారు. జనపనార, జనపనార వస్త్రాలు, గోనెసంచులు మొదలైన జనపనార సంబంధ ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని 5 శాతం తగ్గించారు. కాంపౌండ్ రబ్బర్‌ను ఎక్సైజ్ సుంకాల విధింపు నుండి రేట్లను చాలా వరకు తగ్గించడం ద్వారా, అనేక మినహాయింపులు, రాయితీలు ప్రకటించి, ప్రస్తుతం అమలులో ఉన్న మోడ్‌వ్యాట్ విధానాన్ని సరళీకృతం చేసి, హేతుబద్ధం చేయుటకు అనేక ప్రయత్నాలను 1994-95 వార్షిక కేంద్ర బడ్జెట్ చేపట్టింది.

B.R.A.O.U

19.6.2.4.2 సేవలపై పన్ను

1994 -95 బడ్జెట్ ద్వారా పన్ను సంస్కరణల కమిటీ సిఫార్సుల మేరకు నూతనంగా సేవలపై పన్నును ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ ద్వారా కొన్ని ఎంపిక చేసిన సేవలను పన్ను విధింపు పరిధిలోనికి తేవడం జరిగింది. తంతితపాలా సేవలను, జీవిత భీమేతర సేవలను, స్టాకు బ్రోకర్ల ఆదాయాన్ని ఈ పన్ను విధింపు పరిధిలోనికి తేవడం జరిగింది. "సేవలపై పన్ను" అనే శీర్షికలో ఇదువరకే దీనిని గూర్చి వివరంగా చర్చించాం.

19.7 సారాంశం

గత భాగంలో వివరించినట్లుగానే ఏ ఆర్థిక వ్యవస్థ అయినప్పటికీ, ప్రత్యక్ష పరోక్ష పన్నులు పరస్పర పూరకాలుగా ఉండవలెను. భారత దేశ పన్నుల వ్యవస్థలో పరోక్ష పన్నుల రాబడిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అతి ఎక్కువగా ఆధారపడుట వలన ఈ రెండు రకాల పన్నుల మధ్య సమతూకం కొరవడింది. అంతేకాకుండా పరోక్ష పన్నులను మితిమీరి విధించుటవలన ధరల పెరుగుదల, తత్ఫలితమైన అనేక ఆర్థిక దుష్ఫలితాలు ఏర్పడినాయి. కాబట్టి ప్రభుత్వాలు తమ తమ పరిధిలో వీలైనంత ఎక్కువ రాబడిని ప్రత్యక్ష పన్నుల ద్వారా రాబట్టినప్పుడే సమసమాజ స్థాపన జరిగే అవకాశం ఉంటుంది. ఈ భాగంలో పరోక్ష పన్నుల వ్యవస్థ, ముఖ్య లక్షణాలు, రాబడి పెరుగుదల ధోరణులు, పరోక్ష పన్నుల వ్యవస్థ మరింత హేతుబద్ధంగా, సమర్థవంతంగా రూపొందించుటకు కమిటీలు చేసిన సూచనలు, సిఫారసులను క్లుప్తంగా చర్చించాం.

19.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వానిపై 40 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. పరోక్ష పన్నుల ముఖ్య లక్షణాలను, భారత పన్నుల వ్యవస్థలో వాటి ప్రాముఖ్యతను వివరించుము.

2. కేంద్రప్రభుత్వ ముఖ్య పరోక్ష పన్నుల విధింపు, వాటి రాబడుల ధోరణిని, బాయొన్సీలను పరిశీలించుము.

19.9 పదకోశం

Reforms	:	సంస్కరణలు
Elasticity	:	వ్యాకోచత్వం
Buoyancy	:	బాయొన్సీ
Services Tax	:	సేవలపై పన్ను
Customs Duties	:	ఎగుమతి, దిగుమతి సుంకాలు
Tax Structure	:	పన్నుల వ్యవస్థ, కూర్పు

BRAOU

Vat Value Added Tax	:	అదనపు విలువ (సృష్టించబడిన విలువ) పై పన్ను, వ్యాట్
Transactions	:	లావాదేవీలు, వ్యవహారాలు
Narcoties	:	మత్తు పదార్థాలు
Opium	:	నల్లమందు
Ad Volorem Duty	:	విలువ ఆధారిత పన్ను
Specific Duty	:	నిర్దిష్ట, పరిమాణం ఆధారంగా విధించేపన్ను
Modvat	:	సవరించిన వ్యాట్
Infact Industry	:	శైశవ పరిశ్రమ
Favourable Trade	:	అనుకూల వ్యాపారం
Review	:	సమీక్ష
Recommendation	:	సిఫారసు

19.10 సంప్రదింపు గ్రంథాలు

1. RN Bhargava : **The Theory & working of Union Finance in India**
2. Chandrasekhar : **The Theory of Public Finance**
3. J.K. Mehta : **Public Finance**
4. Govt. of India, : **Economic Surveys**

రచయిత: డా. రొక్కం సుదర్శనరావు

SIMs by Dr. B.S. Rao

BRAOU

- - - -

భాగం-20 : భారత ప్రభుత్వ వ్యయం

విషయక్రమం

20.0 లక్ష్యాలు

20.1 పరిచయం

20.2 ప్రభుత్వ వ్యయ వర్గీకరణ

20.3 భారత ప్రభుత్వ వ్యయ వర్గీకరణ

20.3.1 రెవెన్యూ, మూలధన ఖాతాల వ్యయాలు

20.3.2 నూతన వ్యయవర్గీకరణ - ప్రణాళికా, ప్రణాళికేతర వ్యయాలు

20.3.3 అభివృద్ధి, అభివృద్ధేతర వ్యయాలు

20.4 భారత ప్రభుత్వ వ్యయ పెరుగుదలకు కారణాలు

20.4.1 ప్రభుత్వ కార్యకలాపాల పెరుగుదల

20.4.2 రెవెన్యూ వ్యయం పెరుగుదల

20.4.3 అభివృద్ధి వ్యయం పెరుగుదల

20.4.4 అభివృద్ధేతర వ్యయం పెరుగుదల

20.5 సారాంశం

20.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

20.7 పదకోశం

20.8 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

12.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- ప్రభుత్వ వ్యయ భావ వివరణ, దాని వర్గీకరణ తెలుసుకొంటారు.
- భారతదేశంలో ప్రభుత్వ వ్యయం పెరుగుదలకు గల వివిధ కారణాలు చర్చించుతారు.
- ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాలపై ప్రభుత్వ వ్యయ ప్రభావం ఎలా ఉన్నదో చర్చించుతారు.

20.1 పరిచయం

ప్రభుత్వ వ్యయాన్ని 19వ శతాబ్దంలో ఫ్రెంచ్, అమెరికా ఆర్థిక శాస్త్రవేత్తలు చర్చించారు. వీటి కొన్నింటి ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యయాలనునిర్ణయించారు. ప్రభుత్వ వ్యయమంటే, కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వం అధికారులనుండి పొందే వ్యయాన్ని, ప్రభుత్వ వ్యయరాబడులు ఒకే ప్రధానాంశానికి సంబంధించిన రెండు భాగాలు. ఒకటి, మరొక దానిపై ఆధారపడి, పూరకాలుగా ఉంటాయి. పన్నుల ద్వారా ప్రభుత్వానికి ప్రధానంగా ఆదాయం సమకూరుతుంది. పన్నులను చర్చించిన విధంగా, వ్యయాన్ని కూడా ఆర్థికవేత్తలు పరిశీలించారు. వ్యయ పరిధిని రెండు ముఖ్యాంశాలలో చర్చించవచ్చు.

(a) ప్రాథమిక వ్యాయం: ఇది శాంతి భద్రతలు, సాధారణ పరిపాలన, సాంఘిక న్యాయానికి సంబంధించినది.

(a) అభివృద్ధికలాపాల ప్రోత్సాహం: ఇది ఆర్థిక, పారిశ్రామిక, వ్యావసాయక రంగాల అభివృద్ధికి సంబంధించినది.

ఆడమ్‌స్మిత్ తన "దేశాల సంపద" గ్రంథంలో, రాజు మూడు విధులను మాత్రమే నిర్వచించవలెనని తెలిపాడు. (1.) ఇతర స్వతంత్ర సమజాల బలాత్కారం నుంచి సమాజాన్ని కాపాడుట (2.) ప్రతి వ్యక్తికి రక్షణ, సరియైన పరిపాలన, న్యాయాన్ని ఏర్పరుచుట (3.) కొన్ని ప్రజా సంస్థలను, ఉపయోగాలను కల్పించుట. జర్మనీ ఆర్థికవేత్తలు 20వ శతాబ్దంలో, ప్రపంచ యుద్ధాల తరువాయి ప్రభుత్వ వ్యయపరిధిని (Scope) విస్తృతం చేయడానికి ప్రయత్నించారు. 20 వ శతాబ్దంలో, ఆర్. ఏ. మస్‌గ్రేవ్ ప్రభుత్వం నిర్వచించవలసిన అనేక కార్యక్రమాలను మూడు భాగాలలో విభజించాడు. (1) కార్యకలాపాల భద్రత, (2) కార్యకలాపాలను తిరిగి ఏర్పాటు చేయుట (3) దృఢమైన కార్యక్రమాలను నిర్వచించుట.

20.2 ప్రభుత్వ వ్యయ వర్గీకరణ

BRAOU

వివిధ ఆర్థికవేత్తలు, కాలానుగతంగా, ప్రభుత్వ వ్యయాన్ని వేరువేరుగా వర్గీకరించారు. వ్యయ వర్గీకరణ శాస్త్రీయంగా, ఉపయోగకారిగా ఉండవలెనన్న రెండు ముఖ్య నియమాలను పాటించాలి. (1) వర్గాలు వేరువేరుగా ఉండవలె. అట్లా ఉన్నప్పుడే ఏ వ్యయాన్నైనా నిస్సందేహంగా ఒకే వర్గంతో చేర్చటానికి వీలవుతుంది. (2) వర్గీకరణకు ఆధారంగా తీసుకొన్న అంశం, వర్గీకరించేదాని ముఖ్య లక్షణాలలో ఒకటిగా ఉండవలె. ఈ లక్షణాలను దృష్టిలో ఉంచుకొని, కొన్ని రకాల వర్గీకరణలను తెలుసుకొందాము.

1. విధులననుసరించి వర్గీకరణ (Functional) : ప్రభుత్వ అధికారులు నిర్వచించే విధుల ఆధారంగా చేపట్టేదానిని నిధుల ఆధారిత వర్గీకరణ అంటారు.

2. శాఖీయ (Departmental) వర్గీకరణ : వివిధ పరిపాలనా శాఖలు చేసే వ్యయం ఆధారంగాకల దానిని, శాఖీయ వర్గీకరణగా తెలువవచ్చు.

3. ఆర్థిక (Economic) వర్గీకరణ : ప్రభుత్వ వ్యయానికి ఆర్థిక వ్యవస్థపై గల ప్రభావాన్ని ఆధారంగా చేసుకొని వర్గీకరించడాన్ని ఆర్థిక వర్గీకరణ అంటారు.

స్థూలంగా మూడు కోణాలనుంచి వ్యయ విభజనను తెలుసుకొన్నాం. ఇప్పుడు వివిధ ఆర్థిక వేత్తలు తెలిపిన వర్గీకరణలను చర్చించుదాం.

(a) కాన్-ఫ్లైన్ వర్గీకరణ: జర్మన్ ఆర్థికవేత్త కాన్, అమెరికన్ ఆర్థికవేత్త ఫ్లైన్‌లు ప్రభుత్వ వ్యయం వలన కలిగే ప్రయోజనాల దృష్ట్యా, వ్యయాన్ని తరగతులలో విభజించారు. (1) సమాజానికంతటికీ సాధారణ ప్రయోజనాన్నిచ్చే వ్యయాలు (ఉదాహరణ: దేశ రక్షణ వ్యయం.) (2) కొందరు ప్రజలకు ప్రయోజనం కలిగించినప్పటికీ, సామాన్య ప్రయోజనం కలుగచేసేదిగా భావించవీలైన వ్యయం - (ఉదాహరణ: పేదల సహాయం) (3) కొందరికి ప్రత్యేక ప్రయోజనం కలిపిస్తూ, మిగిలిన వారికి సాధారణ ప్రయోజనం కలిగించే వ్యయం (ఉదాహరణ: నీటిపారుదల సౌకర్యం) (4) కొందరికి మాత్రమే ప్రయోజనం చేకూర్చే వ్యయం (ఉదాహరణ: సబ్సిడీలు)

(b) ఆడమ్‌స్మిత్ వర్గీకరణ: ఇతను ప్రభుత్వ వ్యయాలను మూడుభాగాలలో విభజించాడు. రక్షణ, వాణిజ్య, అభివృద్ధి పరమైన వ్యయాలు.

(c) నికొల్సన్ వర్గీకరణ: ఇతను 4 భాగాలలో ప్రభుత్వ వ్యయాన్ని విభజించాడు. (1) ప్రత్యక్షంగా ప్రభుత్వానికి ఎట్లాంటి ప్రయోజనం సమకూరని వ్యయం. 92) పరోక్షంగా ఆదాయం సమకూరే వ్యయం. (3) పాక్షికంగా ఆదాయం సమకూరే వ్యయం. (4) ప్రభుత్వం చేసిన వ్యయాన్ని ప్రతిఫలంగా పూర్తిగా రాబట్టుకొనే వ్యయాలు (ఉదా. రైల్వేలు).

(d) షిరాస్ వర్గీకరణ: ఇతను ప్రభుత్వ వ్యయాలను, ప్రాథమిక, గౌణ వ్యయాలుగా రెండు భాగాలలో వర్గీకరించాడు. ప్రభుత్వం విధిగా (తప్పనిసరిగా) చేసే వ్యయాన్ని (ఉదాహరణ: దేశ రక్షణ వ్యయం) ప్రాథమిక వ్యయంగా పేర్కొన్నాడు. విద్యవంటి వాటిపై వ్యయాలను గౌణ వ్యయాలుగా తెలిపాడు.

(e) రోచర్ వర్గీకరణ: ఇతని ప్రకారం ప్రభుత్వ వ్యయాలు మూడు రకాలు - అవసరమైన, ఉపయోగకరమైన, అనవసర లేదా అలంకారప్రాయమైన వ్యయాలు.

(f) ఏ.సి. పిగు వర్గీకరణ: ఇతను వ్యయాలను బదలాయింపు, బదిలీకాని లేదా వాస్తవిక వ్యయాలుగా రెండు తరగతులలో విభజించాడు.

(g) డాల్టన్ వర్గీకరణ: గ్రాంట్లు, కొనుగోలు ధరలని ప్రభుత్వ వ్యయాలను రెండు భావాలలో విభజించాడు. ఉద్యోగికిచ్చే జీతం కొనుగోలు ధరలలో ఒక భాగం.

(h) జె. ఎస్. మిల్ వర్గీకరణ: ఇతను కూడా వ్యయాలను రెండు తరగతులలో విభజించాడు. వీటిని అవసరమైన (తప్పనిసరి), వైకల్పిక (స్వచ్ఛంద) వ్యయాలుగా పేర్కొన్నాడు.

(i) జె. కె. మహతా వర్గీకరణ: ఇతను తెలిపిన రెండు రకాల వ్యయాలు స్థిర, చర ప్రభుత్వ వ్యయాలు.

BRAOU

ఇంత వరకు వివిధ రకాల, పెక్కు ఆర్థిక వేత్తల వ్యయ విభజనను తెలుసుకొన్నాం. ప్రభుత్వ వ్యయ స్వభావాన్ని, వివిధ ప్రభుత్వ పథకాలను పూర్తిగా అర్థం చేసుకొనడానికి, వివిధ కాలాలో వేరువేరు అంశాలకిచ్చిన ప్రాధాన్యతలను, వ్యయాన్ని అదుపులో ఉంచటానికి వ్యయ వర్గీకరణలు తోడ్పడుతాయి. భారతదేశంలో ప్రభుత్వాలు చేసే వ్యయాన్ని సంప్రదాయ, అవసరాన్ని బట్టి కింద తెలిపిన విధంగా విభజించబడుతున్నది. సోదాహరణంగా, అంకెలతో సహా వ్యయ వర్గీకరణను, వివిధ రకాల వ్యయాల పరిమాణాలను ప్రస్తుతం పరిశీలించుదాం.

20.3 భారత ప్రభుత్వ వ్యయ వర్గీకరణ, పరిశీలన

భారతదేశంలో ప్రభుత్వ వ్యయాలను గణాంక దృష్ట్యా (Accountant Point of View) ప్రణాళిక, అభివృద్ధి పరంగా మూడు దృక్కోణాల నుండి పరిశీలిస్తాం. బడ్జెట్‌లో మొదటి రెండు రకాల వర్గీకరణలు ఇవ్వబడగా, రిజర్వు బ్యాంకు వాటిని అభివృద్ధి విత్త పరంగా విభజిస్తుంది. ఈ ముడు రకాల వర్గీకరణలు ప్రత్యేక ఉద్దేశాలకు తోడ్పడుతాయి. మొదట సంప్రదాయపరమైన గణాంక వర్గీకరణను పరిశీలిద్దాం.

20.3.1 రెవెన్యూ, మూలధన ఖాతా వ్యయాలు

బడ్జెట్‌లో తెలిపే రెండు ప్రధాన పద్దులలో వ్యయాలు నమోదు చేయబడతాయి. ప్రజలు ప్రస్తుతం అనుభవిస్తున్న ప్రభుత్వ సేవలను పునరావృతం చేయటానికి కావలసిన అన్ని రకాల ఖర్చులను రెవెన్యూ వ్యయమంటారు. అదనంగా సౌకర్యాలు కలిగించటానికి, అంటే నూతన ఆస్తులను, పథకాలను సృష్టించి ప్రయోజనాలను కలిగించటానికి (ఇంకా అప్పుల నివ్వడానికి) చేసే వ్యయాన్ని పెట్టుబడి లేదా మూలధన ఖాతా వ్యయమనవచ్చు. గత 15 సంవత్సరంలో ఎంపిక చేసిన సంవత్సరాలలో ఈ రెండు రకాల వ్యయాల పరిమాణాలను, వాటాలను 20 శాతం పట్టిక తెలుపుతుంది.

BRAOU

పట్టిక 20.1 కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ మూలధన వ్యయాలు (రూ. కోట్లు)

విత్త సంవత్సరం	రెవిన్యూ వ్యయం (1)	మూలధన వ్యయం (2)	సమిష్టి వ్యయం (3)
1950-51	350 (66)	180 (34)	530 (100)
1980-81	14540 (60)	9630 (40)	24170 (100)
1990-91	76210 (60)	31780 (29)	107990 (100)
1995-96 అంచనాలు	1,36,330 (79)	35,820 (21)	1,72,150 (100)

మూలం : రిజర్వ్ బ్యాంకు కరెన్సీ, ఫైనాన్సు

గమనిక : బ్రాకెట్లలోని అంకెలు శాతాలు

వ్యయాలు కాలప్రవాహంలో పెరిగినప్పటికీ, వాటి మార్పు విశేషంగా మార్పుచెందింది. గత 15 సంవత్సరాలలో మొత్తం వ్యయం రూ. 530 కోట్లనుంచి రూ 172150 కోట్లకు అంటే 300

రెట్లకు పైగా నామమాత్రంగా, దాదాపు 30 రెట్లు వాస్తవంగా (ధరల సర్దుబాటు పిదప) పెరిగింది. రెవెన్యూ వ్యయం, మూలధన వ్యయం కన్న సుదీర్ఘంగా పెరుగడము సహజము. అయితే హద్దు మరి రెవెన్యూ వ్యయం చేపట్టబడుతున్నది. దాని వాటా 1950 లో 66 శాతం కాగా, ప్రస్తుతం 79 శాతం. అంటే ప్రభుత్వం ప్రస్తుతం చేసే ప్రతి 5 వ్యయాలలో, రూ. 4 రెవెన్యూ వ్యయంగా కలదు, మూలధన వ్యయం సాపేక్ష వాటా 20 శాతం మాత్రమే.

20.3.2 నూతన వ్యయ వర్గీకరణ - ప్రణాళికా, ప్రణాళికేతర వ్యయాలు

నూతన వర్గీకరణ ననుసరించి, ప్రభుత్వ వ్యయం రెండు రకాలు – ప్రణాళికా (Plan) వ్యయం, ప్రణాళికేతర (Non-Plan) వ్యయము. ఈ రెండు రకాల వ్యయాలు రెవెన్యూ మూలధన పద్దుల పరంగా ఉండవచ్చు.

20.3.3 అభివృద్ధి, అభివృద్ధి పరంగాని వ్యయాలు

సాధారణంగా ప్రణాళికా వ్యయాన్ని, అభివృద్ధి వ్యయాన్ని ఒకే అర్థంలో కొందరు తప్పుగా అర్థం చేసుకొంటారు. వాటి మధ్య భేదం కలదు. అట్లాగే ప్రణాళికేతర, అభివృద్ధికాని వ్యయాలు వేరువేరు. పాత ఆస్తులనుంచి సేవల నివ్వటానికి వాటిపై చేసే సాధారణ వ్యయాలను, కొత్త ఆస్తులను సృష్టించటానికి చేసే రెండు రకాల వ్యయాలను అభివృద్ధి వ్యయమనవచ్చు. సాధారణంగా రక్షణ దళాలపై, రక్షణ భటులపై సాధారణ పరిపాలనపై చేసే వ్యయాలు అభివృద్ధేతర కర్చులు. సబ్సిడీలలో కొన్ని అభివృద్ధి పరమైనవికాగా, మరికొన్ని అభివృద్ధి పరంకానివి. ఉదాహరణకు, నియంత్రించిన (controlled) బట్టపై, ఆహార ధాన్యాలపై ఇచ్చే సబ్సిడీలు అభివృద్ధి పరమైనవికావు. అయితే ఎరువుల సబ్సిడీలు అభివృద్ధి వ్యయమంటారు. రైళ్ళు, రవాణా, సమాచారాలు, సాంఘిక, ఆర్థిక సేవలు, వ్యవసాయ పారిశ్రామిక సేవలు మొదలగునవి అభివృద్ధి వ్యయాలు. వడ్డీ చెల్లింపులు, రక్షణ వ్యయం, కోశ, పరిపాలనా సేవల వ్యయం, పింఛనులు, మొదలగునవి అభివృద్ధేతర ప్రభుత్వ వ్యయాలు.

బడ్జెట్‌లో తెలిపే ప్రణాళికా వ్యయం, కేంద్ర ప్రభుత్వం తన మంత్రిత్వ శాఖలకు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలకు ఇచ్చే మద్దతు (Budgetary support) ను తెలుపుతుంది. నూతనంగా మరొక ఆస్తి, పథకం, ప్రయోజనాన్ని సృష్టించడానికి ఇవ్వబడిన సంవత్సరంలో జరిగే వ్యయం ప్రణాళికా వ్యయం. అయితే గతంలో సృష్టించబడిన ఆస్తిని ప్రయోజనాన్ని కొనసాగించటానికి మరమ్మతు, ప్రతిస్థాపన వ్యయాలు అవసరం. వీటిపై చేసే ఖర్చు ప్రణాళికేతర వ్యయంగా తెలుపుతారు. ఏటేటా నూతన ఆస్తుల పరిమాణం పెరుగుటవల్ల, వాటిని నిలుపుకొనటానికి ప్రణాళికేతర వ్యయం పెరుగుదల అనివార్యం. అయితే సాపేక్షంగా ప్రణాళికేతర వ్యయం త్వరితంగా పెరుగితే, ఆమేరకు నూతన ఆస్తులు, ప్రయోజనాలు సృష్టించబడవు. కాబట్టి ప్రణాళికా వ్యయ వాటా పరిమాణానికి చాలా ప్రాముఖ్యమిచ్చి, అన్ని రకాల ప్రణాళికేతర వ్యయాన్ని నిర్దాక్షిణ్యంగా విమర్శించడం శోచనీయం. పట్టిక 20.2 లో ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల, సంప్రదాయ ఉప పద్దుల ఆధారంగా, వివరాలు ఇవ్వబడినాయి.

BRAOU

పట్టిక 20.2 కేంద్రప్రభుత్వ ప్రణాళిక ప్రణాళికేతర వ్యయాలు (రూ. కోట్లు)

వివరాలు	1989-90 (వాస్తవికాలు)	1995-96 (అంచనాలు)
1. ప్రణాళికేతర వ్యయం దీనిలో	64500 (69)	123650 (720)
a) రెవిన్యూ ఖాతాలో	52130	10700)
b) మూలధన ఖాతాలో	12370	16650
2. ప్రణాళికా వ్యయం దీనిలో	28400 (31)	48500 (28)
a) రెవిన్యూ ఖాతాలో	1270)	29330)
b) మూలధన ఖాతాలో	16330	19170
మొత్తం (1+2)	92900 (100)	172150 (100)

పట్టిక తెలిపే విషయమేమంటే గత 5 సంవత్సరాలలో ప్రణాళికా వ్యయం వాటా 31 శాతం నుండి 2.5 శాతం కి అంటే 3 శాతం పాయింట్లు తగ్గింది. కాబట్టి ఆ మేరకు ప్రణాళికేతర వ్యయం పెరిగింది. (69 శాతం నుండి 72 శాతంకు) పట్టికలో దాగి ఉన్న మరొక అంశాన్ని గమనించుదాం. 1989-90 లో ప్రణాళికా వ్యయంలో అధిక భాగం (57 శాతం) పెట్టుబడి ఖాతాలో జరుగగా, 1995-96 లో 60 శాతం మేరకు ప్రణాళిక వ్యయం రెవెన్యూ ఖాతాలో జరిగింది. ప్రణాళికేతర వ్యయానికి సంబంధించినంతవరకు, ప్రధాన భాగం (80 శాతం పైగా) రెవెన్యూ వ్యయాలు అంటే పెట్టుబడి పద్దులో, ప్రణాళికేతర వ్యయం అల్పంగా (సుమారు 15 శాతం) కలదు.

1993-94 సంవత్సరాల బడ్జెట్ అంచనాల ప్రకారం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొత్తం అన్ని రకాల వ్యయాలు రూ. 218206 కోట్లు. దీనిలో 52 శాతం అభివృద్ధి వ్యయంకాగా, 48 శాతం అభివృద్దేతర వ్యయం. రాష్ట్రాలను ఉపేక్షించి కేవలం కేంద్రప్రభుత్వ వ్యయాన్ని పరిశీలిద్దాం. కేంద్రం యొక్క మొత్తం వ్యయం 1993-94 సంవత్సరంలో రూ 102672 + 2 9230 కోట్లు = రూ. 131902 కోట్లు. రెవెన్యూ ఖాతాలో దాదాపు మూడింటిలో రెండు భాగాలు అభివృద్దేతర వ్యయం వాటా 24 శాతం, అంటే దాదాపు 75 శాతం అభివృద్ధి వ్యయం వాటా. సమగ్ర దృష్టితో పరిశీలిస్తే అన్ని రకాల వ్యయాలలో (రూ. 1,2672 కోట్లు), అభివృద్ధి వ్యయం వాటా సుమారు 54 శాతం. ఇట్లా ప్రణాళికేతర వ్యయం 72 శాతం ఐనప్పటికీ, అభివృద్ధి వ్యయం మొత్తం వ్యయాలలో సగానికన్న అధికంగా కలదు.

BRAOU

20.4 భారత ప్రభుత్వ వ్యయ పెరుగుదలకు కారణాలు

ప్రపంచంలోని అన్ని దేశాలలో, ప్రభుత్వ వ్యయ పరిమాణం నిరపేక్షంగా, సాపేక్షంగా పెరుగడం అందరికీ తెలుసు. ఆర్థిక వేత్తలు ప్రభుత్వ వ్యయాల పెరుగుదలను పరిశీలించారు. వీరిలో జర్మన్ ఆర్థికవేత్త అడాల్ఫ్ వాగ్నర్ ముఖ్యుడు. ఆర్థిక సాంఘిక, రాజకీయ, సైన్య పరమైన, అంతర్జాతీయ మొదలగు పెక్కు కారణాల వల్ల ప్రభుత్వ వ్యయం పెరుగుతుంది. సంక్షిప్తంగా చెప్పాలంటే రాష్ట్ర కార్యకలాపాల పెరుగుదల, పారిశ్రామిక అభివృద్ధి, జాతీయకరణ, సాంఘిక భద్రత, వ్యవసాయాభివృద్ధి,

ధరల పెరుగుదల, రక్షణ సమస్యలు, పట్టణీకరణ. ప్రభుత్వ స్వభావంలో మార్పులు మొదలగునవి. ప్రభుత్వ వ్యయ వృద్ధికి కారణాలు. వీటిలో కొన్నింటిని భారతదేశంలో సోదాహరణంగా దత్తాంశాల మద్దతుతో పరిశీలిద్దాం.

20.4.1 ప్రభుత్వ కార్యకలాపాల పెరుగుదల

వాగ్నర్ ప్రతిపాదించిన ప్రభుత్వ కార్యకలాపాల పెరుగుదల సూత్రం ప్రకారం కార్యకలాపాల పెరుగుదల ప్రభుత్వ వ్యయాన్ని పెంచుతుంది. కేంద్రం, రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు భారతదేశంలో అనేక నూతన బాధ్యతను, విధులను నిర్వహిస్తున్నాయి. 1951 నుండి ఆర్థిక ప్రణాళికలను ప్రారంభించినప్పటినుండి, ప్రభుత్వ వ్యయం గణనీయంగా పెరిగింది. ఉదాహరణకు 1950-51 లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం రూ. 740 కోట్లు మాత్రమే ఉండగా, 1993-94 సంవత్సరానికి 216528 కోట్లకు పెరిగింది. 1993 సంవత్సరంలో కేవలం కేంద్రప్రభుత్వ వ్యయం స్థూలదేశీయోత్పత్తిలో (జీ.డీ.పి) 17 శాతం, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం జాతీయాదాయంలో సుమారు మూడువ భాగం (33 శాతం).

20.4.2 రెవెన్యూ వ్యయం పెరుగుదల

కేంద్రప్రభుత్వ రెవెన్యూ వ్యయం పెరుగుదల మొత్తం వ్యయం పెరుగుదలలో ప్రధానాంశము. 1950 - 51 లో రూ 346 కోట్లున్న రెవెన్యూ ఖర్చు 1989-90కు రూ. 1662 కోట్లకు, 1995-96 కు రూ. 1,36,330 కోట్లకు పెరిగింది. పరిపాలనా యంత్రాంగం విస్తరించుట, విద్య, వైద్య, మందుల సేవల విస్తరణ, మొదలగునవి. రెవెన్యూ ఖర్చుకు విపరీతంగా పెంచింది. రక్షణ వ్యయం, ధరల పెరుగుదల, ప్రజాస్వామ్య వ్యవస్థల వ్యయం, అభివృద్ధి పథకాలపై వ్యయం పెరుగుదల కేంద్రప్రభుత్వ రెవెన్యూ వ్యయాన్ని పెంచుతున్నాయి. రక్షణపై మొత్తం రెవెన్యూ వ్యయంలో 20 శాతం పైగా ఖర్చవుతున్నది. రూ 5000 కోట్లకు చేరుకొన్న వడ్డీ చెల్లింపులు మొత్తం రెవెన్యూ వ్యయంలో 25 శాతం వాటాను కలిగి ఉండటం మరొక ప్రధాన కారణం. రెవెన్యూ వ్యయంలో మూడవ ముఖ్య వ్యయ పద్దు పెక్కు రకాల సబ్సిడీలు, ప్రస్తుతం ఇవి రూ. 12000 కోట్లవరకు కలవు.

BRAOU

20.4.3 అభివృద్ధి వ్యయం

క్రితం తెలిపిన ప్రకారం భారతదేశం 1951 నుండి ప్రణాళికాబద్ధ పురోగతిని చేపట్టింది. మొదటి ప్రణాళికలో ప్రభుత్వరంగం అభివృద్ధి వ్యయం రూ. 1960 కోట్లు. కలాపాల పెరుగుదలతో సహా ధరలు పెరుగుదల ప్రతిపారం పర్య ప్రణాళికా వ్యయాన్ని ఇంచుమించుగా రెండింతలు చేశాయి. ప్రస్తుత 8వ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగ పెట్టుబడి వ్యయం రూ.4,34,100 కోట్లు. ప్రణాళికా సమిష్టి వ్యయంలో ప్రభుత్వ రంగం వాటా దాదాపు సగమని, ఇంకా మొత్తం ప్రభుత్వ రంగం పెట్టుబడిలో కేంద్రం వాటా దాదాపు 50 శాతం అని ఇచ్చట గుర్తుంచుకోవాలి. 1951 లో అభివృద్ధి వ్యయం వాటా 18 శాతంనకు పెరగగా 1985 సంవత్సరమునకు 46 శాతం నకు పెరిగింది.

20.4.4 అభివృద్ధేతర వ్యయం పెరుగుదల

కాలానుగుణంగా మొత్తం ప్రభుత్వ వ్యయంలో అభివృద్ధేతర వ్యయం పరిమాణం పెరిగింది. క్రితం తెలిపిన ప్రకారం రక్షణ వ్యయం, వడ్డీ చెల్లింపులు, పలు రకాల సబ్సిడీలు అభివృద్ధేతర వ్యయాలలో ముఖ్యాంశాలు. 1988-89లో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధేతర వ్యయం రూ. 51 014 కోట్లు. ఈ పరిమాణం 1993-94 లో రూ. 105462 కోట్లకు, పెరిగింది. 1951-85 కాలంలో అభివద్దేతర వ్యయం వాటా 82 శాతం నుండి 54 శాతం తగ్గింది.

ఏటేటా భారతదేశంలో కేంద్రం, రాష్ట్ర స్థాయిలలో ధరల పెరుగుదల వలన, ఇతర ఆర్థిక సామాజిక - రాజకీయ కారణాలవల్ల నామమాత్రంగా వాస్తవికంగా ప్రభుత్వ వ్యయాలు పెరుగుతు న్నాయి. ప్రభుత్వ వ్యయ పెరుగుదలపై అనేక నియంత్రణలు, తనిఖీలు ఉన్నాయి. ఉదాహరణకు పరిపాలనా నియంత్రణ, ఆడిట్ శాఖ నియంత్రణ, పార్లమెంటు నియంత్రణ. ఇవన్నీ ఉన్నప్పటికీ వ్యయధోరణి ఊర్ధ్వంగా ఉంది. గమనించవలసిన విషయమేమంటే, ప్రభుత్వ వ్యయం మొత్తం పెరుగుదలతో కొంత పెరుగుదల అనివార్యం. అనుత్పాదక, విలాసవంతమైన వ్యయాలను గణనీయంగా తగ్గించటానికి ప్రయత్నం చేయవలసి ఉంది. ప్రభుత్వం చేపట్టచున్న కొన్ని కలాపాలను, ప్రభుత్వ ఆధ్వర్యంలో, కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను, ముఖ్యంగా నష్టాలకు సరియైన వాటిని ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడానికి ఒక ప్రధాన మార్గం. శూన్య ఆధారిత బడ్జెట్ (Zero based budget)ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడమే కాకుండా, సత్ఫలితాలను పొందవచ్చు.

20.5 సారాంశం

భారత ప్రభుత్వ వ్యయ విధానంలో ఈ భాగాన్ని ఒక అంతర్భాగంగా పరిశీలించితిమి. సనాతనంగా, ఆధునికంగా పెక్కు ఆర్థికవేత్తలు ప్రభుత్వ వ్యయాలను, వాటి పెరుగుదల ధోరణులను అధ్యయనం చేశాం. ప్రభుత్వ వ్యయ పరిధిని నిర్ణయించటానికి ప్రయత్నాలు చేశారు. ప్రభుత్వ వ్యయాన్ని వివిధ దృక్పధాలనుంచి, వివిధ ప్రాతిపదికల ఆధారంగా వర్గీకరించడం జరిగింది. ఈ వర్గీకరణల ద్వారా వ్యయ స్వభావాన్ని, ప్రభావాన్ని అర్థంచేసుకోవచ్చు. భారతదేశంలో ప్రభుత్వ వ్యయాలను ప్రధానంగా మూడు విధాలుగా వర్గీకరించడం జరిగింది. వీటిని (a) రెవెన్యూ, మూలధన; (b) అభివృద్ధి, అభివృద్ధేతర; (c) ప్రణాళికా, ప్రణాళికేతర వ్యయాలుగా తెలుసుకొన్నాం. ప్రత్యేక ఉద్దే శాలకు ఈ మూడు రకాల వర్గీకరణలు తోడ్పడుతాయని తెలుసుకొన్నాం. ఈ మూడు రకాల వర్గీకరణ ఆధారంగా వ్యయధోరణులను పరిశీలించితిమి. కాలానుగతంగా మొత్తం ప్రభుత్వ వ్యయం కేంద్రంలో, రాష్ట్రాలలో వృద్ధి చెందినట్లు గమనించితిమి. ప్రణాళికాయుత అభివృద్ధి వలన విశేషంగా మొత్తం వ్యయం పెరిగిందనీ, ప్రణాళికా వ్యయం వాటా పెరిగిందని తెలుసుకొన్నాం. ప్రణాళికేతర వ్యయం పెరగటానికి గల ప్రధాన కారణాలను గుర్తించితిమి. మితిమీరి పెరుగుచున్న, ముఖ్యంగా అనుత్పాదక వ్యయాన్ని నియంత్రించవలసిన అవసరం కలదనీ, తీసుకోవలసిన చర్యలను ఉజ్జాయింపుగా సూచించితిమి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భారతదేశంలో ఉమ్మడిగా జాతీయాదాయంలో సుమారు 3వ భాగం మేరకు ఖర్చు చేస్తాయని కూడా తెలుసుకొన్నాం.

BRAOU

20.5 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వానిలో 40 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. ప్రభుత్వ వ్యయాన్ని ఏకోణాలనుంచి వర్గీకరించవచ్చు? భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా రిజర్వుబ్యాంకు పాటిస్తున్న వర్గీకరణలేమి?

2. ప్రభుత్వ వ్యయ పరిమాణం ఎందుకు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుచున్నది? భారత్‌లో 1950 నుంచి పెరుగుచున్న ప్రభుత్వ వ్యయానికిగల ముఖ్య కారణాలేవి? మీ జవాబును దత్తాంశాల సహాయంతో వివరించండి.

20.6 పదకోశం

Public Expenditure	: ప్రభుత్వ వ్యయం
State Activities	: రాష్ట్ర కార్యకలాపాలు
Social Security	: సాంఘిక భద్రత
Nationalisation	: జాతీయాకరణ
Industrial Sector	: పారిశ్రామికరంగం
Defence Expenditure	: రక్షణ వ్యయం
Urbanisation	: పట్టణీకరణ
Poverty alleviation	: పేదరిక నిర్మూలన
Income distribution	: ఆదాయపంపిణీ
Social Justice	: సాంఘిక న్యాయం
Employment	: ఉద్యోగిత
Reallocation	: పునః విభజన
Redistribution	: పునః పంపిణీ
Subsidy	: రాయితీ
Social Expenditure	: సాంఘిక వ్యయం
Economic Expenditure	: ఆర్థిక వ్యయం
General Expenditure	: సాధారణ వ్యయం
Plan Expenditure	: ప్రణాళికా వ్యయం
Non-Plan Expenditure	: ప్రణాళికేతర వ్యయం
Capital Expenditure	: పెట్టుబడి వ్యయం

BRAOU

Functional Classification	:	విధులననుసరించి వర్గీకరణ
Departmental Classification	:	శాఖీయ వర్గీకరణ
Economic Classification	:	ఆర్థిక వర్గీకరణ
Voluntary Exchange Principle	:	స్వచ్ఛంద వినిమయ సిద్ధాంతం
Non-development Expenditure	:	అభివృద్ధేతర వ్యయం
Revenue Expenditure	:	రెవెన్యూ వ్యయం
Administrative Control	:	పరిపాలనా నియంత్రణ
Audit Control	:	ఆడిట్ ద్వారా నియంత్రణ
Public Control	:	ప్రజల నియంత్రణ
Zero Based Budget	:	శూన్యఆధారిత బడ్జెట్
Parliamentary Control	:	పార్లమెంటు నియంత్రణ
Scope	:	కార్యకలాపాలు
Complementaries	:	పూరకాలు
Criteria/Principles	:	ప్రాతిపదిక సూత్రాలు
Defence	:	రక్షణ

BRAOU

20.7 సంప్రదింపు గ్రంథాలు

1. K.N. Reddy, : **Incidence of Public Expenditure in India**
2. Government of India. : **Central Government Expenditure, growth, Structure & Composition**
3. Government of India : **Indian Public Finance Statistics, Ministry of Finance, Delhi, (recent years)**
4. R.B.I. : **Currency & Finance, Bombay, (recent years)**
5. MC Vaish & HS Agarwal : **Public Finance (5th Education)**

రచయిత: ఆచార్య జి. చంద్రశేఖర్‌రావు
SIMs & PR by Dr. B.S. Rao

- - - -

భాగం-21 : ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడుల ధోరణులు

విషయక్రమం

21.0 లక్ష్యాలు

21.1 పరిచయం

21.2 పెట్టుబడి పోకడలు

21.2.1 పెట్టుబడి కూర్పు

21.2.2 ప్రభుత్వసంస్థల లాభదాయకత

21.3 ప్రభుత్వరంగ సంస్థల పట్ల ప్రభుత్వ విధానాలలో మార్పులు

21.3.1 ప్రభుత్వ విధానంలో ఇటీవలి మార్పులు

21.3.2 అంతర్జాతీయకరణ గాలులు, భారతదేశ పరిస్థితులు

21.4 ప్రైవేటీకరణ, పెట్టుబడి ఉపసంహరణ

21.4.1 పెట్టుబడుల ఉపసంహరణ వల్ల లాభనష్టాలు

21.4.2 వాటాల ఉపసంహరణలో, అమ్మకపద్ధతులలో ఇబ్బందులు, లోపాలు

21.5 సారాంశం

21.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

21.7 పదకోశం

21.8 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

21.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- ప్రభుత్వరంగ పెట్టుబడి ధోరణులను చర్చిస్తారు.
- పారిశ్రామిక విధానాలను, ముఖ్యంగా 1991 నూతన విధానాన్ని, దానిలో అంతర్భాగమైన ప్రభుత్వరంగ విధానాన్ని పరిశీలిస్తారు.
- ప్రభుత్వరంగ వాటాలను కొంతమేరకు ఉపసంహరించే (Disinvestment) విధానాన్ని, పద్ధతులను విమర్శనాత్మకంగా చర్చిస్తారు.

21.1 పరిచయం

ఈ భాగం 7వ ఖండంలో భారత ప్రభుత్వ పన్నుల, వ్యయ విధానంలో ఒక అంతర్భాగం. స్వాతంత్ర్యం పొందిన తరువాత నుంచి అనేక కారణాలవల్ల, వివిధ ఉద్దేశాల సాధనకై ప్రభుత్వరంగానికి ప్రముఖపాత్ర ఇచ్చారు. ప్రణాళికా కాలంలో ప్రభుత్వరంగం పాత్ర క్రమంగా పెరిగి, ఇటీవలి కాలంలో దాని పాత్రను, పరిధిని తగ్గించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రైళ్ళను (1922), హిందుస్తాన్ ఎర్‌క్రాఫ్ట్ (1942), దూరవాణి (1943) సంస్థలను జాతీయం అయి ప్రభుత్వఆధీనంలో నడుస్తున్నాయి. 1948 సంవత్సరం మొదట పారిశ్రామిక తీర్మానం స్వేచ్ఛావ్యాపార (Laisez Faire) విధానాన్ని అంగీకరించక, ప్రభుత్వ జోక్యం (interference) ద్వారానే ఆర్థికాభివృద్ధిని సాధించవలెనని నిర్ణయించడం జరిగింది.

పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక, ప్రాంతీయ అసమానతలు తగ్గించడానికి, పారిశ్రామిక ప్రగతి వేగాన్ని పెంచడానికి, ప్రజలకు కావలసిన వస్తు సముదాయాన్ని ఉత్పత్తి చేయడానికి ప్రభుత్వ రంగం ముఖ్యసాధనమని 1956 పారిశ్రామిక విధాన తీర్మానం తెలియజేసింది. అప్పటి నుంచి 1990 వరకు ఈ తీర్మానం ఆధారంగా ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి కొనసాగిందనటంలో అతిశయోక్తి లేదు. గత $4\frac{1}{2}$ దశాబ్దాలలో ప్రభుత్వరంగం అనేక దిశలలో అంచెలంచెలుగా పెరిగి జాతీయ ఉత్పత్తికి సుమారు 8 శాతం వాటానుంచి 26 శాతం వాటా ఉండేది ఎదిగింది. వేలకోట్ల రూపాయల పెట్టుబడులు చేయడం జరిగింది. సామ్యవాద లేద సమసమాజ ఆర్థిక వ్యవస్థ స్థాపన (Egalitarian Economic Society), పారిశ్రామికాభివృద్ధి, ప్రాంతీయాభివృద్ధి, ఆర్థిక శక్తి వికేంద్రీకరణ, ఉపాధి అవకాశాల పెరుగుదల తక్కువ ధరలకు వస్తుసేవల సరఫరా, మొదలయిన మహత్తర విశయాల సాధనకు ప్రభుత్వ రంగాని వృద్ధి చేయడం జరిగింది.

ఈ సంస్థలను కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల వైయక్తిక లేదా మిశ్రమ యాజమాన్యంలో నెలకొల్పబడినవి. వాటిని వాణిజ్య, పారిశ్రామిక రంగాలలోనే కాకుండా పంపిణీ, కొనుగోలు, విత్త, సేవల రంగాలలో కూడా నేర్పరచారు. వీటి వ్యవస్థీకరణ పలువిధాలుగా ఉంది. వాటిలో కొన్ని శాఖీయమైనవి (Departmental) ఉదాహరణ భారతరైళ్ళు, తంతి,తపాలా, శాఖీయం కానివి అధిక సంఖ్యలో ఉన్నాయి. భీమా, యూనిట్ ట్రస్టు, ఆహార, విద్యుచ్ఛక్తి వంటి వాటిని కార్పోరేషన్లుగా; ఉక్కు, బొగ్గు, లోహాలు, బ్యాంకులు వాటని కంపెనీల రూపంలో, మరికొన్నింటిని బోర్డుల రూపంలో వ్యవస్థీకరించడం జరిగింది.

BRAOU

21.2 పెట్టుబడి పోకడలు, ధోరణులు (Investment Trends)

మొదట పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు 5 మాత్రమే కాగా 1984-85 నాటికి వాటిసంఖ్య 221 కు పెరిగింది. ఇదే కాలంలో వాటి మొత్తం పెట్టుబడులు రూ 453 కోట్లనుంచి రూ. 42811 కోట్లకు పెరిగినవి. 1991 సంవత్సరంలో 246 కేంద్రప్రభుత్వ రంగసంస్థలలో (ప్ర.రం.సం.) రూ. 1,13,234 కోట్ల పెట్టుబడి జరిగింది.

పట్టిక 21.1 ద్వారా ప్రణాళికల కాలం ప్రకారం వాటి పెట్టుబడుల మొత్తాన్ని సంస్థల సంఖ్యలలో సహా పరిశీలించవచ్చు.

పట్టిక 21.1 కేంద్రప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య పెట్టుబడి పరిమాణం

(రూ. కోట్లు)

ప్రణాళికా ప్రారంభం	మొత్తం పెట్టుబడి (1)	సంస్థల సంఖ్య (2)
1. ఒకటవ ప్రణాళిక (1-4-51)	29	5
2. రెండవ ప్రణాళిక (1-4-56)	81	21
3. మూడవ ప్రణాళిక (1-4-61)	953	43
4. నాల్గవ ప్రణాళిక (1-4-69)	3902	85
5. ఐదవ ప్రణాళిక (1-4-74)	6237	122
6. ఆరవ ప్రణాళిక (1-4-80)	18150	179
7. ఏడవ ప్రణాళిక (1-4-85)	42673	215
8. ఏడవ ప్రణాళిక అంతానికి (31-3-90)	99329	244
1-4-1991 నాటికి	1,13,234	246

Source : Annual Reports Bureau of Public Enterprises

21.2.1 పెట్టుబడి కూర్పు, నిర్మాణం

ఇంతవరకు కాలనుగతంగా కేంద్రప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడి పరిమాణం పెరుగుదల గురించి చర్చించాం. ఈ సంస్థలు చేసిన పెట్టుబడులు ఏయే రంగాలలో, ఏయే వస్తూత్పత్తికి కేటాయించబ డినాయో తెలుసుకోవడం అవసరం. దీనినే పెట్టుబడి కూర్పు లేదా నిర్మాణం అంటారు. 1991 సంవత్సరం నాటికి సంబంధించిన వివరాలను పట్టిక 21.2 తెలుపుతుంది.

పట్టిక 21.2 కేంద్రప్రభుత్వ రంగ సంస్థల ప్రధాన పెట్టుబడులు 1991

(రూ. కోట్లు)

పరిశ్రమ వివరాలు	పెట్టుబడి పరిమాణం (1)	వాటా (శాతం) (2)
1. బొగ్గు, లిగ్నైట్	13365	12
2. విద్యుచ్ఛక్తి	19995	18
3. విత్త సేవలు	13029	12
4. ఇనుము, ఉక్కు	16217	14
5. ఖనిజ లవణాలు	6191	5
6. పెట్రోలియం	11132	10
7. ఎరువులు, రసాయనాలు	5424	4
8. రవాణా సేవలు	5595	5
9. ఇతరములు	--	20
మొత్తం	90953	100

Source : Annual Reports Bureau of Public Enterprises

పట్టిక 21.1 తెలిపే కొన్ని విషయాలను గమనిద్దాం. బొగ్గు, విద్యుచ్ఛక్తి, ఉక్కు, ఖనిజలవణాలు చేసిన ఉమ్మడి పెట్టుబడి మొత్తం అన్ని రకాల పెట్టుబడులలో దీనివాటా, సగానికి పైగా (54

BRAOU

శాతం) ఉంది. ఇవన్నీ భారీ పెట్టుబడులే. వీటి పిదప విత్తసేవల పెట్టుబడులు గణనీయమైనా వాటాను (12 శాతం) కలిగి ఉన్నాయి.

కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వరంగ సంస్థలను (1994 వీటి సంఖ్య 312+968=1280 సంయుక్తంగా తీసుకొన్నప్పుడు, వాటి పెట్టుబడి ప్రతిపంచవర్ష ప్రణాళికా కాలంలో విశేషంగా ఉన్నట్లు తెలుస్తుంది. 4వ ప్రణాళిక వరకు వాటి వాటా 50 శాతం కన్న అధికంగా పెట్టుబడి చేశాయి. 5వ ప్రణాళిక నుంచి 8వ ప్రణాళిక వరకు వాటి వాచా స్వల్పంగా తగ్గినప్పటికీ (50 శాతం కన్న తక్కువ, ఉదాహరణకు 8వ ప్రణాళికలో 45 శాతం), ఇప్పటికీ వాటి పెట్టుబడి గర్హనీయంగా ఉంది.

21.2.3 ప్రభుత్వరంగ సంస్థల లాభదాయకత

ప్రభుత్వరంగ సంస్థలను లాభాపేక్షపై స్థాపించక పోయినప్పటికీ, సమర్థవంత సంస్థలు లాభాలను ఆర్జించవచ్చు. లాభార్జన సాధారణంగా సమర్థతకు ఒక ప్రధాన కొలమానం. ఇటీవలి కాలంలో జాతీయ వనరులను ఉపయోగించుకొంటున్న ఈ సంస్థలు ప్రజలకు శాపంగా, సమస్యగా మారినవి.

ఇవి ఏ మేరకు లాభసాటిగా సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయి అనే విషయాన్ని కింది 5 ప్రాతిపదికల ద్వారా తెలుసుకోవచ్చు. (1) స్థూల లాభం, (2) పన్నులు వడ్డీ మినహా నికరలాభం (3) లాభంరేటు (4) మొత్తం రాబడి (Turn over) (5) ఆంతరంగిక వనరులసమీకరణ. వీటి దత్తాంశాలను ఈ కింది పట్టిక 21.3 లో చూపడమైంది.

పట్టిక 21.3 ప్రభుత్వరంగ సంస్థల లాభదాయకత (రూ. కోట్లు)

వివరాలు	1980-81 (1)	1987-88 (2)
1. మొత్తం పెట్టుబడి	18207	58125
2. మొత్తం రాబడి	28635	81367
3. స్థూల లాభం	1418	7113
4. నికర లాభం పన్నులుపోగా	(-) 213	2183
5. ఆంతరంగిక వనరుల సమీకరణ	1225	7022
6. స్థూల పెట్టుబడిలో లాభం వాటా	7.8	12.2

1980-81లో గల 163 కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను సమష్టిగా భావిస్తే, వాటి నికర లాభం రుణాత్మకం (నష్టాలు). అయితే 1980-81 తరవాత వాటి ఆచరణ కొంతమెరుగైనట్లు పట్టిక తెలుపుతుంది. 1987-88 సంవత్సరంలో నాటి (221 సంస్థల) ఉమ్మడి నికర లాభం రూ. 2183 కోట్లు. అయితే వాటి లాభాలు ప్రధానంగా చమురు, సహజవాయువుల ఉత్పత్తులు, కొన్ని రకాల ఇతర సేవల ద్వారా లభించాయి. 1994 సేవల ద్వారా చెల్లించిన లాభాలు పెట్టుబడులతో 1.8 శాతం మాత్రమే.

21.3 ప్రభుత్వరంగ సంస్థల పట్ల ప్రభుత్వ విధానాలలో మార్పులు

స్వాతంత్రానంతరం, ఆర్థికాభివృద్ధితోసహా సమసమాజ స్థాపనకై పారిశ్రామికీకరణాన్ని, దానిని సాధించడానికి ప్రభుత్వరంగాన్ని కీలక సాధనంగా భావించడం జరిగింది. కొన్నింటిని జాతీయం చేసి, అనేక కొత్త సంస్థలను, పరిశ్రమలను ప్రభుత్వరంగంలో స్థాపించి ఉద్దేశాలను సాధించటానికి ప్రయత్నం జరిగింది. మొదట రైళ్ళు, తంతితపాలా ఆర్డినెన్సు కర్మాగారాలు, ప్రజోపయోగ సేవలను ప్రభుత్వం తన అధీనంలో ఉంటాయని ప్రకటించింది. 1948 మొదటి పారిశ్రామిక విధాన తీర్మానం కూడా రక్షణ సంబంధమైన పరిశ్రమలు, అణుశక్తి, రైళ్ళ, మొదలగు సంస్థలు ప్రభుత్వ యాజమాన్యంలో ఉంటాయని తెలియజేసింది. మరికొన్ని కీలక పరిశ్రమలు సంయుక్త రంగంలో పనిచేస్తాయని తెలిపింది. సామ్యవాద సమసమాజ స్థాపన, సత్వర పారిశ్రామికీకరణాన్ని ఉద్దేశంగా పెట్టుకొని, 1956 సంవత్సరం రెండో పారిశ్రామిక విధాన తీర్మానం పరిశ్రమలను 3 భాగాలలో (షెడ్యూళ్ళు) విభజించింది. (1) మొదటి షెడ్యూలులో 17 పరిశ్రమలను తెలిపి వాటిని ప్రభుత్వరంగానికి ప్రత్యేకించింది. (2) రెండో షెడ్యూలులోని 12 పరిశ్రమలను మిశ్రమ రంగంగా తెలిసి, పురోగామిగా ఈ రంగం ప్రభుత్వ యాజమాన్యంలోకి బదిలీచేయబడుతుంది. (3) ఈ 17+12 పరిశ్రమలు కాకుండా, ఇతర కలాపాలను ప్రైవేటు రంగానికి ఇవ్వడం జరిగింది. పరిశ్రమల విభజన ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య శాశ్వతంగా, కచ్చితంగా ప్రత్యేకించబడలేదు. 1956 తరవాత రెండో పారిశ్రామిక విధానాన్ని అనేక సార్లు 1973, 1977, 1980, ఆ పిదప సవరించారు. అయినప్పటికీ 1991 జూలై వరకు 1956 వ తీర్మానం ప్రభుత్వ ప్రైవేటు రంగాల కలాపాలకు మౌలికమైందిగా కొనసాగింది.

21.3.1 ప్రభుత్వ విధానంలో ఇటీవలి మార్పులు

1991 లో ప్రభుత్వవిత్త, అంతర్జాతీయ విత్త, సమస్యల వల్ల సంక్షోభం ఏర్పడింది. దీనిని పరిష్కారించటానికి 1991 జులై నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం తన విధానాలలో సంచలనాత్మకమైన మార్పులను ప్రకటించవలసి వచ్చింది. దీనికి, 1956 విధానానికి మధ్య ప్రధాన భేదాలున్నాయి. సామ్యవాదానికి, ప్రభుత్వ రంగ కీలక పాత్రకు దొడ్డిదారి చూపించడమైంది. 1991 లో ప్రారంభమైన విధానాన్ని నూతన ఆర్థిక, ఇంకా నూతన పారిశ్రామిక విధానమంటారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ మార్కెటులో ఒక భాగమై సరళీకృత విధానాన్ని పాటిస్తూ, పోటీలను ఎదుర్కొని పటిష్ఠపడడమే ఈ విధానం ముఖ్య ఉద్దేశం. అయితే నామమాత్రంగా, సామ్యవాద మార్గం నుంచి వైదొలగలేదని ప్రకటించడం జరిగింది. దేశీయ వనరులు సమర్థవంతమైన సంపూర్ణ వినియోగం, పరిశోధన-అభివృద్ధి (Research & Development) ఫలితాలను సద్వినియోగం చేసుకోవడం, దేశీయ-విదేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ఇంకా పెట్టుబడులను ఆకర్షించడం, ప్రభుత్వరంగ సంస్థలకు లాభదాయకంగా చేయడం, ఎగుమతుల వృద్ధి ద్వారా దిగుమతుల చెల్లింపులను చేయడం ఈ విధానంలోని కొన్ని ప్రధాన అంశాలు.

పరిశ్రమలపై, గుత్తాధిపత్య సంస్థలపై విదేశ కంపెనీలపై, విదేశ మారక ద్రవ్యంపై గల అనేక ఆటంకాలను, పర్మిట్లను, లైసెన్సులను తగ్గించడం, రద్దుచేయడం వంటి వాటిని చేయడానికి సంకల్పించారు.

BRAOU

ప్రభుత్వ జోక్యం తగ్గించడం, సబ్సిడీలను కుదించటం ఈ విధానంలో భాగాలు. ప్రభుత్వరంగం పరిధి సంకుచితం చేయడం జరిగింది. వాటికి కేటాయించిన 17 పరిశ్రమలను 6కు తగ్గించబడింది. అవస్థాపన సౌకర్యాలతో సహా పెక్కురకాల పెట్టుబడులను ప్రైవేటు వ్యక్తు చేపట్టడానికి తీర్మానించింది. కేవలం 15 పరిశ్రమలకు మాత్రమే లైసెన్సులు అవసరమని తెలపడం జరిగింది. ప్రభుత్వ రంగాన్ని సమర్థవంతంగా చేయడానికి ప్రత్యేక వ్యూహాన్ని ప్రకటించింది. (1) అత్యవసర, అతిప్రాముఖ్యంగల ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని సంపాదించి, ఉత్పత్తి సేవలను అందించేవిగా వీటిని ఎదిగే విధంగా చర్యలు తీసుకోవడం. (2) పారిశ్రామిక రుగ్మతి (industry sickness) సంక్షోభంలో ఉన్న సంస్థలను పారిశ్రామిక, విత్త పునర్నిర్మాణ బోర్డుకు అప్పగించి తగు చర్యలు తీసుకొనడం (3) ప్రభుత్వరంగ సంస్థల మూల ధనంలో కొంతభాగాన్ని (20 శాతం) ఉపసంహరించడం (disinvestment). (4) ప్రభుత్వరంగ బోర్డులకు ఇతోధిక అధికారాలు ఇవ్వడం (5) సామర్థ్యాన్ని పెంచడానికి తగిన చర్యలు తీసుకొనడం.

ఎనిమిదో ప్రణాళిక సూచన ప్రాయమైన ప్రణాళికా రచనను (indicative planning) చేపట్టి, ప్రభుత్వరంగ సంస్థల పాత్రను ఆర్థకాభివృద్ధిలో తగ్గించింది. కేంద్రీయ ప్రణాళిక ఆధారిత పద్ధతినుంచి మార్కెటము పరమైన వ్యవస్థగా మార్పు చేయడానికి చర్యలు తీసుకొనడం జరిగింది. ప్రైవేటు రంగం ఉత్పత్తి, పెట్టుబడి చేసే స్తోమతు కలిగి ఉన్న కలాపాలనుంచి, ప్రభుత్వరంగం వైదొలగుతుంది. అంటే ఆర్థిక వ్యవస్థ మార్కెట్ శక్తుల ప్రభావం చేత నిర్వచించబడటంవల్ల, ప్రభుత్వ జోక్యం క్రమంగా తగ్గే అవకాశముంది. ఇట్లా ప్రభుత్వం ప్రైవేటు రంగంపై నమ్మకాన్ని కలిగి, ఆశలు పెంచుకొంటున్నది.

21.3.2 అంతర్జాతీయకరణ గాలులు - భారతదేశ పరిస్థితులు

1980 వ శతాబ్దం నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో రాజకీయ అనేక మార్పులు వచ్చాయి. అనేక అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు సరళీకృత విధానాలను అవలంభించడం ప్రారంభమైంది. మెక్సికో, పాకిస్తాన్, ఆఫ్రికన్ దేశాలలో ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు సరళీకృత ఆర్థిక విధానం (Liberalisation) ప్రైవేటీకరణ (privatisation) మార్గాలను పాటించాలని భావించాయి, ఆదేశించాయి. దేశీయ, విదేశీయ రుణభారం అధికమై చెల్లింపు సమస్యలను ఎదుర్కొన్న ఆర్థిక వ్యవస్థలకు, ప్రపంచ ద్రవ్య సంస్థలు మనలాంటి నూతన విధానాన్ని సూచించాయి. భారతదేశం ప్రత్యక్షంగా పరోక్షంగా సరళీకృత పద్ధతిని 1980 సంవత్సరంలో రెండవ భాగం నుంచి అనుసరించింది. 1991లో ఏర్పడిన విదేశీ చెల్లింపుల సంక్షోభం సరళీకృత విధానాన్ని విస్తృత పరిచింది. ప్రభుత్వరంగ సంస్థలకు అప్పగించిన ఉద్దేశాలను, అవిసాధించగలవా అన్న సందేహం తీవ్రమైంది. వాటి సమర్థత, లాభ్, ఉత్పాదకత విషయాలు విమర్శకు గురి అయ్యాయి. ఆర్థిక వ్యవస్థకు కావలసిన అవస్థాపన సౌకర్యాలను సమృద్ధిగా కల్పించలేక పోయాయి. సమ్మెలు, మూసివేతలు పెరిగి పనిచేయని దినాలు తగ్గి, ఉత్పత్తులు తగ్గాయి. కాబట్టి ప్రైవేటీకరణం చేయాలని నిర్ణయం తీసుకొన్నారు. ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడి ఉపసంహరణ ఇందులో ఒక భాగం.

21.4 ప్రైవేటీకరణ, పెట్టుబడి ఉపసంహరణ

ప్రైవేటీకరణ అంటే ఆర్థిక కార్యకలాపాలను మార్కెట్ శక్తులపై ఆధారపడే విధంగా, ఆర్థిక వ్యవస్థకు వ్యక్తుల అధ్వర్యంలో పునర్నిర్మాణం (reconstruction) చేయటం, ప్రభుత్వ పాత్రను జోక్యాన్ని

BRAOU

తగ్గించటం; వనరుల యాజమాన్యాన్ని ప్రభుత్వం నుంచి వ్యక్తుల పరం చేయడం ప్రైవేటీకరణ ముఖ్య లక్షణాలు.

ప్రైవేటీకరణ అమలు నిర్వహణలో మార్పులు (b) సంస్థాపరమైన మార్పులు (3) వాటాల బదిలీ (Transfer of Shares ownership) మొదలయిన వాటి ద్వారా కొనసాగుతుంది.

ప్రైవేటు సంస్థవలె స్వయం నిర్ణయాధికారాలు కలగచేసి నిర్దిష్టమైన లక్ష్యాలు, లాభాలు నిర్ణయించి దేశీయ, అంతర్జాతీయ పోటీని ఎదుర్కొనేట్లు పున నిర్మాణం చేయటం వనరుల కోసం స్వతంత్రంగా మూలధన మార్కెట్లో వాటాలు జారీ చేయటం అప్పలను మూలధన వాటాలుగా మార్చుకొనటం, అనవసరమైన స్తోమతను (excess productive capacity) తగ్గించుకొనటం, నిర్వహణ కష్టసాధ్యమైన సంస్థలను తగు పరిమాణంలో విభజించటం. నిర్వహించలేని పరిస్థితిలో లీజుకు ఇవ్వడం మొదలయినవి ప్రైవేటీకరణలో భాగాలు. వాటాలు ప్రైవేటు వ్యక్తులకు, ప్రైవేటు సంస్థలకు బ్యాంకులకు విక్రయించి యాజమాన్యంలో వారికి హక్కు కలిగించి పోటీ మార్కెటులో చేర్చటం కూడా ప్రైవేటీకరణలో అంతర్భాగాలు.

యాజమాన్యం మార్పిడి (Change of ownership) లేదా పెట్టుబడుల ఉపసంహరణ (Disinvestment) వివిధ రకాలుగా అమలు చేయడం జరుగుతుంది.

(1) **సంపూర్ణ ఉపసంహరణ (Full divertiture)** పూర్తి మూలధనం ప్రైవేటు యాజమాన్యం అధీనంలోకి బదిలీ చేయడం (Full divertiture).

(2) **పాక్షిక ఉపసంహరణ అధిక భాగం యాజమాన్యంలో Partial divertiture with Majority ownership)** మొత్తం మూలధనంలో తక్కువ భాగం విక్రయించి పాక్షికంగా ప్రైవేటువారి అధీనం చేయడం.

(3) **పాక్షిక ఉపసంహరణ అల్పభాగం యాజమాన్యం** మొత్తం మూలధనంలో అత్యధిక భాగాన్ని విక్రయించి ప్రైవేటీకరణ పాక్షికంగా చేయడం.

BRAOU

కార్మికులకు నిర్వాహకులకు (workers managers) పూర్తిగా వాటాధనాన్ని విక్రయించి ప్రైవేటీకరణ చేయడం చాలా అరుదు. ప్రస్తుతం ప్రభుత్వం 49 శాతం వాటా ధనం కంటే అధికం కాకుండా వాటాలను బహిరంగ మార్కెటులో విక్రయించడానికి నిర్ణయించుకొన్నట్లు తెలిసింది. 20 శాతం నుంచి 40 శాతం వరకు వాటాలు అమ్ముకోవడం వల్ల యాజమాన్యం ప్రైవేటు వారి స్వాధీనంకాదు. ప్రతిసంవత్సరం కేంద్రప్రభుత్వ బడ్జెటులో వచ్చే లోటును తీర్చడానికి, వనరులను ద్రవ్యోల్బణ రహితంగా సమీకరించడానికి జాతీయ పునరావృత్తి నిధికి (National Renewal Fund) కావలసిన నిధులను సమకూర్చడానికి ప్రభుత్వరంగం ఈక్విటీ విధానాన్ని విస్తృత పరచడం ద్వారా ఉపసంహరణ లక్ష్యాలను సాధించవచ్చని ప్రభుత్వం భావిస్తున్నది.

నూతన విధానాన్ని అమలు చేయడం కోసం ప్రభుత్వం 31 ప్రభుత్వరంగ సంస్థలను ఎన్నుకొని ఆ సంస్థలలోని ప్రభుత్వ వాటాలను అమ్మడం ప్రారంభించింది. 1991 - 92 వ సంవత్సరంలో రూ 303 8 కోట్ల వాటాలను, 1992-93లో రూ. 1912 కోట్ల వాటాలను, 1993-94వ సంవత్సరంలో రూ. 3 500 కోట్లు వాటాలను అమ్మాలని నిర్ణయించారు. 1994-95 వ సంవత్సరంలో 5237 కోట్ల వాటాలను అమ్మగలిగారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (1995-96) రూ. 7000 కోట్లు విలుగగల వాటాలను అమ్మాలని నిర్ణయించారు. ఇట్లా దాదాపు ఈ సంవత్సరాంతానికి (1995-96) సుమారు రూ. 20,000 కోట్ల విలువగల వాటాలు అమ్మకం కావచ్చు.

21.4.1 ఉపసంహరణ వల్ల లాభనష్టాలు

ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ వల్ల, ప్రైవేటు వాటాదారుల ఒత్తిడి వల్ల ఈ సంస్థలలో పోటీ తత్వం పెరిగి అవి లాభాల బాటలో నడవవచ్చు, బడ్జెట్ లోటును పూరించవచ్చు. ఈ ఉపసంహరణ ద్వారా సంక్రమించిన అదనపు వనరులను, ఇతర కార్యక్రమాలకు ఉపయోగించవచ్చు. ఈ విధానంవల్ల నష్టాలు కూడా చాలా ఉన్నాయి. ప్రభుత్వలోటు, బడ్జెట్ పూడ్చడానికి ప్రభుత్వరంగ సంస్థల విక్రయం మార్గం కాదు. లాభాలు, నష్టాలు వస్తున్న సంస్థలను ఒకే విధంగా చూసి అన్ని రకాల వాటాలు ఉపసంహరించడం శ్రేయస్కరంకాదు, మొత్తం పెట్టుబడిలో 20 శాతం నుంచి 40 శాతం ఉపసంహరించి ప్రైవేటు యాజమాన్యానికి బదలాయించి పనితీరు మెరుగు పర్చడం సాధ్యంకాదు. అత్యధిక భాగం ప్రైవేటు రంగం ఆధీనంలోకి చేరినప్పుడు పనితీరు మెరుగు కావడానిక అవకాశముంది.

24.4.2 వాటాల ఉపసంహరణలో, అమ్మేపద్ధతిలో గల ఇబ్బందులు, లోపాలు

ప్రభుత్వ ఈక్విటీ వాటాలను మార్కెట్ ధరలకంటే తక్కువ ధరలకు అమ్మినట్లు విమర్శలు న్నాయి. అనేక మంది నిపుణులు, అర్థశాస్త్ర వేత్తలు, పరిపాలకులు, రాజకీయవేత్తలు ఉపసంహరణ వ్యూహాన్ని విమర్శించారు. కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ నివేదికలో ఈ విధానాన్ని విమర్శించాడు. అమ్మకం విధానంలో లోటుపాట్లు ఉండడంవల్ల ప్రభుత్వానికి వేలకోట్లు రూపాయల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.

ఈ విమర్శల ప్రభావం వల్ల రంగరాజన్ కమిటీ నియమకం జరిగింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం పెట్టుబడి వాటాలను ప్రభుత్వ మ్యూచువల్ నిధులకు, ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజానీకానికి, బ్యాంకులకు, వ్యాపారస్తులకు, బ్రోకర్లకు మాత్రమే అమ్మాలి. వ్యక్తులకు 200 వాటాలకు మించి అమ్మకూడదు. వాటాల విలు నిర్ణయించి మార్కెట్ ధర ప్రకారం అమ్మాలి.

BRAOU

21.5 సారాంశం

ప్రభుత్వరంగ సంస్థలు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యపాత్ర వహించి గణనీయమైన సేవలను అందించాయి. భారీ యంత్రాలు, పరికరాలు, ఎగుమతులు, ఉద్యోగ కల్పన, ప్రాంతీయ అసమానతలను తగ్గించటం, సాంఘిక న్యాయం సమకూర్చటం మొదలయిన జాతీయ ఆశయాలు నెరవేర్చటలో అవి కృషి చేశాయి. 1948 నుంచి 1990 వరకు వివిధ పారిశ్రామిక విధానాల ద్వారా ప్రభుత్వ రంగ ఆధీనంలో ఆర్థికాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి చేపట్టడం జరిగింది. ఆర్థికాభివృద్ధి, ఆధునీకీకరణ పోటీతత్వం, లాభాపేక్ష మొదలయిన అంశాలలో ఆశించినంత మేరకు ఇవి ఎదగలేదన్న ఆరోపణవల్ల, నష్టాల ఊబిలో లేని పరిశ్రమల వాటాలను ఉపసంహరణ చేయవలెనని సూచించడం జరిగింది. ప్రభుత్వరంగం పాత్రను తగ్గించి అనేక ఆర్థిక కలాపాలను సరళీకృత విధాన నేపథ్యంలో 1991 నుంచి ప్రైవేటు రంగానికి అప్పజెప్పడం ప్రారంభమైంది. నిర్వహణలో మార్పురులుతెచ్చి, పోటీ తత్వాన్ని నిర్వహణలో మార్పులు తెచ్చి; పోటీ తత్వాన్ని పెంచి ఉత్పాదకతను పెంచి, అనవసరపు దీక్షలను, సమ్మెలను, మూసివేతలను (Strikes & lockouts) నిరోధించి, లాభాలు పెంచి ఉన్నత శిఖరాలకు ఎదిగిన ప్రభుత్వరంగ సంస్థలను కాపాడవలసిన బాధ్యత అధికారులపై, రాజకీయ వేత్తలపై, ఉద్యోగ

సంఘాలపై, ప్రజలపై ఉందని గుర్తించాలి. సరళీకృత, అంతర్జాతీయ, ప్రైవేటీకరణ విధానాలు అన్ని రకాల లోపాలను, సమస్యలను తీర్చజాలవని, ప్రభుత్వ జోక్యం ప్రణాళికాబద్ధ పురోగతి అవసరమని కూడా గమనించాలి.

21.6 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. కింది ప్రశ్నకు 40 పంక్తులలో జవాబులు రాయుండి.

1. ప్రభుత్వరంగ పెట్టుబడి ధోరణులను పరిశీలించి, ఇటీవలి కాలంలో వాట పెట్టుబడుల ఉపసంహరణ గురించి వ్యాఖ్యానించండి.

II. కిందివాటిపై లఘుటీకలు రాయుండి.

1. వివిధ పారిశ్రామిక తీర్మానాలలో ప్రభుత్వరంగ పెట్టుబడులు పాత్ర.
2. సరళీకృత విధానం, ప్రైవేటీకరణ

21.7 పదకోశం

Trends	: ధోరణులు
Disinvestment Divertiture	: పెట్టుబడి ఉపసంహరణ
Industrial Policy Resolution	: పారిశ్రామిక విధాన తీర్మానం
Laissez Faire	: స్వేచ్ఛా వాదం
Intervention	: జోక్యం
Post & Telegraph	: తపాల, తంతి
Self Reliance	: స్వావలంబన
Insurance	: భీమా
Excess Productive capacity	: అధిక (అనవసరమైన) ఉత్పత్తి స్థోమత
operational Changes	: నిర్వహణలో మార్పులు
Ownership Change	: యాజమాన్య బదిలీ
Partial	: పాక్షిక
Competitiveness	: పోటీ తత్వం
Strikes & Lockouts	: సమ్మెలు, (దీక్షలు), మూసివేతలు

BRAOU

Basic & Heavy Industries	:	మౌలిక, కీలక, భారీ పరిశ్రమలు
Delicencing	:	లైసెన్సుల రద్దు
Globalisation	:	అంతర్జాతీయకరణ
Liberalisation Policy	:	సరళీకృత విధానం
Reconstruction	:	పునర్నిర్మాణం
Inevitability	:	తప్పనిసరిగా, తప్పించుకోలేని
Debt servicing	:	వడ్డీ చెల్లింపులు
organisational	:	సంస్థాపర, వ్యవస్థీకరణ సంబంధిత
National Renewal Fund	:	జాతీయ పునరావృతి నిధి

12.8 సంప్రదింపు గ్రంథాలు

1. Laxminarayana, : **"Principles & practice of Public Enterprises Management"**, S. chand, Delhi.
2. RN Chopra. : **"Public Sector in India"** Intellectual Publishing House, Delhi.
3. Missa & Puri, : **"Industrial Economy of India"**, Himalaya, Publishing House Bombay.
4. B.P. Tyagi, : **"Public Finance"**, Jaiprakash Noth Publications (17th Edn.)

BRAOU

రచయిత: కె. వెంకటనారాయణ

SIMs & PR by Dr. B.S. Rao

- - - -

భాగం-22 : కోశవిధానం - ఆర్థికాభివృద్ధి - కోశవిధాన సిద్ధాంతాలు

విషయక్రమం

22.0 లక్ష్యాలు

22.1 పరిచయం

22.2 సాంప్రదాయకోశ సిద్ధాంతం

22.3 ఆధునిక విత్త సిద్ధాంతం

- 22.3.1 నిబంధనలు

22.4 వృద్ధిచెందుతున్న దేశాలు, ప్రమేయ విత్తం ఉపయుక్తత - కోశ పద్ధతులు

- 22.4.1 బడ్జెట్ విధానం
  - 22.4.1.1 బడ్జెట్‌లోటు - కోశవిధానం - మాంద్యస్థితి
  - 22.4.1.2 మిగులు బడ్జెట్ - ద్రవ్యోల్బణ స్థితిలో కోశవిధానం
- 22.4.2 పరిహారక కోశ విధానం
  - 22.4.2.1 స్వయం సిద్ధి సరళత
  - 22.4.2.2 సరళమైన మార్పులు
  - 22.4.2.3 విచక్షణ క్రియ
- 22.4.3 ప్రభుత్వ వ్యయం
  - 22.4.3.1 హానికర వ్యయం
  - 22.4.3.2 ప్రభుత్వవ్యయ పునరుద్ధరణ
- 22.4.4 ప్రత్యక్ష నియంత్రణలు

22.5 కోశ విధానం - సంపూర్ణోద్యోగిత - ఆర్థికాభివృద్ధికి గల సంబంధం

- 22.5.1 అభివృద్ధి చెందుతున్న దేశాలలో కోశవిధానం

23.6 సారాంశం

22.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

22.8 పదకోశం

22.9 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

23.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- కోశ విధానానికి సంబంధించిన సంప్రదాయ, ఆధునిక విత్త సిద్ధాంతాలను చర్చిస్తారు.
- ఆర్థిక వ్యవస్థలో కలిగే ఒడుదోడుకులను, వ్యాపార చక్రాలను కోశవిధానం ద్వారా ఏవిధంగా నివారించగలదో తెలుసుకొంటారు.
- అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆర్థికాభివృద్ధిని సాధించడంలో కోశవిధానవు పాత్రను వివరిస్తారు.

22.1 పరిచయం

ఆధునిక కాలంలో కోశ విధానంలో (fiscal policy) వచ్చినన్ని విప్లవాత్మకమైన మార్పులు, అర్థశాస్త్ర ఇతర ఏ విభాగాలలో కూడా రాలేదు. అయితే కోశ విధానంలో కలిగిన మార్పులు చాలావరకు వృద్ధి చెందిన దేశాలకు మాత్రమే అనుగుణంగా ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న లేదా వెనుక బడిన దేశాలకు ఉపయుక్తమైన కోశవిధానం ఇంతవరకు తృప్తికరంగా రూపొందించబడక పోవడం శోచనీయం. తృప్తికరంగా కోశవిధానం పరిణామం చెంద పోవడానికి కారణం వాటి కోశ సమస్యలు పలు విధాలుగా ఉండడమే. ప్రస్తుతం కొందరు వ్యక్తులు, సంస్థలు ఈ దేశాల సమస్యలపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ, సరియైన ముగింపు సాధించడం జరగలేదు. దీనికి కారణం ఈ దేశాల సమస్యల స్వభావం క్లిష్టంగా, పలురకాలుగా ఉండడమే.

యాభై సంవత్సరాల క్రితం కోశవిధానం అంటే "ప్రభుత్వం తన ఆదాయ, వ్యయాలను దృష్టిలో ఉంచుకొని, జాతీయ ఉత్పత్తి, ఆదాయ, ఉద్యోగితలను పెంచే అంశాలను ప్రోత్సహిస్తూ, వాటి నిరోధకాలను నివారించే ఒక సిద్ధాంతం." సంప్రదాయ (Classical) ఆర్థిక వేత్తలు సూచించిన ప్రభుత్వ పరిమితజోక్యం, లోటులోని సంతులిత బడ్జెట్, ప్రస్తుత కాలంలో స్థిరత్వాన్ని, వృద్ధిని సాధించడానికి ఉపయోగించబడుతున్నాయి. కాబట్టి కోశ విధానం అంటే ప్రభుత్వం తన ఆశయాలైన స్థిరత్వం, సంపూర్ణోద్యోగిత, ఆర్థిక వృద్ధి సాధన, (achievement) ఇంకా వాటి కొనసాగింపు (maintenance) కు అనుసరించే ప్రక్రియ. పన్నులు, ప్రభుత్వరుణ వ్యయాలు, రుణాల చెల్లింపులు, సబ్సిడీలు మొదలగునవి. కోశ విధానంలో భాగాలు మరొక విధంగా చెప్పాలంటే ప్రభుత్వం అనుసరించే పన్నుల, వ్యయ ప్రక్రియల ద్వారా కోశ విధానం పని చేస్తుంది. సంక్షిప్తంగా ప్రభుత్వ చర్యలు ఏవిధంగా ఆదాయ, వ్యయాలను, ఇంకా లోటు, మిగులును ప్రభావితం చేస్తాయో వివరించే విధానమే కోశ విధానం.

BRAOU

కింది అంశాలకు సంబంధించిన ప్రభుత్వ నిర్ణయాలపై కోశవిధానం ఆధారపడి ఉంటుంది. (a) పన్నులు (b) ప్రభుత్వ వ్యయం (c) ప్రభుత్వ రుణం (d) ఈ మూడింటిని సమన్వయపరచే బడ్జెట్ యంత్రాంగం. పన్నుకు సంబంధించి ప్రజల నుంచి ఏ మేరకు ఆదాయం తీసుకోవాలి, వ్యయానికి సంబంధించి ఏ మేరకు ప్రభుత్వ రాబడులను ప్రజలకు తరలించి, రుణాలపై ఎంత వడ్డీ, ఎప్పుడు ఏవిధంగా చెల్లించాలి అనే మొదలయిన విషయాలు ప్రభుత్వ నిర్ణయాలపై ఆధారపడి ఉంటాయి. ఈనేపథ్యంలో మొదట సంప్రదాయవాదుల కోశ సిద్ధాంతాన్ని, విధానాన్ని చర్చిద్దాం.

22.2 సంప్రదాయ కోశ సిద్ధాంతం

సంప్రదాయ ఆర్థిక వేత్తలు స్వేచ్ఛావాదాన్ని (laissez faire) సమర్థించారు. వారి ప్రకారం పోటీ స్థితిలో ప్రభుత్వ ఇతర జోక్యాలు లేనప్పుడు, సప్లయ్ తనకు కావలసిన డిమాండ్‌ను తానే సృష్టించుకొంటుంది. కాబట్టి మితిమీరిన ఉత్పత్తి, (glut) గానీ, నిరుద్యోగితగానీ ఉండవు. మార్కెట్ శక్తులు

స్వేచ్ఛగా వ్యవహరించినప్పుడు వనరుల పంపిణీ సక్రమంగా జరిగి, సంపూర్ణోద్యోగిత సాధించబడుతుంది. ప్రభుత్వ జోక్యం (interference) లేకుండానే సంపూర్ణోద్యోగిత వ్యయం చాలకంగా సాధించబడి, కొనసాగించడమవుతుంది. ఒకవేళ, ఏదేని సమయంలో, నిరుద్యోగిత వల్ల ఉద్యోగాలకో సంపోటే ఏర్పడినప్పుడు, మార్కెట్ శక్తులవల్ల (డిమాండ్, సప్లయ్, ధరల యంత్రాంగం), వేతనాలు తగ్గి లాభాలు పెరిగి ఉద్యమ దారులను ఎక్కువ మందికి ఉద్యోగాల నివ్వడానికి ప్రోత్సాహం కలుగుతుంది. కాబట్టి వారు ప్రభుత్వ జోక్యాన్ని ఆర్థిక కలాపాలలో వ్యతిరేకించారు.

సంప్రదాయ వేత్తల ప్రకారం, ప్రభుత్వ వ్యయం నిరుపయోగం. కాబట్టి ప్రభుత్వం పరిమిత పనులకు/విధులకు మాత్రమే ఉపయోగపడుతుంది. జాతీయ సరిహద్దుల రక్షణకు, ప్రజల జీవితానికి, వారి ఆస్తుల రక్షణకు ప్రభుత్వ చర్యలు ఉపయోగపడుతాయి. అంతేకానీ ఆర్థిక వ్యవస్థ ప్రక్రియలకు ప్రయోజనకారిగా ఉండవు. మరొక విధంగా చెప్పాలంటే, ప్రభుత్వం తక్కువ పన్నులతో తక్కువ ఖర్చు పెడుతూ తక్కువ పనులకు పూనుకోవాలి. దీనినే సంప్రదాయ మిత వ్యయకోశ విధానంగా వర్ణించడం జరిగింది.

హాన్సన్ ప్రకారం, సంప్రదాయ వేత్తల సిద్ధాంతంలో రెండు ముఖ్యాంశాలున్నాయి.

(a) ప్రభుత్వ వ్యయాన్ని చాలా తక్కువ పరిమితికి తగ్గించడం,

(b) పన్నుల విధానం ధరలను మితంగా ప్రభావితం చేసే విధంగా ఉండడం.

వారి విధానంలో మరొక ప్రధానాంశం సంతులిత లేదా లోటు బడ్జెట్ ఆర్థిక వ్యవస్థకు హానికరం. మిగులు బడ్జెట్ పన్నురేట్లు అధికంగా కలవని సూచిస్తుంది. కాబట్టి ప్రజల వ్యయ పరిమాణాన్ని తగ్గిస్తుంది, ఆర్థిక వ్యవస్థ ద్వారా దెబ్బ తింటుంది. దీనికి విరుద్ధంగా, లోటు బడ్జెట్ వల్ల ప్రజల రుణం పెరిగి, వడ్డీ అసలు చెల్లించటానికి, పన్నులను పెంచవలసి వస్తుంది. సమతౌల్య బడ్జెట్ మాత్రమే వనరుల పంపిణీకు మార్గదర్శిగా ఉంటుంది.

సంప్రదాయ వాదులు కోశవిధానాన్ని ఈ కింది విధంగా సంక్షిప్త పరిచారు.

1. ప్రభుత్వ ఖర్చు, పన్నులు చాలా తక్కువగా ఉండాలి.
2. ఉత్పత్తిపై పన్ను ప్రభావం కనిష్ఠంగా ఉండాలి.
3. ప్రభుత్వవ్యయం ఆర్థికంగా నిరుపయోగం.
4. ప్రభుత్వం రుణాన్ని సేకరించకూడదు.
5. అసంతులిత బడ్జెట్ వల్ల ప్రభుత్వ వ్యయం నిరుపయోగంగా మారడమేకాకుండా, ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడుతాయి.

వారి సమతౌల్య బడ్జెట్ విధానాన్ని కెన్స్, ఏ.పి. లెర్నర్‌లు తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ జోక్యంలేని స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ ఒడుదొడుకుల గురి అవుతుంది. మాంద్య స్థితిలో తన అసంతులిత (లోటుగల) బడ్జెట్ సమర్థనీయం. గున్నార్ మిర్డాల్ ప్రకారం, వృద్ధి చెందుతున్న - వెనుకబడిన దేశాలకు సంప్రదాయ వాదుల సిద్ధాంతం సహాయపడదు. పేదరిక, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలను వారికోశ విధానం పరిష్కరించలేదు.

ఏమైనప్పటికీ 1930 ప్రాంతం వరకు సంప్రదాయ వాదుల సిద్ధాంతానికి ప్రాబల్యం సమకూరింది. భీకరమాంద్యం 1930 ప్రాంతంలో ఏర్పడి, వారి సిద్ధాంతాల చెల్లుబాటు (Validity) సవాలు చేయడం జరిగింది. వారి సిద్ధాంతాం ఆచరణ ద్వారా ద్రవ్యోల్బణం, ప్రతి ద్రవ్యోల్బణ, నిరుద్యోగిత మొదలయిన సమస్యల పరిష్కరణ సాధ్యపడలేదు.

BRAOU

22.3 ఆధునిక విత్త సిద్ధాంతం (Modern Finance)

సంప్రదాయ వాదుల విత్త సిద్ధాంతం వీగిపోవడంవల్ల, ఆధునిక సిద్ధాంతం రూపొందించడం జరిగింది. ఈ సిద్ధాంతాన్ని తెలుసుకోడానికి ముందు, కోశ విధాన ఉద్దేశాలను తెలుసుకోవడం అవసరం. మస్‌గ్రీవ్ తన పుస్తకంలో ("Theory of Public Finance)" దాని ముఖ్యోద్దేశాలను తెలిపాడు.

1. వనరుల పంపిణీ/కేటాయింపులో సర్దుబాట్లు
2. సంపద, ఆదాయాలలో సర్దుబాట్లు
3. ఆర్థిక స్థిరత్వ సాధన.

ఆధునిక ఆర్థిక వేత్తలైన జె.ఎం.కేన్సు, ఎ.పి.లర్నర్ లు సంప్రదాయ వాదుల సిద్ధాంతాన్ని విమర్శించినట్లు తెలుసుకొన్నాం. సంప్రదాయ వాదులకు విరుద్ధంగా ఆధునిక ఆర్థికవేత్తలకు ప్రభుత్వంపై ప్రగాఢ విశ్వాసం ఉంది. ప్రభుత్వ వ్యయానికి, పన్ను విధానానికి, ఇంకా వీటిద్వారా ప్రభుత్వ జోక్యానికి ఆర్థిక వ్యవస్థను తీర్చి దిద్దటంలో పాత్ర ఉందని గుర్తించారు. వీటి ఆధారంగా కేన్సు, లెర్నర్‌వంటి వారు ముఖ్యంగా లెర్నర్ రూపొందించిన దానిని ప్రమేయ లేదా ఆధునిక విత్త సిధాంతం అంటారు. ఈ సిద్ధాంతం ప్రకారం ప్రభుత్వం ముఖ్యవిధి ఆర్థిక మాంద్యాన్ని, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించి వనరులను సముచితంగా కేటాయించడమే.

ఈ సిద్ధాంతం ప్రకారం సంపూర్ణోద్యోగిత దానంతటదే సమకూరదు. అంటే సంప్రదాయ వాదుల "సప్లమ్ తనకు కావలసిన డిమాండ్‌ను తానే సృష్టించుకొంటుంది" అన్న దానిని అంగీకరించ బడదు. ఆర్థిక వ్యవస్థ స్వయం మార్పులను (automatic adjustments) సాధించుకోలేదు. కేన్సు తెలిసిన ప్రకారం వినియోగదారులు తాను మొత్తం ఆదాయాన్ని ఖర్చు చేయరు, కొంత పొదుపు చేస్తారు. ఆ మేరకు వస్తుసేవల డిమాండ్ తగ్గుతుంది. దానిని పూరించడానికి ప్రైవేట్ పెట్టుబడి ముందుకు రానప్పుడు, ప్రభుత్వం భర్తీ చేయాలి. నిరుద్యోగితను తగ్గించడానికి ఆదాయ, వ్యయాల మధ్యగల తేడాను ప్రభుత్వవ్యయం ద్వారా తొలగించాలి. ప్రభుత్వం తన వ్యయ, పన్ను ఇతర విధానాల ద్వారా ఆటంకాలను తొలగించి వ్యక్తుల కలాపాలకు ప్రోత్సాహం ఇవ్వాలి.

BRAOU

ప్రమేయ విత్త భావనను మొదట జె. ఎం. కేన్సు ప్రతిపాదించినప్పటికీ, దానిని ప్రధానంగా అబ్బాన్ లెర్నర్ అభివృద్ధి పరిచాడు. అభివృద్ధి విత్త కోశ విధానంలో ఈ కింది అంశాలు ఇమిడి ఉంటాయి. ప్రభుత్వ వ్యయం, పన్నులు, అప్పుల సేకరణ, కేటాయింపు ఇంకా, వాటి ప్రభావాలను అభివృద్ధి విత్తం వివరిస్తుంది. ఆర్థిక స్థిరత్వాన్ని సంపూర్ణోద్యోగిత సాధించడానికి కోశవిధానం బడ్జెట్‌లో ఒక ఆయుధం. వీటిని సాధించటానికి, లెర్నర్ కొన్ని నిబంధనలను సూచించాడు.

22.3.1 నిబంధనలు

మొదటి నిబంధన:- ప్రభుత్వ వ్యయాన్ని అదుపుచేయుడానికి సంబంధించినది. ఆర్థిక పరమైన విషయాలలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా ఉండాలి. మార్కెట్‌లో ఉన్న వస్తుసేవలను, వాటి ధరలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వ్యయం చేయాలి. వస్తుసేవల సప్లయ్‌కన్న ప్రభుత్వ వ్యయం అధికంగా, అల్పంగా ఉన్నప్పుడు, వరసగా ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణం ఏర్పడవచ్చు. కాబట్టి మొదటి నిబంధన ప్రకారం, ప్రభుత్వ వ్యయ పరిమాణం, విధానం ఆర్థిక స్థిరత్వానికి అనుకూలంగా ఉండాలి. దీనిని కూడా రెండు రకాలుగా విభజించడం జరుగును.

a) ద్రవ్యోల్బణ స్థితి: ప్రైవేటు వ్యయం అధికంగా ఉందని సూచిస్తుంది. ప్రమేయ విత్తం ప్రకారం దీనిని నియంత్రించటానికి కింది చర్యలు తీసుకోవాలి. కర్చును తగ్గించడం, కొత్త పన్నుల ద్వారా వ్యక్తుల నిధులను ప్రభుత్వానికి తరలించడం, రుణాన్ని సేకరించడం, బ్యాంకుల వడ్డీరేట్లను పెంచి ప్రజల పొదుపును పెంచి, వినియోగాన్ని తగ్గించడం, ప్రభుత్వ ఆధ్వర్యంలోని వస్తుసేవలను అధిక ధరలకు అమ్మడం, కొనుగోలు బడ్జెట్ ప్రతిపాదన, మొదలయిన చర్యలు.

b) ప్రతిద్రవ్యోల్బణం, మాంద్యాలు: స్థితి ప్రజల, ప్రభుత్వ అల్ప వ్యయాన్ని సూచిస్తుంది. ఈ స్థితి నిరుద్యోగాన్ని పెంచుతుంది. వీటిని నివారించటానికి ప్రమేయ విత్తం కింది చర్యలను సూచిస్తుంది. పన్నురేటును తగ్గించడం, వృద్ధాప్య ఇతర పించనులను, సబ్సిడీలను ఎక్కువ చేయడం, వడ్డీరేటును తగ్గించి పొదుపును తగ్గించి వినియోగాన్ని పెంచడం, తీసుకొన్న రుణాలను వాపసు చేయడం, ప్రజో పయోగపనులను (Public works) చేపట్టడం, లోటుబడ్జెట్‌ను కలిగి ఉండడం, మొదలయినవి. వీటి ద్వారా ఆర్థిక స్థిరత్వ సంపూర్ణోద్యోగిత సమకూరుతుంది.

రెండవ నిబంధన:- ఇది ఋణానికి సంబంధించింది. రుణ విధానాన్ని రెండు ఉద్దేశాల సాధనకు ఉపయోగించవచ్చు. అంటే మాంద్య, సంవృద్ధి స్థితులను (Depression, booms) చక్కదిద్దటానికి రుణ విధానం సహకరిస్తుంది. బాండ్లను జారీచేసి ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించి ద్రవ్యోల్బణాన్ని నియంత్రించవచ్చు. మాంద్య స్థితిలో దీనికి విరుద్ధంగా అప్పుతో సహా వడ్డీ చెల్లించి బాండ్లను (రుణపత్రాలను) ప్రభుత్వం క్రమం చేస్తుంది. దీనివల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరిగి, సార్థకమైన డిమాండ్ పెరిగి, ఉత్పత్తి ఉద్యోగితలు పెరుగుతాయి.

మూడవ నిబంధన:- ఇది పన్ను విధానానికి సంబంధించినది. లెర్నర్ ప్రకారం పన్ను ప్రధాన ఉద్దేశం ప్రభుత్వానికి రాబడిని సమకూర్చడం కాదు, ప్రజల కొనుగోలు శక్తిని తగ్గించి, వనరుల పునః పంపిణీకు సహకరించడం. ఈ నిబంధన ప్రకారం పన్ను విధించడం, విధించక పోవడం ముఖ్యంకాదు. ముఖ్యవిషయమేమంటే పన్ను ప్రజల కొనుగోలు శక్తిని ఏవిధంగా ప్రభావితం చేస్తుంది. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల ద్వారా ప్రజల కొనుగోలు శక్తిని ప్రభావితం చేసే వనరుల సముచిత పంపిణీను సాధించడం పన్ను ముఖ్యోద్దేశం.

నాల్గవ నిబంధన:- ఈ నిబంధన కూడా కాలానుగతంగా పునరావృతమయ్యే సంవృద్ధి, మాంద్య స్థితుల నియంత్రణకు సంబంధించింది. ఇది ప్రధానంగా మిగులు, లోటుబడ్జెట్ విధానాలను వివరించి, వాటిని సమయానుకూలంగా ఉపయోగించాలని తెలుపుతుంది.

22.4 వృద్ధి చెందుతున్న దేశాలు-ప్రమేయ విత్తం ఉపయుక్తత-కోశపద్ధతులు

ఆర్. ఎన్. త్రిపాఠి తన పుస్తకం (Public Finance in UDC) లో ప్రమేయ విత్త విధానం వెనుకబడిన ఆర్థిక వ్యవస్థల అభివృద్ధికి సహకరించే కోశ విధానం కాదని తెలిపాడు. ఎందుకంటే ఈ విధానం కేన్సు స్థూల ఆర్థిక పద్ధతిపై ఆధారపడి ఉంది. ఇది నిశ్చల పద్ధతి. దీని ప్రయోజనం వృద్ధి చెందుతున్న దేశాలకు స్వల్పం. (2) సాధారణంగా వెనకబడిన దేశాలలో మాంద్యం లేదా ద్రవ్యోల్బణ నివారణ ప్రధాన సమస్యకాదు, రెండో సమస్య మాత్రమే. మొదటి సమస్య ఆర్థిక ప్రగతిని సాధించడం, (3) ఈ విధానం స్థూల-నిశ్చలత్వానికి (Macro statics) సంబంధించినదికాగా, ఆర్థికాభివృద్ధికి స్థూల-చలనత్వ (Macro-Dynamics) విధానం అవసరం. (4) వృద్ధి చెందుతున్న దేశాలలో పన్ను సాధనం రాబడిని కూడా సమకూర్చే ఒక ముఖ్య మార్గం. కానీ రాబడి సముపార్జనకు ప్రమేయ విత్త విధానం వ్యతిరేకిస్తుంది. కోశ విధానంలోని ముఖ్యమైన కొన్ని పద్ధతులను తెలుసుకొందాం.

BRAOU

22.4.1 బడ్జెట్ విధానం

బడ్జెట్ కోశవిధానానికి ముఖ్య ఆయుధం, బడ్జెట్ విధనానాలు ప్రభుత్వ ఆదాయ, వ్యయాలను క్రమబద్ధం చేయడమే కాకుండా, వాటి మధ్యగల సంభంధాలను తెలుపుతాయి. ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి, బడ్జెట్ సాధనాన్ని కింది విధంగా ఉపయోగించవచ్చు.

22.4.1.1 బడ్జెట్ లోటు-కోశవిధానం-మాంధ్యస్థితి

ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి, లోటు బడ్జెట్ సాధనం ముఖ్యమైనది. లోటుద్వారా ప్రభుత్వ వ్యయం పెరిగితే, లోటుకు రెట్టింపుగా జాతీయాదాయం పెరుగుతుంది. ఉదాహరణకు, ఉపాంత వినియోగ ప్రవృత్తి 2/3 అయితే గుణకం విలువ 3 (గు = 1/1-Mpc, (1/1-2/3)=1/1-/2/3)=1/1/3=3. లోటువల్ల ప్రభుత్వ వ్యయం రూ 100 కోట్లు పెరిగితే జాతీయాదాయం 3x100=300 కోట్లు పెరుగుతుంది. పటం 22.1 ద్వారా ఈ విషయాన్ని వివరించవచ్చు.



పటంలో C వినియోగఫలాన్ని, C+I+g) వరుసగా వినియోగం, పెట్టుబడి, ప్రభుతవ వ్యయాలను తెలుపుతాయి. బడ్జెట్ మార్పు రాకముందు, (g) ప్రభుత్వ వ్యయంవల్ల మొత్తం వ్యయరేఖ (C+I+g) నుంచి (C+I+g) కు పెరుగుతుంది. దీనివల్ల ఆదాయం (y) నుంచి (Y1)కు పెరిగి సమతౌల్యస్థితి E నుంచి E1 కు మారుతుంది. ఆదాయంలో వచ్చిన మార్పు yy1 (=EA=E1A), ప్రభుత్వ వ్యయంలోని మార్పు E1B (g) కన్న అధికంగా ఉంది. BA(E1A-E1B) అనేది వినియోగంలో వచ్చిన పెరుగుదలను సూచిస్తుంది. ఇట్లా బడ్జెట్ లోటు విస్తరాణాత్మకంగా ఉంటూ, జాతీయాదాయంలో వచ్చిన పెరుగుదల YY వాస్తవంగా పెరిగిన ప్రభుత్వ కర్చుకన్నా, ఎక్కువగా (g = E1B) ఉంటుంది.

బడ్జెట్ లోటు ప్రభుత్వ వ్యయంలో మార్పులేకుండా, పన్నులను తగ్గించడం ద్వారా కూడా ఏర్పడవచ్చు. పన్నులను తగ్గించడం ద్వారా, ప్రజల వద్దగల ద్రవ్య పరిమాణం పెరిగి, వారి కొనుగోలు శక్తి వినియోగాలు పెరుగుతాయి. ఇది సమిష్టి డిమాండ్, ఉత్పాదకత, ఉద్యోగితలో పెరుగుదలకు దోహదపడుతుంది. ఈ పరిమాణాన్ని పటం 22.2 ద్వారా తెలుసుకోవచ్చు.



పటంలో 'C' వాస్తవిక వినియోగఫలం. ఒకవేళ EJ పరిమాణం పన్ను విధించినప్పుడు, వినియోగం C కు పెరుగుతుంది. ఆదాయం OY నుంచి OY1 కు పెరుగుతుంది.

అయితే పన్నులు తగ్గించినంత మాత్రాన, తప్పకుండా వినియోగం పెరుగుతుందని చెప్పలేం. వినియోగం కన్నా అధికంగా పొదుపు పెరిగే అవకాశముంది. కాబట్టి ప్రభుత్వం పన్ను మినహాయింపు పద్ధతిని అవలంభిస్తూ, తన వ్యయాన్ని పెంచినట్లయితే వినియోగం పెరగడానికి అవకాశముంది.

22.4.1.2 మిగులు బడ్జెట్ - ద్రవ్యోల్బ స్థితిలో కోశవిధానం

ద్రవ్యోల్బణ స్థితులను అదుపుచేయటానికి మిగులు బడ్జెట్ విధానాన్ని పాటిస్తారు. దీనిని అమలు చేయటానికి పన్నులను పెంచడం లేదా వ్యయాన్ని తగ్గించడం లేదా ఈ రెండూ జరుగుతాయి. దీనివల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. ఇంతకుముందు తెలిసిన పటం 22.1 ఈ విషయాన్ని తెలుపుతుంది.

E1 బిందువు పూర్వసమతౌల్యస్థితిని తెలుపుతుంది. ప్రభుత్వ వ్యయం (g) పరిమాణం తగ్గితే, మొత్తం వ్యయం C+I+g నుంచి (C+I+g) కు తగ్గుతుంది, ప్రస్తుత సమతౌల్యస్థితి E వద్ద ఏర్పడుతుంది. దీనివల్ల ప్రభుత్వ వ్యయం E1B కు తగ్గించడం ద్వారా ఆదాయం OY1 (=AE)>E1B ప్రభుత్వ వ్యయానికన్న అధికం, కారణమేమంటే వినియోగము BA కు తగ్గింది.

మిగులు బడ్జెట్‌ను ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించకుండా, పన్నుల ద్వారా అమలు చేయవచ్చు. పటం 22.3 దీనిని వివరిస్తుంది.



C రేక పన్ను విధింపునకు ముందు వినియోగం ET అనే పన్ను విధిస్తే వినియోగరేఖ C నుంచి కిందికి C1 కు మారుతుంది. ప్రస్తుతం E1 సమతౌల్యస్థితి. దీనివల్ల ఆదాయం OY నుంచి OY1కు తగ్గుతుంది.

22.4.1.3 సమతౌల్య బడ్జెట్ గుణకం

విస్తరణ కోశవిధానంలో సమతౌల్య బడ్జెట్ ఒక అంశం. దీనిలో పన్ను విధింపు, ప్రభుత్వ వ్యయం సమానంగా ఉంటాయి.

BRAOU

22.4.2 పరిపూరక కోశవిధానం (Compensatory Fiscal policy)

ఆర్థిక వ్యవస్థను క్రమంగా సంపూర్ణోద్యోగిత సాధనకై ద్రవ్యోల్బణ, మాంద్యస్థితులను నవరించడం ఈ విధానం ముఖ్యోద్దేశం. ఇది సాధారణంగా దీర్ఘకాలానికి సంబంధించింది. మాంద్య స్థితిలో పన్నురేటు తగ్గించడం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం ద్రవ్యోల్బణ స్థితిలో పన్నురేటును పెంచి ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం ద్వారా వ్యవస్థ క్రమబద్ధీకరించబడుతుంది.

పరిహారిక కోశవిధానంలో మూడు భాగాలున్నాయి.

22.4.2.1 స్వయం సిద్ధి సరళత

దీనిలో ప్రభుత్వ జోక్యం లేకుండా వ్యయ, పన్నుల సర్దుబాటు ద్వారా ఆర్థిక వ్యవస్థ తనంతట తానే క్రమబద్ధం చేసుకొంటుంది. బడ్జెట్‌లో మార్పులు స్వయం సిద్ధంగా ఏర్పడతాయి. కింది పద్ధతుల ద్వారా దీనిని సాధించవచ్చు. ఆదాయపన్ను, ఎక్సైజ్ సుంకం, వృద్ధాప్య, నిరుద్యోగ భృతులు. జాతీయాదాయం తగ్గినప్పుడు, పన్నులు కూడా తగ్గుతాయి. ఈ సమయంలో ప్రభుత్వం కల్పించే నిరుద్యోగ భృతి మొదలయిన సంక్షేమ పథకాల వ్యయం పెరుగుతుంది. వీటి ద్వారా మాంద్యాన్ని తొలగించవచ్చు. జాతీయాదాయం క్రమంగా పెరుగుతున్నప్పుడు పన్నులు కూడా పెరిగి,

ప్రభుత్వ సంక్షేమ పథకాల వ్యయం క్రమంగా తగ్గుతుంది. వీటి ద్వారా స్థిరత్వాన్ని సత్వరంగా సాధించవచ్చు.

పైన తెలిసిన విధానంవల్ల కొన్ని లాభాలున్నాయి. ఈ విధానానికి కొన్ని పరిమితులున్నాయి. దీనివల్ల జాతీయాదాయ, వినియోగాలు అట్టడుగు పడిపోకుండా కాపాడవచ్చు. పరిపాలనా జోక్యాన్ని నివారించవచ్చు. భవిష్యత్ పథకాల ప్రమాదాలను నివారించవచ్చు. స్వల్ప, దీర్ఘకాలి సమస్యలకు ఈ విధానాన్ని వాడవచ్చు. దీని పరిమితులేమంటే, అభివృద్ధి చెందిన దేశాలకు దీనిని వర్తింపచేయడం సాధ్యంకాక పోవచ్చు. పన్ను వ్యాకోచత్వాన్ని సరిగా వివరించలేము. స్థానిక పరిపాలన వ్యవస్థకు, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల విషయాలలో ఈ విధానం పనిచేయదు. కాబట్టి అర్థికవేత్తలు సరళ సూత్రాలను అమలు చేయాలని సూచించారు.

22.4.2.2 సరళమైన మార్పులు

దీనిలో నిర్ణీత సూచీ సంఖ్యల ఆధారంగా పన్నురేట్లు, ప్రభుత్వ వ్యయం మార్పు చేయవచ్చు: అయితే దీనిని అమలు చేయడం చాలా కష్టం. సిద్ధాంతరీత్యా మేలుగా ఉన్నప్పటికీ, వాస్తవరీత్యా సులభతరం కాదు.

22.4.2.3 విచక్షణ క్రియ

దీనిలో విచక్షణాత్మకంగా పన్నులను, ప్రభుత్వ వ్యయాన్ని మార్పు చేస్తారు. దీనిఓ 3 ప్రక్రియలున్నాయి, (1) వ్యయాన్ని స్థిరంగా ఉంచి, పన్నులో మార్పుచేవడం (2) వ్యయాన్ని మార్చి, పన్నులను స్థిరంగా ఉంచడం. (3) వ్యయాన్ని పన్నులను పూరకాలుగా ఉంచడం. మొదటి దానిని ద్రవ్యోల్బణాన్ని నివారించడానికి, రెండోది మాంద్యాన్ని నివారించడానికి వాడవచ్చు. మూడోది మిగతా వాటికన్న మేలైంది. అయితే ఈ పద్ధతికి సంబంధిత భవిష్యత్ ప్రణాళికను చాలా జాగ్రత్తగా రూపొందించాలి. లేకుంటే ఈ పద్ధతి హానికరంగా మారవచ్చు.

BRAOU

22.4.3 ప్రభుత్వ వ్యయం

ప్రభుత్వ వ్యయం రెండు రకాలు- పరిహారక వ్యయం, వ్యయపునరుద్ధరణ.

22.4.3.1 హానికరక వ్యయం

ప్రైవేటు వ్యయంలో క్షీణత ఏర్పడినప్పుడు, ఆలోటును పూడ్చడానికి ప్రభుత్వ వ్యయం తోడ్పడుతుంది. మాంద్య స్థితిలో పరిహారక వ్యయం తోడ్పడుతుంది. పెరిగిన ప్రైవేటు వ్యయాన్ని తగ్గించడానికి, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలి. దీనిని ద్రవ్యోల్బణ స్థితిలో అమలు చేయాలి.

22.4.3.2 ప్రభుత్వ వ్యయ పునరుద్ధరణ (pump priming)

ఆర్థిక వ్యవస్థను వృద్ధి పంధాలోకి తీసుకొని రావడానికి, ఈ పద్ధతిని వాడతారు. ఆర్థిక వ్యవస్థ కొంత సమయం తరవాత తనంతట తానే పురోగమించటానికి ఇది సహాయపడుతుంది.

22.4.4 ప్రత్యక్ష నియంత్రణలు

ఈ విధానం పరిమిత వనరులను సక్రమంగా పంపిణీ చేయటానికి, ధరల స్థిరీకరణకు (Stabilisation) దోహద పడుతుంది. ఇది వినియోగ, పెట్టుబడి దారుల వ్యయాలను ప్రభావితం చేస్తుంది. ప్రత్య నియంత్రణల కొన్ని ఉదాహరణలను తెలుసుకొందాం. ఎగుమతి పన్నులు, లైసెన్సింగ్ విధానం ఏక

స్వామ్య నియంత్రణ, మొదలయినవి. వీటిని సాధారణంగా యుద్ధకాలంలో, పంటలు విఫలమైనప్పుడు, మితిమీరిన ద్రవ్యోల్బణ సమయంలో ఉపయోగిస్తారు.

22.5 కోశవిధానం, సంపూర్ణోద్యోగిత, ఆర్థికాభివృద్ధి

ఈ కింది వివరణలో పన్ను, వ్యయాల ప్రభావాలు ఉద్యోగిత, ఆర్థికాభివృద్ధిపై ఏవిధంగా ఉంటాయో తెలుపడమైంది. వ్యయం (డిమాండ్), ఉత్పత్తి, ధరల మధ్య సంబంధం కింది విధంగా ఉంటుంది. E=Qxp ఇచ్చుట E ద్రవ్యరూపరిలోని స్థూలజాతీయాదాయంలో వ్యయం, Q= మొత్తం ఉత్పత్తి, p=యూనిట్ ధర.

పటం 22.4 లో x అక్షంపై ఉత్పత్తి ఉద్యోగితలను, y అక్షంపై ధర సూచించడమైంది. వీటి మధ్య సంబంధాన్ని e1 రేఖ ద్వారా తెలుపడమైంది. E1, E2, E3 రేఖలు వ్యయాలలో కలిగిన మార్పులను తెలుపుతాయి.



పటం 22.4

పటంలో వ్యయం Eగా ఉన్నప్పుడు, ఉత్పత్తి, OCగా, ధరలు ODగా ఉన్నాయి. వ్యయం E2 కు పెరిగినప్పుడు ఉత్పత్తి OC నుంచి OEకు, ధరలు OD నుంచి OGకు పెరుగుతాయి. కానీ సంపూర్ణోద్యోగిత OF వద్ద ఉంటుంది. OF ను చేరుకోవటానికి, వ్యయం E4 గా, ధరలు OHగా ఉండాలి. కానీ మాంద్యమున్నప్పుడు ధరలు పెరగవు. వ్యయాన్ని తగ్గిస్తే మాంద్య వ్యయాన్ని పెంచితే ద్రవ్యోల్బణం ఏర్పడవచ్చు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఉద్యోగితను పెంచాలి.

22.5.1 కోశవిధానం - అభివృద్ధి చెందుతున్న దేశాలు

కేన్సు కోశవిధానం వృద్ధి చెందిన దేశాలకు వర్తిస్తుంది. ఈ దేశాలలో కోశవిధానాన్ని సంపూర్ణోద్యోగితను సాధించడానికి, వృద్ధిని పెంచడానికి ఉపయోగిస్తారు. కానీ అభివృద్ధి చెందుతున్న దేశాలలలో ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచి తద్వారా ఆర్థిక ప్రగతి సాధనకు కోశవిధానాన్ని ఉపయోగిస్తారు. దీనితోపాటు ఆదాయ పంపిణీలోని వ్యత్యాసాల తగ్గింపుకు కూడా కోశవిధానాన్ని వాడతారు.

అమెరికా నియమించిన ఒక కమిషన్ నివేదిక ప్రకారం, వృద్ధి చెందుతున్న దేశాలలో కోశవిధానం కింది విధులను నిర్వర్తించవలసి ఉంటుంది.

(a) ఆదాయ పంపిణీ వ్యత్యాసాలవల్ల కలిగే చెడు ఫలితాలను సవరించి, స్వదేశీ మార్కెట్‌ను విస్తరింపచేసి, అనవసర దిగుమతులను నియంత్రించడం

(b) ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం,

(c) సరైన నిర్ణయాల ద్వారా వృద్ధిని త్వరితం చేయడం.

(d) పొదుపు, పెట్టుబడులను పెంచడం.

22.6 సారాంశం

1995 సం. నోబెల్ బహుమతి గ్రహీత ఐన లుకాస్, విస్తరణ గుణంగల ద్రవ్యకోశ విధానాలు దేశానికి మేలు చేయకుండా, కీడు చేస్తాయని హేతువాద అంచనాల సిద్ధాంతం (Rational Expectations Theory) ద్వారా కొన్ని దేశాల సాంఖ్యక వివరాలతో నిరూపించాడు.

BRAOU

వ్యక్తులు హేతుబద్ధంగా సమాచారాన్ని ప్రోగుచేసి అంచనాలు వేస్తారని, ముందుగానే ప్రభుత్వ కేంద్ర బ్యాంకు చర్యల ఫలితాలను అంచనా వేస్తారని, వాటివల్ల ప్రభుత్వ కోశ, ద్రవ్య విధానాలు వీగిపోతాయని తెలిపాడు. కాబట్టి సాధ్యమైనంతవరకు ప్రభుత్వ విధానాలను తక్కువగా అమలు చేయాలని సూచించాడు. సమష్టి డిమాండ్ తక్కువగా ఉన్నప్పటికీ, కీన్సు సూచించిన లోటుబడ్జెట్ విధానం స్టాగ్‌ఫ్లేషన్ (Stagflation) గల దేశాలకు వర్తించదనీ, అమలు చేయటం వల్ల అనర్థాలు కలుగుతాయని లుకాస్ కీన్సు సిద్ధాంతాన్ని సోదహరణంగా సవాలు చేశాడు. కాబట్టి కోశవిధానాన్ని తగు మోతాదులో మాత్రమే అమలుచేయాలి. ప్రజల స్వేచ్ఛను తగ్గించే పన్ను విధానం, ఇతర నియంత్రణలు, ఇంకా లోటు రుణ విధానాలను మితిమీరి వాడకూడదని తెలిపాడు. అయితే హేతువాద సిద్ధాంతం, లుకాస్ సూచనలు అన్ని సమయాలలో, అన్ని దేశాలకు ఉపయుక్తం కావు. మార్కెట్ ఆధారిత వ్యవస్థలలో కూడా ప్రభుత్వానికి, దాని కోశవిధానానికి పాత్ర ఉంది. వృద్ధి చెందుతున్న దేశాలకు సంప్రదాయ, హేతువాదుల కోశవిధానం, సూచనలు సహాయం చేయలేవు. ప్రమేయ విత్తవిధానికి ప్రాముఖ్యముంది. అందరు ఒప్పుకొన్న విషయమేమంటే ప్రభుత్వం ఒక పెద్ద ఆటగాడని (ఎక్కువ స్థోమతగల సంస్థ), దాని జోక్యం హేతుబద్ధ అంచనాలస్థితిలో కూడా నిరర్థకంకాదని, వృద్ధిని పెంచడానికి సమతౌల్యవృద్ధిని సాధించడానికి ప్రభుత్వ జోక్యం, కోశ విధానం అవసరం. ప్రమేయ విత్తం ద్వారా వనరుల సక్రమ పంపిణీను సాధించడానికి కొంత అవకాశముంది.

22.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నకు 40 పంక్తులలో సమాధానం వ్రాయుండి.

1. ప్రమేయ విత్తమంటే ఏమిటి? వ్యాపార చక్రాలను నిరోధించడానికి, ఆర్థిక వృద్ధిని సక్రమ వనరుల కేటాయింపు ద్వారా సాధించడానికి ప్రమేయ విత్త విధానం ఏ విధంగా తోడ్పడుతుంది?

22.8 పదకోశం

Functional/Modern Finance	:	ప్రమేయ/ఆధునిక విత్తం
Stabilisation	:	స్థిరీకరణ
Validity	:	ఉనికి, అమలు, చెల్లుబాటు
Anti-cyclical Policy	:	ప్రతికూల వ్యాపార చక్రాల విధానం
Stagflation	:	ఒకే సమయంలో అధిక నిరుద్యోగిత, అధిక ద్రవ్యోల్బణం
Development Finance	:	అభివృద్ధి విత్తం
Automatic	:	స్వయం చాలకంగా
Transfer Expenditure	:	బదిలీ వ్యయం
Unemployment Old age doles	:	నిరుద్యోగ, వృద్ధాప్య భృతులు
Booms & Depressions	:	సంవృద్ధి, మాంద్య స్థితులు
Budget Multiplier	:	బడ్జెట్ గుణకం
Rational Expectations	:	హేతువాద అంచనాలు
Solution	:	సాధన, పరిష్కారం
Laissia faire	:	స్వేచ్ఛావాదం
glut	:	మితిమీరిన, అధిక ఉత్పత్తి
Adjustments	:	సర్దుబాటు
Interference	:	జోక్యం
Compensetory Fiscal policy	:	పరిహారక కోశవిధానం
Built-in-Flexibility	:	స్వయం సిద్ధ సరళత

BRAOU

Limitations	:	పరిమితులు, నష్టాలు
Pump - priming	:	పునరుధరణ

22.9 సంప్రదింపు గ్రంథాలు

1. Ra Murgrave : **"Theory of Public Finance"**

2. BP Tyagi, : **"Public Finance (1711 edn.)"**. Jai prakash Nath Publications.

రచయిత : ఆచార్య జి. చంద్రశేఖరరావు

SIMs & PR by Dr. B.S. Rao

- - - -

BRAOU

భాగం-23 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విత్తం

విషయక్రమం

23.0 లక్ష్యాలు

23.1 పరిచయం

23.2 రెవిన్యూ రాబడులు

23.2.1 పన్ను రాబడులు

23.2.1.1 రాష్ట్రాల సొంత పన్ను రాబడులు

23.2.1.2 కేంద్రపన్నులలో వాటా

23.2.2 పన్నేతర రాబడి

23.2.2.1 రాష్ట్రాల సొంతరాబడి

23.2.2.2 కేంద్ర ప్రభుత్వం సహాయక గ్రాంట్లు

23.3 రెవిన్యూ ఖాతా వ్యయాలు

23.3.1 అభివృద్ధి వ్యయం

23.3.2 అభివృద్ధేతర వ్యయం

23.3.3 మూలధన బడ్జెట్

23.4 వివిధ సొంత పన్నుల వ్యక్తిగత వాటాలు

23.5 కేంద్ర పన్నులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వాటా

23.6 వ్యయాలు వివరాలు

23.7 సహాయ గ్రాంట్లు

23.8 కేంద్ర ప్రభుత్వ ఋణాలు

23.9 సారాంశం

23.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

23.11 పదకోశం

23.12 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

23.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏయే మార్గాల ద్వారా వనరులను సమకూర్చుకొని, ఏఏ అంశాలపై వ్యయం చేస్తుందనేది, ఏమేరకు రుణ పరిమాణం వుంటుందో అనే విషయాన్ని విశ్లేషిస్తారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రాబడులు, వ్యయాలు; రుణాలు, కాలక్రమంలో మార్పుచెందుతున్న విషయాన్ని. దత్తంశాల ద్వారా చర్చిస్తారు.

23.1 పరిచయం

నేటి ప్రభుత్వాలకు ముఖ్యంగా రెండు లక్ష్యాలు ఉన్నాయి. అత్యధిక ఆర్థికాభివృద్ధి రేటును సాధించడము, వస్తువులకు గరిష్ఠ సంక్షేమం కలగజేయడము. కాబట్టి రోజు -రోజుకు ప్రభుత్వాల వ్యయాలు పెరుగుతున్నాయి. దీనికి తగు రీతిలో ప్రభుత్వ రాబడులు పెరగవలసిన అవసరముంది. భారతదేశ విత్త విధానం, సమాఖ్య గుణం ఉన్నటువంటిది. అంటే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు స్వతంత్రంగా పన్నులు విధించే అధికారాలున్నవి. భారత రాజ్యాంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధులను, అధికారాలను, విత్త వనరులను స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

1950 వ సంవత్సరం నుంచి, రాష్ట్ర ప్రభుత్వాల విత్తం గురించి దత్తాంశాలు అందుబాటులో ఉన్నవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నవంబర్, 1, 1956 న ఏర్పడింది. కానీ విత్త నిర్వహణలో చెప్పుకోతగ్గ నిర్మాణాత్మక మార్పులు జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యయానికి సరిపోయే రాబడులను సమకూర్చలేక పోతున్నవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విత్తాన్ని క్రింది క్రమంలో తెలుసుకొందాం.

(1) ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమీక్ష

(2) రెవిన్యూ పద్దులో రాబడులు

(3) రెవిన్యూ పద్దులో వ్యయాలు

(4) మూలధన పద్దులో రాబడులు

(5) మూలధన పద్దులో వ్యయాలు

(6) బడ్జెట్‌లో మిగులు, కొరత

అర్థవంతమైన చర్చకు ప్రతి బడ్జెట్‌లోను, రెండు భాగాలలో విభజించవచ్చు. (A) రెవిన్యూ బడ్జెట్ (B) మూలధన బడ్జెట్

రెవిన్యూ బడ్జెట్‌లోని రాబడులను తిరిగి చెల్లించే అవసరం ఉండదు. ఉదాహరణకు, పన్నులు, పన్నేతర రాబడులు. అదే విధంగా రెవిన్యూ బడ్జెట్ చేసిన వ్యయాల వల్ల ఎలాంటి రాబడిని ప్రభుత్వం సాధారణంగా తిరిగి పొందలేదు. ఉదాహరణకు, రక్షణ వ్యయాలు, బదిలీ చెల్లింపులు, వడ్డీ

BRAOU

చెల్లింపులు మొదలగునవి. రెవిన్యూ వ్యయం ద్వారా ప్రజలకు ప్రస్తుత స్థాయి సేవలను ప్రభుత్వం అందజేస్తుంది.

మూలధన బడ్జెట్ లో తెలిపిన రాబడులలో ప్రధానమైనవి రుణాలు. వీటని తిరిగి చెల్లించవలసి ఉంటుంది. మూలధన బడ్జెట్‌లో తెలిపిన వ్యయాలవల్ల ప్రజలకు అదనంగా సేవలు లేదా ప్రతిఫలం లభిస్తుంది. ఉదాహరణకు అభివృద్ధి పథకాలపై ఖర్చు, వీటి వివరాలను తెలుసుకొందాం.

23.2 రెవిన్యూ రాబడులు

ఈ రెవిన్యూ రాబడులను రెండు రకాలుగా విభజించవచ్చును. ఒకటి పన్నులు రాబడులు రెండవది పన్నేతర రాబడులు

23.2.1 పన్ను రాబడులు

ఇవి రెండు రకాలు. రాష్ట్రాల సొంత పన్ను రాబడులు, కేంద్రం పన్నులలో వాటా.

23.2.1.1 రాష్ట్రాల సొంత పన్ను రాబడులు

రాజ్యాంగం ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వాలు కింది పన్నులను విధించి, వసూలు చేసుకొని, వినియోగించుకోవచ్చు.

భూమిశిస్తు, వ్యవసాయ ఆదాయంపై పన్ను, వ్యవసాయ - భూముల వారసత్వ బదిలీలపై పన్ను, వ్యవసాయ భూముల సంపదపై పన్ను, భూములు, భవనాలపై పన్ను, ఖనిజ హక్కులపై పన్ను, మత్తు మందులు, సారాయిపై విధించే ఎక్సైజ్ సుంకాలు, వస్తువుల అమ్మకం, కొనుగోళ్ళపై విధించే పన్ను, స్థానిక మార్కెట్లలోకి ప్రవేశించే వస్తువులపై పన్ను, విద్యుత్ వినియోగం, అమ్మకం పై పన్ను, పశువులపై, పడవలపై పన్ను, రోడ్ల, అంతర్గత జలమార్గాల ద్వారా కొనిపోయే వస్తువులపైన, ప్రయాణీకులపైన పన్నులు, వినోదం, పందాలు, విలాసాలపైన పన్ను, వృత్తి, వ్యాపార, ఉద్యోగులపై పన్ను, రహదారి పన్ను (Toll tax), తలసరి పన్ను (Capitation tax), ప్రకటనల పన్ను, వాహనాలపన్ను..

వీటిలో భూమిశిస్తు, వ్యవసాయ సంపద, వ్యవసాయ ఆస్తుల వారసత్వం, వృత్తి పన్నులు, ప్రత్యక్ష సుంకాలు మిగిలినవి పరోక్ష పన్నులు

23.2.1.2 కేంద్ర పన్నులలో వాటా

రాజ్యాంగం ప్రకారం కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే కొన్ని రకాల పన్నులలో రాష్ట్రాలకు వాటా ఉంది. ఉదాహరణకు ఆదాయం పన్ను, కేంద్ర ఎక్సైజ్ సుంకాలు, మొదలయినవి. కేంద్ర-రాష్ట్రాల మధ్య ఏ నిష్పత్తిలో కేటాయించాలి, రాష్ట్రాలకు లభించిన వాటాను, ఏపద్ధతి ద్వారా వివిధ రాష్ట్రాల మధ్య పంచాలో విత్త కమీషన్ సూచిస్తుంది.

23.2.2 పన్నేతర రాబడి (Non-Tax Revenue)

ఈ పన్నేతర రాబడిని కూడా రెండు రకాలుగా విభజించవచ్చును. మొదటిది రాష్ట్రాల సొంత రాబడి, రెండవది కేంద్రప్రభుత్వం నుంచి లభించే సహాయక గ్రాంట్లు.

BRAOU

22.2.3.1 రాష్ట్రాల సొంత రాబడి

ఇవి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అప్పులపై వచ్చే వడ్డీ రాబడి. సామాన్య సేవలవల్ల లభించే రాబడులు: సాంఘిక, ఆర్థిక, సామాజిక సేవలవల్ల లభించే రాబడులు.

22.2.3.2 కేంద్రప్రభుత్వం నుంచి లభించే సహాయక గ్రాంట్లు

ఇవి ఎన్నో రకాలుగా ఉన్నవి. ఉదాహరణకు, విత సంఘం సూచించే సహాయక గ్రాంట్లు, ప్రణాళికా సంఘం సూచించే సహాయక గ్రాంట్లు మొదలగునవి.

సామాన్యంగా పన్నురాబడి అధికంగానూ, పన్నేతర రాబడి అల్పంగానూ ఉంటాయి. కింది పట్టిక ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పన్నురాబడి, పన్నేతర రాబడి గురించి వివరంగా తెలుసుకొందాం.

పట్టిక 23.1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పన్ను, పన్నేతర రాబడులు రెవిన్యూ పద్ధతి

(రూ. కోట్లు)

సంవత్సరం	పన్నురాబడి (1)	పన్నుకాని రాబడి (2)	మొత్తంరాబడి (3=1+2)
1980-81	878 (69)	387 (31)	1265 (100)
1981-82	1036 (71)	430 (29)	1466 (100)
1982-83	1669 (70)	580 (30)	1954 (100)
1983-84	1374 (70)	580 (30)	1954 (100)
1984-85	1622 (71)	672 (29)	2294 (100)
1985-86	2020 (73)	753 (27)	2773 (100)
1986-87	2216 (73)	840 (27)	3956 (100)
1987-88	2551 (73)	927 (27)	3478 (100)
1988-89	2934 (69)	1345 (31)	4279 (100)
1989-90	3224 (72)	1280 (28)	4504 (100)
1990-91	3794 (71)	1553 (29)	5347 (100)
1991-92	4351 (69)	1931 (31)	6282 (100)
1992-93	4935 (70)	2389 (31)	7067 (100)
1993-94	5403 (69)	2389 (31)	7792 (100)
1994-95	5679 (69)	2541 (31)	8220 (100)

మూలం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ బడ్జెట్లు

గమనిక : బ్రాకెట్లలోని అంకెలు శాతాలు

పై పట్టిక ద్వారా మీరు ఒక ముఖ్య విషయాన్ని గమనించవచ్చు. 1980-81 నుంచి 1994-85 వరకు దత్తాంశాలను పరిశీలిస్తే, ఇంచుమించుగా 70 శాతం రెవిన్యూ రాబడులను, ఆంధ్రప్రదేశ్

BRAOU

రాష్ట్ర ప్రభుత్వం పన్నుల నుంచి పొందుచున్నట్లు తెలుస్తుంది. పన్నేతర రాబడడి ఇంచుమించు 30 శాతంగా ఉంది. అప్పుడప్పుడు ఈ భాగంలో మార్పులున్నప్పటికీ, అది నామమాత్రమే. అంటే రెవిన్యూ పద్దులో ముఖ్య రాబడి పన్నుల వల్లనే సంక్రమిస్తుంది.

23.3 రెవిన్యూ ఖాతా వ్యయాలు

ఇంతవరకు రాబడి వివరాలను తెలుసుకొన్నాం, రెవిన్యూ పద్దులోని వ్యయాల గురించి ప్రస్తుతం పరిశీలిద్దాం. రెవిన్యూ వ్యయాలు రెండు రకాలు. అభివృద్ధి వ్యయం, అభివృద్ధేతర వ్యయం.

23.3.1 అభివృద్ధి వ్యయం

దీనిని రెండు రకాలుగా విభజించవచ్చు.

(a) **సాంఘిక, సామాజిక సేవలపై వ్యయాలు:** ఉదాహరణకు, విద్య, కళలు, సాంస్కృతిక కలాపాలు, ఆరోగ్యం, ప్రకృతి వైపరీత్యాలు మొదలయినవి.

(b) **ఆర్థిక సేవలపై వ్యయం:** ఉదాహరణకు, వ్యవసాయ విద్యుత్ పథకాలకు సహకారం, నీటి పారుదల, పరిశ్రమలు మొదలయినవి.

23.3.2 అభివృద్ధేతర వ్యయం

దీనిలో సాధారణ సేవలపై చేయు వ్యయాన్ని తెలపవచ్చు. ఉదాహరణకు - ప్రభుత్వం రుణాలపై చెల్లించేవడ్డీ, సాధారణ పరిపాలనపై చేసే వ్యయం, ప్రభుత్వ విభాగాలను నిర్వహించటం, పన్నుల వసూలు చేయటానికి చేసే వ్యయం మొదలయినవి ముఖ్యమైనవి.

రెవిన్యూ పద్దు రాబడి, వ్యయాలను, వాటిమధ్య అంతరాన్ని కింది పట్టిక 23.2 ద్వారా తెలుసుకొందాం.

BRAOU

23.2 పట్టిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ బడ్జెట్ వివరాలు

(రూ. కోట్లు)

సంవత్సరం	రాబడులు	వ్యయాలు	మిగులు/లోటు
1980-81	1265	1161	(-) 104
1981-82	1466	1386	(+) 80
1982-83	1639	1507	(+) 132
1983-84	1953	2042	(-) 69
1984-85	2294	2463	(-) 169
1985-86	2273	2781	(-) 8
1986-87	3056	3245	(-) 189
1987-88	3478	3441	(+) 37

సంవత్సరం	రాబడులు	వ్యయాలు	మిగులు/లోటు
1988-89	4279	4246	(+) 33
1989-90	4504	4862	(-) 358
1990-91	5347	5505	(-) 158
1991-92	6282	6452	(-) 170
1992-93	7066	7190	(-) 124
1993-94	7792	8079	(-) 287
1994-95	8221	8964	(-) 743

మూలం : కరెన్సీ - ఫైనాన్స్ నివేదికలు, భారత రిజర్వ్ బ్యాంకు నివేదికలు

పై పట్టిక ద్వారా మనం కొన్ని ముఖ్య విషయాలను గమనించవచ్చు.

1. పట్టికలో తెలిపిన 15 సంవత్సరాల కాలంలో ఎక్కువ సంవత్సరాలలో రెవిన్యూ బడ్జెట్లు లోటు బడ్జెట్ లు.
2. ప్రారంభంలో (1980-83) వరకు రెవిన్యూ పద్దులో మిగులు ఉంది. రెవిన్యూ పద్దులో మిగులు ఉండటం అవసరమని ఆర్థికవేత్తలు తెలిపారు.
3. 1980-81 నుంచి 1994-95 వరకు రెవిన్యూ రాబడులు, వ్యయాలు ఇంచుమించుగా 7 రెట్లు పెరిగాయి.

23.3.2 మూలధన బడ్జెట్

ఇప్పుడు మనం మూలధన బడ్జెట్ గురించి వివరంగా తెలుసుకొందాం. కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల కిచ్చే రుణాలు, మార్కెట్ రుణాలు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి తీసుకొన్న ఋణాలు అంటే భారత జీవిత భీమా సంస్థ, భారత స్టేట్ బ్యాంక్, రిజర్వ్ బ్యాంకుల నుంచి తీసుకొన్న రుణాలు, రాష్ట్ర ప్రభుత్వ వివిధ సంస్థలకు ఇదువరకిచ్చి వసూలు చేసుకొన్న అడ్వాన్సులు, మూలధన ఖాతా రాబడులలో చూపడమవుతుంది.

రుణాలను తిరిగి చెల్లించడం, వివిధ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం, ఇచ్చే రుణాలు, పథకాలపై చేసే వ్యయం మొదలయినవి. మూలధన బడ్జెట్ ఖాతాలో చూపుతారు. ఇలాంటి విషయాలను అంటే మూలధన ఖాతాలోని రాబడి, వ్యయాలు, మిగులు, కొరతల దత్తాంశాలను పట్టిక 23.3 ద్వారా తెలుసుకోవచ్చు.

BRAOU

పట్టిక 23.3 మూలధనఖాతారాబడి, వ్యయాలు- మిగులు, కొరత (రూ. కోట్లు)

సంవత్సరం	రాబడి (1)	వ్యయాలు (2)	మిగులు/లోటు (3)
1980-81	450	565	(-) 115
1981-82	638	692	(-) 54
1982-83	812	896	(-) 84
1983-84	869	834	(+) 35
1984-85	1660	1519	(+) 141
1985-86	1382	1349	(+) 33
1986-87	1376	1173	(+) 203
1987-88	1275	1303	(-) 28
1988-89	912	982	(-) 70
1989-90	1263	1009	(+) 254
1990-91	12961	12740	(+) 221
1991-92	15251	15107	(+) 144
1992-93	1937	1793	(+) 144
1993-94	1876	1710	(+) 166
1994-95	2418	1901	(+) 517

మూలం : కరెన్సీ - ఫైనాన్స్ నివేదికలు, భారత రిజర్వ్ బ్యాంకు నివేదికలు

BRAOU

మూలధన బడ్జెట్‌లో చాలా సంవత్సరాలలో మిగులు ఏర్పడింది. మూలధన రాబడులు ఇంచు మించుగా 15 సంవత్సరాల కాలంలో (1980-95 వరకు) 5 రెట్లు పెరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ బడ్జెట్, మూలధన బడ్జెట్ కంటే అధికంగా ఉండటమేగాక, 15 సంవత్సరాల కాలంలో రెవిన్యూ బడ్జెట్, మూలధన బడ్జెట్ కంటే ఎక్కువ రేటులో పెరిగింది.

రెవిన్యూ, మూలదన బడ్జెట్‌లను కలిపితే రాష్ట్ర ప్రభుత్వ మొత్తం బడ్జెట్ తెలుస్తుంది. అంటే పట్టికలను 23.2, 23.3 కలిపినప్పుడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమగ్ర బడ్జెట్ స్వభావం తెలుస్తుంది. కింది పట్టిక 23.4 రెండు పద్దులలో ఏర్పడిన మిగులు/కొరతలను విడివిడిగా తెలిపినా వాటి మిగులు/కొరతలను వివరిస్తుంది.

23.4 పట్టిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మిగులు, లోటు

(రూ. కోట్లు)

సంవత్సరం	రెవిన్యూ ఖాతాలో మిగులు/లోటు	మూలధన ఖాతాలో మిగులు/లోటు	సమిష్టి బడ్జెట్ మిగులు/లోటు
1980-81	(+) 103	(-) 116	(-) 13
1981-82	(+) 80	(-) 54	(+) 26
1982-83	(+) 133	(-) 84	(-) 49
1983-84	(+) 89	(+) 35	(-) 54
1984-85	(-) 169	(+) 140	(-) 29
1985-86	(-) 7	(+) 32	(+) 25
1986-87	(+) 188	(+) 203	(+) 15
1987-88	(+) 37	(-) 28	(+) 9
1988-89	(+) 33	(-) 70	(-) 37
1989-90	(-) 357	(+) 254	(-) 103
1990-91	(-) 158	(+) 221	(+) 63
1991-92	(-) 170	(+) 144	(-) 26
1992-93	(-) 124	(+) 144	(+) 20
1993-94	(-) 287	(+166) 70	(-) 121
1994-95	(-) 743	(+) 517	(-) 226

మూలం : పట్టికలు 23.2, 23.3 వలే

BRAOU

పై పట్టిక ద్వారా ఒక ముఖ్య విషయాన్ని గమనించవచ్చు. మూలధన పద్దు మిగులు, రెవిన్యూ ఖాతాలోటు కంటే అధికంగా ఉంది. మూలధన బడ్జెట్ సాధారణంగా హెచ్చుస్థాయిలో ఉంటే, దానిని అభివృద్ధికి చిహ్నంగా భావించవచ్చు. కానీ రెవిన్యూ ఖాతాలోని లోటును తీర్చటానికి మూలధనం మిగులును ఉపయోగిస్తే అభివృద్ధి కుంటుపడుతుంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ ఖాతాలో మిగులును సాధించి, మూలధనం ఖాతాలో అధిక వ్యయం జరిగేటట్లు చర్యలు తీసుకొనడం అవసరం.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ముఖ్యాంశాలను స్థూలంగా పరిశీలించాం. ప్రస్తుతం వివిధ రకాల పన్నుల రాబడి, వాటాలను అర్థం చేసుకొందాం.

23.4 వివిధ సొంత పన్నుల వ్యక్తిగత వాటాలు

రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక పన్నురాబడి వస్తువులపై విధించే పన్నులవల్ల (Commodity taxation) సమకూరుతున్నాయి. వీటిలో ముఖ్యమైనవి రాష్ట్ర ఎక్సైజ్‌లు, అమ్మకం పన్ను, వాహనాలపై పన్ను వస్తువుల, ప్రయాణీకుల పన్నులు, విద్యుత్‌పై, అమ్మకం సుంకం, వినోదపన్ను (Entertainment) వ్యవసాయ సంబంధిత ప్రత్యక్ష పన్నులు రాష్ట్ర ప్రభుత్వానికి కొంత రాబడిని సమకూరుస్తాయి. అయితే వాటిపాత్ర అతి స్వల్పం. ఈ విషయాలను దత్తాంశాల ద్వారా కింది పట్టిక 23.5 సమీక్షిస్తుంది.

23.5 పట్టిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్నుల వ్యక్తిగత వాటాలు (శాతంలో)

క్రమ సంఖ్య	వివరాలు	1980 - 81	1981 - 82	1982 - 83	1983 - 84	1984 - 85	1985 - 86	1986 - 87	1987 - 88	1988 - 89	1989 - 90
		(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)
I	వ్యవసాయ ఆదాయం పన్ను	–	–	–	–	–	–	–	0.6	0.9	0.9
II	ఆస్తుల మూలధన లావాదేవీల పన్నులు	11.8	10.8	8.8	6.3	6.1	6.4	5.7	6.1	7.2	6.3
	(a) భూమిశిస్తు	5.6	4.9	3.2	1.5	1.5	1.5	0.8	0.9	2.0	1.1
	(b) స్టాంపుడ్యూటీ రిజిస్ట్రేషన్	6.1	5.8	5.5	4.7	4.5	4.8	4.8	0.9	5.0	5.0
	(c) స్థిర ఆస్తులపన్ను	0.1	0.1	0.1	0.1	0.1	1.2	0.1	0.1	0.2	0.2
III	వస్తువుల, సేవల పన్ను	88.3	89.3	91.3	93.8	93.9	93.6	94.3	93.4	91.8	92.8
	(a) స్టేట్ ఎక్సైజ్	26.29	27.65	29.13	29.26	29.9	29.0	28.73	27.41	26.61	27.4
	(b) అమ్మకంపన్ను	48.5	49.2	50.3	52.1	52.1	52.9	51.5	53.4	52.2	52.8
	(c) వాహనాలపన్ను	9.1	8.2	8.0	8.3	7.9	7.8	8.2	7.9	7.9	7.7
	(d) వస్తువుల ప్రయాణీకుల రవాణాపైన	–	–	–	–	–	–	–	0.05	0.31	0.3
	(e) విద్యుత్తుపై పన్నులు, సుంకాలు	0.1	0.03	0.04	0.03	0.1	0.4	2.6	1.6	1.6	1.5
	(f) విలాసాలపై పన్ను.	4.3	4.2	3.8	3.9	3.8	-	2.9	2.7	2.4	2.3
	(g) ఇతర పన్నులు	0.01	–	0.06	0.12	0.06	0.35	0.33	0.41	0.01	0.85
IV	రాష్ట్రం మొత్తం స్వంతపన్నులు (I+II+III)	100	100	100	100	100	100	100	100	100	100

మూలం : కరెన్సీ, ఫైనాన్స్ నివేదికలు - భారత రిజర్వ్ బ్యాంక్

పట్టిక 23.5 ద్వారా కొన్ని ముఖ్య విషయాలను గమనించవచ్చు. రాష్ట్రానికి అత్యధిక రాబడి, ఇంచుమించు సగానికంటే ఎక్కువ. అమ్మకం పన్ను ద్వారా లభిస్తున్నది. భూమిశిస్తు ద్వారా వచ్చే రాబడి క్షీణిస్తుంది. వాహనాలపై వచ్చే పన్నురాబడి వాటా, మొత్తం రాబడిలో ఇంచుమించుగా స్థిరంగా ఉంది. విలాసాల పన్ను రాబడి తగ్గుతున్నది. ఈ పరిశీలన ఆధారంగా విలాసాల పన్నురాబడి తగ్గుతున్నది. ఈ పరిశీలన ఆధారంగా విలాసాల పన్నురాబడి పెంచడానికి, ప్రభుత్వానికి ఎంతో అవకాశముంది.

BRAOU

23.5 కేంద్ర పన్నులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వాటా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో ఆదాయం లభిస్తుంది. కాబట్టి రాష్ట్ర ఆదాయానికి, కేంద్ర పన్నుల వాటాను పరిశీలించడం అవసరం. రాజ్యాంగం ప్రకారం, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని పన్నుల రాబడిలో వాటా ఇస్తుంది. ఇంతేకాకుండా పన్నేతర వనరులుగా సహాయక గ్రాంట్లను కూడా అందజేస్తుంది. ప్రణాళికా సంఘం కూడా రాష్ట్రానికి ప్రణాళికా సహాయక గ్రాంట్లను మంజూరు చేస్తుంది.

రాష్ట్రాల రెవిన్యూ పద్దు రాబడిలో, కేంద్రం విధించి, వసూలు చేసిన పన్ను రాబడిలో కొంత మొత్తాన్ని రాష్ట్రాలకు బదిలీ చేయబడుతుందని ఇంతకు ముందు తెలుసుకొన్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సంక్రమించిన ఇట్లాంటి రాబడి వివరాలను పట్టిక 23.6 తెలుపుతుంది.

23.6 పట్టిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రపన్నుల ద్వారా సమకూరిన రాబడి

(రూ. కోట్లు)

సంవత్సరం	ఆదాయం పన్నులో వాటా (1)	ఆస్తుల సుంకాలలో వాటా (2)	కేంద్ర ఎక్సైజ్ సుంకాలలో వాటా	మొత్తం (4=1+2+3)
1980-81	80.4	1.27	214	295.2
1981-82	81.8	1.22	25.4	33.5
1982-83	90.7	1.07	269.1	360.9
1983-84	94.00	1.93	312.3	408.3
1984-85	98.8	2.49	347.2	448.5
1985-86	151.2	2.14	428.2	581.6
1986-87	176.8	1.16	479.1	657.1
1987-88	211.1	0.61	521.6	723.1
1988-89	224	0.03	588.3	812.2
1989-90	210.8	--	630.3	894.4
1990-95	--	--	--	7239.2
1995-2000 (అంచనా)	--	--	--	18081.5

మూలం : విత్త సంఘాల నివేదికలు

కాలక్రమేణా ఆంధ్రప్రదేశ్‌తో సహా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర పన్నుల నుండి అధిక మొత్తంలో సహాయాన్ని పొందుతున్నప్పటికీ సంతృప్తికరంగా రాబడి లభించడం లేదు. పన్నుల వాటా కాకుండా సహాయ గ్రాంట్లు, రుణాలు కూడా ఇచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతలు పెరగడం

BRAOU

అవి ఎక్కువ వ్యయం చేయవలసి రావడం, వాటి ఆదాయం అనుకొన్న రీతిలో పెరగకపోవడం మొదలయిన కారణాల వల్ల, కాలం గడచినాకొద్దీ, రాష్ట్రాలు తమ అవసరాలను తీర్చుకొనడానికి కేంద్రంపై ఆధారపడడం శోచనీయం. కేంద్ర, రాష్ట్ర విత్త విధానాలలో, విత్త సంబంధాలలో పరిమాణాత్మకమైన శాశ్వతమైన మార్పులు అవసరం.

23.6 వ్యయాల వివరాలు

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధాయానికి సంబంధించిన కొన్ని వివరాలను తెలుకొన్నాం. ఇప్పుడు ముఖ్యమైన వ్యయాల వివరాలను తెలుసుకొందాం. వ్యయాలు రెండు రకాలని ఇదివరకే తెలుసుకొన్నాం. వీటిని రెవిన్యూ వ్యయంగా, మూలధన వ్యయంగా గుర్తించాం.

రెవిన్యూ వ్యయాలు ముఖ్యంగా నాలుగు రకాలు: సాధారణ సేవలు; సాంఘిక, సామాజిక సేవలు; ఆర్థిక సేవలు, సహాయక గ్రాంట్లు, ఇతర చెల్లింపులు.

I. సాధారణ సేవలు; ఇవి అయిదు రకాలు

(a) రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు (b) కోశసేవలు (c) వడ్డీచెల్లింపులు (d) పరిపాలనా సేవలు (e) ఫించన్లు, ఇతర సేవలు

II. సాంఘిక, సామాజిక సేవలు అయిదు రకాలుగా విభజించడం జరుగుతుంది.

(a) విద్య, ఆటలు, కళలు, సాంస్కృతిక వ్యవహారాలు

(b) ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం

(c) షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన వర్గాల సంక్షేమం

(d) సాంఘిక సంక్షేమం, పౌష్టికాహారం

(e) నీటి సరఫరా, పరిశుభ్రత (Sanitation) గృహకల్పన, పట్టణీకరణ

(f) సమాచారం, ప్రసారాలు

(g) శ్రామికుల సంక్షేమం

III. ఆర్థిక సేవలు

వీటిని ఎనిమిది భాగాలలో విభజించవచ్చు.

(a) వ్యవసాయము, వాటి అనుబంధపనులు

(b) గ్రామ ప్రాంతాల అభివృద్ధి

(c) నీటిపారుదల, వరదల నివారణ

(d) ఇంధనం

(e) పరిశ్రమలు, ఖనిజాలు

(f) రవాణా

(g) శాస్త్ర, సాంకేతిక వాతావరణం

BRAOU

కాలక్రమేణా మారుతోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి అధికంగా, సిక్కిం రాష్ట్రానికి స్వల్పంగా రుణాలు లభించాయి. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన రుణాలు, ఉత్తరప్రదేశ్ కిచ్చిన రుణాలలో సగం కంటే తక్కువగానూ, సిక్కిం కిచ్చిన రుణాలకంటే అయిదురెట్లు అధికంగానూ ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ కిచ్చిన రుణాల శాతం, ఆరవ, ఏడవ ప్రణాళికలలో ఇంచుమించు సమానంగా

(h) ఇతరాలు

IV. సహాయక గ్రాంట్లు, ఇతర చెల్లింపులు

ఇవి వ్యయ పరంగా చిన్న పద్దులు

మూలధన ఖాతా వ్యయం:- దీనిలో నాలుగు ముఖ్య పద్దులున్నాయి.

(1) నికర మూలధన వ్యయం

(2) ప్రభుత్వ ఋణాన్ని తిరిగి చెల్లించటం

పట్టిక 24.1 కేంద్ర-రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల రెవిన్యూఖాతాలో వ్యయాలు

(రూ. కోట్లు)

క్రమ సంఖ్య	ప్రభుత్వం	1980-81	1989-90	1990-91	1991-92	1992-93	1993-94 సవరించిన అంచనాలు	1994-95 (బడ్జెట్ అంచనాలు)
I	మొత్తం వ్యయం కేంద్ర, రాష్ట్ర కేంద్రపాలిత ప్రభుత్వాలు	36845 (100)	158-107 (100)	176548 (100)	199370 (100)	261224 (100)	261224 (100)	294960 (100)
I	కేంద్ర ప్రభుత్వ వ్యయం	22495 (61)	95049 (60)	104973 (59)	112731 (57)	125927 (48)	149521 (57)	159743 (54)
III	రాష్ట్ర,. కేంద్ర పాలిత ప్రభుత్వ వ్యయం	144350 (39)	63058 (40)	716575 (41)	86639 (43)	135297 (52)	111703 (43)	136215 (46)

మూలం : ఆర్థిక సర్వే నివేదిక 1994-95

గమనిక : బ్రాకెట్లలోని అంకెలు శాతాలు

మొత్తం వ్యయంలో (కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల), రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల వ్యయం 1980-81 లో 39 శాతం ఉండగా అది 1989-90 లో 40 శాతానికి, 1990-91లో 44 శాతంకి, 1991-92లో 43 శాతానికి 1992 -93లో 52 శాతానికి పెరిగింది. కానీ 1993-94, 1994-95లో కొద్దిగా తగ్గింది.

కేంద్రప్రభుత్వ వ్యయం మొత్తం వ్యయంలో 1980-81 లో 61 శాతం ఉండగా, క్రమేణా తగ్గింది. 1980-81 లో 61 శాతంగాను, 1989-90లో 60 శాతానికి, 1990-91లో 59 శాతానికి, 1991-92 లో 57 శాతానికి 1992-93లో 48 శాతానికి, 1993-94లో 57 శాతానికి, 1994-95 లో 54 శాతానికి తగ్గింది.

పై దత్తాంశాల వల్ల ఒక ముఖ్యవిషయాన్ని గ్రహించవచ్చు. కాలక్రమేణా మొత్తం వ్యయంలో కేంద్రప్రభుత్వ వ్యయ అనుపాతం తగ్గుతూ, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల వ్యయ అనుపాతం పెరిగింది. కాబట్టి కేంద్రం నుంచి రాష్ట్రాలకు అధిక నిధుల సంక్రమణ కావలసిన అవసరం ఉంది.

రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల వ్యయం పెరిగినప్పటికీ, కేంద్ర పన్నుల రాబడిలో రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు వచ్చేవాటా తగ్గింది. ఉదాహరణకు, 1980-85 (6వ పంచవర్ష ప్రణాళికా కాలం)లో కేంద్రప్రభుత్వ పన్నుల రాబడిలో రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు మొత్తం వనరుల సంక్రమణలో 37.7 శాతం ఉండగా, అది 1985-90 కాలంలో (7వ పంచవర్ష ప్రణాళిక) కాలంలో

25.12 భారత ప్రభుత్వ సరళీకృత విధానం వల్ల రాష్ట్రాల బాధ్యతలపై వ్యయం పై ప్రభావం

భారతదేశంలో 1991 జూన్ నుంచి నూతన ఆర్థిక విధానం అమలు అవుతోంది. సరళీకృత విధానం ఇందులో ఒక భాగం. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకరిపై ఒకరు పోటీపడి, విదేశీ పెట్టుబడిదార్లకు కావలసిన అవకాశాలను కల్పించడానికి హెచ్చు మొత్తం ఖర్చుచేయవలసి వస్తున్నది. ప్రజా పంపిణీ వ్యవస్థను సక్రమంగా నడిపించడానికి, పేదరికాన్ని తగ్గించడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ మొత్తం ఖర్చు చేయవలసి వస్తున్నది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాల రెవిన్యూ ఖాతాలో లోటు ఏర్పడుతోంది. కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ ఖాతాలో కూడా లోటు పెరుగుతున్నది. కానీ రాష్ట్ర ప్రభుత్వాల రెవిన్యూ ఖాతాలో లోటు ఎక్కువ రేటులో పెరుగుతున్నది. ఈ విషయాన్ని పట్టిక 25.2 ద్వారా తెలుసుకొందాం.

పట్టిక 24.2 కేంద్ర-రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల రెవిన్యూఖాతాలో వ్యయాలు

(రూ. కోట్లు)

క్రమసంఖ్య	ప్రభుత్వం	1990-91	1991-92	1992-93	1993-94	1994-95 (సవరించిన అంచనాలు)
I.	కేంద్రప్రభుత్వం	(-) 5942	(-) 1188	(+) 1203	(-) 8092	(-) 5192
	సూచీసంఖ్య	(-) 100	(-) 20	(+) 20	(-) 136	(-) 87
II.	రాష్ట్ర ప్రభుత్వాలు	(-) 1403	(-) 2823	(-) 2652	(-) 4336 సవరించిన అంచనాలు	(-) 4304 బడ్జెట్ అంచనాలు
	సూచీసంఖ్య	(-) 100	(-) 201	(+) 189	(-) 309	(-) 307

మూలం : (1) కేంద్రప్రభుత్వ బడ్జెట్ నివేదికలు

(2) రిజర్వ్‌బ్యాంక్ రాష్ట్ర విత్తాలపై సర్వే, వార్షిక నివేదికలు

BRAOU

పై పట్టిక ద్వారా కొన్ని ముఖ్య విషయాలను మీరు గమనించవచ్చు. కేంద్రప్రభుత్వ రెవిన్యూ ఖాతాలో 1990-91 వ సంవత్సరంలో లోటు రూ. 5942 కోట్లు ఉండేది. దీని సూచీసంఖ్య 100గా భావించితే, 1991-91 రెవిన్యూలోటు 20 పాయింట్లకి తగ్గింది. 1992-93లో రెవిన్యూ మిగులు ఉంది. 1993-94 లో రెవిన్యూ ఖాతాలో లోటు 136 పాయింట్లకు తగ్గింది. అంటే 1993-94 సంవత్సరంలో మాత్రమే రెవిన్యూ ఖాతాలోటు కొద్దిగా పెరిగింది.

కానీ రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ ఖాతాను పరిశీలిస్తే 1990-91 లో రూ. 1403 కోట్లు అనగా 100 సూచీసంఖ్య ఉండగా, 1991-92 లో 201 పాయింట్లకు చేరుకున్నది. అంటే రెవిన్యూ ఖాతాలో లోటు గత సంవత్సరం (1990-91) కంటే రెండు రెట్లైంది. 1992-93 లో (189) రెండు రెట్లకు కొద్దిగా తక్కువగాను, 1993-94, 1994-95 సంవత్సరాలలో మూడురెట్లకంటె ఎక్కువగా ఉంది. పై విశ్లేషణవల్ల మీరు గ్రహించవలసిన దేమంటే రాష్ట్ర ప్రభుత్వాల రెవిన్యూ ఖాతాలోని లోటు, కేంద్రప్రభుత్వ రెవిన్యూ ఖాతాలోటుకంటే అధికంగా ఉంది. అంటే నూతన ఆర్థిక విధానం అమలుచేసిన తరవాత, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ఖర్చులకు గురిఅయ్యాయి. కొత్త

ఆర్థిక విధానం అమలు పర్చడం, అక్షరాస్యత పెంచడం, నిర్మాణాత్మక (అవస్థాపన) సౌకర్యాలు కలిగించడం, వైద్య సదుపాయాలకు ప్రాముఖ్యం ఇవ్వడంవల్ల ప్రభుత్వ వ్యయం రోజు, రోజుకూ పెరుగుతోంది. ఇట్టి విషయాన్ని పట్టిక 24.3 ద్వారా వివరంగా తెలుసుకొందాం.

పట్టిక 24.3 రాష్ట్రాల రెవిన్యూఖాతాలో ముఖ్యమైన పద్దులపై వ్యయం (రూ. కోట్లు)

క్రమసంఖ్య	పద్దు	1990-91	1991-92	1992-93	1993-94 సవరించిన అంచనాలు	1994-95 (బడ్జెట్ అంచనాలు)
I.	విద్య	15528 (100)	17034 (110)	19261 (124)	22063 (142)	25188 (162)
II.	వైద్యం	4586 (100)	5054 (110)	5662 (123)	6481 (141)	7792 (159)
III.	మంచినీరు పారిశుధ్యం	1638 (100)	1830 (110)	2095 (128)	2189 (134)	2416 (147)
IV.	గ్రామీణాభివృద్ధి	4775 (100)	5060 (108)	6362 (136)	7545 (161)	8453 (181)
V.	ఇంధనం	989 (100)	5030 (509)	2615 (264)	3169 (320)	1905 (193)
VI.	రవాణా, సమాచారాలు	2336 (100)	2441 (104)	3128 (134)	3073 (132)	3416 (146)

మూలం : Report on Currency and finance 1993-94

గమనిక : బ్రాకెట్లలోని అంకెలు సూచీసంఖ్యలు (1990-91 = 100)

BRAOU

1990-91 వ సంవత్సరాన్ని మూల సంవత్సరంగాను 1994-95 సంవత్సరాన్ని చివరి సంవత్సరంగాను (End Year or Terminal year) తీసుకుంటే ఈ కాలంలో, విద్య, వైద్యం, త్రాగేనీరు, పారిశుధ్యం, రవాణా, సమాచారాలపై రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వ్యయం ఒకటిన్నర రెట్లకు పెరిగింది. గ్రామీణాభివృద్ధి, ఇందనంపై ఇంకా ఎక్కువగా పెరిగింది.

సూక్ష్మంగా చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం సరళీకృత ఆర్థిక విధానాన్ని అమలు పరచినన తరవాత అధికంగా పెరిగిందని స్పష్టమవుతుంది. ఇంతేకాకుండా, స్థిరీకరణ, పరిమాణాత్మక సర్దుబాట్లవల్ల (Stabilisation & Structural adjustment) సాంఘిక భద్రతకై (Social security) రాష్ట్రాలు ఇంకా అధికంగా ఖర్చుచేయాలి. చేయకుంటే సంస్కరణలు పేదవారికి దారుణంగా మారతాయి. రాష్ట్రాల బాధ్యతలు పెరిగాయి. కానీ వాటి రాబడి మార్గాలు పెరగడంలేదు.

24.13 రాష్ట్రస్థాయి ఆర్థిక సంఘాలు

కేంద్ర-రాష్ట్ర ఆర్థిక సంబంధాలు సుజావుగా, రాష్ట్రాలు తమ బాధ్యతలను నిర్వర్తించటానికి, రాజ్యాంగంలో కేంద్ర విత్త సంఘాల రూపకల్పనకు వీలు కల్పించారు. కానీ రాష్ట్ర, స్థానిక ఆర్థిక సంబంధాల గురించి, రాష్ట్రస్థాయి ఆర్థిక సంఘాలు గురించి అటువంటి వీలు కల్పించడం జరిగింది. ప్రజాస్వామ్య - వికేంద్రీకరణ (Democratic Decentralisation) సక్రమంగా పనిచేయడానికి రాష్ట్రస్థాయి

అవి ఎక్కువ వ్యయం చేయవలసి రావడం, వాటి ఆదాయం అనుకొన్న రీతిలో పెరగకపోవడం మొదలయిన కారణాల వల్ల, కాలం గడచినాకొద్దీ, రాష్ట్రాలు తమ అవసరాలను తీర్చుకొనడానికి కేంద్రంపై ఆధారపడడం శోచనీయం. కేంద్ర, రాష్ట్ర విత్త విధానాలలో, విత్త సంబంధాలలో పరిమాణాత్మకమైన శాశ్వతమైన మార్పులు అవసరం.

23.6 వ్యయాల వివరాలు

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధాయానికి సంబంధించిన కొన్ని వివరాలను తెలుకొన్నాం. ఇప్పుడు ముఖ్యమైన వ్యయాల వివరాలను తెలుసుకొందాం. వ్యయాలు రెండు రకాలని ఇదివరకే తెలుసుకొన్నాం. వీటిని రెవిన్యూ వ్యయంగా, మూలధన వ్యయంగా గుర్తించాం.

రెవిన్యూ వ్యయాలు ముఖ్యంగా నాలుగు రకాలు: సాధారణ సేవలు; సాంఘిక, సామాజిక సేవలు; ఆర్థిక సేవలు, సహాయక గ్రాంట్లు, ఇతర చెల్లింపులు.

I. సాధారణ సేవలు; ఇవి అయిదు రకాలు

(a) రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు (b) కోశసేవలు (c) వడ్డీచెల్లింపులు (d) పరిపాలనా సేవలు (e) ఫించన్లు, ఇతర సేవలు

II. సాంఘిక, సామాజిక సేవలు అయిదు రకాలుగా విభజించడం జరుగుతుంది.

(a) విద్య, ఆటలు, కళలు, సాంస్కృతిక వ్యవహారాలు

(b) ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం

(c) షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఇతర వెనుకబడిన వర్గాల సంక్షేమం

(d) సాంఘిక సంక్షేమం, పౌష్టికాహారం

(e) నీటి సరఫరా, పరిశుభ్రత (Sanitation) గృహకల్పన, పట్టణీకరణ

(f) సమాచారం, ప్రసారాలు

(g) శ్రామికుల సంక్షేమం

III. ఆర్థిక సేవలు

వీటిని ఎనిమిది భాగాలలో విభజించవచ్చు:

(a) వ్యవసాయము, వాటి అనుబంధపనులు

(b) గ్రామ ప్రాంతాల అభివృద్ధి

(c) నీటిపారుదల, వరదల నివారణ

(d) ఇంధనం

(e) పరిశ్రమలు, ఖనిజాలు

(f) రవాణా

(g) శాస్త్ర, సాంకేతిక వాతావరణం

BRAOU

(h) ఇతరాలు

IV. సహాయక గ్రాంట్లు, ఇతర చెల్లింపులు

ఇవి వ్యయ పరంగా చిన్న పద్దులు

మూలధన ఖాతా వ్యయం:- దీనిలో నాలుగు ముఖ్య పద్దులున్నాయి.

(1) నికర మూలధన వ్యయం

(2) ప్రభుత్వ ఋణాన్ని తిరిగి చెల్లించటం

(3) స్థానిక సంస్థలకు రుణాలు, అడ్వాన్సులు

(4) కంటెజెన్సీ నిధికి జమ చేయడం

తలసరి ప్రభుత్వ వ్యయాన్ని, కొన్ని ఇతర రాష్ట్ర ప్రభుత్వాల తలసరి వ్యయాలలో పోల్చి తెలుసుకొందాం. దీనిని కింది పట్టిక 23.7 లో కుదించిన దత్తాంశాల ద్వారా అర్థం చేసుకొనవచ్చు.

పట్టిక 23.7 వార్షిక ప్రభుత్వ తలసరి వ్యయం (రూపాయలు)

సంవత్సరం	ఆంధ్రప్రదేశ్	పంజాబ్	మహారాష్ట్ర	గుజరాత్	తమిళనాడు	పశ్చిమ బెంగాల్	భారతదేశ తలసరి ప్రభుత్వ వ్యయం
1980-81	323	489	417	423	348	249	328
1981-82	381	582	482	450	409	331	357
1982-83	432	641	547	549	459	366	399
1983-84	507	806	633	600	542	377	456
1984-85	690	948	740	666	570	464	531
1985-86	702	1061	822	696	630	494	586
1986-87	738	973	904	865	678	572	662
1987-88	778	1381	962	1048	776	631	756
1988-89	849	1381	1108	1102	841	673	827
1989-90	930	1562	1286	1176	959	823	940

మూలం : సి. యం. ఐ. ఇ. నివేదికలు

ఇతర రాష్ట్ర ప్రభుత్వాల తలసరి వ్యయంతో పోల్చిచూస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి పశ్చిమ బెంగాల్ కంటే మెరుగ్గా ఉన్నప్పటికీ, భారతదేశం తలసరి ప్రభుత్వ వ్యయం కన్నా తక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది. అంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తలసరి వ్యయం సాపేక్షంగా స్వల్పమని గ్రహించాలి.

BRAOU

23.7 సహాయక గ్రాంట్లు

కేంద్ర ప్రభుత్వం తాను వసూలు చేసే పన్నుల రాబడిలో నుంచి వాటా ఇవ్వడమే కాకుండా, రాష్ట్రాలకు సహాయక, గ్రాంట్లను కూడా ఇస్తుంది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి అధిక గ్రాంట్లు, సిక్కిం రాష్ట్రానికి తక్కువ గ్రాంట్లు ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి లభించిన గ్రాంట్లలో సగం కన్నా తక్కువగానూ, సిక్కిం రాష్ట్రంతో పోలిస్తే రెండున్నర రెట్లు ఎక్కువగానూ ఉన్నాయి. ఈ గ్రాంట్లు ప్రణాళికా వారగా పరిశీలిస్తే ఆరో ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు, ఏడవ ప్రణాళికలో ఇచ్చిన పరిమాణం కంటే అధికంగా ఉంది. ఈ వాస్తవాలను ఈ కింది పట్టిక 23.8 ద్వారా తెలుసుకోవచ్చు.

పట్టిక 23.8 కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు అందజేసిన గ్రాంట్లు

(రూ. కోట్లు)

రాష్ట్రం	ఆరవ ప్రణాళికలో గ్రాంట్లు	ఏడవప్రణాళికలో గ్రాంట్లు	ఆరవ, ఏడవ ప్రణాళికలో కేంద్ర, రాష్ట్రాలకిచ్చిన గ్రాంట్లు
ఆంధ్రప్రదేశ్	1111 (6.3)	2239 (4.7)	3350 5.1
ఉత్తరప్రదేశ్	2521 (14.3)	4673 (9.7)	7194 10.9
సిక్కిమ్	199 (1.1)	1025 (2.1)	1224 (1.9)
అన్ని రాష్ట్రాలు	17584 (100)	48134 (100)	65718 100

మూలం : రిజర్వ్ బ్యాంక్ బులెటిన్లు

BRAOU

23.8 కేంద్ర ప్రభుత్వ రుణాలు

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు రుణాలను కూడా ఇస్తుంది. ఈ రుణాలు వేరువేరు ఉద్దేశాల సాధనకు ఇవ్వడం జరుగుతుంది. ఉదాహరణకు, సాంఘిక, సామాజిక, సేవల కోసం, ఆర్థిక సేవల కోసం, ఇతర ఆర్థిక సేవలకు రుణాలను కేంద్రం ఇస్తుంది. ఈ రుణాల పరిమాణం కాలక్రమేణా మారుతోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి అధికంగా, సిక్కిం రాష్ట్రానికి స్వల్పంగా రుణాలు లభించాయి. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన రుణాలు, ఉత్తరప్రదేశ్ కిచ్చిన రుణాలలో సగం కంటే తక్కువగానూ, సిక్కిం కిచ్చిన రుణాలకంటే అయిదురెట్లు అధికంగానూ ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ కిచ్చిన రుణాల శాతం, ఆరవ, ఏడవ ప్రణాళికలలో ఇంచుమించు సమానంగా ఉన్నాయి. ఈ విషయాలను కింది పట్టిక 23.9 వివరిస్తుంది.

పట్టిక 23.9 కేంద్రం, ఆంధ్రప్రదేశ్ కు ఎంపిక చేసిన, ఇతర రాష్ట్రాలకిచ్చిన ఋణాలు

(రూ. కోట్లు)

రాష్ట్రం	ఆరవ ప్రణాళిక (1)	ఏడవ ప్రణాళిక (2)	ఆరవ, ఏడవ ప్రణాళికలో ఇచ్చిన మొత్తం ఋణాలు (3=1=2)
ఆంధ్రప్రదేశ్	1189 (5.6)	2501 (5.4)	3690 (5.5)
ఉత్తరప్రదేశ్	2647 (12.4)	6134 (13.3)	8781 13.0
సిక్కిమ్	22 (0.1)	37 (0.1)	58 (10.1)
మొత్తం రాష్ట్రాలు	21372 (100)	46301 (100)	67673 100

మూలం : రిజర్వ్ బ్యాంక్ బులెటిన్లు

సూచన : బ్రాకెట్లలోని అంకెలు అన్ని రాష్ట్రాలకిచ్చిన ఋణాలలో

23.9 సారాంశం

ఈ భాగమందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విత్త విధానానికి సంబంధించిన కొన్ని అంశాలను చర్చించాం. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల విత్త, ఆర్థిక పరిస్థితులను అధ్యయనం ద్వారా తెలిసే విషయం ఏమంటే, రాజ్యాంగ నిపుణులు, పటిష్ఠమైన కేంద్ర ప్రభుత్వం ఉండాలని భావించినట్లు తెలుస్తుంది. అందువల్లనే వ్యాకోచిత్వ పన్నులను కేంద్ర ప్రభుత్వానికి కేటాయించడం జరిగింది. రాష్ట్రాలకిచ్చిన పన్నుల రాబడి చాలినంతగా లేదు. భారతదేశ ప్రభుత్వాలన్నీ సంపాదించే పన్ను రాబడిలో, 60 శాతం కేంద్రానికి, 40 శాతం రాష్ట్రాలకు లభిస్తున్నాయి.

BRAOU

రోజు, రోజుకు రాష్ట్రాలు నిర్వహించే బాధ్యతలు పెరుగుతున్నాయి. కానీ ఆ స్థాయిలో అంటే అనుపాతంగా రాష్ట్ర ప్రభుత్వాల రాబడులు పెరగడంలేదు. అందువల్లనే ఆంధ్రప్రదేశ్‌తో సహా అనేక రాష్ట్రాలకు లోటు బడ్జెట్ ఉన్నాయి. బడ్జెట్ లోటును నివారించడానికి రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రం, రిజర్వ్‌బ్యాంక్ మార్కెట్ నుంచి ఋణాలు స్వీకరిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. చెప్పుకోతగ్గ ఆదాయం మద్యపానంపై విధించే ఎక్సైజ్ సుంకాలవల్ల వచ్చేది. కానీ 1995 వ సంవత్సరంలో మద్యపాన నిషేదం అమలు చేయడంవల్ల ప్రభుత్వం ఈ ఆదాయాన్ని కోల్పోయింది. ఇంకో ప్రక్క రెండురూపాయలకు కిలోబియ్యం పథకాన్ని అమలు చేయడంవల్ల, ప్రభుత్వవ్యయం విపరీతంగా పెరిగింది. ఇలాంటి పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పన్నులను అంటే ప్రవేశపన్ను (Entry tax), వాల్యూయాడెడ్ పన్నులను విధించింది. కానీ వ్యాపార వర్గాల వ్యతిరేకత రావడంతో ఈ పన్నులను విరమించుకొంది. కాబట్టి కేంద్రంపై ఎక్కువగా ఆధారపడుతున్నది. కానీ కేంద్రం నుంచి సహాయం అనుకొన్న పరిమాణంలో లభించడం లేదు. కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దుబారా ఖర్చులను తగ్గించి, అదనపు వనరులను సమకూర్చుకొనడం ఎంతైనా అవసరం. విత్తపరంగా స్థిరత్వాన్ని ఆంధ్రప్రదేశ్ సాధించడానికి కృషిచేయవలసి ఉంది.

23.10 నమూనా పరీక్ష ప్రశ్నలు

I. ఈ క్రింది వానికి 40 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విత్త పరిస్థితిని పరిశీలించండి.
2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవిన్యూ, మూలధన బడ్జెట్లను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

23.11 పదకోశం

Own Resources	: స్వంత వనరులు / పన్నులు
Deficit	: లోటు
Finance	: విత్తం
Surplus	: మిగులు
Report	: నివేదిక
Accountant	: ఖాతాపద్దు
Land Revenue	: భూమిశిస్తు
Toll Tax	: రహదారి పన్ను
Estate Duty	: వారసత్వ పన్ను
Capitation Tax	: తలసరి పన్ను
Entertainment tax	: వినోదం పన్ను
Revenue	: ఆదాయం
Receipts	: రాబడులు
Non tax	: పన్నేతర
Commodity tax	: వస్తువులపై పన్ను
Social Commanity Services	: సాంఘిక, సామాజిక సేవలు
Public Works	: ప్రజా పనులు
Fund	: నిధి
Grants-In-Aid	: సహాయక గ్రాంట్లు
Data	: దత్తాంశాలు

BRAOU

23.12 సంప్రదింపు గ్రంథాలు

(1) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుల్లెటిన్లు

(2) సి. యం. ఇ. రిపోర్టులు

(3) బి.పి.త్యాగి, పబ్లిక్ ఫైనాన్స్

రచయిత: ఆచార్య యం. నరసింహులు
SIMs & PR by Dr. B.S. Rao

BRAOU

ఖండం - VIII : వనరుల సంక్రమణ కేంద్ర-రాష్ట్రాల విత్తసంబంధాలు

భారతదేశం సమాఖ్య వ్యవస్థ. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కార్యక్రమాలను నిర్వహించడానికి రాజ్యాంగ పరంగా పరిపాలన, విత్త సంబంధమైన విధులను ఇవ్వడమైంది. దేశ మొత్తానికి సంబంధించిన విధులన్నియు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తాయి. మరికొన్ని స్థానికమైనవి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తే, కొన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించవలసి వున్నది. ఈ విధులను నిర్వహణలో భాగంగా వనరులు కేటాయింపులు, విత్త సంబంధమైన విధులు నిర్దిష్టంగా వుండాలి. భారతదేశంలో ప్రస్తుత విత్త సంఘపు పరిస్థితి, పదో విత్త సంఘపు సిఫారస్సులు, కేంద్రం నుండి రాష్ట్రాలకు ఏమేరకు వనరుల బదిలి జర్గుతుందనే ఈ ఖండంలో చర్చిస్తాం.

ఈ ఖండంలో మొత్తం రెండు భాగాలు పొందుపర్చాం.

భాగం - 24 : భారతదేశం కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల విత్త సంబంధాలు

భాగం - 25 : వనరుల బదిలీ - విత్త సంఘాల పాత్రలు

BRAOU

BRAOU

భాగం-24 : భారతదేశ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల విత్త సంబంధాలు

విషయక్రమం

24.0 లక్ష్యాలు

24.1 పరిచయం

24.2 సమాఖ్య వ్యవస్థ

24.3 బ్రిటిష్ వారి పరిపాలన కాలంలో విత్త ఏర్పాట్లు (1935 భారత ప్రభుత్వచట్టం) సమీక్ష

24.4 కేంద్ర ప్రభుత్వ విధులు

24.5 రాష్ట్ర ప్రభుత్వాల విధులు

24.6 కేంద్రం విధించే పన్నులు (కేంద్ర ప్రభుత్వ పన్నుల రాబడి)

24.7 రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులు (రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు)

24.8 కేంద్రప్రభుత్వం విధించి, వసూలుచేసి, రాష్ట్రాలకు కేటాయించే పన్నులు

24.9 కేంద్ర ప్రభుత్వం విధించే సుంకాలు, కానీ రాష్ట్రాలు వసూలుచేసి వినియోగించుకొనే పన్నులు

24.10 కేంద్ర ప్రభుత్వం విధించి, వసూలుచేసే పన్నులు, కానీ వాటి రాబడిలో కేంద్రం రాష్ట్రాలు భాగస్వాములు

24.11 కేంద్రం నుంచి రాష్ట్రాలకు నిధుల సంక్రమణ ఆవశ్యకత

24.12 భారత ప్రభుత్వ సరళీకృత విధానం వల్ల రాష్ట్రాల బాధ్యతలపై, వ్యయంపై ప్రభావం

24.13 రాష్ట్రస్థాయి ఆర్థిక సంఘాలు

24.14 సారాంశం

24.15 నమూనా పరీక్షా ప్రశ్నలు

24.16 పదకోశం

24.17 సంప్రదింపు గ్రంథాలు

24.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- కేంద్ర, రాష్ట్రాల మధ్య భారత రాజ్యాంగం ప్రకారంగా, పాలన, ఆర్థిక అంశాలను ఏవిధంగా విభజించడం జరిగిందో తెలుసుకొంటారు.

BRAOU

- సమాఖ్య వ్యవస్థ అంటేమిటో తెలుసుకొంటారు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు, విధించే పన్నులు, సుంకాలు, కేంద్రం నుండి రాష్ట్రాలకు నిధుల సంక్రమణ ఆవశ్యకత వివరిస్తారు.
- రాష్ట్రాలు చేసే వ్యయాలపై భారత ప్రభుత్వ సరళీకృత విధానపు ప్రభావాన్ని వివరిస్తారు.

24.1 పరిచయం

సమాఖ్య వ్యవస్థ ఉన్న రాజ్యాలలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరిపాలన సంబంధమైన విధులు, బాధ్యతలు రాజ్యాంగ పరంగా కేటాయించటం జరుగుతుంది. అవి తమ విధులను నిర్వర్తించడానికి కావలసిన విత్తం వనరులను కూడా రాజ్యాంజ పరంగా, విభజించడం జరుగుతుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఆస్ట్రేలియా, కెనడా, భారతదేశం లాంటి, దేశాలలో సమాఖ్య వ్యవస్థ ఉంది. కానీ అన్ని సమాఖ్య రాజ్యాలలో విధులు, బాధ్యతలు, వనరులు, ఒకేరకంగా విభజించటం జరగదు. ఒక్కొక్క సమాఖ్య వ్యవస్థలో ఆదేశ, రాజకీయ, సాంఘిక, ఆర్థిక స్థాయిలను బట్టి విధులు, వనరులు పంపిణీ చేయడం జరుగుతుంది. విధులను కేంద్ర ప్రభుత్వానికి నిర్వాహణ, స్థానిక సంబంధమైన విధులను రాష్ట్రాలకు కేటాయించడం జరుగుతుంది. ఉదహారణకు రక్షణ, విదేశ వ్యవహారాలు, కరెన్సీ, తంతి, తపాల మొదలయినవి మొత్తం దేశానికి సంబంధించినవి. వీటిని కేంద్ర ప్రభుత్వం నిర్వహించవలసి ఉంటుంది. విద్య, ఆరోగ్యం, శాంతి, భద్రతలు స్థానికమైనవి. వీటిని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించవలసి ఉంటుంది. కొన్ని విధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తాయి. ఉదాహారణకు పారిశ్రామికాభివృద్ధి, ప్రణాళికలు, ఉద్యోగ కల్పన మొదలయినవి. సూక్ష్మంగా చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వ బాధ్యతలు అధికంగా ఉన్నాయి. కాబట్టి వాటికి కేటాయించే వనరులు కూడా అధికంగా ఉంటాయి. ఈ భాగంలో, భారతదేశంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల విధులు, వాటి ఆర్థిక వనరుల గురించి తెలుసుకొందాం.

24.2 సమాఖ్య వ్యవస్థ

సమాఖ్య వ్యవస్థ అంటే నేమి అనే ప్రశ్న మాకు కలుగుతాయి. కాబట్టి దీనిని గురించి ఈ విభాగంలో తెలుసుకొందాం. కొన్ని రాష్ట్రాల కలయికను సమాఖ్య వ్యవస్థగా తెలుపవచ్చు. సర్ రాబర్ట్ గ్యారల్ ప్రకారం, సార్వభౌమత్యం లేదా రాజకీయాదికారం, కేంద్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య విభజించడం జరుగుతుంది. వాటికి కేటాయించిన అంశాలలో అవి స్వతంత్రంగా వ్యవహరిస్తాయి. సూక్ష్మంగా చెప్పాలంటే, సమాఖ్య వ్యవస్థలో ఒక కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉంటాయి. రాజకీయాధికారం పరిపాలన విధులు, ఆర్థిక వనరులు రాజ్యాంగ పరంగా కేంద్రం - రాష్ట్రాల ప్రభుత్వం (8 కేంద్ర పాలిత ప్రాంతాలలో) 25 రాష్ట్ర ప్రభుత్వాలున్నాయి. భారత రాజ్యాంగం 246 వ నిబంధనలలో (Article) వీటి మధ్య విభజించిన అంశాలను తెలపడం జరిగింది. స్వతంత్ర భారతదేశ సమాఖ్యలో విత్తం పూర్వపు కేంద్ర స్థానిక ప్రభుత్వాల మధ్యగల సంబంధాలను మొదలు సమీక్షిద్దాం.

BRAOU

24.3 బ్రిటిష్‌వారి పరిపాలన కాలంలో విత్తం ఏర్పాట్లు (1935 భారత ప్రభుత్వ చట్టం) సమీక్ష

ఈ చట్టం ప్రకారం రాష్ట్రాలకు ఆర్థిక స్వాతంత్రాన్ని ఇవ్వడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర రాబడులను వేరు, వేరుగా సూచించడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వాలు విధించి, వసూలు చేసే పన్నులు

భూమి - శిస్తు; నీటిపారుదల, సారాయి, నల్లమందుపై సుంకం, వ్యవసాయ ఆదాయంపై పన్ను, భూములపైన, కట్టడాలపైన పన్ను, వ్యవసాయ భూములపై వారసత్వ పన్ను, ఖనిజాల హక్కులపై పన్ను, వృత్తిపన్ను, వ్యాపారం పైన, ప్రకటనలపైన పన్ను, వినోదం పన్ను, జూదంపై పన్ను, టోలు టాక్స్ మొదలయినవి.

కేంద్రం విధించి, వసూలుచేసి, రాష్ట్రాలకు ఇచ్చే పన్నులు

రైల్వే కిరాయిలపైన పన్ను, వ్యవసాయేతర ఆస్తులపై వారసత్వపన్ను మొదలయినవి.

కేంద్ర-రాష్ట్రాల మధ్య పంపిణీ అయ్యే పన్నుల రాబడి

వ్యవసాయేతర ఆదాయంపన్ను, ఉప్పుపై సుంకాలు, పొగాకుపై సుంకాలు, ఎగుమతి సుంకాలు మొదలయినవి.

కేంద్రమే విధించి ఉపయోగించుకొనే పన్నుల రాబడి

కార్పోరేట్ తో ఆధాయపుపన్ను, కేంద్ర రైల్వేలు, కరెన్సీ తంతితపాల, టెలిఫోన్లు, ఆకాశవాణి, ఎగుమతి, దిగుమతి సుంకాలు

1935 చట్టం పై సమాఖ్య

ఈ చట్టం దృఢమైన కేంద్రానికి నాంది పలికింది. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ పరంగా విధులు, నిధులు కేంద్ర-రాష్ట్రాల మధ్య విభజించడంలో ఈ చట్టం మూలంగా పనిచేసింది.

24.4 కేంద్రప్రభుత్వ విధులు

భారత రాజ్యాంగంలోని ఆర్టికల 246 లో కేంద్ర ప్రభుత్వ విధులను ఒకటో జాబితాలో, రాష్ట్ర ప్రభుత్వ విధులను, రెండో జాబితాలో, ఉభయ సమాఖ్య విధులను మూడో జాబితాలో పేర్కొన్నారు.

ఒకటో జాబితా ప్రకారం కేంద్ర ప్రభుత్వ విధులు 97 విషయాలకు సంబంధించి ఉంది. వీటికి సంబంధించిన చట్టాలను రూపొందించడం పార్లమెంట్ పరిధిలో ఉంది. వీటి గురించి రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌లో తెలిపాడు. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వ విధులలో ముఖ్యమైనవి కింద తెలుసుకొందాం.

BRAOU

1. రక్షణ
2. అణుశక్తి
3. రక్షణ పరిశ్రమలు
4. విదేశీ వ్యవహారాలు
5. పౌరసత్వం
6. రైల్వేలు
7. జాతీయ రహదారులు
8. సముద్ర నౌకయానం, రవాణా
9. విమాన రహదార్లు
10. తంతి, తపాలా
11. ద్రవ్యం ముద్రణ
12. విదేశీ మారకం
13. విదేశీ మారకాలు
14. విదేశీ, అంతర్ రాష్ట్రాల వ్యాపారం .
15. జాతీయ ప్రాముఖ్యంగల పరిశ్రమలు, సంస్థలు మొదలయినవి.
16. బ్యాంకింగ్
17. భీమా
18. జాతీయ సేవలు (Indian Services)

24.5 రాష్ట్ర ప్రభుత్వాల విధులు

BRAOU

గత భాగంలో కేంద్ర ప్రభుత్వ విధులను గురించి తెలుసుకొన్నాం. ఇవి మొత్తం దేశానికి, జాతికి సంబంధించినవి. వీటికి సంబంధించిన చట్టాలను పార్లమెంట్ రూపొందిస్తుంది. ఇవి అన్ని రాష్ట్రాలకు కూడా వర్తిస్తాయి. వీటికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వాల విధులు రాష్ట్రాల పరిధులకే పరిమితం. వీటికి సంబంధించిన చట్టాలను రాష్ట్ర చట్ట శాసన సభలు రూపొందిస్తాయి. ఇట్లాంటి చట్టాలు ప్రతి రాష్ట్రం తమకున్న పరిస్థితులకు అనుగుణంగా రూపొందించుకొంటాయి.

రాష్ట్రాల విధులను భారత రాజ్యాంగంలోని 246 నిబంధనలోని రెండో జాబితాలో పొందు పరచారు. వీటి సంఖ్య 66, వీటిలో ముఖ్యమైనవి కింద తెలపడమైంది.

1. శాంతి భద్రతలు
2. రక్షక భటులు (పోలీసు)
3. న్యాయ వ్యవస్థ పరిపాలన
4. ప్రజారోగ్యం

5. విద్య

6. వ్యవసాయం

7. అడవులు

8. చేపల పరిశ్రమలు

9. భూ సంస్కరణలు

10. రాష్ట్ర ప్రజా సేవలు మొదలయినవి.

కొన్ని విధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తాయి. వాటిని మూడో జాబితాలో పేర్కొన్నారు. వీటిని ఉమ్మడి జాబితా అని కూడా అంటారు. వీటిని 47 విధాలుగా గుర్తించారు. వీటిలో ముఖ్యమైనవి.

1. శ్రామిక సంక్షేమం

2. సాంఘిక భద్రత

3. సాంఘిక బీమా

4. ధరల నియంత్రణ

5. ఆహార పదార్థాలు, ఇతర వస్తువుల కల్తీ

6. నేరచట్టము, కార్యవిధానం

7. సాంఘిక, ఆర్థిక ప్రణాళిక

8. విద్యుచ్ఛక్తి

విద్య ప్రారంభంలో రాష్ట్ర జాబితాలో ఉన్నప్పటికీ, 1965-66 లో ఉమ్మడి జాబితాలో చేర్చారు. ఉమ్మడి జాబితాలోని విధులకు సంబంధించి పార్లమెంట్ రాష్ట్ర శాసన సభలు చట్టాలను తయారు చేయవచ్చు.

BRAOU

ఇంత వరకు మనము సమాఖ్య రాజ్యాలలో వివిధ స్థాయి ప్రభుత్వాల విధులను గుర్తించి తెలుసుకొన్నాం. కేంద్ర ప్రభుత్వ విధుల పరిధి సాపేక్షంగా విస్తృతంగాను, రాష్ట్రాల విధుల పరిధి తక్కువగాను ఉన్నట్లు గుర్తించాం. అందువల్లనే, రాజ్యాంగాన్ని తయారుచేసిన నిపుణులు. కేంద్ర ప్రభుత్వం తన విధులను నిరాటంకంగా నిర్వహించటానికి అధిక నిధులు కావాలని నిర్ణయించి, ముఖ్యమైనటువంటి పన్నులను కేంద్ర ప్రభుత్వానికి కేటాయించడం జరిగింది. అయినప్పటికీ, రాష్ట్రాలు స్వయం ప్రతిపత్తిని కొనసాగించడానికి, వాటికి కొన్ని పన్నులు విధించే హక్కును ఇచ్చి, కేంద్రప్రభుత్వం నుంచి కొన్ని నిధులు బదిలీ అయ్యేటట్లు కొన్ని పన్నుల రాబడి, కేంద్రం - రాష్ట్రాల మధ్య విభజన జరగడానికి ఏర్పాటైంది.

పన్నుల స్వరూపం - వర్గీకరణ:

పన్నుల రాబడిని 5 రకాలుగా గుర్తించవచ్చు.

1. కేంద్రప్రభుత్వం విధించి వసూలుచేసి తానే పూర్తిగా ఉపయోగించుకొనే పన్నుల రాబడి, వీటి వివరాలను [25.5 భాగంలో] తరవాత తెలుసుకుందాం.

2. రాష్ట్ర ప్రభుత్వాలు విధించి, వసూలుచేసి, తానే ఉపయోగించుకొనడం వంటివి. వీటి వివరాలను [25.6 భాగంలో] తరవాత తెలుసుకుందాం.

3. కేంద్ర ప్రభుత్వమే కొన్ని పన్నులను విధించి, వసూలుచేసి, వాటి నికర రాబడిని రాష్ట్రాలకు కేటాయిస్తుంది. ఇట్లాంటి పన్నుల వివరాలను [25.7 వ భాగంలో] రాబోయే పుటలలో తెలుసుకుందాం.

4. కేంద్రప్రభుత్వమే కొన్ని పన్నులను విధించి, వసూలుచేసి, నికరరాబడిని కేంద్ర, రాష్ట్రాల మధ్య పంపిణీ చేస్తుంది. వీటి వివరాలను [25.8 భాగంలో] త్వరలో తెలుసుకొందాం.

5. కేంద్రప్రభుత్వం కొన్ని పన్నులను కేవలం విధిస్తుంది, కానీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వాలే వసూలుచేసి, వినియోగించుకొంటాయి. వీటి వివరాలను [25:9 భాగంలో] ముందు తెలుసుకొందాం.

24.6 కేంద్ర ప్రభుత్వం పన్నుల రాబడి

ఇట్లాంటి పన్నులను కేంద్రప్రభుత్వం విధించి, వసూలుచేసి వాటి రాబడిని వినియోగించుకొంటుంది. ఇందులో ముఖ్యమైన పన్నులు—

1. కార్పొరేట్ ఆదాయ పన్ను. దీనినే అమెరికా లాంటి దేశాలలో వ్యాపార ఆదాయ పన్ను అని కూడా అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇవి కంపెనీల లాభాల (ఆదాయం) పైనే వేస్తారు.
2. ఎగుమతి, దిగుమతి సుంకాలు వీటిని కస్టమ్స్ పన్నులు అంటారు.
3. తంతి, తపాలా, ఆకాశవాణి, టెలిఫోన్లు మొదలయిన వాటినుంచి లభించేరాబడి
4. వ్యవసాయేతర మూలధన ఆస్తులపై పన్ను (వ్యక్తులపై, కంపెనీలపై) దీనిని క్యాపిటల్ గేన్స్ పన్నుగా పేర్కొనవచ్చు.
5. వస్తువులపై, ప్రయాణీకులపై గమ్యస్థాన పన్ను (Termial taxes).
6. స్టాక్ మార్కెట్‌లో జరుగు లావాదేవీలపై పన్ను.
7. వ్యవసాయేతర వారసత్వ ఆస్తి బదిలీ సుంకాలు ఇంకా ఎస్టేట్ డ్యూటీలు.
8. ఆర్థిక దస్తావేజులపై (Financial Documents) విధించే స్టాంపు డ్యూటీ మొదలయినవి.

24.7 రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులు లేదా రాష్ట్ర ప్రభుత్వాల పన్నుల రాబడి

ఇట్లాంటి పన్నులను రాష్ట్రప్రభుత్వాలే విధించి వసూలుచేసి, వినియోగించుకొంటాయి. వాటిలో ముఖ్యమైనవి కొన్నింటిని కింద తెలుసుకొందాం.

1. భూమిశిస్తు
2. వ్యవసాయాదాయం పన్ను.
3. వ్యవసాయ భూమి వారసత్వ బదిలీపై విధించే సుంకాలు.

BRAOU

4. మరణించిన వ్యక్తి వ్యవసాయ ఆస్తి పాస్తుల మీద పన్ను (ఎస్టేట్ డ్యూటీలు)

5. స్థలాలు (Land) కట్టడాల (Buildings) పై విధించే పన్నులు.

6. ఖనిజాల హక్కులపై విధించే పన్ను (ఇది పార్లమెంట్ విధించే షరతులకులోనై ఉంటాయి. ఖనిజాభివృద్ధికై, పార్లమెంట్ ఈ పన్నును నియంత్రిస్తుంది.

7. సారాయి, గంజాయి, నల్లమందు లాంటి వాటిపై విధించే సుంకాలు

8. వార్తా పత్రికలు తప్ప వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్ళపై పన్నులు.

9. స్థానిక ప్రాంతాలకు ప్రవేశించే వస్తువులపై పన్ను

10. విద్యుచ్ఛక్తి, వినియోగం, అమ్మకంపై పన్ను

11. పశువులపైన, పడవలపైన పన్ను

12. భూమార్గాలు, (Roads) అంతరంగ జలమార్గాలనుంచి తీసుకొనిపోయే వస్తువులలో ప్రయాణీకులపై పన్నులు.

13. విలాసవస్తువులు, వినోదం, పందెం (Betting), జూదం పై పన్ను,

14. వృత్తి, వ్యాపారం, ఉద్యోగంపై పన్ను

15. రహదారులు, వంతెనలు (Toll) పై పన్ను.

16. విద్యాశాల ప్రవేశంపై పన్ను (Capitation taxes)

17. వార్తా పత్రికేతర ప్రచురణలపై వేసే ప్రచార ప్రకటనలు (Advertisements) పై పన్ను.

18. కేంద్రజాబితాలో చూపించిన వాటిపై స్టాంపు డ్యూటీలు

19. వాహనాలపై పన్ను

20. రాష్ట్రాల జాబితాలో చేర్చిన అన్నింటిపే (న్యాయస్థానాల సుంకం మినహా) రాష్ట్ర ప్రభుత్వాలు పన్ను విధించవచ్చు.

BRAOU

ఇంతవరకు మీరు కేంద్రానికి, రాష్ట్రాలకు స్వయంగా లభించే రాబడులను గురించి తెలుసుకొన్నాం. వీటిని ఆయా ప్రభుత్వాలు విధించి వసూలుచేసి వినియోగించుకొంటాయి. వీటిని కేంద్రప్రభుత్వం, రాష్ట్రాలకు కాని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వానికి ఇవ్వటం కాని జరగదు.

కానీ మరికొన్ని పన్నులకు సంబంధించి కేంద్రానికి, రాష్ట్రాలకు పంపిణీ చేయడం జరుగుతుంది. వీటి గురించి మీరు తరవాత భాగంలో తెలుసుకొంటారు.

24.7 కేంద్ర ప్రభుత్వం విధించి, వసూలుచేసి వాటి నికర రాబడులను రాష్ట్రాల మధ్య పంపిణీ చేసే పన్నులు

ఈ రకమైన పన్నులలో ఎనిమిది ముఖ్యమైనవి. వాటిని వివరంగా తెలుసుకొంటారు.

1. వ్యవసాయేతర ఆస్తుల వారసత్వ పంపిణీ జరిగేటప్పుడు విధించే సుంకాలు.

2. వ్యవసాయేతర ఆస్తులపై మరణించిన తరవాత విధించే ఆస్తి పన్ను

3. రైల్వేల ద్వారా, సముద్రయానం ద్వారా, విమానాలలో కొనిపోయే వస్తువులు, ప్రయాణీకులపై గమ్యస్థానం చేరిన తరవాత విధించే పన్నులు.

4. రైల్వే ప్రమాణ (Fares) రవాణా (Freights) ఛార్జీలపై విధించేపన్ను.

5. స్టాక్ మార్కెట్లో జరిగే లావాదేవీలపైన విధించే డ్యూటీ.

6. వార్తా పత్రికల అమ్మకాలు, కొనుగోళ్ళపైనను వాటిలో ప్రచురించే ప్రచార ప్రకటనలపై విధించే పన్ను.

7. అంతర్ రాష్ట్ర వాణిజ్య, వ్యాపారాలలో అమ్మే లేదా కొనే వస్తువుల (వార్తాపత్రికలు మినహా) పై పన్ను.

పై పేర్కొన్న పన్నులను కేంద్ర ప్రభుత్వమే విధించి, వసూలుచేసి రాష్ట్రాలకు పంపిణీ చేస్తుంది.

24.9 కేంద్ర ప్రభుత్వం విధించి, రాష్ట్ర ప్రభుత్వాలే వసూలుచేసి ఉపయోగించుకొను పన్నులు

ఇది నాలుగోరకం. ఈ విభాగంలో తెలుపబోవు పన్నులను కేంద్రప్రభుత్వం విధిస్తుంది. కానీ వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు వసూలుచేసుకొని, వినియోగించుకొంటాయి. వీటిలో ముఖ్యమైనవి రాజ్యాంగంలో కేంద్రప్రభుత్వ జాబితాలో చేరిన ఔశధాల, అలంకరణ సామగ్రిపై విధించే స్టాంపు డ్యూటీ ఎక్సైజ్ సుంకాలు. ఇవి మొత్తం ఐదుకలవు. వీటిని తెలుసుకొందాం.

(1) విదేశీ అప్పులు

(2) భారత రిజర్వ్ బ్యాంక్

(3) తపాలా కార్యాలయం పొదుపు నిధులు

(4) కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే లాటరీలపై సమకూరే ఆదాయం.

(5) కేంద్ర ప్రభుత్వ అప్పులు

ఈ విభాగం అంతప్రాముఖ్యమైందికాదు. కానీ పై విభాగాలన్నింటికంటే 25.9 భాగంలో తెలుసుకోబోవు పన్నులు చాలా ముఖ్యమైనవి. వీటిపైననే కేంద్ర-రాష్ట్ర ఆర్థిక సంబంధాలు ఎక్కువ వరకు ఆధారపడి ఉంటాయి. వీటికి సంబంధించే విత్త సంఘాలు తమ క్లిష్టమైన పాత్రను నిర్వహించవలసి ఉంటుంది.

25.10 కేంద్ర ప్రభుత్వం విధించి, వసూలుచేసి వాటి నికర రాబడిని కేంద్ర-రాష్ట్రాల మధ్య విభాగించే పన్నులు

వీటిలో ముఖ్యమైన పన్నులు కింది విధంగా ఉన్నాయి.

1. వ్యవసాయేతర ఆదాయపన్ను (కార్పోరేట్ ఆదయపుపన్ను, ఆదాయంపన్నుపై విధించే సర్‌చార్జీలను కేంద్రమే వినియోగించుకొంటుంది. అంటే ఇట్లాంటి రాబడులను రాష్ట్రాలకు ఇవ్వరు.

BRAOU

2. కేంద్ర ఎక్సైజ్ సుంకాలు (ఔషధ, అలంకార వస్తువుల తయారీ మినహా) వీటిని మత్తు పదార్థాలు సారావంటి వస్తువులు కాకుండా, ఇతర రకాల ఉత్పత్తులునే విధిస్తారు.

పైన తెలిపిన అంశాలే కాకుండా అంతరంగిక అప్పులను సేకరించడంలో కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు రెండుకూడా పాల్గొంటాయి. కేంద్ర ప్రభుత్వానికే ఎక్కువ అప్పులు సేకరించే వీలుంది. బ్యాంకింగ్ కూడా కేంద్ర ప్రభుత్వ జాబితాలో ఉండటం వల్ల రుణాలు సేకరించే పరిమాణంలోను, ఋణ షరతులు కూడా రాష్ట్ర ప్రభుత్వాలకంటె కేంద్రప్రభుత్వంపై అధికస్థాయిలో ఉంది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ రుణాలు పొందాలంటే కేంద్రప్రభుత్వ అనుమతి అవసరం.

సామాన్యంగా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధికోసం కేంద్రప్రభుత్వం నుంచే ఎక్కువగా అప్పులు పొందుతున్నాయి. కానీ సరళీకృత విధానం చేపట్టిన తరవాత రాష్ట్ర ప్రభుత్వాలు విదేశాలలో ఉన్న భారతీయుల నుంచి, ప్రపంచ బ్యాంకు నుంచి, విదేశీ ప్రభుత్వాల నుంచి, విదేశీ సంస్థలనుంచి పెద్ద మొత్తాలలో అప్పులు తీసుకొనే ప్రయత్నాలలో రాష్ట్ర ప్రభుత్వాలు పోటీ పడుతూ వాటిని ఆకర్షించేందుకు వాటికి కావాల్సిన షరతులకు, ఒప్పందాలు చేసుకొంటున్నాయి. వీటికి సంబంధించి కేంద్రప్రభుత్వానికి ఎలాంటి వ్యతిరేక ధోరణి కనుపించటం లేదు.

కేంద్ర-రాష్ట్ర ఆర్థిక సంబంధాలలో పన్నుల విభజన, రుణాలు మాత్రమే కాకుండా ఒక ముఖ్య విభాగం, వీటికి సంబంధించి 25వ భాగంలో వివరంగా తెలుసుకొందాం.

24.11 కేంద్రం నుంచి రాష్ట్రాలకు నిధుల సంక్రమణ ఆవశ్యకత

రాజ్యాంగం ప్రకారం కేంద్రానికి, రాష్ట్రాలకు నిధులను, వనరులను కేటాయించినప్పటికీ, రాష్ట్రాలకు నిధుల కొరత తీవ్రంగా ఉంది. వ్యాకోచత్వంగల పన్నులు కేంద్రానికి, అవ్యాకోచమైన పన్నులు రాష్ట్రాలకు ఇస్తున్నట్లు అభిప్రాయం ఉంది. రోజు, రోజుకు రాష్ట్రాల విధులు, బాధ్యతలు పెరుగుతున్నాయి, కానీ వాటి రాబడులు ఆయా అనుపాతంగా పెరగడంలేదు. విషయాన్ని రాజ్యాంగ నిర్మాతలు గుర్తించి కేంద్ర-రాష్ట్రాలకు అవసరమయ్యే నిధుల సంక్రమణకు నొక్కి చెప్పటం జరిగింది. కేంద్రం బాధ్యతలు ముఖ్యంగా మొత్తం దేశానికి సంబంధించినవి. కాబట్టి కేంద్రం వనరుల పరిధి ఎక్కువ ఉండేందుకు రాజ్యాంగ నిర్మాతలు సంకల్పించారు. అయినప్పటికీ రాష్ట్రాల విధులు, నిధుల అవసరం గురించి తక్కువ అంచనా వేయలేదు. కానీ రాష్ట్రాలు తమ విధులను నిర్వహించడానికి రోజురోజుకు కేంద్రంపై ఆధారపడటం పెరుగుతున్నది. కింది పట్టిక 24.1 లో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల వ్యయాన్ని గురించి తెలుసుకుందాం.

BRAOU

పట్టిక 24.1 కేంద్ర-రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల రెవిన్యూఖాతాలో వ్యయాలు

(రూ. కోట్లు)

క్రమ సంఖ్య	ప్రభుత్వం	1980-81	1989-90	1990-91	1991-92	1992-93	1993-94 సవరించిన అంచనాలు	1994-95 (బడ్జెట్ అంచనాలు)
I	మొత్తం వ్యయం కేంద్ర, రాష్ట్ర కేంద్రపాలిత ప్రభుత్వాలు	36845 (100)	158-107 (100)	176548 (100)	199370 (100)	261224 (100)	261224 (100)	294960 (100)
I	కేంద్ర ప్రభుత్వ వ్యయం	22495 (61)	95049 (60)	104973 (59)	112731 (57)	125927 (48)	149521 (57)	159743 (54)
III	రాష్ట్ర,. కేంద్ర పాలిత ప్రభుత్వ వ్యయం	144350 (39)	63058 (40)	716575 (41)	86639 (43)	135297 (52)	111703 (43)	136215 (46)

మూలం : ఆర్థిక సర్వే నివేదిక 1994-95

గమనిక : బ్రాకెట్లలోని అంకెలు శాతాలు

మొత్తం వ్యయంలో (కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల), రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల వ్యయం 1980-81 లో 39 శాతం ఉండగా అది 1989-90 లో 40 శాతానికి, 1990-91లో 44 శాతంకి, 1991-92లో 43 శాతానికి 1992 -93లో 52 శాతానికి పెరిగింది. కానీ 1993-94, 1994-95లో కొద్దిగా తగ్గింది.

కేంద్రప్రభుత్వ వ్యయం మొత్తం వ్యయంలో 1980-81 లో 61 శాతం ఉండగా, క్రమేణా తగ్గింది. 1980-81 లో 61 శాతంగాను, 1989-90లో 60 శాతానికి, 1990-91లో 59 శాతానికి, 1991-92 లో 57 శాతానికి 1992-93లో 48 శాతానికి, 1993-94లో 57 శాతానికి, 1994-95 లో 54 శాతానికి తగ్గింది.

పై దత్తాంశాల వల్ల ఒక ముఖ్యవిషయాన్ని గ్రహించవచ్చు. కాలక్రమేణా మొత్తం వ్యయంలో కేంద్రప్రభుత్వ వ్యయ అనుపాతం తగ్గుతూ, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల వ్యయ అనుపాతం పెరిగింది. కాబట్టి కేంద్రం నుంచి రాష్ట్రాలకు అధిక నిధుల సంక్రమణ కావలసిన అవసరం ఉంది.

రాష్ట్ర, కేంద్రపాలిత ప్రభుత్వాల వ్యయం పెరిగినప్పటికీ, కేంద్ర పన్నుల రాబడిలో రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు వచ్చేవాటా తగ్గింది. ఉదాహరణకు, 1980-85 (6వ పంచవర్ష ప్రణాళికా కాలం)లో కేంద్రప్రభుత్వ పన్నుల రాబడిలో రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు మొత్తం వనరుల సంక్రమణలో 37.7 శాతం ఉండగా, అది 1985-90 కాలంలో (7వ పంచవర్ష ప్రణాళిక) కాలంలో 34.2 శాతం నకు తగ్గింది. అంతేకాకుండా మొత్తం సంక్రమణలో రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే అప్పులు 1980-85 కాలంలో 34.2 శాతం ఉండగా, 1985-90 మధ్య కాలంలో 32.2 శాతంనకు తగ్గింది.

పైన చర్చించిన అంశంలో మీరు ఒక ముఖ్య విషయాన్ని గమనించవలసి ఉంది. క్రమేణా రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం పెరుగుతున్నది. కేంద్రంనుంచి వాటికి వచ్చేవాటా అనుపాతంగా పెరగటంలేదు. అందువల్ల కేంద్రప్రభుత్వంనుండి రాష్ట్ర ప్రభుత్వాలకు సంక్రమింపజేసే వనరులను అధికం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

BRAOU

25.12 భారత ప్రభుత్వ సరళీకృత విధానం వల్ల రాష్ట్రాల బాధ్యతలపై వ్యయం పై ప్రభావం

భారతదేశంలో 1991 జూన్ నుంచి నూతన ఆర్థిక విధానం అమలు అవుతోంది. సరళీకృత విధానం. ఇందులో ఒక భాగం. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకరిపై ఒకరు పోటీపడి, విదేశీ పెట్టుబడిదార్లకు కావలసిన అవకాశాలను కల్పించడానికి హెచ్చు మొత్తం ఖర్చుచేయవలసి వస్తున్నది. ప్రజా పంపిణీ వ్యవస్థను సక్రమంగా నడిపించడానికి, పేదరికాన్ని తగ్గించడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ మొత్తం ఖర్చు చేయవలసి వస్తున్నది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాల రెవిన్యూ ఖాతాలో లోటు ఏర్పడుతోంది. కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ ఖాతాలో కూడా లోటు పెరుగుతున్నది. కానీ రాష్ట్ర ప్రభుత్వాల రెవిన్యూ ఖాతాలో లోటు ఎక్కువ రేటులో పెరుగుతున్నది. ఈ విషయాన్ని పట్టిక 25.2 ద్వారా తెలుసుకొందాం.

పట్టిక 24.2 కేంద్ర-రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల రెవిన్యూఖాతాలో వ్యయాలు

(రూ. కోట్లు)

క్రమసంఖ్య	ప్రభుత్వం	1990-91	1991-92	1992-93	1993-94	1994-95 (సవరించిన అంచనాలు)
I.	కేంద్రప్రభుత్వం	(-) 5942	(-) 1188	(+) 1203	(-) 8092	(-) 5192
	సూచీసంఖ్య	(-) 100	(-) 20	(+) 20	(-) 136	(-) 87
II.	రాష్ట్ర ప్రభుత్వాలు	(-) 1403	(-) 2823	(-) 2652	(-) 4336 సవరించిన అంచనాలు	(-) 4304 బడ్జెట్ అంచనాలు
	సూచీసంఖ్య	(-) 100	(-) 201	(+) 189	(-) 309	(-) 307

మూలం : (1) కేంద్రప్రభుత్వ బడ్జెట్ నివేదికలు

(2) రిజర్వ్‌బ్యాంక్ రాష్ట్ర విత్తాలపై సర్వే, వార్షిక నివేదికలు

BRAOU

పై పట్టిక ద్వారా కొన్ని ముఖ్య విషయాలను మీరు గమనించవచ్చు. కేంద్రప్రభుత్వ రెవిన్యూ ఖాతాలో 1990-91 వ సంవత్సరంలో లోటు రూ. 5942 కోట్లు ఉండేది. దీని సూచీసంఖ్య 100గా భావించితే, 1991-91 రెవిన్యూలోటు 20 పాయింట్లకి తగ్గింది. 1992-93లో రెవిన్యూ మిగులు ఉంది. 1993-94 లో రెవిన్యూ ఖాతాలో లోటు 136 పాయింట్లకు తగ్గింది. అంటే 1993-94 సంవత్సరంలో మాత్రమే రెవిన్యూ ఖాతాలోటు కొద్దిగా పెరిగింది.

కానీ రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ ఖాతాను పరిశీలిస్తే 1990-91 లో రూ. 1403 కోట్లు అనగా 100 సూచీసంఖ్య ఉండగా, 1991-92 లో 201 పాయింట్లకు చేరుకున్నది. అంటే రెవిన్యూ ఖాతాలో లోటు గత సంవత్సరం (1990-91) కంటే రెండు రెట్లైంది. 1992-93 లో (189) రెండు రెట్లకు కొద్దిగా తక్కువగాను, 1993-94, 1994-95 సంవత్సరాలలో మూడురెట్లకంటె ఎక్కువగా ఉంది. పై విశ్లేషణవల్ల మీరు గ్రహించవలసిన దేమంటే రాష్ట్ర ప్రభుత్వాల రెవిన్యూ ఖాతాలోని లోటు, కేంద్రప్రభుత్వ రెవిన్యూ ఖాతాలోటుకంటే అధికంగా ఉంది. అంటే నూతన ఆర్థిక విధానం అమలుచేసిన తరవాత, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ఖర్చులకు గురిఅయ్యాయి. కొత్త

ఆర్థిక విధానం అమలు పర్చడం, అక్షరాస్యత పెంచడం, నిర్మాణాత్మక (అవస్థాపన) సౌకర్యాలు కలిగించడం, వైద్య సదుపాయాలకు ప్రాముఖ్యం ఇవ్వడంవల్ల ప్రభుత్వ వ్యయం రోజు, రోజుకూ పెరుగుతోంది. ఇట్టి విషయాన్ని పట్టిక 24.3 ద్వారా వివరంగా తెలుసుకొందాం.

పట్టిక 24.3 రాష్ట్రాల రెవిన్యూఖాతాలో ముఖ్యమైన పద్దులపై వ్యయం (రూ. కోట్లు)

క్రమసంఖ్య	పద్దు	1990-91	1991-92	1992-93	1993-94 సవరించిన అంచనాలు	1994-95 (బడ్జెట్ అంచనాలు)
I.	విద్య	15528 (100)	17034 (110)	19261 (124)	22063 (142)	25188 (162)
II.	వైద్యం	4586 (100)	5054 (110)	5662 (123)	6481 (141)	7792 (159)
III.	మంచినీరు పారిశుధ్యం	1638 (100)	1830 (110)	2095 (128)	2189 (134)	2416 (147)
IV.	గ్రామీణాభివృద్ధి	4775 (100)	5060 (108)	6362 (136)	7545 (161)	8453 (181)
V.	ఇంధనం	989 (100)	5030 (509)	2615 (264)	3169 (320)	1905 (193)
VI.	రవాణా, సమాచారాలు	2336 (100)	2441 (104)	3128 (134)	3073 (132)	3416 (146)

మూలం : Report on Currency and finance 1993-94

గమనిక : బ్రాకెట్లలోని అంకెలు సూచిసంఖ్యలు (1990-91 = 100)

BRAOU

1990-91 వ సంవత్సరాన్ని మూల సంవత్సరంగాను 1994-95 సంవత్సరాన్ని చివరి సంవత్సరంగాను (End Year or Terminal year) తీసుకుంటే ఈ కాలంలో, విద్య, వైద్యం, త్రాగేనీరు, పారిశుధ్యం, రవాణా, సమాచారాలపై రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వ్యయం ఒకటిన్నర రెట్లకు పెరిగింది. గ్రామీణాభివృద్ధి, ఇందనం పై ఇంకా ఎక్కువగా పెరిగింది.

సూక్ష్మంగా చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం సరళీకృత ఆర్థిక విధానాన్ని అమలు పరచినన తరవాత అధికంగా పెరిగిందని స్పష్టమవుతుంది. ఇంతేకాకుండా, స్థిరీకరణ, పరిమాణాత్మక సర్దుబాట్లవల్ల (Stabilisation & Structural adjustment) సాంఘిక భద్రతకై (Social security) రాష్ట్రాలు ఇంకా అధికంగా ఖర్చుచేయాలి. చేయకుంటే సంస్కరణలు పేదవారికి దారుణంగా మారతాయి. రాష్ట్రాల బాధ్యతలు పెరిగాయి. కానీ వాటి రాబడి మార్గాలు పెరగడంలేదు.

24.13 రాష్ట్రస్థాయి ఆర్థిక సంఘాలు

కేంద్ర-రాష్ట్ర ఆర్థిక సంబంధాలు సుజావుగా, రాష్ట్రాలు తమ బాధ్యతలను నిర్వర్తించటానికి, రాజ్యాంగంలో కేంద్ర విత్త సంఘాల రూపకల్పనకు వీలు కల్పించారు. కానీ రాష్ట్ర, స్థానిక ఆర్థిక సంబంధాల గురించి, రాష్ట్రస్థాయి ఆర్థిక సంఘాలు గురించి అటువంటి వీలు కల్పించడం జరిగింది. ప్రజాస్వామ్య - వికేంద్రీకరణ (Democratic Decentralisation) సక్రమంగా పనిచేయడానికి రాష్ట్రస్థాయి

విత్త సంఘాలు నెలకొల్పటం ఎంతైనా అవసరం. భారత రాజ్యాంగాన్ని గురించి, ఇటీవల కేంద్రం, వికేంద్రీకరణ గురించి సిఫారసులు చేసింది. మనదేశంలో స్థానిక పరిపాలన గ్రామ పంచాయితీలు పంచయితి సమితీలు, (లేదా మండలాలు), జిల్లా పరిషత్తులు, మునిసిపాలిటీల ద్వారా జరుగుతోంది. ఇవి వాటి బాధ్యతలను సక్రమంగా నిర్వహించేందుకు సరిపోయేంత విత్తం, వనరులు అవసరం. వాటికున్న పన్ను, పన్నుకాని (Non-Tax) రాబడి సరిపోయేంతగా లేదు. కాబట్టి కేంద్రం నుంచి రాష్ట్రాలకు ఆర్థిక నిధుల సంక్రమణ జరిగినట్లే, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి స్థానిక ప్రభుత్వాలకు (Local Governments) విత్త వనరుల సంకమణ అవసరం. కాబట్టి రాష్ట్ర విత్త సంఘాలను ఏర్పరచి రాష్ట్ర-స్థానిక ఆర్థిక సంబంధాలు సులువుగరా ఉండేటట్లు చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

గత కొన్ని సంవత్సరాల క్రితం రాష్ట్రాలలో విత్త సంఘాల ఏర్పాటుకు నాంది జరిగింది. 1995లో ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రస్థాయి విత్త సంఘం ఏర్పాటు జరిగింది. అన్ని రాష్ట్రాలలో కూడా రాష్ట్రస్థాయి విత్త సంఘాల ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం.

24.14 సారాంశం

కేంద్ర-రాష్ట్రాల ఆర్థిక సంబంధాల గూర్చి చర్చ భారతదేశంలో చాలాకాలంనుంచి కొనసాగుతున్నది. 1971 వ సంవత్సరానికి పూర్వం దేశంలోని మొత్తంరాబడి, న్యాయ వ్యవహారాలనన్నింటినీ కేంద్ర ప్రభుత్వమే నిర్వహించేది. కానీ 1871 వ సంవత్సరం నుంచి ఆర్థిక వికేంద్రీకరణను అమలు చేయడం జరిగింది. 1871 వ సంవత్సరం నుంచి నేటికి కేంద్ర-రాష్ట్ర ఆర్థిక సంబంధాలలో ఎన్నో మార్పులు జరిగాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వానికే దేశఆర్థిక వనరులపై ఆధిపత్యం ఉంది. రాష్ట్రాలు, కేంద్రం పైననే ఆధారపడి ఉన్నాయి. ఇంచుమించు రాష్ట్రాల ఆదాయంలో మూడవవంతు కేంద్రం విధించి వసూలుచేసి రాష్ట్రాలకు బదిలీచేసిన వాటినుంచే వస్తున్నది. కేంద్రం ఇచ్చే అప్పులు, సహాయ గ్రాంట్లు, ప్రణాళికా సంఘం ఇచ్చే నిధులను లెక్కలోకి తీసుకుంటే రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాలలో సగంకంటే ఎక్కువ కేంద్రనుంచే సంక్రమిస్తున్నది. అంటే రాష్ట్ర ప్రభుత్వాలు అధికంగా కేంద్రంపై ఆధారపడుతున్నాయి. ఇది మంచి పరిణామం కాదు. రాష్ట్రాలు తమ భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్థిక స్వావలంబన అవసరం. దీనికి సంబంధించి సర్కారియా కమీషన్ నివేదికను అనుసరించడం, వేరు,వేరు సమయాలలో న్యాయాదీషులు, ఆర్థికవేత్తలు, ఇతర నిపుణులు రాష్ట్రాలకు కేంద్రం నుంచి ఎక్కువ నిధుల సంక్రమణ అవసరమని సూచించారు. కానీ ఆచరణ చాలా మందుకొడిగా జరుగుతున్నది. 10వ ఆర్థిక సంఘం ఒక ప్రధాన సిఫారసు. ఈ నేపథ్యంలో ఇవ్వడం చర్చించాం.

BRAOU

24.15 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వానికి 40 పంక్తులలో జవాబులు వ్రాయండి.

1. కేంద్రం నుంచి రాష్ట్రాలకు నిధుల సంక్రమణ ఆవశ్యకతను గురించి వివరించండి.

2. కేంద్ర ప్రభుత్వం ముఖ్యమైన పన్ను రాబడి గురించి వివరించండి.

3. ఉమ్మడి జాబితాలోని విధులను గురించి వివరించండి.

4. సరళీకృత విధానం అమలుచేసిన తరవాత రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం పెరిగినట్లు నీవు భావిస్తావా? దత్తాంశాల ద్వారా వివరించి, పరిష్కారం తెలపండి.

24.16 పదకోశం

Federation	: సమాఖ్య
Federal Finance	: సమాఖ్య (ప్రభుత్వ) విత్తం
Union Government	: కేంద్రప్రభుత్వం
Devolution	: సంక్రమణ
Union List	: కేంద్రజాబిత
State List	: రాష్ట్ర జాబితా
Concurrent List	: ఉమ్మడి జాబితా
terminal panes	: గమ్యస్థాన పన్నులు
Finamcial Document	: ఆర్థిక దస్తావేజు
Bitting	: పందాలు
Gambling	: జూదము
Toll Tax	: రహదారిపన్ను (వంతనలపై)
Capitation taxes	: విద్యాంశాల ప్రవేశంపై పన్ను.
Fares	: ప్రయాణీకులపై చార్జీలు.
Freights	: రవాణా చార్జీలు
Growth in Aid	: సహాయక గ్రాంట్లు
Democratic Decentralisation	: ప్రజాస్వామ్య వికేంద్రీకరణ.
Finance Commission	: విత్త సంఘం
Article	: నిబంధన
Narcotics	: మత్తు పదార్థాలు
Excise duties	: ఉత్పత్తిపై పన్నులు
Estate Duty	: మరణించిన వ్యక్తుల ఆస్తిపై పన్ను.

BRAOU

24.17 సంప్రదింపు గ్రంథాలు

1. B.P. Tyagi	:	**Public Finance . Jaiprakashnath & co, Meerut" 1988**
2. H.L. Bhatia	:	**Public finance, Vani Educational Books, New Delhi.**
3. A.N. Agarwal	:	**Indian Economy, Wishwa Prakashan New Delhi, (25th Edition), 1995**
4. Recent issues of	:	**Economic & Political Weekly**

రచయిత :
SIMs & PR by Dr. B.S. Rao

BRAOU

భాగం-25 : వనరుల బదిలీ - విత్తసంఘాల పాత్ర

విషయక్రమం

25.0 లక్ష్యాలు

25.1 పరిచయం

25.2 విత్తసంఘం బదిలీలు

25.3 పన్నురాబడిలో వాటా

25.4 విచక్షణాత్మక బదిలీలు

25.5 ఋణాలు

25.6 విత్త సంఘాల పాత్ర

25.7 మొదటి తొమ్మిది విత్త సంఘాల సమీక్ష

25.7.1 విత్త సంఘాల వివరాలు

25.7.2 వనరులు కేటాయింపు పరిమాణం, విధానాలు

25.8 పదవ విత్తసంఘం

25.8.1 సమస్యలు

25.8.2 పదవ విత్తసంఘం సిఫారసులు

25.8.3 ఆదాయం పన్ను రాబడిలో రాష్ట్రాల వాటా

25.8.4 కేంద్ర ఎక్సైజ్ సుంకాలలో వాటా

25.8.5 పదవ విత్త సంఘం సిఫారసులపై విమర్శనాత్మక పరిశీలన

25.9 ప్రణాళికా సంఘం బదిలీలు

25.10 వనరుల బదిలీల సమీక్ష - కాలశ్రేణి దత్తాంశాల అనుభావిక విశ్లేషణ

25.10.1 భారత ప్రభుత్వ రెవిన్యూ ఖాతా రాబడిలో వనరుల బదిలీల అనుపాతం

25.10.2 స్థూల జాతీయోత్పత్తిలో వనరుల బదిలీల అనుపాతం

25.10.3 రాష్ట్రాల రెవిన్యూ ఖాతా రాబడిలో వనరుల బదిలీల అనుపాతం.

BRAOU

25.11 సారాంశం

25.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

25.13 పదకోశం

25.14 సంప్రదింపు గ్రంథాలు

25.0 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన తర్వాత మీరు;

- కేంద్రప్రభుత్వం నుండి రాష్ట్రాలకు ఏఏ రకాలు వనరులు, ఏవిధంగా రాష్ట్రాలకు సమకూరునో తెలుసుకొంటారు.
- భారత ప్రణాళిక సంఘం, విత్తసంఘం రాష్ట్రాలకు నిధులను సమకూర్చడంలో వాటి పాత్రను తెలుసుకొంటారు.

25.1 పరిచయం

ఈ భాగమందు కేంద్ర రాష్ట్ర సంబంధాలను తెలుసుకొంటారు. రాష్ట్ర ప్రభుత్వాల రాబడి కన్న అవి నిర్వహించే విధులు ఎక్కువగా ఉన్నవి. ఈ విధులను, నిర్వహించడానికి స్వంతవనరులు సరిపోవు. ప్రణాళికలలో సూచించిన లక్ష్యాలను సాధించడానికి ఎక్కువ నిధులు అవసరం. ఈ విధమైన నిధులు కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సమకూర్చుతుంది. కేంద్రప్రభుత్వం నుండి, రాష్ట్రాలకు బదిలీచేసే వనరులు మూడు రకాలుగా విభజించ వచ్చును. వాటిని ఈ క్రింది విధంగా ఉన్నవి.

1. కేంద్ర ప్రభుత్వం కొన్ని పన్నులను విధించి, సేకరించిన నికర రాబడిలో రాష్ట్ర ప్రభుత్వాలకు కొంతభాగాన్ని సంక్రమింపజేస్తుంది. ఇందులో ముఖ్యమైనవి : ఆదాయం పన్ను, సెంట్రల్ ఎక్సైజ్ సుంకాలు, మొదలయినవి. వీటి బదిలీలకు సంబంధించిన నియమాలను విత్త సంఘాలు నిర్ణయిస్తాయి. విత్త సంఘాన్ని భారత రాష్ట్రపతి రాజ్యాంగం ప్రకారం ప్రతి అయిదు సంవత్సరాలకొకసారి నియమిస్తాడు.

2. భారత ప్రభుత్వం అదనపు గ్రాంట్లను, రుణాలను రాష్ట్రాలకు మంజూరు చేస్తుంది. ఇవి ముఖ్యంగా ప్రణాళికేతర వ్యయాలు. వీటిని విత్తసంఘం ఊహించని, అనుకోకుండా ఉండవచ్చు. పరిస్థితులను తట్టుకోవడానికి వీటిని ఇస్తారు. ఇట్లాంటి వ్యయాలు ప్రణాళికా సంఘం పరిధిలోకి రావు. వీటిని విచక్షణాత్మక (Discreationary) గ్రాంట్లు, రుణాలుగా పేర్కొంటారు. ఉదాహరణకు, వరదలు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ చర్యలకు, పునరావాసానికి, కోట్లాది రూపాయలు ఖర్చుచేయవలసి ఉంటుంది. రాష్ట్రాల వద్ద తగిన నిధులు లేనందున కేంద్రప్రభుత్వ సహాయం అవసరమవుతుంది. ఇందులో కొంత సహాయం గ్రాంట్లుగా, మరికొంత రుణంగా ఇవ్వడవుతుంది.

3. ప్రణాళికా సహాయం: ఇవి ప్రణాళిక పథకాలను అమలు పరచడానికి ప్రణాళికా సంఘం ద్వారా జరిగే బదలాయింపులు.

BRAOU

25.2 విత్త సంఘం బదిలీలు

రాజ్యాంగంలో 280(1) ప్రకరణం (Article) ప్రకారం, భారతరాష్ట్రపతి అయిదు సంవత్సరాలు మించకుండా విత్త సంఘాన్ని నియమించవలసి ఉంటుంది. 1951 నుంచి నేటివరకు 10 విత్త సంఘాల నియామకం జరిగింది.

విత్త సంఘం వాటి అవార్డులను (Awards) తెలపవచ్చు. వాటి సిఫారసులను అమలు చేయవలసిన కట్టడి లేదు. కానీ సామాన్యంగా విత్త సంఘాల సిఫారసులను అమలుచేయడం జరుగుతున్నది.

విత్త సంఘాలు ముఖ్యంగా ఈ కింది అంశాలకు సంబంధించి సిఫారసులు (Recommendations) చేయవలసి ఉంటుంది.

1. రాజ్యాంగంలో పేర్కొన్న నికర పన్నుల రాబడిని (ఆదాయంపన్ను, కేంద్ర ఎక్సైజ్ సుంకాలు మొదలయినవి), కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించడం ఇట్లా విభజించగా వచ్చిన రాష్ట్ర ప్రభుత్వాల వాటాను, వైయక్తిక రాష్ట్రాల మధ్య కేటాయించడానికి మార్గదర్శక సూత్రాలను తెలపడం.

2. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చే సహాయక గ్రాంట్లకు సంబంధించిన సూత్రాలు

3. ఆర్థిక సౌష్టవాన్ని (Sound finance) సాధించడానికి భారత రాష్ట్రపతి ద్వారా కోరే నిధులు, ఇంకా ఇచ్చిన ఇతర అంశాలను విత్తసంఘం పరిశీలించి, సిఫారసులు చేయవచ్చు.

25.3 పన్నురాబడిలో రాష్ట్రాల వాటా

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పంచే పన్ను రాబడిలో ముఖ్యమైన పన్నులు కింది విధంగా ఉన్నాయి.

(1) ఆదాయం పన్ను (2) కేంద్ర ఎక్సైజ్ సుంకాలు (3) స్టాంపులు - రిజిస్ట్రేషన్ రాబడి

ఆదాయం పన్ను రాబడిలో తప్పకుండా రాష్ట్రాలకు వాటా ఇవ్వవలసి ఉంది. కానీ కేంద్ర ఎక్సైజ్ సుంకాల రాబడిలోను, ఇతర కేంద్ర పన్నుల రాబడిలోను తప్పకుండా రాష్ట్రాలకు ఇవ్వవలెననే నియమం లేదు. కొన్ని రాబడుల భాగస్వామ్యం విచక్షణాత్మకమైనవి. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల కోసం కేంద్రం విధించినా వాటిని రాష్ట్ర ప్రభుత్వాలే వసూలు చేసుకొని అనుభవిస్తాయి. వీటిలో ముఖ్యమైనవి స్టాంపు డ్యూటీలు, ప్రయాణీకులపైనా, వస్తువులపైనను విధించే గమ్యస్థాన లావాదేవీలపై విధించే పన్ను, వార్తా పత్రికల అమ్మకాలు కొనుగోళ్ళపై విధించే పన్నులు, వాటిలో ప్రచురించే ప్రకటనలపై విధించే పన్ను. వీటన్నింటిని కేంద్ర ప్రభుత్వమే విధించి వసూలు చేస్తుంది. కానీ వీటి నికర రాబడులు మొత్తం రాష్ట్రాలకు కేటాయించాం. వీటికి సంబంధించి ఏ రాష్ట్రానికి ఎంత కేటాయించాలనే విషయాన్ని భారత పార్లమెంట్ నిర్ణయిస్తుంది.

BRAOU

25.4 విచక్షణాత్మక బదిలీలు

సంక్షేమ, అభివృద్ధి విధులు నిర్వహించటానికి రాష్ట్రాలు పెద్ద మొత్తంలో ఖర్చుచేయవలసి ఉంటుంది. వాటికి వచ్చేరాబడి ఈ నిధుల నిర్వహణకు సరిపోదు. సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్యంగా ప్రజలను తమ పార్టీ వైపుకు ఆకర్షించడానికి ముఖ్యమంత్రులు సంక్షేమ కార్యకలపాల ప్రకటనల నివ్వడంలో పోటీపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నది. విశయం మీకు తెలిసిందే ఇట్లాంటి పథకాలు బీహార్, గుజరాత్, తమిళనాడు, మొదలయిన రాష్ట్రాలలో కొనసాగుతున్నాయి. వీటిని అమలు పరచడానికి పెద్ద మొత్తాలలో ద్రవ్యం అవసరం. అంతేకాకుండా, వరదలు, కరువు కాటకాలు మొదలయినవి వచ్చినప్పుడు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద మొత్తంలో ఖర్చుచేస్తున్నివి. సూక్ష్మంగా చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వాల రాబడి తక్కువగానూ, అవి నిర్వహించే కార్యకలాపాలకు అవసరమయ్యే వ్యయం అధికంగానూ ఉంది. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రాలను ఆదుకొనటానికి కేంద్ర ప్రభుత్వం సహాయక గ్రాంట్లను ఇస్తుంది. వీటినే విచక్షణాత్మక గ్రాంట్లుగా చెప్పవచ్చు. ఇట్టి గ్రాంట్లు ప్రత్యేక విచక్షణాత్మక గ్రాంట్లుగా చెప్పవచ్చు. ఇట్టి గ్రాంట్లు ప్రత్యేక పనులు (Specific purposes) లేదా సామాన్య పనులకు (General purposes) కూడా ఇస్తారు. కాలక్రమేణ ఈ సహాయగ్రాంట్లు రాష్ట్రరాబడిలో ఒక ముఖ్య భాగంగా తయారయ్యాయి. ఒక విధంగా చెల్పాలంటే ఇవి (సహాయక గ్రాంట్లు) కేంద్రం పన్ను రాబడి నుంచి రాష్ట్రాలకు బదిలీ చేసే పరిమాణానికి సమానంగా ఉంటున్నాయి. ఈ గ్రాంట్లు రాష్ట్రాల వ్యయ రాబడుల మధ్యగల తేడాను భర్తీ చేయటానికి కాకుండా, రాష్ట్రాలు చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్రం నియంత్రణ ఉండటానికి తోడ్పడుతున్నాయి. గ్రాంట్లు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాల సమన్వయానికి తోడ్పడే విధంగా చేయవచ్చు.

25.5 ఋణాలు

పైన తెలిపిన సహాయమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం నుంచి అప్పులు తీసుకొంటాయి. వీటి పరిమాణం పంచుకొనే పన్నుల రాబడి, సహాయగ్రాంట్లకంటే ఎక్కువ పరిమాణంలో ఉన్నాయి. ఇట్లాంటి రుణాలను - ముఖ్యంగా మూలధన వ్యయానికి (Capital Expenditure) ఇస్తారు. ఈ ఋణాలను నీటిపారుదల సదుపాయాలకు (Irrigation Programmes), వ్యవసాయాభివృద్ధికి, పారిశ్రామికాభివృద్ధికి వినియోగించుకొంటారు. ఈ రుణాల ద్వారా కూడా రాష్ట్రాల ఋణాలను, వ్యయాన్ని నియంత్రించడానికి కేంద్రప్రభుత్వానికి తోడ్పడతాయి.

పైన పేర్కొనిన విధంగా కేంద్ర నుంచి రాష్ట్రాలకు మూడు రకాల నిధులు సమకూరుతున్నాయి. వీటిలో పన్నులవాటా ప్రథమ స్థానాన్ని, రుణాలు రెండువ స్థానాన్ని, సహాయక గ్రాంట్లు మూడో స్థానాన్ని ఆక్రమిస్తాయి. కేంద్రం నుంచి రాష్ట్రాలకు బదిలీ చేసే మొత్తం వనరులలో పన్నులరాబడి వాటా, సహాయక గ్రాంట్లు ఉమ్మడిగా ఇంచుమించు 66 శాతం వరకు ఉంటుంది. ఈ మొత్తాలను కేంద్ర ప్రభుత్వానికి తిరిగి చెల్లించడం జరగదు. రుణాలను మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డీతోసహా చెల్లించవలసి ఉంటుంది. కేంద్రపన్నులలో వాటా, సహాయక గ్రాంట్ల రూపంలో విత్త సంఘాలు రాష్ట్రాలకు సిఫారసు చేసిన వివరాలను కింద పట్టిక 25.1 ద్వారా తెలుసుకొందాం.

BRAOU

పట్టిక 25.1 కేంద్రం నుండి రాష్ట్రాలకు వనరుల బదిలీ - విత్త సంఘాలు చేసిన సిఫారసులు వాటా

(రూ. కోట్లు)

విత్త సంఘం	పన్నులలో వాటా	సహాయక గ్రాంట్లు	మొత్తం
మొదటి విత్తసంఘం	362 (88)	50 (12)	412 (100)
రెండవ విత్తసంఘం	851 (81)	189 (19)	1040 (100)
మూడవ విత్తసంఘం	1067 (81)	244 (19)	1311 (100)
నాల్గవ విత్తసంఘం	1323 (76)	422 (24)	1745 (100)
ఐదవ విత్తసంఘం	4605 (87)	711 (13)	5316 (100)
ఆరవ విత్తసంఘం	7099 (74)	2510 (26)	9609 (100)
ఏడవ విత్తసంఘం	19297 (92)	1610 (18)	20907 (100)
ఎనిమిదవ విత్తసంఘం	35786 (92)	3168 (8)	38954 (100)
తొమ్మిదవ విత్తసంఘం	87882 (91)	20300 (9)	2,26,643 (100)
పదవ విత్తసంఘం	206343 (91)	20300 (9)	2,26,643 (100)

BRAOU

మూలం : విత్త సంఘాల నివేదికలు

సూచన : బ్రాకెట్లలోని అంకెలు శాతము

విత్త సంఘాలు, కేంద్రం నుండి రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచించిన వాటిలో అధిక భాగం కేంద్ర పన్నులలో వాటాపైన, పన్నుల వాటా 90 శాతం పైగా ఉంది. నాలుగో విత్త సంఘం ప్రకారం సహాయక గ్రాంట్ల రూపంలో 24 శాతం వరకు, పన్నుల వాటారూపంలో 76 శాతం వరకు నిధులు రాష్ట్రాలకు సమకూరాయి. ఇతవిత్త సంఘాలు సహాయక గ్రాంట్ల రూపంలో తక్కువగాను, పన్నుల వాటారూపంలో ఎక్కువగాను, నిధులను రాష్ట్ర ప్రభుత్వాలకు సంక్రమింపజేశాయి.

రాష్ట్రాలకు కేంద్రం నుంచి బదిలీ చేయబడే వనరులను ముఖ్యంగా 3 రకాలుగా విభజించవచ్చును. అవి.

(1) కేంద్ర పన్నులలో వాటా (2) ఋణాలు (3) సహాయక గ్రాంట్లు

ఒక దశాబ్దకాలంలో వీటిలోని మార్పులను గుర్తించినట్లైతే కొన్ని ముఖ్యమైన విషయములను గమనించవచ్చు. ఉదాహరణకు: రాష్ట్రాలకు పన్నుల రాబడిలో వచ్చేవాటా పెరిగింది. అంటే 1985-86 సంవత్సరంలో రాష్ట్రాలకు కేంద్రం నుంచి సంక్రమించిన వనరులలో 38 శాతం ఈ పన్ను రాబడుల ద్వారా వాటా రాగా అది 1994-95 వ సంవత్సరంలో 48 శాతం నకు పెరిగింది. ఇదే కాలంలో (1985-95) రుణాల ద్వారా వచ్చే పరిమాణం 38 శాతం నుంచి 24 శాతం నకు తగ్గింది. ఇది మంచి పరిమాణం. ఇదేకాలంలో రాష్ట్రాలకు వచ్చే సహాయక గ్రాంట్ల పరిమాణం 30 శాతం నుంచి 38 శాతం పెరిగింది. ఇది రాష్ట్రాల తరపున చూసినట్లైతే అభిలషణమైన పరిణామమే. పై విశ్లేషణను ఈ కింది పట్టికలోని దత్తాంశాల ద్వారా తెలుసుకోవచ్చు.

పట్టిక 25.2 కేంద్రాలనుండి రాష్ట్రాలకు సంక్రమించిన రాబడులు

(రూ. కోట్లు)

సంవత్సరం	పన్నులలో రాష్ట్రాల వాటా	రుణాలు	గ్రాంట్లు	మొత్తం
1985-86	7490 (32)	9164 (38)	7233 (30)	23887 (100)
1986-87	8064 (36)	7297 (31)	7714 (33)	23475 (100)
1987-88	9598 (35)	8748 (32)	9130 (33)	27476 (100)
1988-89	10669 (35)	9763 (32)	10122 (33)	30554 (100)
1989-90	13232 (39)	11517 (34)	8874 (27)	33623 (100)
1990-91	14535 (35)	13440 (33)	13173 (32)	41148 (100)
1991-92	1799 (38)	12785 (27)	16079 (35)	45563 (100)
1992-93	20525 (40)	12301 (24)	18418 (36)	51244 (100)
1993-94	22244 (38)	14444 (25)	21515 (37)	58203 (100)
1994-95	24394 (42)	13792 (24)	19843 (34)	58029 (100)

మూలం : Economic and Political weekly బ్రాకెట్లలోని అంకెలు మొత్తం శాతం

BRAOU

25.6 విత్త సంఘాల పాత్ర

కేంద్ర ప్రభుత్వానికి భారం కాకుండా, రాష్ట్రాలకు వనరుల కొరతను తీర్చటానికి విత్త సంఘాలు తమ పాత్రను నిర్వహించవలసి ఉంది. కాలానుగతంగా వ్యయం పెరుగుతున్నది. అదే విధంగా విత్త సంఘాలు రాష్ట్రాలకు బదిలీ చేసిన వనరులు కూడా ముఖ్యంగా మూడో విత్త సంఘం నుంచి పెరిగాయి. ఉదాహరణకు, రాష్ట్ర వ్యయంలో, మూడో విత్త సంఘం ప్రకారం కేంద్రం నుంచి

తరలించిన వనరులు 12 శాతం ఉండగా ఇది ఏడో విత్త సంఘం ప్రకారం 45 శాతం కి పెరిగింది. అయినప్పటికీ కేంద్రప్రభుత్వ నిధులపై ఇది ఎలాంటి భారానికి దారితీయటం లేదు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ ఖాతా రాబడి కూడా క్రమంగా పెరిగింది. రాష్ట్రాల వ్యయం కూడా క్రమంగా పెరిగింది. దీనిలో కేంద్రం నుంచి రాష్ట్రాలకు బదిలీచేసిన వనరుల శాతం కూడా పెరిగింది. ఈ విషయాలను కింది పట్టిక 25.3 ద్వారా తెలుసుకోవచ్చు.

పట్టిక 25.3 రాష్ట్రాల వ్యయంలో కేంద్రంనుంచి విత్తసంఘాలు సమకూర్చిన వనరులు

(రూ. కోట్లు)

విత్త సంఘం	రాష్ట్రాల వ్యయం	కేంద్రంనుండి విత్తసంఘాలు సమకూర్చిన వనరులు	మొదటి వరుసలో 2వ వరుస శాతం
మొదటి విత్తసంఘం	3352	412	12.3
రెండవ విత్తసంఘం	5846	1049	17.9
మూడవ విత్తసంఘం	10720	1311	12.3
నాల్గవ విత్తసంఘం	9912	1745	17.6
ఐదవ విత్తసంఘం	28551	5316	18.6
ఐదవ విత్తసంఘం	28551	5316	18.6
ఆరవ విత్తసంఘం	36986	96081	26.0
ఏడవ విత్తసంఘం	68309	2091	27.0
ఎనిమిదవ విత్తసంఘం	16500	38953	45.0
తొమ్మిదవ విత్తసంఘం	16500	38953	45.0
తొమ్మిదవ విత్తసంఘం	N.A	106062	—
పదవ విత్తసంఘం	N.A	226643	—

మూలం : విత్త సంఘాలు, భారత రిజర్వ్‌బ్యాంక్ బులెటిన్లు

పై పట్టిక ద్వారా ఒక ముఖ్య విషయాన్ని గమనించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం విపరీతంగా పెరుగుతున్నది. మొదటి విత్త సంఘం అంచనాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ వ్యయం రూ. 3352 కోట్లు కాగా, ఎనిమిదో విత్త సంఘం అంచనాల ప్రకారం రూ. 1,65,00 కోట్లకు పెరిగింది. అంటే రాష్ట్ర ప్రభుత్వాల వ్యయం ఐదురెట్లు పెరిగింది. ఇదే కాలంలో, కేంద్రం నుంచి రాష్ట్రాలకు సమకూర్చబడిన నిధులు రూ. 412 కోట్లనుంచి రూ. 38953 కోట్లకు పెంచడమయింది. అంటే ఇంచుమించుగా 96 రేట్లు పెరిగింది. ఇట్లా విత్త సంఘాలు క్రమేణా ఎక్కువ నిధులను కేంద్రం నుంచి రాష్ట్రాలకు బదిలీ చేశాయి.

BRAOU

విత్త సంఘాలు రాష్ట్రాలమధ్య ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కూడా కృషిచేయాలి. రాష్ట్రాల మధ్య అసమానతలను లెక్కించేందుకు ఎన్నో పద్ధతులున్నప్పటికినీ తలసరి ఆదాయాన్ని ముఖ్యంగా లెక్కలోకి తీసుకొని రాష్ట్రాలకు శ్రేణుల (Ranks) నిచ్చి కొంత కాలంలో వాటి మధ్య అసమానతలు తగ్గింది లేనిది గుర్తించవచ్చు. రాష్ట్రాల మధ్యగల అసమానతలను పట్టిక 25.3 లో ఇచ్చిన దత్తాంశాల ద్వారా తెలుసుకొందాం.

పట్టిక 25.4 తలసరి ఆదాయం ప్రకారం రాష్ట్రాల స్థానం

క్ర సం	రాష్ట్రాలు	1950-51		1960-61		1970-71		1980-81		1992-93	
		తలసరి ఆదాయం	శ్రేణి	తలసరి ఆదాయం	శ్రేణి	తలసరి ఆదాయం	శ్రేణి	తలసరి ఆదాయం	శ్రేణి	తలసరి ఆదాయం	శ్రేణి
1	ఆంధ్రప్రదేశ్	256	9	287	10	547	7	1313	10	5802	8
2	అస్సాం	335	5	333	6	545	7	1221	13	5056	11
3	బీహార్	181	14	221	14	402	16	927	18	3280	18
4	గుజరాత్	381	3	395	4	757	4	1886	4	7586	4
5	హర్యానా	–	–	327	–	788	2	2331	2	9609	2
1	హిమాచల్ ప్రదేశ్	–	–	–	–	563	6	1523	6	5355	9
7	కేరళ	304	6	315	7	526	9	1382	8	5065	10
8	మధ్యప్రదేశ్	236	13	281	11	554	6	1131	15	4725	13
9	మహారాష్ట్ర	373	4	469	1	778	3	2294	3	9270	3
10	మణిపూర్	–	–	–	–	476	14	1052	17	4180	16
11	కర్నాటక	287	7	305	8	522	8	1314	9	6313	5
12	ఒరిస్సా	252	11	276	12	325	17	1101	16	3963	17
13	పంజాబ్	404	2	451	3	945	1	2768	1	10857	1
14	రాజస్థాన్	258	10	267	13	488	13	1277	12	5035	12
15	తమిళ్ నాడు	245	12	384	5	644	5	1197	14	6205	6
16	త్రిపురా	–	–	–	–	459	15	NA	–	–	–
17	ఉత్తరప్రదేశ్	270	8	297	9	504	12	1280	11	4280	14
18	పశ్చిమబెంగాల్	411	1	465	2	524	10	1553	5	5901	7
19	జమ్మూ,కాశ్మీర్	–	–	287	10	513	11	1493	7	4212	15
20	మొత్తం భారతదేశం	296	–	335	–	551	–	1559	–	–	–

మూలం : ఆర్థిక సర్వే నివేదికలు

BRAOU

1950-51లో భారతీయుని సగటు తలసరి ఆధాయం ఉన్నాయి. వాటిని వెనుకబడిన రాష్ట్రాలుగానూ అంతకంటే ఎక్కువ తలసరి ఆదాయాలుగల రాష్ట్రాలను అభివృద్ధి చెందినవిగానూ గుర్తించవచ్చు. ఈ ప్రాతినిధిక ఆధారంగా 1950-51లో ఆంధ్రప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒరిస్సా, రాజస్థాన్, తమిళ్‌నాడు, ఉత్తరప్రదేశ్ వెనకబడిన రాష్ట్రాలుగా గుర్తించారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు అల్ప శ్రేణులను వెనకబడిన రాష్ట్రాలకు అధిక శ్రేణులను ఇవ్వడం జరిగింది. ఉదాహరణకు, 1950-51లో పశ్చిమబెంగాల్ 1వ శ్రేణి అత్యధిక అభివృద్ధి చెందిన రాష్ట్రంగానూ, బీహార్, 14వ శ్రేణి పొంది చాలా వెనుకబడిన రాష్ట్రంగా లెక్కించడమైంది. 1992-93 పంజాబ్ 1వ శ్రేణి అత్యధిక అభివృద్ధి చెందినదిగాను, బీహార్ 18వ శ్రేణి అత్యధిక వెనుకబడిన రాష్ట్రంగా తెలపడం జరిగింది.

విత్త సంఘాలు రాష్ట్రాలకు సమకూర్చిన వనరులను పరిశీలించి, వాటికి కూడా శ్రేణులనిచ్చి, విత్త సంఘాలు వెనుకబడిన రాష్ట్రాలకు అత్యధిక నిధులు ఇచ్చి వాటి వెనుకబడిన తనాన్ని తగ్గించి అభివృద్ధి చెందడానికి ఏ మేరకు సహాయంచేశాయో పట్టిక 25.4 ద్వారా పరిశీలిద్దాం. అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు (అంటే తక్కువ శ్రేణులుగల రాష్ట్రాలకు) తక్కువ నిధులనిచ్చి, వెనుకబడిన రాష్ట్రాలకు ఎక్కువ నిధులిచ్చి రాష్ట్రాల మధ్యగల అసమానతలను తొలగించేందుకు ప్రయత్నంచేయాలి.

పట్టిక 25.5 విత్త రాష్ట్రాలకు సమకూర్చిన నిధుల శ్రేణులు

క్రమ సంఖ్య	రాష్ట్రం	విత్త సంఘాలు								
		II	III	IV	V	VI	VII	VIII	IX	X
1	ఆంధ్రప్రదేశ్	5	2	3	5	4	6	5	5	3
2	అస్సాం	12	14	11	11	11	13	11	11	12
3	బీహార్	4	4	7	2	2	2	2	2	2
4	గుజరాత్	14	9	13	13	13	10	12	12	11
5	హార్యానా	–	–	–	17	20	17	20	19	18
6	హిమాచల్ ప్రదేశ్	–	–	–	–	15	16	15	15	15
7	జమ్మూ, కాశ్మీర్	15	15	14	14	14	15	14	14	14
8	కేరళ	14	12	9	12	10	12	13	13	13
9	మధ్యప్రదేశ్	8	8	10	7	8	5	4	3	4
10	తమిళ్‌నాడు	7	7	6	6	9	7	7	8	7
11	మహారాష్ట్ర	2	3	2	3	5	4	6	7	7
12	మణిపూర్	–	–	–	–	19	20	19	20	20
13	మేఘాలయ	–	–	–	–	21	21	21	23	21
14	కర్నాటక	6	10	5	10	12	8	9	10	9
15	నాగాలాండ్	–	16	15	16	17	18	18	18	19
16	ఒరిస్సా	11	5	4	8	6	9	8	8	10

BRAOU

క్రమ సంఖ్య	రాష్ట్రం	విత్త సంఘాలు								
		II	III	IV	V	VI	VII	VIII	IX	X
17	పంజాబ్	9	13	16	15	16	14	16	16	16
18	రాజస్థాన్	10	11	12	9	7	11	10	6	8
19	సిక్కిమ్	–	–	–	–	22	22	22	25	24
20	త్రిపుర	–	–	–	–	18	19	17	17	17
21	ఉత్తరప్రదేశ్	1	1	1	1	1	1	1	1	1
22	పశ్చిమబెంగాల్	3	6	8	4	3	3	3	4	5

మూలం : 1) విత్తసంఘాల నివేదికలు

2) తొమ్మిదవ విత్తసంఘం రెండో నివేదిక

పట్టిక 25.3 బీహార్ రాష్ట్రాన్ని వెనుకబడిన రాష్ట్రంగా (అధికశ్రేణి) సూచించింది. కానీ పట్టిక 25.4 ఆరాష్ట్రానికి చాలా ఎక్కువ మొత్తంలో నిధుల సంక్రమణ జరిగినట్లు (అల్పశ్రేణి) తెలుపుతుంది. అదే విధంగా మధ్యప్రదేశ్ రాష్ట్రం చాలా వెనుకబడిన రాష్ట్రం, కానీ నిధులను పొందటంలో ముందంజ వేసింది.

పంజాబ్ రాష్ట్రం చాలా అభివృద్ధి చెందిన రాష్ట్రం, కానీ విత్త సంఘాల ద్వారా పొందిన నిధులు తక్కువ. ఇదే పోకట ఇతర రాష్ట్రాలలో కూడా గమనించవచ్చు.

పై విశ్లేషణ ద్వారా, (అనగా పట్టికలు 25.4, 25.5) వెనుకబడిన రాష్ట్రాలకు విత్త సంఘాలు ఎక్కువ నిధులను అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు తక్కువ నిధులను సమకూర్చినట్లు తెలిసింది. అంటే రాష్ట్రాలమధ్యగల ఆర్థిక అసమానతలను తొలగించడానికి విత్త సంఘాలు కృషిచేసినట్లు సాక్ష్యం ఉంది.

25.7 మొదటి తొమ్మిది విత్త సంఘాల సమీక్ష

25.7.1 విత్త సంఘాల వివరాలు

1951 నుండి ఇప్పటి వరకు పది విత్త సంఘాలను ఏర్పరచటం జరిగింది. వీటి వివరాలను కింది 25.5 పట్టిక ద్వారా తెలుసుకొందాం.

పట్టిక 25.6 ఒకటి నుండి తొమ్మిదవ విత్త సంఘాల నియమించిన సమర్పించిన తేదీలు, అమలు కాలం, సంఘ అధ్యక్షులు వివరాలు

విత్తసంఘం	నియమించిన తేది	చివరి నివేదిక సమర్పించిన తేది	విత్తసంఘాల సిఫారసుల అమలుకాలం	విత్తసంఘం అధ్యక్షులు
ఒకటవ	నవంబర్ 1951	డిశెంబర్ 1952	1952-53 నుండి 1957-57 వరకు	ఎ.సి. నియోగి
రెండవ	జూన్ 1956	సెప్టెంబర్ 1957	1957-58 నుండి 1961-62 వరకు	ఆర్. సంతానం
మూడో	డిశెంబర్ 1960	డిశెంబర్ 1961	1962-63 నుండి 1964-65 వరకు	ఎ. కే. సంతానం
నాల్గో	మే 1964	ఆగస్ట్ 1965	1965-66 నుండి 1968-69 వరకు	పి.వి. రాజమన్నార్
అయిదో	ఫిబ్రవరి 1968	జూలై 1969	1969-70 నుండి 1973-74 వరకు	మహావీర్ త్యాగి
ఆరో	జూన్ 1977	నవంబర్ 1973	1974-75 నుండి 1978-79 వరకు	కాసు బ్రహ్మానందరెడ్డి
ఏడో	జూన్ 1977	అక్టోబర్ 1977	1979-80 నుండి 1983-84 వరకు	షైలిట్
ఎనిమిదో	జూన్ 1982	ఏప్రిల్ 1984	1984-85 నుండి 1988-89 వరకు	వై. బి. చౌహాన్
తొమ్మిదో	జూన్ 1987	డిశెంబర్ 1989	1989-90 నుండి 1994-95 వరకు	ఎన్.కె.పి. సాల్వే

మూలం : 1) విత్తసంఘాల నివేదికలు

BRAOU

పై పట్టికలో విత్త సంఘాల నియామక తేదీలు, వాటి కాలపరిమితి సిఫారసులు మొదలయిన విషయాలు వివరించడమైంది. ఇప్పుడు విత్త సంఘాలు పంపిణీ చేసిన వనరుల పరిమాణం, ప్రాతిపదికలను (Criteria) తెలుసుకొందాం.

25.7.2 కేటాయించిన వనరుల పరిమాణం విధానాలు

మనమిక్కడ వివిధ విత్త సంఘాల క్రింద కేటాయించిన వనరులను పరిశీలిద్దాం.

పట్టిక 25.7 పంచుకోబడే పన్ను రాబడిలో రాష్ట్రాల వాటాలు (శాతంలో)

విత్తసంఘం	ఆదాయం పన్ను	ప్రధాన ఎక్సైజ్ సుంకాలు	వస్తువులు
ఒకటవ	55	40	పొగాకు, అగ్గిపెట్టెలు, కూరగాయ ఉత్పత్తులు
రెండవ	60	25	పై వస్తువులు ఇంకా చెక్కెర, నూలు, కాగితము
మూడవ	66.67	20	50 లక్షల, ఎక్సైజ్ పన్ను, రాబడిగల అన్ని వస్తువులు

విత్తసంఘం	ఆదాయం పన్ను	ప్రధాన ఎక్సైజ్ సుంకాలు	వస్తువులు
నాల్గవ	75	20	అన్ని వస్తువులు
ఐదవ	75	20	5 శాతం నిలోటు రాష్ట్రాలకు
ఆరవ	80	20	7.425 శాతం లోటు రాష్ట్రాలకు
ఏడవ	85	40	7.5 శాతం లోటు రాష్ట్రాలకు
ఎనిమిదవ	85	45	11.11 లోటు రాష్ట్రాలకు
తొమ్మిదవ (రెండవ రిపోర్టు)	85	45	16.5 లోటు రాష్ట్రాలకు

మూలం : విత్తసంఘాల నివేదికలు

ఆదాయంపన్ను, ఎక్సైజ్ సుంకాల రాబడులలో రాష్ట్రాల వాటా గణనీయంగా పెరిగింది. మొదటి విత్త సంఘం ఆదాయం పన్ను రాబడిలో 55 శాతం రాష్ట్రాలకు ఇవ్వగా, తొమ్మిదో విత్త సంఘం దానిని 85 శాతం నకి పెంచింది. ఎక్సైజ్ సుంకాల రాబడిలో రాష్ట్రాలకు మొదటి విత్తసంఘం మూడు వస్తువులపై విధించిన దానిలో 40 శాతం ఇవ్వగా, తొమ్మిదోవిత్త సంఘం అన్ని వస్తువులపై వచ్చిన ఎక్సైజ్ రాబడిలో 45 శాతం సంక్రమింపజేసింది. అంటే రాష్ట్రాలకు కేంద్రం నుండి బదిలీ చేసిన వాటా గణనీయంగా పెరిగింది.

పట్టిక 25.8 ఆదాయం పన్నురాబడిని రాష్ట్రాలకు పంచిన ప్రాతిపదికలు (శాతంలో)

BRAOU

విత్తసంఘం	పన్ను వసూలు ఆధారంగా	జనాభా ప్రాతిపదిక	తలసరి ఆదాయం దూరం ప్రాతిపదిక	తలసరి ఆదాయం విలోమ సంబంధ ప్రాతిపదిక	వెనుకబడిన తనం ప్రత్యేక సూచన
ఒకటవ	20	80	–	–	–
రెండవ	10	90	–	–	–
మూడవ	20	80	–	–	–
నాల్గవ	20	80	–	–	–
ఐదవ	10	90	–	–	–
ఆరవ	10	90	–	–	–
ఏడవ	10	90	–	–	–
ఎనిమిదవ	10	22.5	45	22.5	–
తొమ్మిదవ	10	22.5	45	11.5	11.5

ఏడో విత్తసంఘం వరకు జనాభాకు ప్రాధాన్యత ఇవ్వబడింది. కానీ ఎనిమిదో విత్తసంఘం నుండి వెనుకబడినతనం, పేదరికానికి ప్రాధాన్యం ఇచ్చింది. ఇప్పుడు ఎక్సైజ్ సుంకా పంపిణీ గురించి తెలుసుకుందాం.

పట్టిక 25.9 ఎక్సైజ్ సుంకాల రాబడిని రాష్ట్రాలకు పంచిన ప్రాతిపదికలు (శాతంలో)

విత్త సంఘం	జనాభా ప్రాతిపదిక	తలసరి ఆదాయం దూరం ప్రాతిపదిక	తలసరి ఆదాయం విలోమ సంబంధం ప్రాతిపదిక	రాబడి సమత్వ ప్రాతిపదిక	వెనుకబడిన ప్రత్యేక సూచికల ఆధారం	పేదరికం ఆధారంగా	పన్ను వసూలు ప్రయత్నం ఆధారంగా	బదిలీ చేసిన తరువాత లోటు ఆధారం
ఒకటవ	100	–	–	–	–	–	–	–
రెండవ	90	–	–	–	10	–	–	–
మూడవ	–	–	–	–	–	–	–	–
నాల్గవ	80	–	–	–	20	–	–	–
ఐదవ	80	–	–	–	20	–	–	–
ఆరవ	75	25	–	–	–	–	–	–
ఎనిమిదవ	22.22	44.44	22.22	–	–	–	–	11.11
తొమ్మిదవ	25	33.5	12.5	–	12.5	–	–	16.5

ఎనిమిదో విత్త సంఘం నుంచి వెనుకబడిన తనాన్ని, పేదరికాన్ని రాష్ట్రాల బడ్జెట్‌లో లోటు అనే అంశాలకు ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది.

BRAOU

మొదటి విత్తసంఘం సిఫారసులనుంచి, తొమ్మిదో విత్తసంఘం సిఫారసులను పోల్చిచూస్తే, రాష్ట్రాల రవాటా గణనీయంగా పెరిగింది. అయిప్పటికీ రాష్ట్రాల వ్యయాలు ముఖ్యంగా రెవిన్యూ ఖాతాలో అనుత్పాదక వ్యయాలు (శాంతి భద్రతలు, జనాకర్షణ పథకాల వ్యయాలు) తీవ్రంగా పెరిగాయి. కరువు కాటకాలు, వరదలు, ఉప్పెనలు తట్టుకొనడానికి రాష్ట్రాలు చాలాఖర్చుచేస్తున్నాయి. వాటి రాబడులు ఆ పరిమాణంలో పెరగడం లేదు. ఉదాహరణకు, చాలా రాష్ట్రాలు భూమిశిస్తును రద్దు చేశాయి. ఒకప్పుడు ఈ శిస్తు రాష్ట్రాల రాబడిలో అగ్రగామిగా ఉండేది. కొన్ని రాష్ట్రాలు (ఆంధ్రప్రదేశ్, గుజరాత్, తమిళనాడు) మద్యపాన నిషేధాన్ని అమలుపరచి కోట్లాది రూపాయల పన్ను రాబడిని కోల్పోయాయి. రాష్ట్ర ప్రభుత్వాలు రాబడులను పెంచుకోలేక, వ్యయాలను తగ్గించలేక తమ బడ్జెట్‌లో లోటును నివారించడానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడుతున్నాయి. ఇట్లాంటి పరిస్థితిని సంఘాలు అర్థం చేసుకొన్నప్పటికీ అవి రాష్ట్రాలకు ఎక్కువ నిధులను కేటాయించడానికి ప్రయత్నించినా, రాష్ట్రాలు వనరులకై ప్రతిసారి కేంద్రప్రభుత్వంపై ఆధారపడటం తగ్గలేదు.

25.8 పదో విత్త సంఘం

పదవ విత్త సంఘం కె.సి. పంత్ అధ్యక్షతన 1992లో నియామకం జరిగింది. ఈ సంఘం తన నివేదిక ఇటీవల ప్రభుత్వానికి సమర్పించింది. దీని సిఫారసులు 1995-2000 సంవత్సరానికి వర్తిస్తాయి.

కేంద్రంలోనూ, రాష్ట్రాలలోను ఎక్కువ పరిమాణంలో కోశ సంబంధమైన లోటు (Fiscal Deficit) ఏర్పడిన సందర్భంలో, ఈ సంఘం చాలా కృషిచేసి తన భాద్యతలను నిర్వహించింది.

25.8.1 సమస్యలు (Issues)

పదో విత్తసంఘం సిఫారసు చేయవలసిన షరతులను (Terms of Reference) పరిశీలిస్తే, గజిబిజి సమస్యలను గుర్తించవచ్చు. ఈ సంఘం రాష్ట్రాల మొత్తం రెవిన్యూ ఖాతా వ్యయాన్ని అంటే ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాలను లెక్కలోకి తీసుకోవలెనా? లేదా, ప్రణాళికేతర వ్యయాన్ని మాత్రమే పరిగణించాలా? సామాన్యంగా విత్తసంఘం సిఫారసుల కాలం, ప్రణాళికకాలం ఒకటిగా లేనప్పుడు, విత్తసంఘం రాష్ట్రాల ప్రణాళికేత వ్యయాన్ని లెక్కలోకి తీసుకోవడం సమంజసంగా ఉంటుంది. తన పూర్వపు విత్త సంఘాల మాదిరిగా, పదోవిత్త సంఘం కుడా ముఖ్యంగా మూడు అంశాలపై కేంద్రీకరించి సిఫారసులు నిచ్చింది.

1. బదిలీ అయ్యే పన్నుల రాబడుల పంపిణీ కేంద్రానికి-రాష్ట్రాలకు మధ్య ఎంత ఉండాలి? రాష్ట్రాల మధ్య పంపిణీ ఏ పద్ధతి ప్రకారం జరగాలి?
2. శాసనపరమైన సహాయక గ్రాంట్లను రాష్ట్రాలకు ఏ ఆధారంగా పంచాలి?
3. రాష్ట్రాల అప్పుల భారాన్ని ఏవిధంగా తగ్గించాలి?

పై అంశాలకు సంబంధించి పదో విత్త సంఘం చేసిన సిఫారసులు పూర్వం విత్త సంఘాలు చేసిన సిఫారసులకంటే సాహసోపేతమైనవి. వాటిని ఇపుడు పరిశీలిద్దాం.

25.8.2 పదో విత్తసంఘం సిఫారసులు

ఇంతవరకటి విత్త సంఘాల సిఫారసులతో పదో విత్తసంఘం సిఫారసులను పోల్చిచూస్తే, అవిగుణాత్మకంగా మెరుగైనవని తెలుస్తుంది. ఈ విత్త సంఘం రాష్ట్రాల ఆర్థిక పుష్టికి పని చేసినట్లుగా వ్యక్తమవుతుంది. వీటి వివరాలను పరిశీలిద్దాం.

25.8.3 ఆదాయం పన్నురాబడిలో రాష్ట్రాల వాటా

ఆదాయం పన్నురాబడిలో రాష్ట్రాలు వాటాను పదో విత్త సంఘం 77.5 శాతం గా నిర్ణయించింది. దీనిలో (0.92 శాతం) కేంద్రప్రాంతాలకు ఇవ్వాలి. ఇది తొమ్మిదో విత్త సంఘం నిర్ణయించిన (85 శాతం) వాటా కంటే తక్కువ. ఐనప్పటికీ రాష్ట్రాలకు వచ్చే భాగం (నిధులు) తగ్గలేదు. ఎందుకంటే ఆదాయం పన్ను (వైయక్తిక కంపెనీలపై) వసూలు చేయడానికి అయ్యే వ్యయాన్ని పూర్వం (పదోవిత్త సంఘానికి పూర్వం) వ్యక్తిగత ఆదాయం ఆదాయంపన్ను రాబడి (Personal Income tax) నుంచి మాత్రమే సర్దుబాటు చేయడం జరిగింది. కానీ పదో విత్త సంఘం, ఇట్లాంటి వ్యయాన్ని వ్యక్తిగత కంపెనీలపై విధించి వసూలు చేసిన ఉమ్మడి రాబడుల నుంచి తగ్గించాలని సూచించింది. ఫలితంగా రాష్ట్రాలకు ఇచ్చేవాటా పెరుగుతుంది. అంతేకాక ఆదాయం పన్ను బకాయిలపై వసూలుచేసే వడ్డీ, అపరాధరుసుము (Penalties) లు కూడా రాష్ట్రాలకు వాటా

ఉంటుంది. పూర్వం వడ్డీ, అపరాధరుసుము వసూళ్ళ కేంద్రానికే చెందేవి. పదో విత్తసంఘం ఇదివరకు లేని విధంగా కంపెనీలనుంచి వసూలుచేసిన ఆదాయంపన్ను, ఎగుమతి, దిగుమతి సుంకాలు, సంపదపన్ను, బహుమతి పన్ను, సేవలపన్ను రాబడిలో కూడా రాష్ట్రాలకు వాటా ఇవ్వవలెనని సూచించింది. ఇంతవరకు ఈ పన్నుల మొత్తం రాబడి కేంద్రానికే సమకూరింది. సంక్షిప్తంగా కేంద్రం విధించే అన్ని పన్నుల రాబడిలో రాష్ట్రాలకు వాటా ఇవ్వవలెనని సిఫారసు చేసింది. ఈ సిఫారసు స్వభావం ఒక విధంగా విప్లవాత్మకమైంది.

ఆదాయం పన్ను రాబడిలో రాష్ట్రాల వాటా నిర్ణయించేందుకు, కింది పద్ధతిని పదో విత్త సంఘం సూచించింది.

1. 60 శాతం అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రానికి, వైయక్తిక రాష్ట్రం తలసరి ఆదాయం ఎంత తేడా (దూరంలో) ఉందో లెక్కించి వాటి జనాభాతో భాగించగా వచ్చేఅంకె ఆధారంగా
2. 20 శాతం జనాభా (1971) ప్రాతిపదికగా
3. 5 శాతం రాష్ట్రాల భూభాగం (Area of the State)
4. 5 శాతం అవస్థాపనా సౌకర్యాల ఆధారంగా (వ్యవసాయ, బ్యాంకింగ్, విద్యుత్, రవాణా మొదలయినన వాటిస్థాయి) ఇంకా విద్య, వైద్య సదుపాయాల ఆధారంగా, అంటే ఇట్లాంటి వసతులు తక్కువగా ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ సహాయాన్ని అందజేయడం.
5. 10 శాతం పన్ను వసూలు చేయడంలో తీసుకొన్న శ్రద్ధ, చర్యలు, మొదలైన వాటి ఆధారంగా

25.8.4 కేంద్ర ఎక్సైజ్ సుంకాలలో వాటా

కేంద్ర ఎక్సైజ్ సుంకాల రాబడిలో 47.5 శాతం రాష్ట్రాలకు ఇవ్వవలెనని పదో విత్త సంఘం సూచించింది. విత్తసంఘం ప్రకారం ఇది 45 శాతం రాష్ట్రాలకు ఇచ్చే 47.5 శాతంలో 40 శాతం రాష్ట్రాలకు ఆదాయపన్ను కేటాయించిన పద్ధతిలో కేంద్ర ఎక్సైజ్ సుంకాల రాబడిని పంచాలని. మిగిలిన (47.5-40=7.5) వాటాను కేంద్రం నుంచి బదిలీ చేసిన తరవాత కూడా లోటు గల రాష్ట్రాలకు ఇవ్వాలని ఈ రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, అరుణాచలప్రదేశ్, అస్సాం, బీహార్, గోవా, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్, మేఘాలయా, నాగాలాండ్, ఒరిస్సా, రాజస్థాన్, సిక్కిం, త్రిపుర, ఉత్తరప్రదేశ్

పైన తెలిసిన పన్నుల వాటానే కాకుండా ఆస్తి సుంకాలు (Estate Duty), రైల్వే ప్రయాణికుల కిరాయపై విధించే పన్నును బదులుగా (Inlieu of) ఇచ్చేగ్రాంట్లు, అదనపు ఎక్సైజ్ సుంకాలు, రాబడులు మొదలైన రాబడులగురించి పదో విత్త సంఘం సిఫారసు చేసింది. ఈ వివరాలను కింది పట్టిక 25.10 ద్వారా తెలుసుకుందాం.

BRAOU

పట్టిక 25.10 ఆదాయం పన్ను, కేంద్ర ఎక్సైజ్ సుంకాలు, అదనపు ఎక్సైజ్ సుంకాలలో రాష్ట్రాలవాటా (శాతంలో)

క్రమసంఖ్య	రాష్ట్రం	ఆదాయం పన్ను	కేంద్ర ఎక్సైజ్ సుంకాలు	అదనపు ఎక్సైజ్ సుంకాలు
1	ఆంధ్రప్రదేశ్	2.21	7.17	7.68
2	అరుణాచలప్రదేశ్	0.07	0.90	0.11
3	అస్సాం	2.63	3.81	2.74
4	బీహార్	12.42	11.03	8.32
5	గోవా	0.11	0.52	0.23
6	గుజరాత్	4.55	3.18	5.91
7	హర్యానా	1.24	1.10	2.32
8	హిమాచలప్రదేశ్	0.60	1.94	0.62
9	జమ్మూ, కాశ్మీర్	0.70	3.55	0.93
10	కర్నాటక	4.93	4.10	5.87
11	కేరళ	3.73	3.09	3.72
12	మధ్యప్రదేశ్	8.19	7.22	7.16
13	మహారాష్ట్ర	8.19	5.19	11.89
14	మణిపూర్	0.17	1.17	0.21
15	మేఘాలయ	0.21	0.89	0.19
16	మిజోరామ్	0.073	1.11	0.07
17	నాగాలాండ్	0.10	1.35	0.12
18	ఒరిస్సా	4.33	5.36	3.49
19	పంజాబ్	1.71	1.36	3.53
20	రాజస్థాన్	4.84	5.52	4.69
21	సిక్కిం	0.03	0.27	0.05
22	తమిళ్‌నాడు	7.93	6.38	7.06
23	త్రిపుర	0.30	1.56	0.28
24	ఉత్తరప్రదేశ్	16.79	15.64	14.66
25	పశ్చిమబెంగాల్	7.98	6.60	8.17
మొత్తం	మొత్తం	100.00	100.00	100.00

మూలం : పదో విత్తసంఘం నివేదిక

BRAOU

ఉత్తరప్రదేశ్‌కు అత్యధిక నిధులు ఇవ్వడం జరిగింది. బీహార్ ఇచ్చిన నిధులు రెండో స్థానంలో ఉన్నాయి. ఈ విత్త సంఘం ప్రకారం కేంద్రప్రభుత్వపు అన్ని రాబడులలో రాష్ట్రాలకు వాటా ఇవ్వవలసి ఉంది. ఇట్టి వాటా మొత్తం కేంద్ర ప్రభుత్వ పన్ను రాబడిలో 29% గా నిర్ణయించింది. ఈ సిఫారసు అమలుచేయవలెనంటే రాజ్యాంగాన్ని సవరించాలి. అందువల్ల, ఈ సిఫారసు 1.4. 1996 నుంచి అమలు చేయవలెనని పదో విత్తసంఘం సూచించింది. ఈ ప్రాతిపదికను 15 సంవత్సరాల వరకు పాటించవలెనని ఈ సంఘం తెలిపింది.

25.8.5 పదో విత్తసంఘం సిఫారసులపై విమర్శనాత్మక పరిశీలన

పదవ విత్త సంఘం రాష్ట్రాలకు బదిలీ చేసే నిధుల గురించి వివరించిన విలోమ పద్ధతికి బదులు, దూరపు పద్ధతి మెరుగైంది. అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు భారమైనప్పటికీ పేదరాష్ట్రాలకు మేలు జరుగుతుంది. అవస్థాపనా సౌకర్యాలలో వెనుకబడిన రాష్ట్రాలకు ఎక్కువ నిధులు ఇవ్వడం జరిగింది. ఈ మార్పులవల్ల రాష్ట్రాలకు ఎక్కువ నిధులు రావడం జరిగింది. కానీ పదో విత్త సంఘం రాష్ట్రాల ప్రణాళికేతర వ్యయాన్ని లెక్కకట్టి కోశసంబంధమైన లోటును నిర్ణయించింది. ఈ పద్ధతి సరియైందికాదు. పదోవిత్త సంఘం చారిత్రక పద్ధతిని (Historical Method) అవలంబించింది. గతంలోని ఆదాయ - వ్యయాలను లెక్కించి రాష్ట్రాల అవసరాలను అంచనా వేసింది. ఇది సరియైన పద్ధతికాదు. తొమ్మిదో విత్త సంఘం రాష్ట్రాల భవిష్యత్ అవసరాలను లెక్కలోకి తీసుకొంది. కానీ పదో విత్తసంఘం గతకాలాన్ని మాత్రమే లెక్కలోకి తీసుకొన్నది. ఏమైనప్పటికీ, సూక్ష్మంగా చెప్పాలంటే పదో విత్తసంఘం రాష్ట్రాలకు ఎక్కువ నిధుల బదిలీ కోసం కృషి చేసింది

25.9 ప్రణాళికా సంఘం బదిలీలు

ప్రణాళికా సంఘం, ప్రణాళికలో తెలిపిన పథకాల అమలుకు రాష్ట్రాలకు ప్రణాళికా బదిలీలను నిర్ణయిస్తుంది. రాజ్యాంగంలోని 282 ప్రకరణ ప్రకారం, ప్రణాళికా సంఘం రాష్ట్రాలకు ప్రణాళికా సహాయాన్ని అందించాలి. 1951 నుంచి 1969 వరకు ప్రణాళికా సంఘం రాష్ట్రాలకు నిధులను తాత్కాలిక పద్ధతిలో (Adhoc) సంక్రమింపజేసింది. కానీ 1969 నుంచి జాతీయాభివృద్ధి మండలి (National Development Council) ఆమోదించిన గాడ్గిల్ సూత్రం ప్రకారం రాష్ట్రాలకు ప్రణాళికా నిధులు సమకూరుస్తాయి. ఈ సూత్రం ప్రకారం నిధులు కేటాయింపులు ఇలా వుంటాయి.

a) 60 శాతం నిధులను రాష్ట్రాల జనాభా ప్రాతిపదిక

b) 10 శాతం రాష్ట్రాల తలసరి ఆదాయ ప్రతిపాదిక (ఇది జాతీయ తలసరి ఆదాయంకన్న తక్కువ ఉన్న రాష్ట్రాలకు వర్తిస్తుంది).

c) 10 శాతం అమలులో ఉన్న భారీ నీటి పారుదల, విద్యుశక్తి పథకాల ప్రాతిపదిక

d) 10 శాతం రాష్ట్రాల ప్రత్యేక సమస్యలు

e) 10 శాతం రాష్ట్రాల తలసరి పన్నుల వసూళ్ళు.

దీనిని గాడ్గిల్ పాత సూత్రంగా పేర్కొంటారు. ఈ సూత్రాన్ని నాల్గవ, ఐదవ పంచవర్ష ప్రణాళికలలో పాటించారు. ఈ సూత్రం ప్రత్యేక తరహా రాష్ట్రాలకు (అస్సాం, జమ్మూ-కాశ్మీర్-

BRAOU

నాగాలాండ్‌కు) నిధులు ఇచ్చిన తరవాత, ఇతర రాష్ట్రాలకు ప్రణాళికా నిధుల బదిలీకి మాత్రమే వర్తిస్తుంది. ఈ సూత్రం ఆధారంగా రాష్ట్రాలకు నిధుల పంపిణీ జరిగినందువల్ల, రాష్ట్రాల తలసరి ఆదాయంలో వ్యత్యాసాలు పెరిగాయి. అంటే ప్రణాళికా నిధులను రాష్ట్రాలను, వాటి అభివృద్ధి స్థాయిని బట్టి ఇవ్వడం జరగలేదు. అందువల్ల ఆర్థికాభివృద్ధిలో వెనకబడిన రాష్ట్రాలు గాడ్గిల్ (old) సూత్రంలో మార్పులు జరగాలని డిమాండ్ చేశాయి. అందువల్ల జాతీయాభివృద్ధి మండలి 42 వ సమావేశంలొ (11.10.1990) గాడ్గిల్ సూత్రానికి మార్పులను ఆమోదించి రాష్ట్రాల మధ్య సమాన నిధులను పంపిణీ జరగడానికి అంగీకరించింది. దీనినే గాడ్గిల్ కొత్త సూత్రం అంటారు. దీని ప్రకారం నిధుల పంపిణీ కింది విధంగా జరుగుతుంది.

(1) 55 శాతం జనాభా ప్రాతిపదిక

(2) 25 శాతం తలసరి ఆదాయం ప్రాతిపదిక

(3) 5 శాతం ద్రవ్య నిర్వహణ ప్రాతిపదిక

(4) 15 శాతం ప్రత్యేక అభివృద్ధి సమస్యల ప్రాతిపదిక

విత్త సంఘం చట్టబద్ధమైంది, ప్రణాళికా సంఘం చట్టబద్ధమైందికాదు. ప్రణాళికా సంఘానికి నిధుల పంపిణీలో ఎక్కువ స్వేచ్ఛ (Dis. etion) ఉంది.

విత్తసంఘం ప్రణాళికా సంఘాల పాత్రను సరైన విధంగా నిర్వహించడం జరగలేదు. అందువల్ల సక్రమ నిధుల పంపిణీకి ఈ రెండు సంఘాలు కలసికట్టుగా పనిచేయాలి. కేంద్రం, రాష్ట్రాలు సయోధ్యతో ఉమ్మడిగా పనిచేసి దేశాభివృద్ధికి తోడ్పడాలి.

25.10 బదిలీల సమీక్ష కాలశ్రేణి దత్తాంశాల అనుభావిక విశ్లేషణ

రాష్ట్రాలకు బదిలీ చేసిన వనరులు - కాలక్రమేణా పెరుగుతున్నాయా, లేదా అన్న విషయాన్ని తెలుసుకొనడానికి, వనరుల బదిలీలను భారత ప్రభుత్వ రాబడిలో, స్థూలజాతీయోత్పత్తిలో రాష్ట్రాల మొత్తం వ్యయాలలో ఎంత భాగం లేదా శాతమో లెక్కించాలి. సామాన్యంగా విత్త సంఘాలు రాష్ట్రాల ప్రణాళికేతర వ్యయ అవసరాలను, ప్రణాళికా సంఘం రాష్ట్రాల ప్రణాళికా వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాలకు నిధులను కేటాయిస్తాయి. ఇట్లాంటి విషయాలను కాలశ్రేణి దత్తాంశాల (Time Series Data) ద్వారా తెలుసుకొందాం.

25.10.1 భారత ప్రభుత్వ రెవిన్యూ ఖాతా రాబడిలో బదిలీ చేసిన వనరుల అనుపాతం

కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ ఖాతా రాబడిలో రాష్ట్రాలకు బదిలీచేసిన వనరులకు ఇంచుమించుగా 40 శాతం వాటా ఉంది. తరలించిన ఈ వనరులలో కొంత విత్తసంఘం మరికొంత ప్రణాళికా సంఘం సిఫారసుల ద్వారా జరిగింది. సాపేక్షంగా విత్త సంఘం ఎక్కువ నిధులను రాష్ట్రాలకు సమకూర్చింది. ఇట్లాంటి విషయాన్ని కింది పట్టిక 26.1 ద్వారా తెలుసుకొందాం.

పట్టిక 25.11 కేంద్రప్రభుత్వ రెవిన్యూ ఖాతారాబడిలో రాష్ట్రాలకు తరలించిన వనరులు (శాతంలో)

(రూ. కోట్లు)

సంవత్సరం	కేంద్రప్రభుత్వ రెవిన్యూఖాతాలో స్థూల రాబడి	కేంద్రప్రభుత్వ రెవిన్యూ ఖాతాలో స్థూలరాబడినుంచి రాష్ట్రాలకు బదిలీచేసిన వనరులు				7వ నిలువు వరస 3వ వరుసలో శాతం
		విత్తసంఘం ద్వారా	ప్రణాళికా సహాయకాలు గ్రాంట్లు	శాసనేతర ప్రణాళికేతర గ్రాంట్లు	మొత్తం బదిలీలు	
1990-91	69552	1937	9303	1580	27820	40.0
1991-92	83322	19311	11719	1807	32837	39.4
1992-93	94721	22595	15288	572	38455	40.6
1993-94	97748	24028	17536	485	42049	43.0
1994-95	113613	26544	18092	626	45262	39.8
1990-95	458959	109415	11938	5070	186423	40.6

మూలం : కేంద్రప్రభుత్వ బడ్జెట్

1993-94లో కేంద్రప్రభుత్వ రెవిన్యూ ఖాతా, స్థూలరాబడిలో 43 శాతం ఉండగా 1991-92లో ఇది 39.4 శాతం తగ్గింది. ఐదు సంవత్సరాల సగటు (1990-95) 40.6 శాతం. నిరపేక్షంగా నిధుల బదిలీ అధికంగా కనబడి ఉన్నప్పటికీ, సాపేక్షంగా పెద్దమార్పులేదు.

25.10.2 స్థూల జాతీయోత్పత్తిలో వనరుల బదిలీల శాతం

సామాన్యంగా వనరుల తరలింపును స్థూల జాతీయోత్పత్తిలో ఎంత శాతమో తెలపడం జరుగుతుంది. స్థూలజాతీయోత్పత్తి పెరిగినప్పుడు, రాష్ట్రాలకు బదిలీ చేసే నిధుల శాతం కూడా పెరిగితే, రాష్ట్రాలు తమ కార్యకలాపాలు నిర్వహించడానికి వీలు కలుగుతుంది, న్యాయ సమ్మతం కూడాను. ఇలాంటి విషయాన్ని కింది పట్టిక 25.12 ద్వారా తెలుసుకొందాం.

పట్టిక 25.12 స్థూల జాతీయోత్పత్తిలో రాష్ట్రాలకు బదిలీ చేసిన వనరులు

(రూ. కోట్లు)

సంవత్సరం	స్థూలదేశీయోత్పత్తి (ప్రస్తుత ధరలలో)	రాష్ట్రాలకు బదిలీ చేయబడిన వనరులు పరిమాణం	స్థూలజాతీయోత్పత్తిలో రాష్ట్రాలకు బదిలీచేసిన వనరుల శాతం
1990-91	475600	27820	5.8
1991-92	552000	32837	5.9
1992-93	627600	38455	6.1
1993-94	707100	42049	5.9
1994-95	744576	45262	6.1
1990-95	3106876	186423	6.0

మూలం : ఆర్థిక సర్వే 1994-95, కేంద్రబడ్జెట్ 1995-96

BRAOU

స్థూల జాతీయోత్పత్తిలో రాష్ట్రాలకు తరలించిన నిధుల శాతం ఇంచుమించుగా (6) శాతంగా ఉంది. ఈ శాతాన్ని పెంచవలసిన అవసరముంది.

25.10.4 రాష్ట్రాల రెవిన్యూ ఖాతా రాబడిలో బదిలీ చేసిన వనరుల శాతం

రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల నుంచి, పన్నులుకాని మార్గాలనుండి, విత్త సంఘాల నుంచి, ప్రణాళికా సంఘంనుంచి, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను ప్రోగుచేసుకొంటాయి. రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ ఖాతా రాబడిలో బదిలీచేసిన నిధుల శాతాన్ని కింది పట్టిక (25.13) తెలుపుతుంది.

పట్టిక 25.13 రాష్ట్ర ప్రభుత్వాల రెవిన్యూఖాతా రాబడిలో బదిలీచేసిన వనరుల వాటా

(రూ. కోట్లు)

సంవత్సరం	రాష్ట్రప్రభుత్వాల రెవిన్యూ ఖాతారాబడి	తరలించిన వనరులు	రాష్ట్ర రెవిన్యూఖాతా రాబడిలో బదిలీ చేసిన వనరుల శాతం
1990-91	67402	27820	41.3
1991-92	81299	32837	40.4
1992-93	92207	38455	42.2
1993-94	101606	42049	41.4
1994-95	113621	45262	39.8
1990-95	455135	186423	41.0

మూలం : కేంద్ర ప్రభుత్వ రాబడి రిజర్వ్‌బ్యాంక్ నివేదికలు

రాష్ట్ర ప్రభుత్వాలు తమ రెవిన్యూ ఖాతా రాబడిలో ఇంచుమించుగా 41 శాతం మేరకు కేంద్రప్రభుత్వం తరలించిన వనరుల ద్వారా రాబడిని పొందుతున్నాయి. ఈ శాతాన్ని పెంచవలసిన అవసరమంది. కానీ ఒక హద్దును దాటి పెంచినప్పుడు, కేంద్రప్రభుత్వం దెబ్బతింటుంది.

B RAOU

25.11 సారాంశం

కాలానుగతంగా రాష్ట్రాలకు బాధ్యతలు పెరిగి, ఎక్కువ వ్యయం అవసరమవుతోంది. ఉదాహరణకు, ప్రభుత్వవ్యయం, శాంతి-భద్రతలు, సంక్షేమ కార్యక్రమాలు, అవస్థాపనా సౌకర్యాలు, విద్య, వైద్యం, కరువుకాటకాలు, వరదలనివారణ లాంటి వాటిపై రోజు రోజుకు గణనీయంగా పెరుగుతున్నది. కానీ వాటి రాబడులు దాదాపు నిలకడగా లేదా సాపేక్షంగా తగ్గుతున్నాయి. మద్యపాన నిషేధం, భూమిశిస్తు రద్దులాంటి చర్యల వల్ల రాబడులు తగ్గుతున్నాయి. రాష్ట్ర పన్నులు చాలావరకు అవ్యాకోచమైనవి. రాష్ట్రాలు పన్నులు పెంచితే ప్రజల కోపాన్ని చూరగొంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1989 లో ప్రవేశపన్నును (Entry Tax), 1994లో వాల్యుయాడెడ్ పన్నును విధించడం వల్ల వస్తువుల ధరలు పెరగడమేకాక, ప్రజలు తమ వ్యతిరేకతను ఓటు ద్వారా తెలిపారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇష్టంలేని పన్నులను విధించే పరిస్థితిలో లేవు. కానీ వాటి వ్యయాలు మాత్రం గణనీయంగా పెరుగుతున్నాయి. ఇట్టి పరిస్థితులలో రాష్ట్రప్రభుత్వాలు వనరులకై కేంద్రప్రభుత్వంపై ఆధారపడవలసి వస్తున్నది. ప్రతిసారి దిక్కులేని బాలుడు చేతిలో గిన్నె పట్టుకొని బిచ్చమెత్తుకొన్నట్లు రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రతిసారి తమకు కావలసిన వనరులకై కేంద్రప్రభుత్వం దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతున్నాయి. కొన్ని సంవత్సరాల క్రితం ఒరిస్సా రాష్ట్ర మాజీముఖ్యమంత్రి తమకు కావలసిన

వనరులను కేంద్రం ఇవ్వకుంటే భారతదేశంలో వేరు పడతామని బెదిరించాడు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కావలసిన నిధులను కేంద్రం సమతూకంతో కల్పించడం సమర్థనీయం. భారత సమాఖ్య సుస్థిరంగా ఉండటానికి రాష్ట్రాల సహకారం అవసరం, వాటి బాగోగుల గురించి కేంద్రం శ్రద్ధ వహించాలి.

25.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వానికి 40 పంక్తులలో వ్రాయుండి.

1. రాష్ట్రాలకు వనరులు సమకూర్చడంలో, విత్త సంఘాల పాత్రను వివరించండి.
2. రాష్ట్రాలకు వనరుల బదిలీలో విత్త సంఘాలు సూచించిన పద్ధతుల గురించి విమర్శించిండి.

II. ఈ కింది ప్రశ్నలకు లఘుటీకలను వ్రాయుండి.

1. క్రొత్తగాడ్గిల్ సూత్రం
2. పదవ విత్త సంఘం
3. ప్రణాళికా సంఘం బదిలీలు

25.13 పదకోశం

Discretionary	: విచక్షణాత్మక
Finance Commission	: విత్త సంఘం
Planning Commission	: ప్రణాళికా సంఘం
Recommendations	: సిఫారసులు
Principles	: సూత్రాలు
Criteria	: ఆర్థిక సౌష్టవం
Devolution	: సంక్రమణ
Transfer	: బదిలీ, తరలింపు
Terminal Taxes	: మార్గాంతపు పన్ను
Natural	: ప్రకృతి విపత్తులు (వరదలు, క్షామం)
Specific purposes	: నిర్దిష్ట ఉద్దేశ్యాలు
Capital Expenditure	: మూలధన ఖాతాలోని వ్యయం
Rank	: శ్రేణి
Penality	: అపరాధ రుసుము (జరిమాన)

BRAOU

Fiscal Deficit	:	కోశ(సంబంధిత)లోటు
Issues	:	సమస్యలు
Infrastructure Facilities	:	అవస్థాపనా సౌకర్యాలు
Scheme		పథకం
Historical Method	:	చారిత్రక పద్ధతి
National Development Council	:	జాతీయాభివృద్ధి మండలి
Adhoc Grants	:	తాత్కాలిక గ్రాంట్లు
Time Series Data	:	కాలశ్రేణి దత్తాంశాలు
Entry Tax	:	ప్రవేశపన్ను

25.14 సంప్రదింపు గ్రంథాలు

1. Tapankumar Shandilya : **(Centre State Financial Relations In India) Deep and Deep Publications New Delhi, 1994**
2. S. Gulam : **"Report of Tenth Finance Commission" Economic and Political Weekly April 22, 1995** pp872-886
3. P.V. Rajeev : **"Finance Commission Recommandations an Analysis" Southern Economist Vol 34 No2**
4. A.N. Agrwal : **Indian Economy" (21st Edition) Wishwa prakashan New Delhi 1995, Chapter 43**
5. A Aruna : **State Govt Finances in A.P. on Published Ph.D Thesis Sourashtra University Rajkot 1992**

రచయిత: ఆచార్య. యం. నరసింహులు
SIMs & PR by Dr. B.S. Rao

- - - -

BRAOU

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

ఎం. ఎ. అర్థశాస్త్రం (రెండవ సంవత్సరం)

కోర్సు - 8 : ప్రభుత్వ విత్తం

పాఠ్యప్రణాళిక

ఖండం - I : ప్రభుత్వ విత్త పరిచయం

భాగం - 1 : ఆర్థికవ్యవస్థ-రాజ్యం-వివిధ ఆర్థికవ్యవస్థలో ప్రభుత్వంపాత్ర, ప్రభుత్వవిత్త శాస్త్ర పరిచయం - దాని పరిధి

భాగం - 2 : ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతం

ఖండం - II : ప్రభుత్వ ఆదాయం - పన్నుల విధానం

భాగం - 3 : ప్రభుత్వ ఆదాయం

భాగం - 4 : పన్ను విధించడానికి ప్రయోజన, సామర్థ్య సిద్ధాంతాలు

భాగం - 5 : పన్నుభారం లేదా ప్రభావం-సంప్రదాయ, ఆధునిక సిద్ధాంతాలు

ఖండం - III : ప్రభుత్వ వ్యయం

భాగం - 6 : ప్రభుత్వవ్యయ పెరుగుదలకు కారణాలు

భాగం - 7 : ప్రభుత్వ వ్యయాల వర్గీకరణ- ప్రభుత్వవ్యయ ప్రభావం

ఖండం - IV : ప్రభుత్వ ఋణం

భాగం - 8 : ప్రభుత్వ ఋణం, వర్గీకరణ, ప్రభావం

భాగం - 9 : ప్రభుత్వ ఋణ భారం - ఋణ విమోచన పద్ధతులు - ఋణవిముక్తి

భాగం - 10 : భారత ప్రభుత్వ ఋణ ధోరణులు, ఋణభారం

ఖండం - V : పెట్టుబడి ప్రాతిపదికలు

భాగం - 11 : ప్రజోపయోగ ప్రభుత్వరంగ సంస్థల ధరల విధానం

భాగం - 12 : ప్రభుత్వరంగ సంస్థల ధరల విధానం-భారతదేశంలో యంత్రాంగం

భాగం - 13 : పథకాల మూల్యాంకన, వ్యయ ప్రయోజన విశ్లేషణ, సమస్యలు

భాగం - 14 : పెట్టుబడి పథకాల మూల్యాంకన పద్ధతులు

BRAOU

ఖండం - VI : బడ్జెట్లు వనరుల సేకరణ

భాగం - 15 : బడ్జెట్ - లోటు ద్రవ్య విధానం

భాగం - 16 : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పరంగాని వనరులు, నిర్దేశిత ధరలు

భాగం - 17 : ఆర్థికాభివృద్ధి వనరులు

ఖండం - VII: భారతదేశ పన్ను, వ్యయ విధానాలు

భాగం - 18 : భారతదేశ పన్ను, వ్యయ విధానాలు

భాగం - 19 : భారత పరోక్ష పన్నుల వ్యవస్థ

భాగం - 20 : భారత ప్రభుత్వ వ్యయం

భాగం - 21 : ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడుల ధోరణులు

భాగం - 22 : కోశవిధానం - ఆర్థికాభివృద్ధి

భాగం - 23 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ విత్తం

ఖండం - VIII వనరుల సంక్రమణ - కేంద్ర రాష్ట్ర విత్త సంబంధాలు

భాగం - 24 : భారతదేశ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల విత్త సంబంధాలు

భాగం - 25 : వనరుల బదిలీ - రకాలు

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

ఎం. ఎ. అర్థశాస్త్రం (రెండవ సంవత్సరం)

మాదిరి పరీక్షా పత్రం

కోర్సు - 8 : ప్రభుత్వ విత్తం

సమయం : 3 గంటలు — మార్కులు 100

భాగం - A

4 x 15= 60

I. క్రింది ప్రశ్నలకు ఎవైన నాల్గింటికి వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. ప్రభుత్వ రంగ సంస్థల ధరల నిర్ణయ విధానాన్ని వివరించండి.
2. ప్రభుత్వం ఏ విధంగా ఋణాలను తిరిగి చెల్లిస్తుందో? చెల్లించు పద్దతులలో ఏది ఉత్తమ పద్దతో చర్చించండి.
3. భారతదేశ పన్నుల వ్యవస్థ ముఖ్యలక్షణాలను చర్చించండి.
4. ఆంధ్రదేశ రాష్ట్ర ప్రభుత్వ విత్త పరిస్థితిని పరిశీలించండి.
5. భారతదేశంలోని వివిధ ప్రణాళికలలో అవలంబించిన లోటుద్రవ్య విధానాన్ని వివరించండి. దీనివలన జరిగిన లాభనష్టాలను తెలుపండి.
6. వ్యయ-ప్రయోజన విశ్లేషణ అంటే ఏమిటి? అది ఏవిధంగా పథకాల ఎంపికను సహకరిస్తుందో వివరించండి.
7. ప్రభుత్వ వ్యయం పై పికాక్, వైజ్‌మన్‌ల దృక్పథాన్ని అనుభవిక పరిశీలనలను వివరింపుము.
8. గరిష్ట సామాజిక ప్రయోజన సూత్రాన్ని వర్ణించి, దాని పరిమితులను తెలుపండి.

భాగం - B

5 x 8=40

II. క్రింది ప్రశ్నలకు ఎవైన ఐదింటికి లఘు వ్యాఖ్యలను రాయండి.

9. దేశీయ, ఋణ విత్తం, లోటు ద్రవ్య విత్తమును గూర్చి వ్రాయండి.
10. వివిధ ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వంపాత్రను విశదికరించుము.
11. పన్నుల వర్గీకరణలను, దాని లక్షణాలను సంక్షిప్తంగా వివరింపుము.
12. డిస్కౌంట్ భావన దాని ప్రాముఖ్యత, దాని పరిమితులను వివరింపుము.

BRAOU

13. ప్రభుత్వం, ప్రవేటు విత్తాల మధ్య భేదాలను వివరింపుము.

14. ఋణాల వర్గీకరణను వివరింపుము.

15. తిరోగామి, పురోగామి అనుపాతపు వ్యయాల భావనలను చర్చింపుము.

16. ఉత్పాదక, అనుత్పాదక ప్రభుత్వ వ్యయ, భావనలను వివరింపుము.

17. సగటు, నికర ప్రతిఫలరేటు పద్ధతులను గూర్చి వ్రాయండి.

18. ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రజోపయోగ సంస్థల మధ్య భేదాలను వివరింపుము.

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

అర్థశాస్త్రంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కార్యక్రమం

కోర్స్ - 3 : ప్రభుత్వ విత్తం

అభ్యాసం - 1

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి ఏ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకన కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

భాగం - A

BRAOU

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. మస్‌గ్రేవ్ ప్రతిపాదించిన ప్రభుత్వ కుటుంబ బహుముఖ సిద్ధాంతాన్ని వివరించండి.
2. ప్రమేయ విత్తమంటేమిటి? వ్యాపార చక్రాలను నిరోధించడానికి ప్రమేయ విత్త విధానం ఏవిధంగా తోడ్పడుతుంది?

భాగం - B

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయుండి.

1. ప్రభుత్వ, ప్రవేట్ విత్తాల మధ్య భేదాలను వివరించండి.
2. సరళీకృత విధానం - ప్రవేటీకరణ భావనలను గూర్చి వ్రాయండి.

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

అర్థశాస్త్రంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కార్యక్రమం

కోర్స్ - 3 : ప్రభుత్వ విత్తం

అభ్యాసం - 2

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకన కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

భాగం - A

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. ఆదాయ అసమానతలను తగ్గించడంలో ప్రభుత్వ వ్యయ పాత్రను వివరించండి.
2. గరిష్ట సామాజిక ప్రయోజన సూత్రాన్ని వర్ణించి, దాని పరిమితులను తెలుపండి.

BRAOU

భాగం - B

II. క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.

1. వివిధ ఆర్థిక వ్యవస్థలలో ప్రభుత్వం పాత్రను తెలుపండి.
2. భారతదేశంలో పెరుగుతున్న ప్రభుత్వ వ్యయానికి ముఖ్య కారణాలను వివరించండి?

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

అర్థశాస్త్రంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కార్యక్రమం

కోర్స్ - 3 : ప్రభుత్వ విత్తం

అభ్యాసం - 3

గమనికలు :

- పుస్తకాలను చూచి జవాబులను రాయకూడదు.
- సాధ్యమైనంతవరకు జవాబులను మీ స్వంత పదాలలో రాయండి.
- జవాబులకు సంబంధించిన సమాచారాన్ని ఏదేని పుస్తకం నుండి గ్రహించినట్లైతే, ఆ పుస్తకం తాలూకు వివరాలను పొందుపర్చండి.
- అభ్యాసాలను రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
- మీరు రాసే జవాబునకు ఇరువైపుల మూల్యాంకన కోసం అవసరమైన స్థలాన్ని వదలండి.
- ఈ అభ్యాసాన్ని పూర్తిచేయడానికి రెండు గంటలకు మించిన వ్యవధిని తీసుకోరాదు.

BRAOU

భాగం - A

I. **ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.**

1. రుణాలను వర్గీకరించి, వివిధ రుణ భారాల భావనలను తెలిపి, ప్రస్తుత రాబోయే తరాలపై రుణ భార ప్రభావాన్ని చర్చించండి.
2. ప్రభుత్వ రంగ సంస్థల ధర నిర్ణయ విధానాన్ని చర్చించండి.

భాగం - B

II. **ఈ క్రింది ప్రశ్నలకు లఘు వ్యాఖ్యలను రాయండి.**

1. తిరోగామి, పురోగామి, అనుపాతపు వ్యయాలను గూర్చి వ్రాయండి.
2. దేశీయ రుణ విత్తం - లోటు ద్రవ్య విత్తం.

BRAOU